7868


సరస్వతీ గ్రంథమాల: [redacted] ౨౧

శ్రీ శివశంకరశాస్త్రి సంపాదితము

మ ణి హా ర ము

మణిహారము

[illegible], ఎం. ఏ.



సరస్వతీ గ్రంథమండలి,
రాజమహేంద్రవరము.

Saraswathi Power Press: Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu.
1st Edition—1924..

అంకితము.

ఆదిమధ్యాంతరహితంబును,

విశ్వమునందలి వివిధపరివర్తనముల కాధారంబును,

కారణంబును,

భగవత్స్వరూపంబును

నగు

"కాలమునకు"

దీని నంకితము చేయుచుంటిని.

ఉపోద్ఘాతము.

చదువరులకు గ్రంథకర్త విన్నవించుకొనున దేమన: ఈకథ, ముఖ్యముగా నాంగ్లేయకవి యగు "టెన్నిసన్" (Tennyson) వ్రాసిన "Lancelot and Elaine" అనుకథ నాధారముగాఁ జేసికొని కల్పింపఁబడినది. ఇందు నున్న [గ్రీకు] పాత్రములకు పేరు లిటు నవసరమునఁ బదములకు భారతీయ నామధేయములను గొన్ని యుంచుటలాగున మార్పులు చేసితిని. ఇందు చారిత్రిక యాథార్థ్య మునకంటెఁ గథాకల్పనా సౌందర్యమునకే నెక్కువ ప్రాముఖ్యత యీయఁబడినది. కావున సంగ్రహాంధ్ర పాఠకులు లఘుపాఠక మహాశ యులు కీలని సారమునఁ జదివి గుణములే యున్న నన్ను గ్రహించి, దోషముల నా కెఱింగించెదరో, ముందు ముద్రణ దోషములు కలుగ కుండునట్లు బ్రయత్నించెదను.

దీనియందు స్నేహభావమున నాకు తోడ్పడిన శ్రీయుతు లగు కాంద్రేగుల రామచంద్రరావుగారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

1—11—1923.
నెల్లూరు.

బులుసు సుబ్బారావు.

మనోహరము.

౧

సర్వకారణములకుఁ గారణం బయినపరమేశ్వరుని దివ్యహస్తముచే వినిర్మితమైన విశ్వచక్రము కాలము [illegible] యెన్నియో [illegible] మును గొనర్చి యుండలేదు. [illegible] [illegible] నవ[illegible] [illegible] [illegible] గుచుండెను.

ఒక చక్కని వనము. వేసవికాలము. [illegible] యుండెను. [illegible] [illegible] [illegible] చుండెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జేయుచుండెను. [illegible] [illegible] [illegible] చుండెను. అచట [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యున్నవి. [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నవి. [illegible] [illegible] [illegible] [illegible] నిలువ [illegible] [illegible] [illegible] [illegible] నిలిచి యున్నది.

మొదటి యాత్రికుఁడు:—నేను [illegible].

రెండవ:—నన్ను నలిచినది.

మూఁడవ:—నా[illegible]. [illegible] [illegible] తాఁకినను [illegible] తలలు నెగురవేసెదను.

(2)

నాలుగవ:—నేను మొదటఁ గోరితిని.

జవ్వని:—బాగుబాగు నే నెట్లు చెప్పఁగలను!

నలుగు రాశ్వికులు:—మాలో నెవ్వరిని వరింతువు?

జవ్వని:—కదుఁ జక్కనిస్వయంవరము కాదా యిది నే నొక్కర్తైన.

మూఁడవయాశ్వి:—మమ్మెఱింగించుటకుఁ జెలికత్తె వెంట లేదని మా?—నాదిపశ్చిమఖండము, నేనే చెప్పుచుంటి ననిసిగ్గుపడకుము. నాయది భోగభూమి. ఐహికసౌఖ్యపరమావధి. అటసూర్యుఁడైనను దీక్ష్ణముగా వెలుగఁబోఁడు.

నాలుగవయాశ్వి:—చాలు. చాలు. వాని దేశము పట్టిచలిముద్ద-కంపటి మెడకుఁ గట్టుకొని తిరుగవలెను. నేనవలుదైనను నాయుదిసువర్ణఖండము. వింతవింతపుష్పములు—చల్లనివనములు—తియ్యనిపండ్లు...

మొదటియాశ్వి:—పట్టిబూటకములు. వాని దేశ మగ్నిగుండము వానిప్రజ లనాగరికులు. మృగప్రాయులు. మా దేశము చూడదేవుని దేశము. చంద్రుఁడేయు సదా వెండికిరణములతో మలామాచేసి [illegible]. నేఁబొట్టివాఁడ నని యెంచకుమా? సూర్యుఁడైనను మా తలదాఁటి పై కెన్నఁడును జేగ నేరఁడు. ఆఱుమాసము లొక్కటిగఁజేయు బవళ్లు భూమి సంటియె బంతివలె మా దేశముచుట్టును [illegible]ము చేయుచుండును.

[illegible]వయాశ్వి:—నిజమె అవి యన్నియుఁ జూడఁదగిన దేశములే. నాయది పృథ్వీమండలమున నివాసయోగ్యమై సకలభూ[illegible] సుజల, సుఫల, మలయజశీతల, సస్యశ్యామల.

జవ్వని:—తన మెడలోని రత్నహారమును దీసి చేతులతో [illegible] [illegible]

వానిఁ బలఁచినవాని దేశమున వెలించుదానను". అని తలవంచి నవ్వుచు సవిలాసముగ నాహారము నంతరిక్షమున కెగుర వేసెను. పాలిపోవుచున్న వెండివెన్నెలలోఁ దళుక్కున మెఱసి రత్నహారము పైకెగసెను. తోడనే యాయువకులు మాత్సర్యమున నొండొరులపై ఖడ్గములు దూసిరి. నల్గురియువకుల శిరములును గూడ దానివెంట నంతిపై కెగిరి క్రిందఁ బచ్చికపైఁ బడి దొర్లసాగెను. చేతులందు రక్తము కారుచున్న కత్తులు గూడ నాలుగు మొండెములు కూడ నేలపైఁ బడి కొట్టుకొనుచు ముత్యములఁ బోలుమంచుబిందువులతో నలంకరింపఁబడినపచ్చిక నేలను గన్నుచెదరు నెఱ్ఱనిరక్తము సుడిగుండుగఁ దడుపుచుండెను. ఆయిరువదినాలుగు ముక్కలతోఁ గూర్పఁబడినరత్నహారము వొంకలసినను సన్నజాజితీవతో నెమ్మికలిసికొని నేలఁబడక నిలిచియుండె. ఆత్రిజగన్మోహిని- కన్యసుందరవిగ్రహము- మంచుబిందువుపైఁ దేలి యాడెడుమంచుబిల్లవగిది యచ్చటివెన్నెలలో లీనమైపోయెను.

బల్లునఁ దెల్లవారెను. నిర్మలవినీలాకాశమున నుదయభానుఁడు వెలుఁగుచుఁ దనవేయికిరణములతో భూమ్యాకాశముల బంగరుపూఁత పూయుచుండెను. కొన్నిగడియలకిందట నాస్థలమున నాలుగునరహత్యలేక త్రుటిలో నొకనారీమణికై జరిగిన దని యెవ్వరును నమ్మఁజాలరు. అంతయు మేల్కాంచినవెనుక కలయో కల్లయో నిజమో యనుసందేహము కలుగునటు లున్నది. కాని నేలఁబడియున్న నాలుగు మకుటములును, నాలుగుశిరములును, నాలుగుమొండెములును నరవధ నిజ మని నచ్చఁజెప్పుచున్నవి. దూరమున సన్నజాజితీఁగదగుల్గాని వ్రేలాడుచున్న యిరువదినాలుగురత్నములసరము తన్ను ధరించినలతాకుసుమసుకుమారి యగుసుందరి యుండెనని నిదర్శనముగా నున్నది. కాని యిప్పుడంతయు నిర్మానుష్యము నిశ్శబ్దము. దేవతాలికను పనువృక్షలతాగుల్మములే వాటి యుద్యానమున నిల్చియుండెను. జనము లేదు. వల్లకాడువలెఁ దోఁచుచుండెను.

౨

పడునిక న్నులు భూమికి మిక్కిలి చేరువగనుండుటచే దాని నిజస్వరూ
పమును బ్రత్యక్షము చేసికొనఁ జాలకున్నవి. పుడమి చాపవలెఁ బఱ
చినట్లు కనఁబడుచున్నది. కాని చంద్రమండలము దూరమున నుం
డుటచే దానివర్తులాకారము సులభముగఁ బ్రత్యక్షమగుచున్నది. సం
సారమునందుండి వెనుకముందు కొట్టులాడుచుఁ గష్టసుఖముల మునిఁగి
తేలుచుండెడివాఁడు నిర్మలదృష్టితో లోకతత్త్వము సమగ్రముగ గ్ర
హింపఁజాలఁడు. కావుననే పూర్వతత్త్వాన్వేషణాభిలాషులు లోకసామా
న్యమునుండి దూరముగనుండి యే కారణ్యామధ్యమున నుండియో యే
యున్నతపర్వతాగ్రశిఖరమునందుండియో, తత్త్వము తెలియ ధ్యాస
ము చేయుచుండుదురు. ఎవరునీవు? యనియడుగఁగనే నాపేరు ఫలానా
యనిలోకములో సాధారణముగా నెల్లవారును జెప్పుచుందురు. కాని
యొకనాఁడు శ్రీరాముఁడు వసిష్ఠులవారియాశ్రమమున కరిగెనఁట.
ఆవసిష్ఠుఁడు కుటీరము తలుపు లోన గడియవేసికొని మునిధ్యానము చేసికొను
చుండెను. రాముఁడు తలుపు తట్టెను. వసిష్ఠుఁడు "ఎవరు వా" రనె
ను. అప్పుడు శ్రీరామచంద్రుఁడు "ఏమనెను? మహాత్మా ఆసంగతి తెలి
సికొనఁగోరియే మీసన్నిధికి వచ్చితి" నని బదులు చెప్పెను. మన
కన్నులకు చెట్లు లిండ్లు నావులెద్దుల నిస్సంశయముగఁ గనుపించుచు
న్నవో, ఋషులదృష్టిపథమున సకలంబునకు మూలము పునాది బీజ
మునగు సత్యము సదా నిశ్చలముగ నిలిచి యుండును. ఆదివ్యసత్యప్ర
కాశమున భూతవర్తమానభవిష్యత్తుల సమన్వయమును బంధించి యుం
డు కారణపాశపరంపరలు స్పష్టముగ నుద్యోతక మగుచుండును. ఈ
కాలబద్ధజీవ సంకీర్ణవిశ్వములో మానవునిస్థానము, వానికిని
సర్వేశ్వరునకును గలసంబంధము మానవుని గమ్యస్థానము
గూడ ఋషులకు నిస్సందేహముగఁ గనఁబడుచుండును. వినఁబడుచు

సర్వదా శాంతి ప్రబలి యుండును. కావున నేను ఋషివాటికలకు రాజుండఁడు. న్యాయస్థానము లుండవు. [illegible]యవసరము లేదు. జయి లధికారులు పోలీసువారును బనిలేదు. తహశీల్దారువచ్చి పన్నులు వసూలు చేయరు. నిర్బంధ[illegible]శాసనముల నన్నట నెవ్వరును అమలులో పెట్టువారు లేరు. అయినప్పటికిని వానలకొలఁది వేలకొలఁది ఋషులు కుటీరములు నిర్మించుకొని వారి పుత్రాదులతో సుఖముగ శాంతముగ వనమున[illegible] [illegible]ము చేయుచు న్నారు. ప్రతిదినమున కాదినము [illegible] [illegible] [illegible]లయొక్క[illegible] ఋషులనివరి ధాన్యమునో [illegible] [illegible] [illegible] లేక [illegible]మూలములనో సమిత్కు[illegible] [illegible] [illegible] [illegible]కొని వచ్చెదరు. ఋషిపత్నులు [illegible] వారినే [illegible] [illegible] [illegible] దేవతలకు, అతిథులకు [illegible] [illegible] వేఁడుకొని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ధాన్యము తిని వేయు చుండును [illegible] [illegible]! [illegible]ములకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఋషి [illegible] [illegible] [illegible] [illegible] దేవతార్చన కొఱకు [illegible] [illegible] [illegible] తెచ్చి పోసి తమ [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] నిబిడీకృతమై ద్వేషాహంకారములకు [illegible]యుండును. వృక్షపాదము [illegible] [illegible] [illegible]ముగ [illegible] [illegible] నిట్టఁబడినవా [illegible], [illegible] మొదలగువృక్షము [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]ములచే నిండుక [illegible] [illegible] [illegible]. ఆచెట్లక్రిందఁ [illegible] [illegible] ఋషులు [illegible] [illegible]శాస్త్రములు పాఠము [illegible] [illegible]. అచట సమీపమున నే గంగానది హిమవత్పర్వతములో

నుండి క్రిందకు దిగి సన్నముగా వడిగాఁ బ్రవహించుచున్నది. అరుణోదయకాలమున ఋషివాటిక యంతయు స్నానజపాదులొనర్చుచుండఁ జూచినయెడల నెంతటిపాపకర్మునకైనను హృదయము మాతి పవిత్ర మగును. ఈభూలోకమున నెచ్చటనేని యనాథశరణాలయమున్నచో నది ఋషివాటికయే యని తెలియ నగును. ఈయనాథశరణాలయము లక్షలకొలఁది రూప్యములు కర్చుపెట్టి నిర్మించినది కాదు. అమూల్య మగుసాత్త్వికగుణశక్తిచే నదినిర్మితము. ఒక్కమానవునికొఱకే యేర్పడినది కాదు. ఎనుబదినాలుగులక్షల జీవరాసుల కిందు శరణ్యము కలదు. వేటకానిబాణము వేసి యాశ్రమప్రాంతము సరఁగులనేరదు. కిరాతునివలలయూపరిసరముల నెచ్చటను బక్షులఁ బట్టదు. పిల్లి చిలుకను జంపదు. కుక్క పిల్లిపై నురుకదు. పులిలేడికి చన్నిచ్చును. ఏనుఁగు సింగముతోడ నిదురించును.

అట్టియాఋషివాటికలో నొకనాఁడు శారదరాత్రియందు షోడశకళాపూర్ణుఁడై పున్నమచంద్రుఁడు గగనమార్గమున నడి రజితతుల్య చంద్రికావృతము చిక్కఁగాఁ గురియుచుండెను. బహుసస్యతరులతలతో నిండినపృథివి శుభ్రజ్యోత్స్నాపానమున నెంతయు నేపి దేజోవికాసముతో వెలయుచుండె. అట్టియెడ నొకపర్ణకుటీరము ముంగిట వెన్నలలోఁ బచ్చికపఱచినచాపపైఁ గాషాయవస్త్రము ధరించి యొక తెల్లగడ్డపుముసలితాత దానిపై నడుము వాల్చియుండెను. పదియేండ్లలోపుబాలుఁడొకఁడు చనువుగా వచ్చి యాతాతపక్కను గూర్చుండెను

తాత:—ఏమిరా నీవు మునుపటివలెఁ గాక నీతోడివారలపై నధికారము చేయుచుంటివఁట! అందఱును సమానముగఁ సోదరులవలె నుండవలెను. గాని యిట్టిది తగునా?

బాలు:—లేదు. తాతయ్యా, మామూలుగనే యీవేళ నందఱము కలసి నముఫలకై పోయితిమి. నేనొకచెట్టుచివర కెక్క

తిని. మన "వెయ్యితమ్ముల" కన్నులనుండి యెన్నో గుర్రములమీఁద బట్టపగలు కాగడాలు పట్టుకొని విమ్మకష్టాలతోఁ బఱుగు బఱుగు న పోవుచుండుటఁ జూచితిని. వారివేషములు చాలవిచిత్రముగ నున్నవి.

తాత:—కనుక,

బాలు:—అంతలోను దిగంబడి, దిగంబడి, కండి, నాగాగ మే లొందు నడుచుచున్న నన్నాను. అనుకొన్నను మీఁది వారికిని యేదియుఁ గనఁబడలేదు. నే నిట్టైయుండి నన్నాను. నే నబద్ధము లాడుదునా? యని పట్టరాని కోపము వచ్చి యంతలోను క్రిందకు దిగిన వెనుక నెల్లవారిని పట్టుకొని కొట్టితిని. నాదితప్పా?

తాత:—(చిఱునగవుతో) లేదు. లేదు. నా చనిష్ఠ సంతతిల నిన పౌరుషము చూపితివి.

బాలు:—అందొకటి అంతయు న స్వప్నానుకం పనుచున్నా ను. నాకు సరియైనవారు లేరు. అనగా విస్మృతుడు నా యొద్దలు మూఁడుచుండును. నే నెవరిని? కథ చెప్పుము తాత. తాత యని పిలుచుటయే గాని నా కేమియుఁ దెలియుట లేదు. నాతల్లి యెక్కడ? తండ్రి యెక్కడ? అందఱు నిద్ర మాని మాయమ్మ యు చ్చిన దని యేదో యొకటినాకు జూపి యూరించు చుందురు.

తాత:—(ఇంచుక గొంతు సవరించుకొని) నాయనా! వఙ భాకరా! చాలరాత్రి యయినది. ఇంకను నీకు నిద్ర వచ్చుటలేదా! సరే చెప్పెదను. విచారింపకుమా తండ్రి! నీవెందు నెవ్వరికిని దక్కు గాదు. నీవు సూర్యాంశసంభూతుఁడవు. నీతండ్రి సర్వలోక బాంధవుఁ డగువరమపావనుఁడు, ఆదిత్యుఁడు. ఈపృధివియందు భారత్యావర్తము కర్మభూమి. కావుననే పుణ్యభూమి. చాలకాలమునుండి మహాత్ము లు మహాయోగులు నీదేశమును ధర్మప్రవర్తకులై కాపాడుచు

కాని క్రమక్రమముగ జనబాహుళ్య మధిక మగుచున్నది. శత్రుభయము వృద్ధి యగుచున్నది. [illegible] కేవలము [illegible] గోరుచున్న సర్వసంగపరిత్యాగులకు సదా లౌకికవ్యాపారములందె నిమగ్నులై యుండుట భారముగఁ దోఁచుచున్నది. కావున ధర్మపరిపాలనావిధి నేకానేకవిభజనములు. [illegible] తాము ధర్మోపదేశకులుగ నుండుట సర్వవిధముల శ్రేయస్కర [illegible] అగ్నిహోత్రుని గోరి యా మునులు గంగాతీరమున మహాయాగ [illegible]. ఆ యాగము పూర్తి యైనది. [illegible] నిన్నుఁ జన గర్భముగఁ [illegible] నేకముగఁ గొట్టుకొనవచ్చినది. [illegible] చి [illegible] మే [illegible] నేను [illegible] బాలుఁడవు [illegible] చేసికొంటిని. [illegible] ని యంతయు [illegible] తెలియవచ్చు.

బాల:— నేఁ [illegible] వ్వరిది? [illegible] దేశమును [illegible] పాలించుచు [illegible]? [illegible] పాలింతురా?

తాత:— ఈ లోకమున [illegible] సుస్థిరసామ్రాజ్య మొక్కటియు నెన్నఁడీ యుండ లేదు. ప్రస్తుత మంతట [illegible] లోకముగనున్నది. కావున నే లోకము—అందు ముఖ్యముగా భరతవర్షము—ఆర్యావర్తము—సామ్రాజ్యకాంక్ష పరితపించుచున్నది. కాని నీకు నేఁడు రాజ్యవిషయమై చింతగఁ గావలసివచ్చుచున్నదే!

బాలు:—ఆయశ్వమేధకథమును నేను బాగుగ వింటినా? కాని తాతా! అందలి కన్నిప్రశ్నలు చెప్పవలయును. నా కొకప్రశ్న [illegible]ప్పెదవా?

తాత:—[స్వగతము] అదృష్టము బయలుపడుచున్నది. మహాయోగము రాజయోగము పట్టనున్నది. [illegible] [ప్రకాశముగ] అడుగుము. ఏమి కావలెనో అడుగుము.

బాలు:—మనయందు భగవద్భక్తి గలదా? [illegible] మన స్వరాజ్యము మొదట స్థాపించి పాలించును.

తాత:—[illegible] మణి ప్రదేశము [illegible] కావలెనా?

బాలు:—[illegible] అడుగుచున్నదో [illegible] మణిమయమైన [illegible] [illegible] అనియొట్టు?

తాత:—నీ వడిగినట్లు చెప్పెదను. [illegible] కేము? చెప్పెదను. శ్రద్ధగా వినుము. సామ్రాజ్యలక్ష్మి భూలోకసంగ్రహార్థము మునుపొకప్పుడు [illegible]. ఆలక్ష్మీస్వయంవరమునకు రాజులనేకులను [illegible] రప్పించెను. ఆమె తనకంఠమునందున్న రత్నహారమును [illegible] యెవ్వనికంఠ మలంకరించిన వానిని జన్మాంతరమునందైనను తప్పక వరించెద నని బాస చేసెను. తనయెదుటి వానికంఠమున నిక్షేపింపఁబడునో యారత్నహార మని ప్రతిమనుష్యుఁడును దనయెదుటి వానితలఁ ద్రుంచెను. ఇట్టికాలమునందే పలుగురిశిరములు నేలఁ గూలెను.

బాలు:—చాలఁ జిత్రముగ నున్నది. నుంచి యారత్నహార మేమైనది? లక్ష్మి యెవరిని వరించి యున్నది.

తాత:—[నవ్వుచు] నీకొఱకై వేచి యున్నది. ఎవ్వనిని వరింపలేదు. నీవారత్నహార మెచ్చట నున్నదో గ్రహించి కంఠమున దాల్చుకొనగలవా?

బాలు:—ఆహార మెచ్చట నున్నది?

తాత:—ఒకవనములో నొకచోట మొగలిడొంకలనడుమ సన్నజాజిలతలను దగుల్కొని వ్రేలాడుచున్నది. ఆసరమున నక్షుప గినాలుగు రత్నములుకలవు. ఒక్కొక్కరత్న మొకవిద్య. అందు నా యుకమణిగ నున్న వజ్రము బ్రహ్మజ్ఞానముతోఁ గూడినకర్మయోగ ము. త్రేతాయుగమునందలి జనకుఁడు దానికధిష్ఠాత. ఆమణిహారము నెవ్వరుస్థిరముగ మెడదాల్తురో వారి నీసామ్రాజ్యలక్ష్మి తప్పక వరిం చి యనుసరించును. ఎల్లవారికి యర్హాధికారము లేనటులే ప్రతిమను ష్యుఁడు నామణిహారము ధరించుట కర్హులు గారాలరు. నిష్కళంక ము నీతియుక్తము నగు సత్ప్రవర్తనము మిక్కిలి యవసరము. జాతికు లధర్మముల కెట్టిసాంకర్యము కలుగకుండఁ గాపాడుకొను చుండవ లయును."

పదిసంవత్సరములు పూర్తిగాలేనిబాలకుఁ డీయుపదేశ మెంతవ అఱకు గ్రహించెనో చూడవలయు. తొల్లి గర్భస్థుఁడైనప్రహ్లాదుఁడు నారదోపదేశంబున హరిభక్తశిఖామణియయ్యెను. తల్లియుదరమున నుండియే యభిమన్యుఁడు తండ్రియుపదేశమునఁ బద్మవ్యూహభేద నాకౌశలము గ్రహించె. కావున నంద అకును వయసుతోఁ బని లేదు. అయినను నిజము నిలకడమీఁదఁదేలఁ గలదు.

బాలు:—తాత! జాతికులధర్మము లంటివి. అవియెట్టివి? అన్ని దేశములలో నట్టిధర్మములు లేవా! ఈశ్వరుఁడే మానవకోటి నగను సృష్టించె నందువుగద! ఈశ్వరుఁడు నిష్పక్షపాతి యని కూడఁ జెప్పుచుందువుగద.

తాత:—[సానందముగ స్వగతము] ఏమి! యీబాలకుని వాదము. [ప్రకాశముగ] వర్ణాశ్రమధర్మము లీజాతివ్యక్తిత్వమునకు లక్షణము. మానవజాతి యంతయు నొకటే. గోజాతి యంతయుఁ గూడ నొకటే. కాని గోజాతియందువలె మానవజాతియందును యంతర్భాగములు పెక్కులుగలవు. సగుణబ్రహ్మము త్రిగుణాత్మకము. సత్వరజస్తమోగుణములు మూఁడు.

బాల:—ఉపమానమే సుబోధక మగుచున్నది. తెలిసినది. ......ఎంతనిశ్శబ్దముగ నున్నది. (యించుకప్రక్కకుఁ జూచి) వెన్నెలరంగు తాతా! తెలుసా? ఎఱుపా?

తాత:— తెలుపే.

బాలు:—ఆమఱ్ఱిపైనుండి యొఱ్ఱనివెలుఁగగుపడుచున్న దేమి?

తాత:—[అటుచూడకయే] ఏదేని యడవి సెగులబడుచున్నది కాఁబోలు—పులులు సింహములు నొకవేళ పెడరి పఱు గెత్తుకొని వచ్చునేమో నీవులోనికిఁబొమ్ము పఱుగుము. [illegible] తిరిగినది. నక్షత్ర మిదిగోఁ ప్రక్కకు వాలినది.

బాలు:—అదిగో పొగకూడఁ గనుపడ వచ్చుచున్నది. జనులసందడి యగుచున్నది. అయ్యో స్త్రీలు! బాలురు! వృద్ధులు బొబ్బలు! వినవచ్చుచున్నవి. చూడుఁ డిదిగో యెవ్వరో గుంపులుగుంపులుగ నిటుఁ బఱుఁ గెత్తుకొని వచ్చుచుండిరి.

తాత:—(తటాలున లేచి నిలువఁబడి) ఎవరో రాక్షసులు ఋషివాటికకు నిప్పంటించిరి. అందఱు చెల్లాచెదురై పాఱిపోవుచున్నారు. ఇక్కడ నిలుచుటకు సమయము కాదు."

ఇంతలో ఋషికుటుంబములు మండుచున్నకుటీరములు విడిచి తాళపత్రగ్రంథములు నెత్తినిఁ బెట్టి మోసికొని పఱు గెత్తుకొని వచ్చి ప్రభాకరునివసనము చేరిరి.

ఒకముని:—అన్నా ? యేమి మనగతి.

తాత:— మన కేమి? వనాంతరము చూచుకొందము.

ఒకశిష్యుఁడు:—గురూ ! యవనుఁడు నానెత్తిమీఁది పుస్తకములకు నిప్పంటించెను. మండిపోవుచున్నవి. నాతలవెండ్రుకలుగూడ కాలిపోవుచున్నవి.''

ఇట్లు కేక లిడుచుండెనేగాని శిష్యుఁడు గ్రంథములు క్రిందఁ బెట్టఁడుగద ! ఏమిశిక్షణ ! సైన్యాధిపతియాజ్ఞసైనికుఁ డింతవిధేయతతో నిర్వర్తించునా? కాని యాగురువు వే ఱొకచోట యవనునిచే దెబ్బ తిని ప్రాణములు విడిచెను.

ప్రభా:—''భయములేదు గర్గా ! పాఱిపోకు జాబాలీ ! అత్రీ! అగస్త్యా ! నామాట వినిపించుకో రేమి? అమ్మా శత్రువు సరకట్టుచ మడలకుఁడు.''

కాని యవనాశ్వకదంబము పఱు గెత్తుకొని వచ్చుచున్నది. ఋషులు సకుటుంబముగ వనాంతరమునకుఁ బఱుగెత్తుచుండిరి. ప్రభాకరునివాక్యము లెవ్వరును వినఁజాలకుండిరి. అందఱు నాస్థలమును వదిలివేయుచుండిరి. చెట్లయాకులు జవ్వమని కాలిపోవుచున్నవి. కళకళారావములు. చిటపటలు. నిద్రనుండి యులికపడి పక్షులన్నియు లేచి యాకసమున నిరాశ్రయములై వలయములు తిరుగుచు వాపోవుచున్నవి. మృగము లన్నిదిక్కులకుఁ బఱు గెత్తుచున్నవి. పైకప్పు గోడలోనికిఁ గూలి నేలపై నాలుగుగోడలమధ్యను మండుచున్నది. అంతయు వట్టముగ పొగయలముకొన్నది. కంటి కేమియుఁ గనపడుట లేదు. నాశనచిహ్నములగుభయంకరధ్వనులుమాత్రము చెవులకు వినవచ్చుచుండెను, ప్రభాకరుఁడుమాత్రము వెనుకడుగు వేయలేదు. అంధుఁ డన్నుఁ విడిచి పోయి రనికూడ నాతనికిఁ దెలియదు. పొగ యంతదట్టముగ నున్నది. చేత నొకదండము ధరించి శత్రుసంహార

మున కెదురు చూచుచుండెను. కట్టకడ నున్న హోమధేనువుల మెడ తాళ్ళిటిని విప్పినవారు లేరైరి. పొగ యించుక తగ్గుచున్నది. ప్రభాకరుఁడు తోడన చావ మిగిలియున్న గోవులను లేగలను విప్పి సంరక్షించుచుండెను. ఇంతలో యవనదళ మరుగుదెంచెను. ఇంక నెవ్వరైన నా ప్రాంతమున ప్రాణములతో మిగిలిరో లేక వారిశాస్త్రము లెవ్వియైన దొరకు నేమోయని యవనులు ప్రతిస్థలమును వెదుకుచుండిరి. తల్లి వెనుకఁ దానుగూడ బలము గెత్తెఁ దొందరతో గింజుకొనుచున్న లేగ మెడ త్రాటిని బల మంతయు వినియోగించి విప్పుచున్న ప్రభాకరుఁడు వారికంటఁ బడెను. వెంటనే వా రాతనిఁ బట్టుకొనుటకు వేగముగ మీఁదికి వచ్చిరి. తోడనే బాలకుఁ డయ్యును జంకక, యొకకట్టుకొయ్య నూడఁబెఱికి వారిమీఁది కేత్తెను. రెండవచేతితోఁ గన్న త్రాఁడు పుచ్చుకొని యనసుఁ దెక్కినగుఱ్ఱము ముఖముపై గట్టిగఁ గొట్టెను. ఆదెబ్బతో గుఱ్ఱము తనముందుకాళ్ళను రెంటిని బైకెత్తి త్రొక్క వేయవలె నని ముందునకు వచ్చెను. ఇంతలో మఱికొంద ఱు యవనయోధులు గుఱ్ఱములఁ దిగి వచ్చి వెనుకనుండి వానిని బట్టుకొని కాలుసేతులు కట్టివేసి తమనాయకునియొద్దకుఁ గొంపోయిరి. "ఓరీ నీ పేరేమి?" అని నాయకుఁడు యవనభాషను బ్రశ్నించెను. బాలుఁ డుత్తరముచెప్పక నిర్లక్ష్యముగఁ జూచుచుండెను. అంతట యవనయోధులు బాలునిధైర్యసాహసములు తాము చూచి నది చూచినట్లుగ వర్ణించి చెప్పిరి. అంతట నాసంఘములో నున్న యొకయార్యుఁ డీవలకు వచ్చి "ఓరీ! బాలక! నీ వెవ్వరివని యవన ప్రభువు లడుగుచున్నారు." అని సంస్కృతమునఁ జెప్పెను.

ప్రభా:—నే నెవ్వరినో చెప్పెదను గాని మీ రార్యులు కారా?

ఆర్యు:—ఆర్యుఁడ నే దాని కేమిగాని నాయకుఁ డడిగిన ప్రశ్న

శ్నకు జవాబు చెప్ప వేమి? లేనిపోని పెంకెతనము చేయక వినయముగ మాటలాడి ప్రాణముఁ దక్కించుకొనుము. కుఱ్ఱవాఁడవు. ఇంకను బదికాలములపాటు బ్రదుకదలఁచినవాఁడవు.

నాయ:—ఆర్యా! సదుత్తరము చెప్పుట కిచ్ఛగింపఁడా!

ఆర్య:—బాలకా నాయకులు కోపము చెందుచుండిరి. వెంటనే సవినయముగ సమాధానము చెప్పికొనుము.

బాలు:—నన్ను పరిభాకరుఁ డందురు. నాయ దీయార్యావర్తము. నే నార్యుఁడను నా తాత మహారాజమాన్యముక్రిందట నీవాటిక నేఁటివరకు సుఖముగ నున్నది. కాని నేఁడు వచ్చి దానిబుగ్గిచేసిన యీనాయకుఁ డెవ్వరో యేలదానిని ధ్వంసము చేయవలసివచ్చెనో నాకుఁ దెలియదు. ఆసంగతి నే వినఁగోరుచుంటిని.

ఆర్య:—పరిభూ! ఏఁడిచ్చటి యొకిఋషిపుత్రుఁడు బాలుఁడు అజ్ఞుఁడు లేనివోఁ దామెప్పరని భయములేక యట్లగ సాహసించునా? మీరుమిక్కిలి యీవాటికను బుగ్గిపాలు చేసినకారణము కూడఁ దెలియవలె నఁట. వాఁడు కుఱ్ఱవాఁడు. క్షమింతురని నా ప్రార్థన.

నాయ:—"బాలకా! మెలంకిమ్ము. వానిబంధములు ఛేదింపుఁడు" సేవకు లట్లు చేసిరి. పరిభాకరుఁడు గంభీరసింహాగమనముతో నాయకుని సమీపించెను. నాయకుఁడు వచ్చియు రాని సంస్కృతంబున బాలునితో నిట్లు ప్రసంగింపఁ దొడఁగెను.

నాయ:—నిన్నుఁ జూచిననాకుఁ జాలవిచారముగ నున్నది. నీవయ స్సెంత?

బాల:—నాకుఁ బదియేండ్లు నిండలే దన్నాఁడు మాతాత. మను వీ నేల కట్టి పట్టిరి? మావారికుటీరముల నేల మంటఁగలిపిరి? మా రెండ తెవరు? మిమ్ములనెవ్వరీపని చేయుమనిరి? ఇట్లు చేయు

టపలప మావారంద రెక్కడకో చెల్లాచెదరై పోయిరికద. తల్లి దండ్రులుఁ గానక బిడ్డలు చెట్లక్రిందఁబడి యిప్పు డెట్టుల నేడ్చు చుండిరో! వారిని వారితలిదండ్రులకడఁ జేర్చువా రెవరు? ఇంత మంది యుంటిరికదా! వెంటనే పోయి కొంద ఱీపాటియుపకారము చేసిపెట్టరాదా? నేనే వెళ్లి యాపనిచేయుదును గాని మీరు నా కాలు సేతులు గట్టిగఁ గట్టుటలో నా రెండుగుత్తులు నా రెండుమణికట్లు బెణికినవి. మీరు నన్నెందులకుఁ గట్టిరి.

నాయ:—నీవు వారిగుడ్డమును దాఁటితో గట్టిగఁ గొట్టితి వఁట కాదా? దానికంటె వెంట నూరక నీ వెట్లు కారుచున్నదో చూడుము.

బాలు:—ఆవిరిఁబట్టి బట్టతో నా ముక్కు వెంటనే కట్టును. [అని తన పైబట్ట తీసి యొత్తబోవుచుండ]

నాయ:—అక్కఱలేదు. ఆపని వారు చూచుకొందురులే. కాని నీవు దానిని మొదట యెందుకు కొట్టితివి?

బాలు:—నేను మొదట కొట్టలేదు. వాఁడే మొదట మా ఋషిపల్లెకు నిప్పు పెట్టిరి. అప్పుడుగూడ మావారు మీమీఁదఁ దిరుగఁబడలేదు. శాంతముగ నీస్థలమును విడిచి వేఱొకచోటికిఁ బోవుచుండిరి. వారు గ్రంథములు నెత్తిమీఁదఁ బెట్టి మోసికొని పోవుచుండగా మీలో నొకడు నెత్తిమీఁది పుస్తకములకు నిప్పు పెట్టెనఁట. పాపము! వానితలవెండ్రుకలుగూడఁ గాలిపోయెను. ఈదుండగము చూచి నేను మిమ్ముల నరికట్టుట కందఱి నాఁగుమంటి. కాని మావారు మీతోఁ జేయిచేసికొనుట కిష్టపడలేదు. సరే పోనిమ్మని నేనావులు దూడలు మంటలో మ్రగ్గిపోకుండ విప్పుచుండఁగ నన్నుఁ బట్టుటకుఁ బదిమంది గలిసి వచ్చిరి. అందు దానివలె నేనపుడు వాపోదునా! చేత నున్న త్రాటితోఁ గొట్టితిని.

ఆసమయమునఁ జేతకానివారివలె నక్రమముగ వెనుకనుండి వచ్చి నన్నుఁ బట్టుకొనిరి. న్యాయమది తప్పా? ఇదంతయుఁ జేయుట మీకిష్ట మా? మీరే యీపాపమును నన్నుఁ జేయించితిరా?

ఆర్య:—పిట్టకొంచెము కూఁత ఘనముగా నున్నదే.

నాయ:—సరే జరిగిన దేమో జరిగినది. నీవు చాలఁ దెలివి గలవానివలెఁ గనఁబడుచుంటివి. ఇఁక ముం దేమిజరుగనున్నదో గ్రహించితివా?

బాలు:—నాకుఁ దెలియదు. యేమిజరుగును?

నాయ:—మేము యవనులము. మీకు శత్రులము. మీ యార్యావర్తముపై దాడివచ్చితిమి. ఇప్పు డార్యావర్తము మావశమై యవనాక్రాంత మైనది. మీ దేశమునుండి ధనము పశ్వ మాకుఁ బ్రతివీరులై నిలచినవారును మా దేశమునకు దీసికొని పోవుచు న్నాము. నీవు మావీరులతో నెదుర్కొని పోరాడితివి. కనుక నీవు వారిచేఁ గట్టబడితివి. ఇప్పుడు నీవు మాఖైదీ వైతివి. ఇదిగో నీయూర్యుఁడు మమ్ములనే శరణుచొచ్చెను. మాకు సాయముఁ జేయుచుం డెను. ఇతనియెడ మేము కృతజ్ఞులమై యుందుము. సమయము వచ్చినప్పుడు ప్రత్యుపకార మొనర్చెదము. నిన్నుఁ జూచిననాకు జాలి యగుచున్నది. నిట్లువీగి యూమరణాంతము చెఱసాల నేల యుండెదవు. నీవు చేసిన తప్పిదమునకు పశ్చాత్తాపపూర్వకముగా చెప్పికొని నీయూర్యునివలెనే నీవు మమ్ము శరణుచొచ్చెదవో నిన్నుఁగూడ బందినుండి విముక్తునిఁ జేసెదము. గౌరవించెదము. సమయము వచ్చినప్పుడు ప్రత్యుపకారము చేసెదము. నీవు బుద్ధిశాలివి. ఒకవేళ నీవే యార్యావర్తమునకుఁ బట్టభద్రుఁడవు కావచ్చును ఆలోచించుకొనుము.

బాలు:—మీ దేశముపైఁ బరు లెవ్వరైన నొకవేళ నాక్రమించి దండెత్తి రనుకొనుఁడు. అప్పుడు మీరుమాత్రము మమ్మెదిర్చి పోర

కుందురా? అట్లు పోరాడకుండుట ధర్మమా? దేశద్రోహము కాదా? మీరు పోరాడితిరి కదా యని మిమ్ములను మేము నేరస్థులుగాఁ బరిగణించుతుమా? అట్లు చేయుటకు మాతాత యెన్నఁడు నంగీకరింపఁడు. అట్టిచో నాచేసినది మాత్రి మధర్మ మెట్లైనది. నేను క్షమార్పణ చెప్పవలసినయకార్య మేమిచేసితిని. శత్రువునకు దాసోహమనుట క్షత్రియున కధర్మ మని చెప్పుదును. నే నట్టిపని చేయఁజాలను చేయను. ఏమయినఁ గానిండు.

నాయ:—సరే భటులారా వీనికిఁ దిరిగి సంకెలలు తగిలింపుఁడు. వీనివిషయమై మహారాజుగారె యోజింపఁగలరు. భటులు తిరిగి ప్రభాకరునకు సంకెలలు తగిలించిరి.

ఆర్య:—డింభకా! తెగనీలుగుట కట్టిబెట్టి యిప్పుడైనను మించినది లేదు. బ్రతుకుఁదెరవు చూచుకో. నీవే మహాశూరుఁడవనుకొనకు. మే మందఱమును గాజులు తొడిగించుకొనలేదు. చూడుము గాజులో—మ ఱొకటో నీచేతులకే తొడుగుచుంటిరి గాని నాచేతుల కేమియు లేవు. ఇటు చూడు.

ఒకభటుఁడు:—(రహస్యముగ) పాప మంతగట్టిగా బిగించకురా లేఁత చేతులు.

రెండవభటుఁడు వదులుచేసెను.

ప్రభా:—(మందహాసముతో) భయము లేదు. మీ కెట్లాజ్ఞ యైన నట్లే జేయుఁడు.

నాయ:—వీనినిగూడ "పద్మని" "చంద్రహాసుఁడు" "ప్రతాపుఁడు" మొదలగువారితోఁ జేర్చి తీసికొని రండు. [ఆర్యుని దిక్కు మొగంబుచు] దురదృష్టవంతుని బాగుచేయువాఁ డుండునా?

ఆర్యు:—ఎవరియదృష్టమునకు వారే కర్తలు. నేనుగూడ చెప్పి చూచితిని. కుఱ్ఱకారునకుఁ బొగరు పచ్చికాయకు వగరు నమ్మనినఁ బోదు.

నాయ:—ఇంక మనము గంగాతీరమును వదలి వెనుకకు మరలి సింధుతీరమున కరుగవలెను.

ఒక్కసారి జయఘోషలు మిన్నుముట్టె. భేరీమృదంగాదివాద్యములు మ్రోసె. హయహేషలు చెలంగె. ఫౌజు బారులు దీరి నిలిచెను. త్రుటికాలములో గుఱ్ఱపుడెక్కలు కదముచప్పుడు దూరము నుండి వినఁబడుచుండెను. భూమ్యాకాశముల కొక్కతెర వేసినట్లు ధూళి క్రమ్ముకొనెను. యవనదళము సింధునదీతీరమును జేరుచున్నది. వెనుక దేశమెల్ల శ్మశానతుల్యము చేయఁబడుచున్నది. ధనమును గొనిపోవుచున్నది. శాస్త్రములను బట్టికొని పోవుచున్నది. చేఁజిక్కినవీరుల నెల్ల బంధించికొని పోవుచున్నది. అన్నిటికంటె ముఖ్యముగ వరప్రసాదుని బ్రిభాసుని గొనిపోవుచున్నది. తెల్లవారినతరువాత జొంపములేళ్ళు తిరిగి వచ్చి మొండిగోడలలోఁ దమనెచ్చెలు లుందురేమో యని యాశతో వెదకుచున్నవి. అనుదినము మెత్తనిపచ్చిక చిగుళ్ళు నోటికందిచ్చెడిఋషికుమారులఁ గానక మృగశాబకములు బెంగగొని నీరు మేఁత మాని కృశించుచున్నవి. కొన్నిలేగలు తల్లులఁ గానలేక పాలులేక చచ్చిపోవుచున్నవి. కాని రెక్కలు కాలిపోనిపక్షులుమాత్రము క్షేమముగ వేఱుస్థలమున వృక్షముల నాశ్రయించినవి. మఱునాఁ డుదయమున గంగాతీరమున స్నానఘట్టమునందు నిశ్శబ్దముగ భయంకరముగ నున్నది. వృక్షతలమునందలి వేదిక లన్నియు నలికినవారును ముగ్గుపెట్టినవారు లేక కలకలలాడుట తప్పి పాడుపడిన ట్లుండెను.

3

యవనభూమి భోగభూమి అది కర్మభూమి కాదు. అచ్చట నార్యావర్తమునందుఁబోలె వర్ణాశ్రమధర్మనిర్ణయము మతసాంప్రదాయా

నుసారముగ లేదు. జను లందఱును సోదరభావమునఁ గలిసి మెల
సి తిరుగుచుందురు. ఐహికసౌఖ్యము వారిపరమావధి. దానికి వల
యుఁ ప్రయత్నము లన్నియు దీక్షతో సలిపి యెన్నియో సౌకర్య
ములు చేసికొందురు. అచ్చటిస్త్రీలకు ఘోషాపద్ధతి లేదు. పురుషు
లతో ధారాళముగఁ గలసి మెలగవచ్చును. పాడవచ్చును. నృత్య
ము చేయవచ్చును. రజస్వలానంతరవివాహము విధవావివాహమును
దూష్యములు కావు. మద్యమాంసము లెవ్వరికిని నిషిద్ధములు కావు.
అదిమన దేశముకంటె శీతలప్రదేశము కావున జనులు దీర్ఘశరీరులు
గను, దృఢకాయులుగను శ్వేతవర్ణులుగను మిక్కిలి సుందరముగను
నుందురు.

యవన దేశాధీశుఁ డగు సలకసుందరుఁ డార్యావర్తముపై దాడివె
డలి తనపటాలములతో వచ్చి తనకాప్తుఁ డైన సామ్యూనితో ముచ్చ
టించు చుండెను.

అలక:—మిత్రమా! కమలాకాంతా! పదిసంవత్సరములు
కావచ్చినది. ఎన్నిసారులైన నుప్పెనకెఱటమువలె ముందునకుఁ
బోవుటయుఁ దోడనే వెనుకకు మరలవలసి వచ్చుటయుఁ సంభవించు
చున్నదే కాని యచ్చట స్థిరముగా రాజ్యము స్థాపించుట సమకూడ
కున్నది. ఏమికారణమో తెలియకున్నది. చాలఁ జిత్రముగ
నున్నది.

కమల:—సైన్యాధిపతు లేమిచెప్పుదురో.

అలక:—ఏమిచెప్పుట కేమున్నది. సైన్యము నిరాఘాట
ముగ నెంతదూరమైన బోవుచుండును. కాని యేమిలాభము. యు
వనుఁ డాభూమిపై నిల్చి యున్నంతకాలము నెవ్వరును సస్యము
వేయరు. ఇండ్లలో నున్నపట్టున నుండి కాపురము చేయరు. మేము
న్నచోటికిఁ జుట్టును బదిమైళ్ళు ఖాళీ చేసి లేచిపోవుదురు. ఎవ్వఁ

డైన నొకరాజుకలఁ డేమొ వానిని జయించిన దేశము లొంగుపాటు నకు వచ్చుననిన నట్టియేలికయుఁ జూపట్టఁడు. అట్టిపరిస్థితులలోఁ జేయవలసిన దేమి? ఆర్యుల నెల్లఁ బలనరకి భరతఖండము మేము స్వాధీనము చేసికొనవలయు. లేదా యమితవ్యయము కాకుండ దో డనే తిరిగి రావలయు. కాని యీయార్యుల నెవరు నడిపించు చుండిరో?

కమలా:—హైందవసమాజముయొక్క కట్టుపాట్లతిచిత్ర ములే. దానిని సన్యాసులును, ఋషులును, యోగులును నడిపింతురు. వేదశాస్త్రములు వారికి ప్రమాణములు.

అలక:—అవును నేనటులే వింటిని. వారి కెట్టిమైహిక వాంఛ లుండ వటకాదా? ఎట్లయినను వారిని మనముసామమున నో దానముననో భేదముననో వశపఱచుకొనవలసిన దని చెప్పి చూచితిని. తుదకు వారు నయముననుభయముననుగూడ లొంగువారివలెఁ గనుపింపలేదు. వారి శాస్త్రములనెల్ల గొల్లగొట్టి తెప్పించితిని. ఇచ్చటపండితులకు వేతనము లిచ్చి వానిసారము తీయించుచుంటిని. ఈసాధనమున వారిని వారిసంఘమునుగూడ వశపఱచుకొనవలె నని ప్రియత్నించుచుంటిని.

కమలా:—బాగుగనే యున్నది. పురుషప్రయత్నము చేయవలసినదే కాని భారతసామ్రాజ్యము వశపఱచుకొనుటకు...

అలక:—మాయొద్ద నున్నబలము చాలదా?

కమలా:—సామ్రాజ్యము సుస్థిరముగ స్థాపించుట కెంతబలమున్నను జాలదు.

అలక:—మఱి యేమి యుపాయము?

కమలా:—ఉపాయ మొకటి యున్నది—కాని—నేను—

అలక:—చెప్పరానిదా? నాకు ఇదివరలో తునకిరువురి నడు

ము నెట్టి రహస్యములు లేవనుకొనుచుంటిని. రంజని నిజముగ యదృష్టవంతురాలను కొంటిని. ఆపె భరతసామ్రాజ్ఞి యగునని యే తలంచుచుంటిని. నీవింకను ‘ కాని ’ యందువనుకొనలేదు.

కమలా—మీరు వేఱుగఁదలఁపవలదు. నే నాపరమరహస్యమెఱిఁగింపఁగలను. కాని దానిని నిర్వహింపఁజాల నని చింతిల్లుచుంటిని. భరతఖండమున నొకవనములో నొకచోట మొగలిపొంకల నడుమ సన్నజాజిలఁతలలో నగుల్కొని మణిహారమొకటి వ్రేలాడుచున్న దఁట. దానిని గంఠమున ధరింపఁగలవాఁడు భరతసామ్రాజ్యమును స్థాపింపఁగలవాఁడగును. ఈవిషయమాప్రభాకరుని తాతవానికి తెలుపుచుండఁగా నొకరాత్రి నేనువినుట తటస్థించెను. ఆమణిహారమెచ్చటనున్నదో వెదకింపవలయు.

అలక:—నాకిది బహువిచిత్రముగఁదోఁచుచుండును. ఒకరాత్రిలో నొకలతలో నొకపుష్పములో నే మేమోమహాత్మ్యమున్న దని చెప్పుకొందురు. ఈవిషయమున నార్యులు పిచ్చి వారనియె నానమ్మకము.

అలకసుందరి యిట్లనుచుండఁగనే వేషభూషాలంకృతయై రాజకుమారియగు రంజని వారికడ కరుదెంచెను.

అల:—ప్రియకుమారీ! ఏమమ్మ, నీయభిప్రాయ మేమి? ఆర్యులొక్కొకయెడఁ గేవలము పిచ్చివారుగఁ దోఁచుచుందురు కాదా?

రంజ:—లోకమునకు వెఱ్ఱివాఁడుమతిభ్రష్టుఁడుగఁగానుపించు వెఱ్ఱివానికి లోకమంత యుపిచ్చిదిగ కనుపించును.

అల:—కావున నార్యులాచారములు, నభిప్రాయములన్నియు గౌరవనీయము లనియే తలఁతువా?

రంజ:—గౌరవనీయము లగునో కావో చెప్పలేనుగాని మన

హారము లగుటమాత్రము నిశ్చయము. నాకెప్పుడు నవిచూడవలె ననుచుచ్చ టగుచుండును.

అలక:—కావుననే కాంబోలుయువనపరిచారికలనెల్లఁదప్పించి, నీయంతఃపురమును నార్యనారులతో నింపుచుంటివి. నీవు సదా మంతనప్రియవు. సరేకాని భారతసామ్రాజ్యము స్థాపించువిషయమున నేదో మణిహారమున్నదనియు నేదో వారి కొకకథయున్నదఁట. అది నీ వెప్పుడైన వింటివా?

రంజ:—లేదు! లేదు! ఏమది? మణిహారమా?

కమలా:—మనచే ఖైదీగఁ దీసికొనరాఁబడినప్రభాకరుఁ డను వాఁ డావిషయమును విశేషముగ నెఱుఁగును. అతనివలన నీరహస్యము వెల్లడి కావలెను.

కమలా:—అవును. ప్రభాకరుఁ డనుపేరు వింటిని. అతడు మిక్కిలి రూపసి యఁట. తేజస్వి యఁట. మఱి వాఁడేము దార్యావర్తమున సామ్రాజ్యము స్థాపించుటకే యవతరించెనని కూడ వారు చెప్పుచుందురు. నాకామాటలు వినినప్పు డెంతయో నవ్వు వచ్చుచుండును. జాలి కలుగుచుండును.

అల:—అట్లయిన నాప్రభాకరు నిటకు రప్పింతుమా?

రంజ:—నాకును వాఁ డెట్టు లుండునో చూడవలె నని యున్నది.

కమల:—అదియే కార్యము.

అల:—ఎవ రక్కడ?

సేవకుఁ డొకఁడు తోడనే ప్రవేశించి మోకాళ్ళపై నిలచి, తల వంచి కుడిచేతితో భూమిని దాఁకి యటనుండి నెమ్మదిగ చేతి నెత్తి నెన్నుదురు చేర్చి మిక్కిలి వినయముగ సలాము చేసి నిలువఁబడి యాజ్ఞకై వేచి యుండెను.

అల:—[సేవకుని కొకచీటి నిచ్చి] దీనిని గొనిపోయి రాజకీయపుఁ జెఱసాలాధికారికిఁ జూపి, ప్రభాకరుఁ డనువాని సగౌరవముగ నిటకుఁ దీసికొని రమ్ము.

సేవకుఁడు చిత్త మని వెడలిపోయెను.

అల:—అతఁడు వచ్చినవెంటనే మన మహారాణిగారి నెట్లు మాట్లాడవలెను. సరాసరిగ యీమణిహారవృత్తాంతము నీ వెఱింగిన దంతయు చెప్పెదవా లేదా యని యడిగి బెదరించిన వాఁడు రహస్యము బయటఁ బెట్టునా?

కమలా:—బెదరించిన బెదరువాఁడు కాఁడు.

అల:—అవును. వాఁడు మిక్కిలి ధైర్యసాహసౌదార్యసంపన్నుఁడఁట. అంతియోకుఁడు వానినిగురించి చాలఁ జెప్పినాఁడు. వానిని నయమున సాధింపవలెను గాని వేఱుమార్గము లేదు.

కమలా:—స్నేహధర్మమున వానికడనుండి మెల్లగా రహస్యము బయటకు—

అలక:—ఆభార మంతయు రంజని వహింపఁగలదు.

కమలా:—"నాకదంతగా సూచించుటచే నని" తనలోఁ దనుకొనును. ప్రభాకరుని సగౌరవముగా రాజసేవకుఁడును జెఱసాలాధికారియుఁ గొనివచ్చి, యలకసుందరుని మ్రోల దిగవిడిచి రాజాజ్ఞఁ బొంది పోయిరి.

అలక:— ప్రభాకరా! నీ కిదె మా స్వాగతము.

రంజ:—సోదరా! ఇటు రమ్ము నాచెంత నీయాసన మలంకరింపుము. (తండ్రివంకఁ దిరిగి) ప్రియజనకా! ఇట్టికుసుమగాత్రునిఁ జెర నుంచుటకు మీ మన సెట్లొప్పె.

ప్రభాకరుఁ డేమియుఁ బలుకక, యూరక యందఱమొగములను జూచుచు నిలువబడి యుండెను. రంజని లేచి యాతనిచేయి తన

రెండుచేతుల సంధించి మెల్లనఁ దీసికొని వచ్చి తనసరస నొకసోఫాపైఁ గూర్చుండఁ బెట్టెను.

అల:—ప్రభాకరకుమారా! ఇంతవఱకుఁ గొంత తెలిసియుఁ గొంత తెలియకయు నీకుఁ గష్టము గొడఁగూర్చితిని. ఆఖేదము నీ మనమున నిలిచి యుండనీయకుము. ఇదిగో నాముద్దులరంజని నిన్ను సోదరా యని పిలుచుచున్నది. నాకును బుత్రసంతతి లేదు. నీ కొక ప్రాసాదమును బ్రత్యేకముగ స్థిరపఱిచితిని. నీ వందుసుఖంబుగ నుండవచ్చును.

ప్రభా:—ఇది నిజమా? కల్లయా? నేఁగలఁ గాంచుచుంటినా?

కమలా:—వత్సా! లేదు. లేదు. ఇది సత్యము. ఈరంజనీ దేవి పట్టువలన యవనాధీశుఁడు తనపట్టిముద్దు చెల్లింపకఁ దీరక నిన్నాచెరనుండి విముక్తినిఁ గానించి నీ కీర్తివైభవము కలుగఁ జేయుచున్నాఁడు.

ప్రభా:—మన మిదివఱ కెన్నఁడో కలిసికొన్నట్లున్నదే! లేదు. ... కాని యవనరాజకుమారీ! ఈమురదృష్టవంతుఁ డగుదీనునిపై నీ కింతకటాక్షము కలుగుటకు నే నేమిపుణ్యము చేసితిని. ?

రంజ:— అన్నివిషయముల సావకాశముగ మాటలాడుకొన వచ్చును. ముందు నీకు మిక్కిలి యాకలిగ నున్నటు లున్నది. లోనికిఁ బోవుదము రమ్ము.

అని ప్రభాకరుని లేవఁ దీసి యాతనిచేయి బట్టుకొని సవిలాసముగా లోనికిఁ గొనిపోయెను. తోడనే యలకసుందరుఁడుకూడఁ దన కొఱకై దండనాథులు వేచి యుందు రనిచెప్పి కొలువుకూటమునకుఁ బోయెను.

కమల:—స్వయంకృతాపరాధమున కెవరి నేమందును? నారంజని ప్రభాకరునితో నంతమచ్చికగ నుండుట చూచి నే నోర్వఁజా

లను. నాప్రాణయ ముడికి పోవుచున్నది. నాకన్నులు మూసిపోవుచున్నవి. రంజని నాయది. ప్రభాకరునిది కాదు. కానేరదు. కానీయను. భారతసామ్రాట్టును నేను. సామ్రాజ్ఞి యామె" అని యనుకొనుచుఁ దానుకూడఁ గొలువుకూటమును జేరెను. ద్వారమువెలుపల రాజసేవకుఁడును, చెరసాలలోనిపహారాజవాను నిట్లు మాటలాడికొనుచుండిరి. ✓

జవా:—అందఱి మొగాలు దిగాలుపడి యుండేవి. గాని వీని ముఖమువూత్రము నవ్వుతూన్నట్లే కనబడేది.

సే:—విచారము లేదు కాఁబోలు.

జవా:—విచార మేమిటి? రాజులా కూర్చునేవాఁడు ఒకనాఁడొకసాహసము చేసినాఁడు. తన కెదురుగదిలోఁ బద్మిని యనునామె పెట్టబడి యుండెను. నాఁటిరాత్రి నల్లతాచు బాగుగ రెండుబారలు పైగ నున్నది. పిల్ల యున్నగదిలోనికి దూరు చున్నది. వెంటనే యాతఁడు దానితోఁక పట్టుకొని లాగెను. తోడనే యది వెనుకకు దిరిగి యాతనిగదిలోనికి పడగవిప్పుచు దుమికెను. వెంటనే తనపై యుత్తరీయమును దీసి యాపడగపైఁ బడవేసెను. దానిని గాటువేయుగాఁ గోరలందుఁ జిక్కుకొనెను. కండ్లమీఁద గుడ్డపట్టుముగ నున్నది. సగము లోనికి సగ మీవలకు చాలకములమధ్యనుండి కొట్టుకొనుచున్నది. ఆయలుకుడు విని బాలిక యులికిపడి లేచి భయముచే నేడువ సాగెను. ఆసందడి విని మేము వచ్చుసరికి బాలుఁడు "అమ్మా భయము లేదులే. భయము లేదు. యేడువ కని" యాబాలిక నూఱడించు చుండెను.

సేవ:—అబ్బ యెంత యుపాయము చేసినాఁడు?

జ:—ఆపిల్లను రక్షించెను. తన్నుఁ గాపాడుకొనెను. ఆతని చర్యలు గుణములు యెన్నిరాత్రులు చెప్పికొనినను తరుగవు. తనిఖీ

తీరదు.—ఇటుపై నీవే చూచెదవుకదా స్వయముగ-వానిని తెలిసా లనుండి రాజప్రాసాదమును జేర్చుట మాదురదృష్టము. మీయదృష్టము. నేఁబోయెద. తీసికొని రమ్మన్నవిశేష మేమో యని యచ్చట నాస్నేహితులు నాకొఱ కెదురు చూచుచుందురు.

నే:—నేనును రాజప్రాసాదము మానూతనప్రభువుగారికై యలంకరింప వలయును. అయ్యో! యేమంటిని అనరానిమాటంటిని

జ:—సరే! దాని కేమిలే. యని పరిహాసము లాడుకొనుచు వారిరువురుఁ దమనియమితకార్యము లొనర్చుటకుఁగా నాప్రదేశము వీడిపోయిరి.

౪

సూర్యోదయ మగుచున్నది. రాజప్రాసాదోపరిభాగ మరుణకాంతులపూఁతలచే మెఱుఁగెక్కి శోభాయమానముగ నుండెను. పూర్వదిక్కున రంగురంగులబెడగొండలు మనోహరముగ నుండెను. పక్షు లన్నియుఁ గిలకిలారావములు చేయుచు శ్రేణులుగట్టి నభోంతరాళమునఁ బఱుఁగు లిడుచుండెను. పొగమంచంతయు నంతరింపఁ బ్రభాతవేళఁ బ్రకృతి యభ్యంగన మొనర్చినటుల నినుమడి[illegible]టలా[illegible]వికాసములతో మెఱయుచుండెను. నూతనజీవనము న[illegible]నవికాసము ప్రతివృక్షమునందును. మొక్కయందును. లతయందును. బువ్వునందును. బందునందును—వానిపై నిలచియున్న హిమబిందువునందును.—వానిలోఁ బ్రతిఫలించుచున్నయరుణకిరణములందును.-నిండి నిబిడీకృతమైపొంగి పొరలుచున్నవి. వినీలాకాశము నిర్మలమై వికసితనీలోత్పలమువలె వెలయుచుండెను. ప్రకృతిసతి చేతిముకుర మననొప్పు సరోవరజలములం దీరామణీయక మంతయుఁ బ్రతిఫలించుచుండెను.

అట్టిసమయమున రంజనీప్రభాకరులు ప్రాసాదమును వీడి యుద్యానవనముఁ జొచ్చి మెల్లగా నడుచుచు నీసరోవరతీరమును డాయుచుండిరి.

ప్రభా:—యువనరాజకుమారీ!...

రంజ:—అట్లు పిల్చిన నేఁబలుకను.

ప్రభా:—రంజనీ

రంజ:—నీవు నన్ను బేరు పెట్టి పిలుతువా?

ప్రభా:—సోదరీ!...

రంజ:—(స్వగతమున) నా కీసంబోధనముగూడ సంతసకరముగఁ దోఁచుట లేదు.

ప్రభా:—చూచితివా! ఈగడ్డిపూలు నీమృదుపాదస్పర్శనెంతయాతురతతోఁ గూడి యూఁగు లాడుచున్నవో! నీపాదాంగుళిని ముద్దుబెట్టుకొనుచున్న ట్లున్నవిసుమీ!

రంజ:—(ఒకవృక్షమునుండి వ్రేలాడుచున్నపండుపైఁ జూపుచు) నీ వాపండు నందుకొనఁగలవా?

ప్రభా:—అందుకొందును గాని దానిపే రేమి?

రంజ:—యాపిల్,(Apple) అందురు. రేగుపండ్లలోనొకజాతి.

ప్రభా:—(కోసి) ఎంతకోమలముగ నున్నది. మనోహరము గనువాసనగదా!

రంజ:—నా కందనిది నీ కెంతసులువుగ నందినది.

ప్రభా:—మఱి నీకంటె పొడవుకాదా!

రంజ:—చాలబాగుగఁ జెప్పితివి. చూడు మిదిగో" యని సరసను నిలిచి కొలచి చూచి "యేదీ? పొడుగు"

ప్రభా:—ఇదిగో మూఁడువేళ్లపొడుగు.

రంజ:—[కొంచెము మొగము వాల్చి చూచుచు] నీకు వయసెంత?

ప్రభా:—నీకు?

రంజ:—నాకు పదునెనిమిది. నేను జెప్పితినా? మఱినీకు?

ప్రభా:—[ఊరకుండును]

రంజ:—నాచేతఁజెప్పించి నీ వూరకుందువా?

ప్రభా:—నెచ్చలీ! నిజముగా నా కెన్నియేండ్లో నే నెఱుంగను. మఱచిపోయినాను. నన్ను మీాయవనుఁడు ఖైదుచేయునాఁటికిఁ బదియేండ్లు నిండుగలేవు. తరువాతఁ జెఱసాలలో నెన్నిసంవత్సరములుంటినో లెక్కచూచుకొనుట మానివేసితిని. ఆమరణాంతము నన్నుఖైదుననే యుండుమని చెప్పినారు. కనుక దినములతో మాసములతో సంవత్సరములతో నా కేమిపని యని యూరకుంటిని లెక్కచూచుకొనుట మానివేసి—నాకు విడుదల నిచ్చు మరణమునకై యెదురుచూచు చుండెడివాఁడను. ఈమాటలు చెప్పుచుండగనే వాని నేత్రములనుండి నీరు కారుచుండెను. రంజనికూడ నప్రయత్నముగ నశ్రువుల రాల్ప మొదలిడెను.

రంజ:—విచారింపకుము ప్రియసఖా! కన్నీరు తేకుము. నేఁ జూడఁ జాల" ఇట్లనుచుండగనే రంజనికి దుఃఖము మఱింత పొంగి వచ్చుచుండెను.

ప్రభా:—[రంజనిని దగ్గఱఁ జేరఁ దీసి పజ్జఁగూర్చుండఁ బెట్టికొని] సోదరీ! నీహృదయ మతికోమలము. ఏడువకుము. (తనగోట నా పెబుగ్గిలపైఁ గన్నీటి మీాటుచు) ప్రియసఖీ!-నన్నుఁ జూడుము. నేను విచారించుట లేదు. ఇదివఱ కెన్నఁడు నాకంట వేఁడికన్నీరు కార్చి యెఱుఁగను కాని నేఁ డేమి దుఃఖ మాఁగినది కాదు. అదికేవలము దుఃఖ మనియుఁ జెప్పలేను. అపరిమితదుఃఖము పోయినది. అపరిమితానందము కలిగినది. కష్టసుఖములసంధిలోఁ గన్నులనీరు గ్రమ్మెను. నీయెదుట నే నానందాశ్రువులు గాక యన్యంబు లెట్లు

రాల్తును?

రంజ:—[ఉదయించుచున్న సూర్యునివంకఁ జూచుచు] ప్రభాకరా!

పరిభా:—నీవిశాలబాహ్వాస్త్రినయన బు లిప్రభాకరుని తేజమునకు వింతసొబగు గూర్చుచున్నవి. నే నీవింతరంగులపూలఁ గోసి తెచ్చి నీయొడి నింపుదునా?

రంజ:—వలదు. ఆసులాబిపోదనిండ ముం డ్లుండును.

పరిభా:—అటు లయినచో యీసరసునందలి యీసహస్రదళపద్మము తెచ్చి నీహృదుహస్తములఁ బెట్టెదను. నీ వేమిచేయుదువు?

రంజ:—ప్రభాకరునికి సమర్పింతును.

ప్రభా:—నీచేతులతో మహాతేజస్వి యగుప్రభాకరునిఁ దాకఁ గలవా?

రంజ—ఇతరులకుఁ దేటిపడఁజూడ నైన శక్యముగాని వాఁడు కాని, భక్తుల కందరానివాఁడా? ప్రభాకరుఁడు భక్తవత్సలుఁ డనెదరు. అది యసత్యమా?

పరిభా:—భక్తి యనగా నేమి?

రంజ:—ప్రేమ

పరిభా:—నీవు సూర్యోపాసన చేయుదువా?

రంజ:—దానినిగురించి చాల విని యున్నాను. ఆవిధవిధానమంతయు నామనమునకు మిక్కిలి సుందరముగా నానందదాయకముగాఁ గనఁబడుచున్నది. ఎఱ్ఱనిపువ్వులఁట-ఎఱ్ఱని యక్షతలఁట-ఎఱ్ఱనిచందనమఁట-చుక్క-చుక్కల నంద మగుచక్కనికృష్ణాజినము-మనోహర మగుసుపరిభాతము—

పరిభా:—నిష్కల్మష మగుమనసు-ఆమాటవదలి వేసితి వేమి? అదియే ముఖ్యము.

రంజ:—ఆసంగతి వేఱె చెప్పెడి దేమి? ఆసమయమునఁ బూజాద్రవ్యముల నెదుటఁ బెట్టికొని సవితృమండలముపై దృష్టినిలిపి న పుడుకల్మష మెచ్చట నుండగలదు?

ప్రిభా:—నెచ్చెలీ! నాకు నీసంగతి చూడ మిగుల వింతగ నున్నది. మీరు యవనులుగద-నీ కీయార్యాచారసాంప్రదాయముల పై నింతప్రీతి కలుగుటకుఁ గారణ మేమి?

రంజ:—ప్రియసఖా! తన కాధారభూత మగుజలమునే శోషింపఁ జేయుసూర్యునిఁ జూచినఁ గమలమున కంత ప్రీతి యేల?

ప్రిభా:—లోపలను వెలుపలనుగూడ నెంతనిశ్శబ్దముగ నున్నది? ఈప్రకృతి యంతయు నిశ్చలమై మనవెనుక నొకజవనికవలె నున్నది. తెరముందు నిలిచి నిన్నటినాటకమందలి పాత్రలవలె, మన మిరువుర మేమో కథాకలాపము వినిపించుచుంటిమి. కాని మన నాటకమునకు ప్రేక్షకు లెవ్వరును గానవచ్చుట లేదు. ఇది బహిరంగప్రదర్శనము కాదు కాఁబోలు!

రంజ:—కాదు. అంతరంగికాభ్యాసము మన మిరువురము నటీసూత్రధారులము.

ప్రిభా:—అటు లయిన నార్యావర్తయవనావర్తములు రెండును సంతసింపఁగలనాటకము ప్రయోగింపవలయు ననుచు నిరువురు నుద్యానవనము వీడి రాజప్రాసాదము చేరిరి.

మన్మథుఁ డామహానాటకరాజమును రచించుటకుఁ బ్రారంభించెను.

×

కమలాకాంతుఁడు రంజనియందు బద్ధానురాగుఁడై యుండుటయుఁ గొన్ని రాజకీయకారణములచే నలకసుందరుఁడు కమలాకాంతుని కిచ్చివివాహముచేయ నంగీకరించుటయుఁ బిదప రంజని ప్రిభాకరుని

యెడల నధికగౌరవానురాగములఁ జూపుటచేఁ గమలాకాంతునకు సహింపశక్యముగాని యీర్ష్య జనించుటయు నిదివఱకె సూచింపఁ బడి యుండెను. నేఁడు యవనదండనాథుఁ డగుసంతియొకఁడు కమలాకాంతునిదర్శింపరాఁగా వారిరువురకు రహస్యాలోచనాగారమున నీక్రిందివిధమున మంతనము జరుగుచుండెను.

కమల:—మూఁడుదినములలో దునుముట్టింపవలెను. నేను కన్నులారఁ జూచితిని. వాఁడు కృతఘ్నుఁడై యిచ్చటికిగు ట్టెల్లబయటకుఁ జేరవేయుచున్నాఁడు.

అంతి:— అట్లయినచో నాతనికి గళినవరకము తిరిగి యేల నేయరాదు?

కమల:—అందలిరహస్యము నేఁజెప్పితిని గాదా- తేఁడుకూతునకు వశ్యుఁడు. కూతురు వీనికి దాసురాలు. గోడలకుఁ జెవులుండును. ఎవరికిని దెలియరాదు-చక్రవర్తి తల్లిలేనిముద్దుబిడ్డకుఁ గష్టమును జేయఁజాలఁడు. అతనితో నీవిషయములు ముందుచెప్పి యాతని మనస్సునకు క్షోభకలిగించు టేల? జరిగినతరువాత "జరిగిపోయినది"-జరిగిపోయినదానికి విచారించిన ఫల మేమి యని యేదోరీతిగ సమాధాన పెట్టవచ్చును. నేనిన్నిమాటలవాఁడను గాను. నీ కీయవనదేశ మూర్ఖాక్రాంత మకుట కిష్టములేదేని మూఁడుదినములలో నీయనిష్టమును దెలియఁజేయుము.

అంతి:—అట్లే చేసెదను.

కమల:—నేనుగూడ తేనిదర్శించెద" నని చెప్పి యిరువురు ను స్వకార్యనిర్వహణార్థమై యేఁగిరి.

౬

మేడపై విశాల మగునొకగదిలో దంతపుకుర్చీలును, మేజాలును, బట్టులివాసులపై సమర్పఁబడి యుండెను. నారీచుణు లారతిపట్టు చున్నటుల నేవుగ లేచి పూచినపూలతలాగున, మానికము తలఁదాల్చి

పడగ విప్పి యాడుచుండినకృష్ణసర్పము పోలిక, పోతపోయఁబడినదీప స్తంభములయందు సుగంధ తైలదీపములు బాగుగఁ బ్రకాశించుచున్నవి. శృంగారముగఁ జెక్కఁబడిన కమర్చఁబడినగులోబులును, రంగురంగుల చిత్రవర్ణములతో శోభిల్లుచుండెను. గవాక్షమునుండి యవ్వలి యంధకారమున మినుకు మినుకుమని మెఱయుచున్న నక్షత్రములు గానవచ్చుచుండెను. ఒకసోఫాపై నలకనుండగఁ దానుచెంతనే యొకకుర్చీపై రంజనియు నాసీనులై యుండిరి.

అలక:—ఏమిగ్రహించితివి?

రంజ:—(ఊరకుండును)

అలక:—ఇన్ని దినములనుండియు నీ వతనికడ నేమేమి గ్రహించుచుంటివి?

రంజ:—ఆర్యుని సత్ప్రవర్తనోత్కృష్టతను గ్రహించుచుంటిని.

అలక:—మనకుఁ గావలసినవిషయ మేమైన—

రంజ:—పరదేశములపై దండెత్తుట పాప మనికూడ నతని వలన గ్రహించితిని.

అలక:—(మందహాసముతో) ఎందుచేత?

రంజ:—"ప్లేటో" యుపదేశించినను, 'సోక్రటీసు' వాదించినను, "యేరిస్టాటిల్"; బోధించినను, సృష్టి పశుబలముపైఁ గాక, ధర్మముపైనాధారపడి యున్న దనికదా చెప్పుదురు.

అలక:—కనుక?

రంజ:—ఒకరు మఱియొకరికంటె బలముగ నున్నంత మాత్రమున, బలవంతులు బలహీనులకడనుండి వారిసర్వస్వమును, గ్రహించుటపాడియగునా? దోపిడిగాండ్రు శిక్షాపాత్రులుగదా? వారిని గాసించిదండించు రాజులే దండెత్తుచుంటి మనుమాటకు పేరుపెట్టి దోపి

డిచేయఁ జూచినఁ జెప్పవలసిన దేమి! కంచియే చేను మేసిన దిక్కు కలదా.

అలక — అనాగరకులును మృగప్రాయులు నైనవారియెడలఁ గరుణ వహించి వారికిఁగొంచెము క్రమశిక్షణ మొసంగఁబూనుట యుఁ బాపమే కాఁబోలు!

రంజని:—ఎవరైనను వచ్చి "గురువులుగాఁ దమరుండవలె" నని వేఁడి, శిష్యత్వమును గోరి వచ్చినప్పు డుపాధ్యాయత్వమునకుఁ బూనుట సరసముగాని లేనిచో నీబలాత్కారనాగరకతా విద్యాదానప్రహసనము నవ్వులాటగ నుండును. అదియును గాక యార్యులు మనయొద్ద నభ్యసింపఁ దగినవిద్య యేదైన నున్నచో, నార్యులకడ మనము గ్రహింపవలసిన సంగతులు పెక్కులుండును. అట్టిసందర్భములో యుద్ధముకన్న వేఱుమార్గమే ప్రయోజనకారి.

అలక:—ఇఁక నీశిష్యునకు సెలవొసంగెదవా? మణిహారవృత్తాంతము మన కనవసరముకాదా? నీయుపన్యాసమున కంతకును సారాంశమిది యనియే నాబుద్ధికిఁ దోఁచుచున్నది. కానిమ్ము. నేను నీకొక్కటియే చెప్పఁదలచుకొంటిని. శ్రద్ధగ విని బాగుగ నాలోచించుకొనుము. కాకికి కాకిపిల్లయే ముద్దు గాని, కోకిలయెన్నటికిని గాదు. రామచిలుక యూరపిచ్చుక నెన్నటికిని వలపను. స్వజాతి-స్వధర్మములప్తై నభిమానము జీవులకు సహజలక్షణము. నేఁబోయి వచ్చెద నని కఠినముగఁ బల్కుచు వెంటనే యామందిరము వీడి చనెను.

రంజ:—స్వజాతి— స్వధర్మము— బుద్ధిహీనంబులగు మృగపత్ర్యాదులసాదృశ్యము లప్రస్తుతములు—ప్రేమ దివ్యాంశము కౌముదీప్రసారమువంటిది. ప్రేమ ప్రసారము—నాహృదయపద్మ మూ ప్రభాకరసందర్శనంబున వికసించినది. అదియసహజలక్షణ మెట్లగును? సహజముకానిమ్ము—అసహజముకానిమ్ము—నాతండ్రి మెచ్చ

నిమ్మ.—తిట్టనిమ్మ—బంధువులును దోడివారును హాస్యింపనిమ్మ-దూషింపనిమ్మ—పుణ్యమైనను సరే—పాపమైనను సరే నాహృదయము ప్రభాకరునకు దత్తమైనది. నామనోనాయకుఁడే నన్నుఁ దిరస్కరించినను నేనాతనినే ప్రేమించుచు బ్రహ్మచారినిగా నైన నుండుటకు మనోనిశ్చయము చేసికొంటిని. ఇఁక వేయిసంవిధయములతోఁ గుశ్శంకలతోఁ బనియేమి! నాహృదయేశ్వరుఁడు సత్యవంతుఁడు. నేసావిత్రి నయ్యెదను!'' ఇట్లు చింతించుచుండఁగనే ప్రియంవద యనురంజనీదేవి చెలికత్తె ఖిన్నవదనయై మెల్లగ నామెను సమీపించెను.

రంజ:—ఏమమ్మ—ఇట్టిసుందర మగు వెన్నెలరాత్రివేళ ఖిన్నవదనవై చరించుచుంటివి? ఒక్కసారి నవ్వివేసినచో నీవిచియున్న కష్టములు గాని, దుఃఖములు కాని, యెవ్వియైనఁ బోవట్టునా?

ప్రియ:—ఏమని చెప్పుదును? నే నిక్కడకు వచ్చుచుండ నా—అ—నమలుఁడు నను బిలిచి మీరంజనిలోన నున్నదా?" యని యడిగెను.

రంజ:—కాఁ,

ప్రియ:—"నే నిదే బోవుచుంటిని. చూడలేదు. లోపలనుండవచ్చును. అయిన నిప్పు డామె ప్రభాకరునిఁ జూడఁబోవుసమయమైనది.'' అంటిని. తోడనే యామూర్ఖుఁడు "పాప మీయొక్కరాత్రియే కదా!" యని యింతలోమాట నాపి తెల్లబోయి యది కప్పిపుచ్చుట కెంతయో తంటాలు పడఁజొచ్చె. ఏమి! అట్లనుచుంటివేమి యని యూరకొనక తిరిగి యడిగితిని. అంతట వాఁడు ముఖమున నకస్మాత్తుగ వింత తెలివి పొడచూవ "ఔను. వాని కింక నీరాత్రియే తెప్పవగలుతో నాయుర్దాయము నిండు నఁట. ఒక కాలజ్ఞుఁడు నాకుఁ జెప్పినాఁడు సరే దాని కేమి? ఇప్పుడు నేను మీరంజనిని జూచుట కనియే బయలుదేరితిని. పద నేవచ్చుచుంటి నని చెప్పు" మని ముం

దుగ వెళ్లి మని తొందరపెట్టెను. ఇంతలో నీకడనుండి మీతండ్రి గారు వచ్చుచు నెదురుపడిరి. వారిరువురుమాటలాడుచుండిరి. నే నిట వచ్చితిని”

ప్రియంవద యిట్లు చెప్పుచుండఁగనే రంజని సోఫాపైఁ జేరగిలఁబడి మూర్ఛ పోయెను. ప్రియంవదకు సంగతి తెలియక యూరక చెప్పుచుండెను. తరువాతఁ దనప్రియసఖి యవస్థ తెలిసికొని శీతలోపచారములు చేయ మొదలు పెట్టెను.

రంజ:—(కొంతసేపటికి దెలివివచ్చి) హా! ప్రభాకరా! మన్మనోహరా! జీవితేశ్వరా! నన్ను విడిచి, యీలోకమును విడిచి పోవ సంసిద్ధుఁడవై యుంటివా? ఏమిగతి?

ఈమాటలు ముగియకపూర్వమే రంజని యంతఃపురమునఁ గమలాకాంతుఁడు ప్రవేశించెను. ఆమెమాటలు విని

కమ:—రంజనీ! నీ కేమిలోటు? ఈలోకమున పుట్టినవెన్ని గిట్టుటలేదు. అన్నిటికొఱకును నామ మీకీవి వాపోవుచుండుట తగునా? ఊరడిల్లు మూరడిల్లుము.

రంజ:—ఎవరు మీరు? నాప్రభాకరునిప్రాణములు తరలించుకొని పోవ వచ్చిన ధర్మమూర్తులా! అయ్యా! మీకు స్వాగత మిచ్చుచున్నాను. కాని నేను మిమ్ములను గొన్ని ప్రశ్నలడుగఁ దలఁచి యుంటిని. దయయుంచి వానికి యథార్థము లగు సమాధానము లిత్తురా? కమలాకాంతుఁడును బ్రియంవదయు ఆశ్చర్యపడి చూచుచుండిరి. కమలాకాంతుఁ డుండి యుండి, యెవ్వరును గూర్చుండు మనకయే, స్వతంత్రముగ నొకకుర్చీని రంజని సోఫాప్రక్కకు లాగుకొని కూర్చుండెను.

రంజ:—ఓహో! నీవా? ప్రియంవదా! నేటికి మననాటకము ముగిసెను. ఇఁక నీ కిచ్చట నేమిపని? నీవు పోయి హాయిగఁ బ్రదుకు

కొనుము. చాలరాత్రి యయినది.

తోడనే ప్రియంవద యాస్థలమువీడిపోయెను.

రంజ:—నిద్రం బోలుసుఖదాత మతియెందు లేదు. కావున నే యవిచ్ఛిన్న మగుదీర్ఘనిద్ర యవిచ్ఛిన్నమగుదీర్ఘసౌఖ్యము నొడం గూర్చుమందురు. ఏమందువు. కమలాకాంతా?

కమల:—నిజమే! నీవుచెప్పినదానియందసత్యమేమియు లేదు.

రంజ:—అయినచో నీ కట్టినిరంతరసౌఖ్యము కలుగుగాక! అ నిమొలనుంచి బాకుతీసి మహాకాళివలె విజృంభించెను. నిరాయు ధుండగుకమలాకాంతుండు భయముతో గజగజవడక మొదలిడెను. ఇంతలోం జాటుననుండి యంతయు వినుచున్న ప్రియంవద, తలుపులు లోనకుమూసివైచి, రెండుచేతుల రెండుతెల్లతాచులవంటి మహా యుధములం బూని యాస్థలమునకుంజేరెను!

రంజని:—(కమలునితో) కూర్చుండుము.

కమలాకాంతుండు మాఱుమాటాడక కుర్చీలోం జతికిలంబడెను. ఆయుధపాణియై యెదుట రంజని మహాశక్తిస్వరూపముం దాల్చి ని ల్చెను. ఆయుధముల నిరుగేలం బూని వెనుక మెలంకువతో నప్రమ త్తురాలై నిల్చి యుండెను. కమలాకాంతునకు భయముచేతను రంజని కిం గోపముచేతను, నోట మాట రాకుండెను. ఇట్లు కొన్నినిమేషము లున్నపిదప—

రంజ:—కమలాకాంతా! అట్లు వణకుచుంటి వేమి? ఒకరికి మంచి దనిచెప్పినసౌఖ్యము నీకనుభవించుటకు భయమగుచున్నదా? కాలజ్ఞుండు నీ కింక నాయుర్దాయ మున్న దనిచెప్పెనా? మాటాడ వేమి! నోటమాట వచ్చుట లేదా యేమి? ప్రియంవదా? ఈతనిమా ట లాడింతమా?

ప్రియా:—అదెంతపని! యని కత్తిఝళిపించుచున్నది. కమలాకాంతుఁ డెలుఁగెత్తి కేక వేయ మొదలిడెను.

రంజ:—కిక్కురుమనక నోరుమూసికొనుము. లేనిచో నిప్పుడే నీకంఠనాళమున నాకత్తి దించెదను. నీకవకాశ మొసంగితిని. ఈశ్వరప్రార్థన చేసికొనుము.

లోకమంతయు నిద్రించుచున్నది. అర్ధరాత్రమైనది. గదియందు స్వచ్ఛమగు దీపకాంతి నిట్టముగ నిండియుండెను. గవాక్షమునకవ్వల గగనవీధిని వెల్లమబ్బులు వేగముగఁ బఱుగులిడుచున్నవి. ద్రోప్రియ మైనది. చల్లనిగాలి సోరణగండ్లగుండ లోనికి వీచుచున్నది. క్రోధభయావేశముచేఁ గలిగిన స్వేదజలమును బాఱఁగ నొప్పుచుండెను.

కమలా:—రంజనీ! దైవప్రార్థన చేసికొనుమని నాకంతయవకాశము కలిగించితివికదా! నాకు దేవుఁడు లేఁడు. ఉన్నచో నేఁజేసిన మహాద్రోహములలో నొక్కటైనను నేఁజేయఁ జాలి యుండను. నేచేసిన ద్రోహములన్నియుఁ దలఁచుకొనఁగ నాకుఁ జావనగ భయమగుచున్నది. అన్యాయుఁడను. స్వరాజ్యమునకు నాశనకారణుఁడనైతిని. స్వధర్మమును వీడి యవనులలోఁ గలిసి పోయితిని. నీవు ప్రభాకరునియెడ మిక్కిలి ప్రేమ చూపుచుంటివని మత్సరమున నే నంతియోకునితోఁ గలిసి కుట్రచేసి ప్రభాకరుని జేపురాతిరి తుదముట్టింప నిశ్చయించితిని. అంతియోకునిపంపున జేపురాతిరి ప్రభాకరునిశయనాగారమునఁ బాలలో విషము కలుపఁబడును. కృష్ణసర్పము విడువఁబడును. అవసరమైనచోఁ దెల్లవారులోపున నే పంకాలాగువాఁడు పుణ్యాము కట్టుకొనుటకు సంసిద్ధుండై యుండెను. ఇట్టి ఘోరపాపములు చేసినట్టియుఁ జేయఁదలఁచినట్టియు, నాకు చచ్చుటకు భయమగుచున్నది. కావున నన్నుఁ బ్రాణములతో విడిచి పెట్టుమని దేవునకు మ్రొ

ఉగా నిన్నే ప్రార్థించుచున్నాను. అని బాలునివలె రోదనము చేయుచు రంజనిపాదపద్మములపైఁ బడి రెండుచేతులుఁ బట్టుకొనెను.

రంజ:—ప్రియంవదా! ఈతనికిఁ బ్రాణదానము చేయవచ్చునా?

ప్రియం:—ఏదానమునకైనను సత్పాత్రము కావలెనుగదా?

కమలా:—ప్రియంవదా! నీవు ప్రకాశ నార్యయువతివి. నేనార్యుఁడను. రాజపుత్రుఁడను. ప్రియముఁబలుకుము.

ప్రియం:—మన యీ యార్యత్వము, రాజత్వము మంటగలిసి పట్టే యున్నది. ఇఁకమా క్షత్త్రియము. నీగుణచేష్ట.

రంజ:—నిన్ను మేమిప్పుడు వదలిపెట్టినచో నేమిచేయుదువు!

కమలా:—మీ కిప్పుడు నిరువదివేలనమస్కారములు చేసి నాలుగుమాటాడక సుతిమోసి మొగము చూడక మాదేశము పోయెదను.

రంజ:—పట్టినమాట! శుద్ధాబద్ధము.

ప్రియం:—వెంటనే యాయంతియోగానికడ కరిగి మాటల యోజనలు చేయును.

రంజని:—ఆగునా? కాదా?

కమలాకాంతుఁడు మాటలాడక యూరకుండెను.

రంజని:—ప్రియంవదా! ఈరెండవయంతస్తునందలి గోడగదిలో నీతనిఁ బెట్టి తాళమువైతము. ఎల్లుండి ప్రొద్దునఁ దీయుదము. చెప్పినమాటలు బుజువైనచో నెల్లుండి వాని దేశము పోవచ్చును. లేనిచో యముని దేశమున కరుగవచ్చును. ఈలోపుగ వీఁడు చెప్పిన దాని సత్యాసత్యములు విచారించి నిర్ణయింతము.

ప్రియం:—అగు నది మంచి యాలోచన (గోడతలుపుతీసి) 'రావోయి' నీచుఁడా యిందులోనికి

రంజ:—కమలాకాంతా యేమిచేయుచున్నావు? చెప్పుదువుము.
కమలాకాంతుఁడు నూతనముగా తాడకి తెప్పించుకొని యున్నఁ గా చ్చెను. ప్రియంవద యెప్పటియట్లు తెలుపు మూసి తాళము వైచెను. వైకరి మామూలుగోడవలెఁ గనఁబడుచున్నది.

రంజ:—ఇఁక నొక రాత్రి యున్నది.

ప్రియం:—[గవాక్షమునుండి చూచి] అదిగో వేగుచుక్క పొడిచినది.

రంజ:—ఒకకాగితమును గలమును దెమ్ము.
ప్రియంవద వానిం బట్టుకొని వచ్చెను.

రంజని వాని నందుకొని కూర్చుండి యీక్రింది లేఖను వ్రాసి «ప్రియంవదా! ఇదిగొను»

«ప్రియసోదరా! నేఁటి రాత్రియు నీయు రంజనీదేవి ప్రభాకరు నికడను గడపితిని. నాకిప్పుడు నున్న సంగతి గ్రహించితిని. అందుకుఁ దగిన ప్రతీకారము చేయఁ బోవుచున్నాను. కనుక నేను చెప్పునగ లంతయు వీరికడనే యుంచి, నాకు నున్నవు కలిగించి, చేపురాత్రి వెన్నెలలో వేఁటవేసుక ప్రత్రించి ప్రభాకరుని నడవ్వులకునికిఁ గొని పోవుదును. చేపురాత్రి ప్రభాకరుని నవ్వగు నచ్చట నాలుగు నంపుము. కమలాగున కానలివాకలకు నాశ్రయముము. ఎల్లుండి యుదయముననో, మధ్యాహ్నముననో కాని నీకుఁ గనఁబడఁజాలను. కావున నీయుత్తరము వ్రాయుట యైనది. నేఁజెప్పిన దొప్పునవనమ్మ వ్రాసి ప్రభాకరుని కనుకూలముగ—కాదు నాకనుకూలముగ—ఈవాద్యామహాలుని చేత నే యుంచిన వని నమ్ముచున్నాను.

ఇట్లు
నీనమ్మినప్రియసోదరుఁడు
కమలాకాంతుఁడు.»

ఎట్లున్నది?

ప్రియం:—బాగుగ నున్నది.

రంజ:—మఱచితిమి. పాములంబట్టి మణియొకమాఱు తీయుము.

ప్రియం:—అవును మణితీయుట మఱచితిమి, అని గోడతలుపు తెఱచెను.

కమలా:—ఎట్లుండె? అయినదా! నేంబోవచ్చునా?

ప్రియం:—ఆగుము. కమలినిమొదల నీతల నొసగంగలదు. ముద్రి వేయు నుంగర మిటు తెమ్ము.

రంజ:—ఇయ్యనిచో చేయి నఱకి యిటు తెమ్ము. మనమే తీసికొందము.

కమల:—వలదు తీసి యిచ్చెదను. (ఉంగరమిచ్చెను.)

ప్రియం:—చిరకీర్తింగదా! ఇంక నొంచెము లోనికి జరుగుము. అని తలుపు మూసి బిగించెను.

రంజ:—[ఉత్తరము వ్రాసి నవనీకాంతునిముద్ర వైచి] ప్రియంవదా! ఇదిగో తీసికొనుము.

ప్రియం:—సరే! పోయి వచ్చెద" నని యాలేఖను గైకొని యంతియోగునిగృహమువైపు చనియె.

రంజ:—శుభమగుంగాక. అదిగో యప్పుడే యరుణోదయ మగుచున్నది. ప్రభాకరునిదర్శనమై యెన్నాళ్లైనదో! యనుచుం గాలకృత్యములం దీర్చికొనుటకై యుపవనమునకుం జనియెను.

ఎన్నియో నాళ్ళు కాలేదు. ఒకరాత్రియే వియోగము కలిగినది. ప్రియురాలవారికదియే పెక్కుయుగములై తోంచును గాంబోలు!

౨

ప్రభాకరుఁడు యవనదేశమున రాజప్రాసాదమునఁ బంజరములోఁ బెట్టఁబడిన రాజకుమారిముద్దుచిలుకవలెఁ బెంపఁబడుచుండెను. అతనికి సమస్తసౌకర్యములు కూర్పఁబడెను. ఏమియుఁ గొఱఁత లేకుండెను. ఆటలు, పాటలు, నాటకప్రదర్శనములు నుద్యానవనవిహారములు, నిరంతరము సాగుచుండెను. ఒకయవనవృద్ధు వచ్చి ప్రభాకరునకు యవనభాష నేర్పుచుండెను. రంజనియుఁ బ్రభాకరుఁడును యవనభాషలోనే ముచ్చటించుకొన మొదలిడిరి. చిత్రకారిణులు వచ్చి యార్యయవనయువతుల వేషరూపసౌందర్యముల హెచ్చుతగ్గులఁగూర్చి ప్రభాకరునితోఁ జర్చించి పోవుచుండిరి. అప్పుడప్పుడు చక్రవర్తి యగు నలకసుందరుఁడు కోవింతవింతపుష్పములను ఫలములను నలంకారములను, ప్రభాకరునకు పంపుచుఁ దాను స్వయముగ వచ్చి యిష్టాగోష్ఠి సలిపి పోవుచుండెను. రంజని వచ్చి యార్యావర్తపుఁ గానుకలగురించి సరసముగఁ బ్రసంగించి యవనదేశముయొక్క యౌన్నత్యము నెంతయుగర్వముతో నుగ్గడించుచుండును. మణియొకప్పుడు తల వంచుకొని “ప్రియసఖా! ప్రభాకరా! నీమనసుకు మావారివిస్తృ మెఱుఁగు లేసుమా! ఇది యస్త్రువ్రాసిన చేతపువ్వు కాని మీలో నిట్టివి లేవుకదా!” అని మెల్లగఁ బ్రభాకరునిహస్తమునఁ దన మోము కప్పుకొని పలుకుచుండును.

మేడపైనిగదిలోఁ గమలాకాంతునికంఠము ప్రక్కనఁ దనబాహువును బెట్టి మాటలాడుచున్నప్పుడు ప్రభాకరుఁ డులికిపడి నిద్రనుండి మేల్కాంచెను. గదిలో సుగంధతైలదీపములు నిశ్చలముగ వెలుఁగుచుండెను.

ప్రభాకరుఁడు తటాలున లేచి గవాక్షముకడ కరిగి యవ్వలియుంధ

కారములోనికి దృష్టిఁ బ్రసరింపఁ జేయుచుండెను. దూరమున రంజని మేడజాలకములనుండి వెలుఁగు కనఁబడుచున్నది. ఆకసమున రంగు రంగు పావురపుబుడ్లవలె నక్షత్రకోటి మెఱయుచుండెను. ఈరీతిగా నతఁడు తనలో ననుకొన జొచ్చెను. “ఏమిది! ఎన్నిసంవత్సరము లైనది? నత్సా! మేలుకో” అని మాతాత వచ్చి నన్నుఁ దట్టిలే పినట్లు కల వచ్చినది. కలకాదు. ఇంకను నిజముగా వచ్చి తట్టి నట్లే తోఁచుచున్నది. ఈగవాక్షమునుండి గగనమార్గమున వెడ లిపోయెను. జాలకము లన్నురాలేదు కాఁబోలు! ఇంతపిచ్చివాఁడ నగు చుంటి నేమి? కలఁగంటిని! కల్లయా? నిజమా? అని సందేహమా? నేను మేలుకొన్నను నిద్రించుచున్నను సర్వము స్వప్నకథవలెనే యున్నది. ఇదివఱలో మూఁడంకము లైనది. ఋషివాటిక మొ దటియంకము. రెండవయంకము చెఱసాల. ఇది మూఁడవ యంకము రాజమందిరము. మొన్న రంజనితోఁ గలిసి వేషమువేసి చూడ లేదా? నటునిసౌఖ్యము నాసౌఖ్యము నొక్కతీరున నున్నవి. నాట కము చూచువారి కానందము కాని వేయువారి కాయానంద ముండ దుగదా? ఎక్కినచెట్టెక్కకుండ నాసాటిఋషిబాలురతో గంగాతీ రమున నాట లాడికొనినకాలము తిరిగి యెన్నఁడైనవచ్చునా? పాలఁబోలునాగంగ, పావన మగునాగంగ లోకపావనిగద? ఆగంగా నదిలోఁ దిరిగి నేనెన్నఁడైన స్నానము చేయుదునా? పందెమువేసి యద్దరిఁ దాఁకి వెంటనే యిద్దరికి వత్తునా? ఆహా! ఎంతటిపాపినై మఱ చితిని. శ్రావ్య మగుసామగానము నాకర్ణముల సార్థకపఱచి యెన్ని సంవత్సరము లైనది? ఆకమ్మనిహోమధూమము నే నెన్నఁడైనఁ దిరిగి యాఘ్రాణింతునా? నాయుత్తరువులు, పన్నీరులు, చంద నంబులు, పట్టుపరుపులు, వెండిగిన్నెలు, షరబత్తులు, ఆటపాటలు, హాస్యములు, వనవిహారములు, ప్రేమగోష్ఠులు, వెగటై మొగము

మొత్తుచున్నవి. ఇనుముతోఁ జేసినను బంగారముతోఁ జేసినను సంకెలి సంకెలియే గాని, మఱేమగును? నేను తిరిగి యావ్యావర్తములోఁ బడిపోవలెను. మెట్టిన బడినచేప గిజగిజఁ గొట్టుకొని నీటపడ మండుటలేదా? ఎవరిస్థానమున నెవరి దేశమున వారుండుటయే భగవంతుని సృష్టినియమము కాని రంజని నాకోఁగూడ నబ్బునా? ఆమెయే నాకీయాపత్తృష్ణ కలిగించినది. పాలసముద్రముకంటెను, దేవసముద్రముకంటెను, ప్రియ మగునీసౌందర్యసాగరము నాకన్ను చూపుచున్నది. స్నేహపాత్రమున ప్రియవచనోపచారములచేఁ ముందఱుగు పడకుండులాగున దానితో బంధించుచున్నది. ఆను చ్చిక, యాచూపులు, యామాటలు, యాస్నేహము, స్నేహితురాలికంటె, సాక్షాత్సోదరికంటె, నెక్కువగా నాయందుఁ గనఁబఱచు నాప్రేమ-సర్వమును ద్రెంచికొని పోవలయును. నాకుఁ బండితేకదో యేమేమోమాటలాడుచు సూరకసంభాషణము సేయుచుండును. ఇంతంతనరాని యానందము నొందు నామనస్సు—కనుక నబ్బ చున్నది."

రంజని దూరమునుండి చిఱునగవుతో వచ్చుచుండెను. ప్రభాకరుఁ డామెను సమీపించెను.

రంజ:—ప్రియసఖా! అట్లు చూచుచుంటి వేమి? నీకన్ను లెఱ్ఱఁబాఱినవి. రాత్రి నిదుర సరిగ పట్టలేదా?

ప్రభా:—రాత్రులు నాకు నిద్ర సరిగపట్టుటు లేదు. నీకంటి కొలుకులఁగూడ నెఱు పున్న దేమి?

రంజ:—నాకును గన్ను మూతపడదు. త్రాగ లేక బోసినతన్నినపాలవలె వెన్నెల యెంతవ్యర్థముగాఁ గాయుచున్నదో యని తోఁచుచుండును. అందఱకు హాయి నిచ్చుచున్న దనుచల్లగాలి నా హృదయములో నేమో రగులుగొల్పుచుండును. స్వర్థ మగుప్రకృ

తీయందలి సౌందర్యమును రేపి దానిముందర నారూపము డిందుప అచి నాకు నిస్పృహత కలిగించుచుండును. నాయుద్యానవనమునకుఁ బోయితినా యందలి పూలత లప్పుడే వికసింప నేలయని నాకుఁగోపము గలుగుచుండును. నీకడకు వత్తునా యన్నియు మఱచి పోవుదును. ఒక్కొకతరి నన్ను నేనే మఱచి పోవుచుందును.

ప్రభా:—నీ విచ్చటకు రానపుడు నేనును మాయార్యావర్తము పోవలె నని యెన్నియోసార్లు కోరుకొనుచుందును. మనోనిశ్చయము చేసికొనుచుందును. కాని నిన్నుఁ జూచినతోడనే నాకోరికలు సంకల్పములు నన్నియు నీవేరినటులనే హృదయమున కెక్కుడ లేని శాంతము కలిగి బాలునివలె నీసల్లాపముల నెంతకాల మైనదియు నెఱుఁగకుండ విందును. మనోరంజక మగుకలయందువలె నెన్ని సంవత్సరముల యనుభవమో యొకత్రుటికాలములోఁ గలుగుచుండును. ఎన్నిగంటలకాలమో యీసల్లాపసౌఖ్యమున మునిఁగి తేలి యాడుచుందుమనకుఁ దెలియకుండఁగనే జరిగి పోవుచుండును.

రంజ:—మనసుకలసినవారి కిదసహజమే కద.

ప్రభా:—కాని నేఁడు నా కొకకల వచ్చినది.

రంజ:—కలవచ్చినవచ్చుఁ గాక ! అందుకు నీవు 'కాని' యన నేల ? మాతము. ఏమని వచ్చినది చెప్పుము.

ప్రభా:—దైవమున కిసూయ యెందుకగదా యని నేను 'కాని' యనవలసివచ్చినది.

రంజ:—(మోమున నించుకదిగులుపాటు పొడసూప) నీమాటలు నాకేమియు బోధపడుట లేదు. ఏమైనను మనమిరువుర మొకటేకాని రెండుకాదు. నేనట్లు కానేరను. నీవు కావలదు. పాపిష్టిదైవము మనల నేమిచేయగలఁడో చూతము ? ఏమందువు ?

ప్రభా:—రంజనీ ! నిన్నరాత్రి నీవు వచ్చెద వని నేను

'పేరిస్' (Paris) తీర్పు తీసిపెట్టుకొని చదువక నీకొఱకై యెదురు చూచుచు వేచి యుండి యుండి యెప్పుడో నిదురఁబోయితిని.

ఆనిద్రలోను గల వచ్చినది. ఋషి నాటికి భస్మమైనతరువాత మఱునాఁడు మాతాత నన్ను వెదకికొనుచుఁ గాలిపోయినగుడిసెలలోఁ దిరుగుచుండెను. ఈ మేడనుండే నేనతనిని జూచితిని. అతఁడు సన్నెలుఁగెత్తి ప్రభాకరా! అని పిలుచుచుండెను. ఆపిలుపు నాకు వినఁబడుచుండెను. కాని కంఠస్వరము మునుపటివలె లేదు. నేను 'ఓ' యని పలుకఁ బోయితిని కాని నాకంఠము సుందరావమాలతో బిగింపఁబడెను. నాకనులనుండి కన్నీరు వరదవలె నావక్షస్థలముమీఁదనుఁ బ్రవహింపఁ జొచ్చినది. ఇంతలోఁ గమలాకాంతుఁడు వచ్చి "ఓరీ! కులభ్రష్టా! సిచా! యని యేమేమో యనుచు నోటికి వచ్చినట్లు నుచ్చరించుచూ [illegible] మునుమునుఁ [illegible] రానిమహాపాతకము మనయింటిపురస్తుని మోపి నా [illegible] నబాహుగిసి పోవునఁ బో యెను. ఇంతలోఁ బెద్దమొఱ్ఱు మొఱసిన స్వప్నము. నేఁ గనులు మూసికొంటిని. కనులాకాంతుని [illegible] మయ్యెనో నే నెఱుఁగ. నా తాత వచ్చి తనచల్లనిచేతులతో నన్నుఁ దట్టుచు "స్వప్నము కాఁబోలుకో— నాయన! ఆపవలుపోంద[illegible] నత్స! మేలుకో" యని నన్ను లేపెను. తోడనే నాకు నిజముగా మెలఁకువ వచ్చి లేచి కూర్చుంటిని. ఆవృద్ధఋషియు వెనుదిరుగక యోజనదూరసిడనిగోమలు భూమ్యాకాశములు [illegible] మునఁ గలియ నామఖముప్పెఁ దనదృష్టి నిలుపుచు సిగవాక్షముగుండి దూదిపింజవలె చాఁటి తెల్లమబ్బువలె నంత రాళమునఁ దేలి యాడుచు జరిగిపోయెను. కడుదూర మేఁగునఱకు నేను నిశ్చేష్టుఁడనై కన్ను మూయక చూచితిని.

"ఏమందువు? అని నన్నడిగితివి. అంతయుఁ జెప్పితిని. ఏమందువో? చెప్పుము.

ప్రభాకరుఁ డిట్లు తనస్వప్నవృత్తాంత మంతయు సన్ననికంఠస్వరముతో సవిచారంబగు మోముతోఁ దనచేతులతో యవనరాజకుమారి రెండుచేతులు పట్టుకొని తలవంచుకొని చెప్పి ముగించుచుండ రంజని తనబాహులతలు సాచి యాతనిఁ గౌఁగిలించుకొని మోముపై కెత్తి నయనంబులతోఁ బ్రార్థించుచు, ''హృదయేశ్వరా!'' అని సంబోధించెను. ఆకంఠస్వరముకూడ దీనాలాపమునే సూచించుచుండెను. ఇదివఱ కెన్నఁడును ప్రభాకరుఁ డట్టిచర్యలనుగాని, సంబోధననుగాని చూచి యుండ లేదు. విని యుండ లేదు.

ప్రభా—ఏమి టిది?

రంజ—ఏమందు నని యడిగితివిక దా! నన్ను బ్రియా! యనుము. ఇదివఱ కెన్నఁడును నేను నిన్నుఁ గోర లేదు.

ప్రభా—(రంజని బాహుపాశములను మృదువుగాఁ దొలఁగించుకొని యీవల నిలిచి) రాజకుమారీ! ఇది పాడియా!

రంజ—ప్రభాకరా! నామాట లొక్కింత శాంతముగ నాలింపుము. నీకు నేనును నాకు నీవును గాక మఱి యెవ్వరు కలరు! ఇంతవఱకు మనలో మన కిట్టిప్రసక్తియే రాకపోయినను నాతండ్రి నాపైఁ గ్రోధమువహించెను. కన్నుకుట్టి కమలాకాంతుఁడు నంతిమోకుఁడు మొదలగువా రందఱుఁ గూడ నేడ్చుచున్నారు.

నినొక్కప్రశ్న నడిగెదను. మర్మము విడిచి నీవు నాకు నిజము చెప్పెదవా? చెప్పఁజాలవా?

ప్రభా—నాకడ మాయమర్మము లెన్నఁడైనఁ జూచితివా? తప్పక చెప్పెదను.

రంజ—నీవు నన్నుఁ బ్రేమించుట లేదా? ప్రేమింపవా!

ప్రభా—నెచ్చెలీ! అది నీ వెఱుఁగవా?

రంజ—"అట్లయిన-మన మొండొరులఁ బరిణయమై"- శ్రీస

హాజ మనుస్సుగ ప్రేమ జనియించి యామెనోటి కడ్డమై మాట వెడల నిచ్చినది కాదు. రంజని మెట్టుజారినతన మోమును బ్రక్కకుఁ ద్రిప్పి రెండుచేతులతోఁ గప్పుకొనెను. ప్రభాకరునకు స్వప్నమందు తాతచెప్పినవాక్యముల కొకక్రొత్తయర్థము స్ఫురించుచున్నది. "ధర్మము కాపాడుకో- నాయనా! ఆపదలఁ బొందకు-వత్సా మేలుకో!"

ప్రభా—మన మొండొరులఁ బెండ్లియాడుట యెట్లు?

రంజ—ప్రేమగలవారి కాప్రశ్న యర్థమే కాదు.

ప్రభా—కేవలము నింద్రియములకు వశ మగుట మానవుల కు హైన్యము కాదు? నే నార్యుఁడను. నీవు యవనయువతివి.

రంజ—నాతండ్రియు నిట్టిదే కాఁబోలు లర్థములేని రెండుశబ్దములు ప్రయోగించెను. స్వజాతి యఁట-స్వధర్మ మఁట! ప్రభాకర. నీవే నా కనేక పర్యాయములు చెప్పితివి. అందఱకు భగవంతుఁ డొక్కఁడే. ధర్మము నొక్కటియే యని మానవుల నందఱ నా దేవుఁడే కాదా సృజించినది?"

[రంజని నేఁడు వేసినప్రశ్న నొకనాఁటిరాత్రి ప్రభాకరుఁడు తన తాత నడిగెను. అంధకారమున మెఱుపు మెఱసినవిధమున వాని కాబుసి చెప్పినయుక్తి, (పాశ్చాత్యపూర్వాకసమాధానము) జ్ఞప్తికి వచ్చెను.]

ప్రభా—గోజాతి యంతయు నొకటికాని యందు నంతర్భాగములున్నవి కావా? వర్ణాశ్రమధర్మము నాజాతి వ్యక్తిత్వలక్షణము! నే నిప్పటికే చాలవఱకు వాఁడనన్నట్లు కులభ్రష్టు నైతి.

రంజ—నాసహవాస మూలమున నే?

ప్రభా—ఎన్నటికిఁ గాదు నే నాకర్మభూమిలోఁ బుట్టుటచేత. నామన సిదివఱకే డోలాయమాన మగుచున్నది. నన్ను రెండుశక్తులు చెరియొకవైపునకు లాగుచున్నవి. నేనేమియుఁ జెప్పఁజాలను. నా

హృదయ మూలక కొట్టుకొనుచున్నది. కాని మనసున యాలోచన లన్నియు స్వాధీకృత మయ్యెను- రంజనీ!

"నీవే నాహృదయరంజనివి! నిన్ను నేను ప్రేమించుచుంటిని. అది ముమ్మాటికి సత్యము. కాని-

రంజ—చాలు. నే సహించి యుండెదను. ఇంక నీ వేమియుఁ జెప్పవలదు. నాజన్మము ధన్యంబైనది. తుచ్ఛభోగములు తాత్కాలికములు క్షణభంగురములు. అమరమగు ప్రేమ మన మిత్రులనే యుండవచ్చును. "ఒక్కసారి నాహృదయరంజనీ" అని పిలిచితివి.

ఇంక నాకుఁ జెప్పి యనవసరము. ఈయున్నటు లున్నఁజాలును. కాని యూరు పాపిష్టిదైవమునకు నీవు చెప్పిన ట్లసూయ మెందుకదా!

ప్రభా—ఇదియేమి! నీవుకూడ నామాటయే యనుచుంటివి.?

రంజ—ఇంతవఱకు నీకీ రసచిత్తారాలు నకు రాన్నెయున్న మహాపద నెఱింగియు నీకడఁ జెప్పక దాగుసేసినది, క్షమింపవేఁడుచున్నది. ఇదివఱకే లోక మంతయు మనలను గూర్చి యనేకముగఁ జెప్పుకొనుచున్నది. నాతండ్రి వచ్చి నిన్నుఁ బ్రేమింపవల దని నేమేమో యుపన్యసించి మందలింపఁ జొచ్చెను. పిరికిపందయు మదాంధుఁడును సగునా చెప్పరానివాఁ డంతిదొరాకునితోఁ గలసి కుట్రచేసి నిన్ను నేఁటిరాత్రి-

ప్రభా—చిఱునగవుతో నటుకూడను. ఒకమనుష్యమాత్రుఁడు వేఱొకనిని సాధింపఁగలఁ డన్నమాట కేవలము భ్రమ. "ధర్మ ఏవహతో హంతిధర్మోరక్షతిరక్షితః" అనుమన యార్యోక్తి నీ వెఱుఁగవా! ఆశివు నాజ్ఞలేనిది చీమైనఁ గుట్టనేరదు. ఊరక దిగులు చెంద నేల! కాక యూవచ్చెడివారిబలసాహసములఁ గొద్దియో గొప్పయో నేనును జూచెదను గాని వారి నూరక విడువను. ఇప్పుడు మనకు విచార మేల నాకు సూర్యోపాసన చేయవలె నని కోరిక

కలుగుచున్నది. అది మంచిపని కాదా! మఱచితిని వెనుకదాని నొ కప్పుడు మిక్కిలి మెచ్చి పొగడితివి జ్ఞాపక మున్నదా?

రంజ—అటులే చేయవచ్చును.

(అని యిరువురు నిష్క్రమించిరి.)

ఇంతలోఁ బ్రియంవద వచ్చి

అమ్మా! అమ్మా! రంజనీ! అని పెక్కుసారులు పిలువగా

రంజని:—తిరిగివచ్చి "యదేమి? అప్పుడే వచ్చితివి?

ప్రియం:—ఔ నౌను. కాదా మఱి.

రంజ:—నీపరిహాసములు కేమిగాని కార్య మేమిచేసితివి?

ప్రియం:—ఎంతగడుసుదానవమ్మ! నే నడుగఁ దలంచినదా నిని ముందుగ నీవే యడుగు చుంటివి!

రంజని:— సిగ్గును మందహాసముచేత, మందహాసమును గోప ముచేతను, గప్పిపుచ్చుఁ బ్రియతిన్నించుచుఁ

జాలు చాలు! నీవు నా కేమికార్యము నొప్పగించితివి?

ప్రియం:— నే నొప్పగించితి నంటినా? నీయుంతట నీవే యొ ప్పగించుకొనుచుంటివి. ని న్నప్పగింత లప్పగించువా రెవ్వరు?

రంజ:—ఎక్కడను లేనివిచిత్రము!

ప్రియం:—అదే నాకు మహావిచిత్రముగానున్నది.

రంజ:—ఊరక యన్న నేమిప్రయోజనము? నే నెవరికి నప్ప గించుకొనుచుంటిని?

ప్రియం:—పోనీగాని యెంతపిలిచినఁ బలికినావు కా వేమమ్మ?

రంజ:—అస లేమిజరిగినదో చెప్పవు. నా కిక్కడ జాగుసే యుట కవకాశము లేదు. కార్య మేమిచేసితివి?

ప్రియం:—యిక్కడ జాగుసేయుట కవకాశము లేదా? నిజ మే యామాట. ఎక్కడ జాగు సేయవలయునో!

రంజ:—దానిచేయిపట్టుకొని "రా యీస్థలము చూపించెద.
అని యిరువురును వెడలిపోయిరి.

౮

"వాయువశంబులై మొగసి వారిధరంబులు మింటఁ గూడుచుం బాయుచు సంయుక్తవశిఁ బ్రపంచము సర్వము కాలతంత్రమై పాయుచుఁగూడుచుండు నొకభంగి చరింపదు."—భాగవతము.

వేఁటకాని వేషము ధరించిన ప్రభాకరుఁడును వానిసాగనంపుటకై రంజనియు నగరమువెలుపలి కట్టె వచ్చిరి. రాత్రి రెండుయామములు జరిగిపోయినవి. నగరము విడిచి చాలదూరము వచ్చిరి. నగరసింహద్వారముకడ పహరా నిచ్చుచు నిల్చినవారిసంకేతవాక్యము దవ్వుల నుండివినవచ్చుచున్నది. ఇరువుర ప్రక్కఁ జెరియొక్కొకగుఱ్ఱమున్నది.

ప్రభా:—ప్రియసఖీ! ఇఁక సెలవా పోయివత్తునా? గుఱ్ఱము నెక్కు.

రంజ:—తిరిగి యెన్నటికో!

ప్రభాకరుఁడు తటాలున గుఱ్ఱము దిగి "నీ వా మాటఁ దలపెట్టిన నా కడుగు పడుటలేదు. భావి యెల్ల నగమ్యగోచర మగుచున్నది. మన మిక్కడనే హాయిగ నుందము. అట్టు నా కొఱకు కెవ రేడ్చువారు!

రంజ:—ప్రభాకరా మత్ప్రాణాధికా! మన కట్టియదృష్ట మెక్కడ? ఛీ! స్త్రీహృదయ మెంతదుర్బల మైనది. నీప్రాణాపాయ మెఱింగియు నే నెంతస్వార్థపరాయణి నైతిని. నను మన్నింపకుము. పొమ్మని యనఁజాలకుంటిని. న న్నొకసారి గట్టిగా నిందించి మందలించి నన్నుఁ గాపాడుకొనుము. ఏమన నీ కపాయము కలిగిన నేఁ బ్రతుకఁ జాల.

ప్రభా:—పోనిమ్ము. నిజముగ రాఁదలఁచిన, మరణమునుండి

తప్పించుకొని మన మెందుపాఱిపోగలము? ఇంతకుఁ బూర్వ మెన్నఁ డును భయ మన నేమొ యెఱుఁగను. నాకును లోకమునకును మిక్కి లి స్వల్పానుబంధ ముండెడిది. నేఁ డాబంధము దృఢతర మగుటచే త నేమొ కాని ప్రాణరక్షణార్థము పాఱిపోవుట మంచి దని తోఁచి నది. అయిన నేమి? భయమునేర్పిననీవే తిరిగి ధైర్యము నేర్పుచుం టివి. నీకొఱకై నే నిటనే యుండెద నేమగునో చూచెద.

రంజ:—వలదు-ప్రాణేశ్వరా! -వలదు. నేఁడు తప్పిన తే ప్ప నున్నదే యీయాపద—తేఁకు కానిచో నెల్లుండి యైన నానీచుని విడిచి పెట్టవలెను. వానిఁ దునుముట్టించినచో మొదటికే మోసము వచ్చునుగద. వాఁడు నామీఁదకు వచ్చుట నాతండ్రియే యెఱుఁగును. ఇఁక విడిచినచో వాఁడు కుట్రలు పన్నుచునే యుండును. ఒకవేళఁ జక్రవర్తితోఁ జెప్పి యేమిచేయింతునో- వా రేమన్నక్కై నఁ దగుదురు. నాతండ్రియు మనకుఁ బ్రతికూలుఁడుగనే యుండెనుగదా. కావున వలదు.

ప్రాణేశ్వరా!- వలదు సి వాఁగవలదు. బ్రతికియుండిన నే నా లోకమున...

ప్రభా:—లేనిచోఁ బైలోకమున

రంజ:—తప్పక కలిసికొనఁగలము. తెల్లవారు చున్నది. అం తిమోకుఁడిచ్చినచీటి నిటు తెమ్ము. ఇఁక దాసితోఁ బని యేమి యు న్నది? పోనిమ్ము నీదగ్గఱనే యుంచుము. గుఱ్ఱము నెక్కుము.

ప్రభాకరుఁడు రంజనీసహాయమున గుఱ్ఱము నెక్కెను.

"నీమందస్మితవదనారవింద మీప్రభాకరునకు నొకమాఱు చూ పవా? యని ప్రభాకరుఁ డనెను.

రంజ:—సరసకుఁ జేరి యొక్కముద్దు పెట్టవా? నాథా!

ప్రభా:—పాపము శాంతించుఁగాక!

తటాలున గుఱ్ఱము పరుగిడి పోయినది.

ఆకర్ణాంతము లాగి విడిచినబాణమువలె నశ్వము వాయువేగమును మించి పోవుచుండెను.

రంజనిచూపులును ప్రభాకరునియందు లగ్నమై వానివెన్నంటి పోవుచున్నవి. ఆమెమనంబును నాచూపులయందె లీనమై మనోహరుని విడిచి రాలేకున్నది. కొయ్యబొమ్మవలె నాకతెఁ కొంతసేపు నిలిచి యుండి యెంతయణఁచికొనినను లోనాఁగక పైకి పొంగి వచ్చుచున్నదుఃఖవేగమునకు లేచి నిలువలేక తనగుఱ్ఱము మెడపై వ్రాలి మోము నానుకొని చిన్నబాలికవలె వెక్కి వెక్కి యేడువసాగెను. కన్నీరు కాల్వలు గట్టి యామెయశ్వకంఠము నూరక తడుపుచుండెను.

అర్ధరాత్రమున నచ్చట పాప మాసుకుమారి నోదార్చువా రెవ్వరు? దుర్భరవిచారము కలిగినప్పుడు మనసార నొకమాఱు కంఠ మెత్తి కన్నీరు కార నేడ్చినచో నాదుఃఖము పొంగి కొంతవఱకుఁ జల్లారి యుపశమించును.

కొంతసేపటికి రంజనియొక్క దుఃఖభారము తగ్గుటచే మోము పైకెత్తి చంద్రబింబమువంకఁ జూచుచు డాకేల నాయరబ్బిగుఱ్ఱము మెడ కౌఁగిలించుకొని నిలువఁబడి యిట్లు చింతింపసాగెను. ఇప్పుడు మాయమ్మయే యున్నచో నే నిప్పు డేమిచేయుదును? కష్టము సుఖము చెప్పుకొని యాలోచన నడుగుద మన్న నాకు 'నాయన్న'వా రెవ్వరు గలరు? లోకైకవీరుఁ డగుయువనసామ్రాట్టున కేకపుత్రికను. గారాబుతనయను తోడునీడలేక యర్ధరాత్రమున నూరివెలుపల నిల్చి యిట్లు వాపోవుచుంటిని. నా కేమని, నగరుప్రవేశింతునా? నే నాప్రభాకరునిశూన్యమందిర మెటులఁ జూతును? ఆయుద్యానవనము లన్నియు నానేత్రముల కిపుడు శ్మశానవాటికలవలె భయంక

రములై తోఁచుచున్నవి. నాతండ్రి మోము తిరిగి చూచుటకుఁ గూడ నాకు మనస్కరించుట లేదు. ఎందుఁబోవుదు? నామనోహరుని వెన్నంటిపోవుదునా? పాపము శమించుఁగాక! అతఁడుమాత్రము నన్నేలయాదరించును? ఆదరించువాఁడే యైన చివర కామాటల యప్పగించిపోవును? ఇంకెన్నియో చెప్పఁదలచుకొంటిని. ఏమియో యడుగఁ దలఁచుకొంటిని. ఒండొరులహృదయములు పెనవేసికొని సాగుచున్న స్నేహలతా తటాలునఁ దెగిపోయినట్లయినది. తుదకు నే నేరికి నక్కఱలేనిదాన నైతిని. అయినచో నీచుఁడగునామదాంధునిచేఁ బడనుంటినా? నీకు మఱికొంతమట్టి స్వాధీనమగుటకై నన్నాహంతకునికి స్వాధీనము చేయుదువా? నీసామ్రాజ్యమునకు మేలగునెడల నన్ను వేయువిధములుగ బలియీయరాదా? నే నెంతయసహాయనైనను నామానసంరక్షణము చేసికొనలేకపోను. ఆర్యావర్తమున నేదీనబంధునిపాదముల నాశ్రయించినను నాకుఁ బరిత్రాణోపాయము కలుగఁగలదు. ఆమునులు, యోగులు, శరణాగతత్రాణబిరుదాంకితులు. పాపమూర్తి మలాకాంతుని తెల్లవారినపిదపఁ బ్రియంవదయే విడుదలచేయును. నేనును రాజమందిరములను వీడి ఋషివాటికలనుఁ జేరఁ బోయెదను.''

అని యనుకొనుచు నశ్వము నారోహించి రంజని తూర్పుదిక్కుగాఁ బయనము గావించెను. ఆహా! యెంతచిత్రము! నిజముగఁ దానుగోరుచున్నదేమో తానే తెలిసికొనలేకపోవుచుండెను. రంజని తాను దన్నెంతచక్కఁగ మోసగించుకొనుచున్నది. తా నార్యావర్తము పోవుచుండుట ప్రభాకరునికొఱకు గాదఁట! ఏమిచిత్రము!

౬

ఎక్కడ విన్నను నొక్కటే మాట! "చక్రవర్తికూతు రార్యునితో వెళ్ళిపోయిన" దని యీవిషయమే స్థలకాలపాత్రముల ననుసరించి వేర్వేఱురూపములఁ దాల్చుచుండెను. అలకసుందరునకుఁ బట్టరాని కోపముదుఃఖమునావేశించెను. తన మేడప్రవేశము చేయుటకును దోఁచక యూరక పచారుచేయుచుండెను. అంతియోకుఁడు తేలుకుట్టినదొంగవలెఁ దనమీఁద నెక్కడ విరిగిపడునో యని లోలోన మిక్కిలి భయపడుచుండెను. రంజని యంతఃపురమునఁ బ్రియంవద గోడతలుపులు తెఱచి కమలాకాంతు నీవలకుఁ దీసికొని వచ్చినది. కమలుఁడు మిక్కిలి నలిగి వాడి పాలిపోయినట్లుండెను. ప్రియంవద యాతనితో నేమియు మాటలాడలేదు. అతఁ డాయువతి నేమియు నడుగలేదు. తలవంచుకొని తనదారిఁ బోయెను. ఎట్టకేలకు నలకసుందరుఁడు తన చెప్పుఁడగుకమలాకాంతునితో మంతన మొనరింపఁ దలఁచి పిలువనంపెను. కాని "వాఁడు మందిరమున లేఁడు—నగరమున లేఁడు—ఎందునువానిజాడయే గానరాదని" సేవకులు వచ్చి రాజునకు భయపడుచు విన్నవించుకొనిరి.

అల:—పోయినవారినిఁ బోనిండు! అంతియోకునిఁ దక్షణమే తీసికొని రం" డని సేవకుల కాజ్ఞాపించెను. వారు చనినవెనుకఁ దనలోఁ దాని ట్లాలోచించుకొనుచుండెను.

"ఒకవేళ నిదియెల్ల నాకమలుని కపటమే కాదు గద! మొన్నరాత్రి వాఁడు రంజనిమేడ కరుగుచు నాకుఁ గనఁబడెను. తిరిగి వానిజాడ లేదు. నిన్నరాత్రి యానీచులు, పరారియైరని తెలియుచున్నది. ఈరెంటికి నేమైన సంబంధ ముండితీరవలయును. మొట్టమొదటఁ బ్రభాకరుని విడుదలచేయించుటకును వాఁడే కారణము. ఒకవేళ స్వదేశద్రోహికిఁ బశ్చాత్తాపము కలుగలేదుగద?—అతని కట్టి

పాపము సోఁకకుండుటకే గదా భరతఖండమున కతనినే రాజుగాఁ జేసెద ననియు రజని నాతని కిచ్చి పట్టిచేసెద ననియుఁ గూడ నాసలు కొలిపితిని—అయినచో; నేమి యీ విపత్తియు! ఈమూఁడుపనా సల కేమికతంబు?" ఇట్లు వితర్కించుచుండ నంతిమోహనుఁడు రాజు మ్రోల సాష్టాంగపడి "ప్రభూ! యేమి యాజ్ఞ" యనెను.

అలక:—[ముఖము నిదానించి చూచును] నీవు వినలేదా? ప్రభాకరుఁడు నిన్నరాత్రి పరారి యయ్యె. రజనియు నంతఃపురమున లేదు. కమలాకాంతుఁ డెచ్చటను గానఁబడఁడు.

అంతి:—ఏమేమి? ఇంతవఱకు నేమియు నెఱుఁగకుంటిని!

అలక:—మనజాగ్రత్త చాలాగున నున్నది. నిన్నను నేఁడు నగరద్వారమున నెవరు పహరా యిచ్చుచుండిరో ప్రభాకరుని మందిరముకడ నెవరు కాపుండిరో వారి నెల్లఁ దర్జనభర్జన చేసినఁ గాని నిజము తేలఁగలదు.

అంతి:—ఏమని విన్నవించుకొందును! ఇది యేనాఁటి దైవమాయగ నున్నది! అవశ్యము కావలివారల నిలువఁ దీసి కనుగొనియెదను. కాని కమలాకాంతుని యందు మనము తగనివిశ్వాస ముంచితి మేమో యని తోఁచుచున్నది. గూఢచారులఁగూడ నీకార్యమందు నియోగించెదను.

అల:—మంచిది. తూర్పుదిక్కునకుఁ గొందఱు జవనాశ్వము లిప్పుడే బంపవలయు. వారు మఱొకదిక్కునకుఁ బోయి యుండరు. వెంటనే యీపనులు జరుగవలయు.

అంతి:—సార్వభౌముని యాజ్ఞ యీక్షణముననే నిర్వర్తింపఁ బడుచున్న దని" సెలవు దీసికొని పోయెను.

అల:—నా కేమియుఁ దోఁచుట లేదు. మతిపోయిన ట్లున్నది. కమలాకాంతా! నిన్ననవలసిన దేమున్నది? ఎంతచేసితివే

రంజనీ! నాతనయయే శత్రువులలోఁ గలసి పోయినదా?—నమ్మఁ జాలు! ఎవరురా యక్కడ?

ఒక సేవకుఁడు తత్క్షణమే ప్రవేశించి "జయము! జయము! మహారాజా" యనెను.

అల:—రంజనీమందిరమున కరిగి ప్రియంవద యనునార్యయువతి నిక్కడకుఁ దీసికొని రమ్ము. సత్వరముగఁ బోయి రమ్ము. సేవకుఁడు సెలవు దీసికొని పోయెను. పిదప నలకసుందరుఁడు తిరిగి యాలోచనానిమగ్నుఁ డాయెను.

అల:—అది నిజము చెప్పునా? కాని దానికి మాత్రి మీ కుట్ర తప్పక తెలిసి యుండును. ఏమైన నాశపెట్టి చూచెదను. అట్లు లొంగనిచో బెదరించి చూచెదను గాక! ఏమని యాస గొల్పుదును? బంగారమును వారు చిల్లపెంకులుగఁ జూతురుగద. ఆజాతివారికి స్వేచ్ఛయే ప్రాణము. గౌరవమే జీవనము. కావున యీదాసీపతనమునుండి విడుదలచేయించెద నని చెప్పి చూచెదను. ఏమనునో?"

అని యనుకొనుచుండ యవనతశిరస్కయు ముక్తాలంకారశోభితసుందరగాత్రియు నగు ప్రియంవద ప్రవేశించి "జయము జయము సార్వభౌమ! ప్రభువువారి యాజ్ఞానుసారముగ దేవరదాసి ప్రియంవద యిదిగో వచ్చి యున్నది.

అల:—ప్రియంవదా! ఇటు రమ్ము. వచ్చి యీయాసనమునఁ గూర్చుండుము. నీతో మిక్కిలి ముఖ్యమగు విషయమును గుఱించి మాటాడఁ దలఁచి పిలిపించితిని. రమ్ము. సందేహించెద వేల? వచ్చి యీకుర్చీపైఁ గూర్చుండుము. నీవు నా ప్రియకుమారియగు రంజనికి నెచ్చెలివి కావా? నాకు మీయిరువురియెడ సమానానురాగమే కాని యెన్నఁడును భేదము లేదు. ఆసంగతి నీకుఁ దెలిసియే యుండవచ్చును.

ప్రియం:—నన్ను మీ రా లెక్కువఁగా మన్నించుచుండిరి. ఈ గౌరవమునకు నే నెట్లర్హురాలను గాఁగలనో కదా? నా కట్టి శక్తి భగవంతుఁ డనుగ్రహించుఁగాక!'' అని నిర్దిష్టాసనమలంకరించెను.

అల:—ప్రియంవద! నీ కదిసార్థకనామము. నీ కీనీచ మగుబానిసతనము తగదు. నిన్నింటినుండి తొలఁగించి నీకర్హమగుగౌరవస్థానమీయవలెను. ఇటుపై నిన్నె నారంజనివలెఁ జూచుకొందును. నాకన్నకూఁతురు నన్ను విడనాడి పోయెనుగద! నీచెలి యెం దేగెనో యెవ్వరికిని దెలియ దంట అయ్యో. యెం దేగెనోగదా!

ప్రియం:—నిన్న రాత్రి నన్నుఁగూడ రానల దని వారించి ప్రభాకరునిమేడ కరిగినది. తెల్లవారునప్పటి కిరువురును గూడ లేకనుగోల పుట్టినది.

అల:—అంతగ వానినిఁ బ్రేమించుచున్నదో నేనుమాత్ర మంతకౄరుఁడనా? ఒల్ల నన్నచోఁ గూఁతుమెడలు వంచి యన్యున కిచ్చి వివాహముచేయుటవలన లాభ మేమున్నది? అని నే నెఱుఁగనా?

ప్రియం:—కమలాకాంతుఁ డన్నచో నామె కేవగింపు. మాటిమాటికిని వచ్చి యేదో ప్రేలుచుండెడివాఁడు. ఆమెప్రాణ మెంతో కటకటంబడెడిది. పిదప మేమెంత యోదార్చినగాని యాదుఃఖ ముపశమిల్లెడిదే కాదు.

అల:—నేఁ డాకమలాకాంతుఁడుకూడ మాయ మాయె నదేమిచిత్రమో? మొన్న రాత్రి వాఁడు మీమేడకు వచ్చుచుండఁగ నేఁ జూచితిని. కొంతసేపు మే మిరువురము మాట్లాడుకొంటిమి! మొన్నరాత్రి వాఁడు మీకడకు వచ్చి యేమిప్రసంగించెను.?

ప్రియం:—మొన్నరాత్రియా? మొన్నరాత్రి కమలాకాంతుఁడు రంజనిమేడమీఁదికి రానే లేదు. మొన్న తెల్లవారువఱకు మే

మిరువురము కలసియే యుంటిమి. చాలరాత్రివఱకు "జాసన్" బంగారు ఉన్నికొఱకు బయలుదేరుట "మేడియా" సహాయమునఁ గృతకృత్యుఁ డగుట" యనుకథ రంజని చదివి నాకుఁ జెప్పుచుండఁగనే నే మిరువుర మెట్లో యెప్పుడో గాఢనిద్రం బడితిమి. తెల్లవారినపిదపఁ గూడ వానిని మేము చూడలేదు.

అల:—మువ్వురు నేకరాత్రి పాఱిపోయిరి. రంజనీప్రభాకరు లెందుఁబోయిరో! కమలాకాంతుఁ డెం దరిగెనో!

ప్రియం:—ఎందుఁబోయినను రంజనీప్రభాకరులు కలిసి యుందు రనియే చెప్పఁగలను. రంజని తనతోఁగూడ నన్ను రావల దన్నది. లేనిచో వారిజాడ కొంచె మైనను గనిపెట్టఁ గలిగి యుందును. మఱికమలాకాంతుఁడు నీ సన్నయెఱింగియే వారివెన్నంటి పోయి యుండును. వెంటనే నల్దిక్కులకుఁ జారుల నంపినఁ దప్పక జాడ తీయవచ్చును."

ఇంతలో నొకప్రతీహారి ప్రవేశించి "జయము. జయము. మహారాజా." సంగతి కొంత తెలియవచ్చినది. తెలిసినంతవఱకు విన్నవింప నాజ్ఞాపింపఁబడి దేవరసన్నిధి కరుదెంచితిని.

అల:—మేలు! ఏమి తెలియవచ్చినది?

ప్రతీ:—కమలాకాంతుఁడు మొన్నరాత్రినుండి నేఁటియుదయమువఱకును రంజనీదేవిగారి మేడయందే యుండె ననియు, రంజనీదేవిగారు నిన్నఁ బగ లంతయుఁగూడఁ బ్రభాకరుని ప్రాసాదమునఁ గడపి రనియు, నిన్న నుదయము వారు సూర్యు నారాధించి, బీదలను సత్కరించిరనియు, రంజనీదేవిగారిపనికత్తెయుఁ జెలికత్తెయ నగుప్రియంవదమ్మగారు నచ్చటనే యుండి రనియు సప్రమాణముగ దెలియవచ్చుచున్నది.

అల:—కమలాకాంతుఁడు రంజని మేడయందు నేఁటియుదయ మునను ఉండె ననుట కేమైన నిదర్శనము లున్నవా?

ఈసంభాషణ జరుగుచుండఁ బ్రియంవద కాంతాళిక మొక్క మగుచున్నట్లు, యామె ముఖచర్యవలన స్పష్ట మగుచుండెను.

ప్రతీ:—ప్రత్యక్షప్రమాణము లున్నవి. నేఁటియుదయమున నే కమలాకాంతుఁడు రంజనీదేవియంతఃపురమునుండి దిగి వచ్చుచుండఁగా, నే నీనాకన్నులతోఁ జూచితి నని ప్రమాణము చేయుచున్నాను. ఆయన యేమికారణమో కాని, గబ్బుపడినట్లు తోఁచఁగన్పట్టెను.

అల:—అఁగుము. ప్రియంవదా! వింటివా? ఏము వీఁడెట్లు చెప్పుచున్నాఁడు? నీ వేమందువు?

ప్రియం:—మహారాజా! నేను మీకే తెలియఁగలను! నే నే మని చెప్పుదును. ఒక్కొక్కప్పుడు గూఢచారులు కూడ స్వలాభము కొఱకు లేనిపోని యసత్యము కల్పించి చెప్పుచుందురు.

అల:—ఏమిరా?

ప్రతీ:—ఏలినవారికి నేఁజెప్పెడిమాటలయందు నమ్మకము చాలదేని నీయుత్తరము చూచినప్పుడైన నన్ను విశ్వసింపకపోరని తలంచెద నని జేబునుండి యుత్తరమొకటితీసి మహారాజున కందిచ్చెను. అలకసుందరుఁడు దానిని చదుకొని, చూడఁబోవుచుండఁ బ్రతీహారికను నిట్లు చెప్పఁదొడఁగెను.

"స్వామీ! యేమిం మీరు నేఁడు మిగుల జబ్బుగ నున్న ట్లగుపడుచుండి రని వినయపూర్వకముగ నే నడిగితిని. ఆయన నాముఖమించుక పరిశీలించుచు, నాలాగున నొక్కనిముషమాత్రము చూచి జేబులోనుండి యీలేఖను దీసి "దానిని నేలినవారి కందఁజేయు మని చెప్పి తమయింటిదిక్కుగాఁ జనిరి. నేను నీలేఖను దమ కందఁ

చేయవలె నని వచ్చుచుండగా, నంతియోకుప్రభు నాజ్ఞయైన దని తె లిసి యటఁ బోయితిని. పిదప నింతవఱకు సంగతులు తెలిసికొని దే వరకు విన్నవించుకొనుటకై వచ్చి యుంటిని.''

ప్రతీహారి తనవృత్తాంతమును బూర్తిగఁ జెప్పి ముగించునరికి నలకసుందరుఁడును లేఖను బూర్తిగఁజదివి ముగించెను.

అల:—మంచిది. నీవు పొమ్ము. వారెచ్చటికిఁ బోయిరో యు రసికొని రమ్ము.

ప్రతీహారి సెలవుదీసికొని పోయినపిదప నలకసుందరుఁడు ప్రియం వదదిక్కు మొగంబై ''ఏమి! అట్లుంటి'' వని నెమ్మదిగఁ బ్ర శ్నించెను.

ప్రియం:—ఏట్లుంటిని?- రంజనిని జూసిననా కేమియుఁ దోఁ చుట లేదు. మెట్లో విచారముగ నున్నది.

అల:—పోనిమ్ము! నీ కనుజ్ఞ యిచ్చిన నీవుకూడ మీయా ర్యావస్థము వెళ్ళెదవా?

ప్రియం:—[కొంచెము సేపు మాటలాడక నేలఁజూచుచు నూర కుండి] రంజనీప్రభాకరు లార్యావర్త మరిగి రని తెలిసినదా! ఆయు త్తరములో నావిషయ మేమైన వ్రాయఁబడెనదా? అదినిజముగఁ గమలాకాంతుఁడు వ్రాసిన దేనా?

అల:—ఇదిగో బాగుగఁ జదివి పరీక్షించి చూడుము.''

ప్రియంవద కంపితహస్తముతో నాకమ్మ నందుకొనుచుండ

అల:—ఏమమ్మ! నీదేహ మట్లు కంపించుచున్నది! దే హములో నేమియు నస్వస్థత లేదుగదా? ఉన్నచోఁ జెప్పుము. దాచ కుము. రాజవైద్యులఁ బిలిపింతును. ఎవ రక్కడ.

ప్రియం:—ఏమియు వలదు. నా దేహము సంపూర్ణారోగ్యస్థితి యందే యున్నది. (అనివణకుచు) ఈయుత్తరము వానిది కా దని

తోఁచుచున్నది. ఇది యంతయు నొకచక్కని కల్పితకథవలె నున్నది. ఒకమహావీరుని నిరువురబలలు బంధించి రన్న నమ్మఁదగినమాట యేనా! తనచేతిముద్రికను బలాత్కారముగ లాగుకొనిరా? కథకల్పించినను నమ్మదగి యుండవలెను. అబద్ధముచెప్పినను నిజ మాడినట్లుండవలదా? ఈయుత్తరమే నిజమైనచోఁ దాను నిరాయుధుఁడనని వ్రాయుచున్నాఁడు. మొన్నరాత్రి మీరు చూచునప్పటికి వాని మొలను ఖడ్గమున్నదో లేదో మీరు బాగుగ జ్ఞాపకము చేసికొనుఁడు. ఇందలి యథార్థము మీకే బోధపడఁగలదు. ఆమె గానని. అబలను. ఈచిక్కులు, మెలికలు, నాకుఁ దెలియవు. చక్కవిషయము జూడుఁడు. నేఁటియుదయముననే గదా మీరు నగర మంతయు గాలించి గాలించి వదలినది. అట్టిసమయమున రంజనీదేవిగారి మేడ ముంగిట నీప్రతీహారితోఁ గమలాకాంతుఁ డొంగచాటుసేత ముచ్చటాడుచుండగ నెవ్వరును జూడలేకపోయిరా? అప్పటి ప్రతీహారి కొక్కనికే చూపున్నది కాఁబోలు. మిగిలినవారికన్నులు పోయెనా?

అల:—అక్షరములపోలికను బట్టి చూడఁగఁ గమలాకాంతుని వ్రాఁతయే యని తోఁచుచున్నది. కాదా? నాకేమొ మాటలు తీరు చూడగ నీమె యూకుట్రయం దున్నదనియే తోఁచుచున్నది. తిరిగి వెంటనే యేమియు నెఱుఁగ దనికూడఁ దోఁచుచున్నది. నే నీమె యథార్థమే కనుఁగొనలేనిచో నా సార్వభౌమత్వ మేల? కాల్పనా? నాతలపైఁ గిరీటము దీసి యామెతలపైఁ బెట్టిన బాగుండు" నని తనలోఁ దా ననుకొనుచుండెను. ప్రియంవద యింకను జెప్పుచునే యుండెను.

"దస్తూరీలపోలికయా? ఒకకలము కాగితము నిప్పింపుఁడు. సరిగ మీరంజనియొద్దనుండి వచ్చినటుల నొకయుత్తరమును మీయెదుటనే వ్రాసి చూపించెదను.

అల:—ఇంక లోకములో సత్యమునకును నసత్యమునకును గల భేద మేమి!

ప్రియం:—ఏమియును లేదు. ప్రజలనమ్మకమే! నలుగురు మేక యన్న మేకయే. కుక్క యన్న నది కుక్కయే.''

ఇట్లు ప్రియ వద లంభోక్తులాడుచుండ మఱియొక గూఢచారి తొందరతో మహారాజును సమీపించి, "జయం! జయం! మహారాజా! ఈయుత్తరము శివయోగసంభావులు నాడు ముదాదికుమారుని చేతిలో నొసంగినది'' అని చెప్పి, దాని రాజున కందిచ్చెను. అలకనుం దరుఁ డా యుత్తరమును చదువుచుండెను. అది మొన్న రాత్రి రంజని వ్రాసి ప్రియ వదచే శివయోగికంపిన యుత్తరము.

అల:—మంచిది! నీవు పొమ్ము. నా యొద్దనుండి తో నరసి రమ్ము'' సెలవు చేసికొని గూఢచారి వెడలిపోయెను.

అల:—ఇది రంజని యక్షరములె... కాదు, కాదు. కమలాకాంతుని యక్షరములవలెనే యున్నవి. కమలాకాంతుడు వ్రాసి నదికాదీయుత్తరము. ముద్ర తెలుగక మొగ్గ వడి యున్నది.

ప్రియం:—(నవ్వుచు) అక్షరములకు నేమి రనియక్కరములవలెనే యుండుట కేమి హేతువో? ముద్ర తెలుగిందుగ చూచుటకు నదే హేతువు''

అని చెప్పి, యుత్తరము పుచ్చుకొని, పరిశీలించి చూచి.

"మహారాజా! ఇది యంతయుఁ బెద్దపన్నపు వ్యూహమువలె నున్నది. కమలాకాంతుఁడే రంజనివిస్మృతితో నీయుత్తరము వ్రాయనమకట్టి యుండవచ్చును. ఏది యెట్లైన నది రంజనీదేవిచే వ్రాయఁబడిన దని నేనమ్మజాల. ఇది విచారింపఁదగియున్నది.

అల:—ఒకటిమాత్రము నిశ్చయము. మొన్నరాత్రి యీయక్షరముల నాకాగితముపై రంజనియో కమలాకాంతుఁడో వ్రాసి

యుండవలయు. నేను వ్రాయఁబడిన యుత్తరమే నిజమైనచో నీయు త్తరమును రాజనియు నీవు కలసి యాలోచించి వ్రాసిన దనుటకును సంశయము సందియము నుండఁజాలదు. నేఁటి యుదయమునఁ గమలా కాంతుఁ డిచ్చిన సన్నివేశయుత్తర మబద్ధమైనచో నీవుచెప్పినదే నిజము కావచ్చును. ననుక ప్రధానవిషయము మీయుత్తర మునవ్రాసిన చో తేలవలయును.

శ్రీమ:—ఒకవేళఁ గమలాకాంతుఁడే వ్రాసె ననుకొందము. వాఁడువ్రాసిన దంతయు సత్యమే యని నమ్మెదవా? నమ్మ నగునా?

అల:—శ్రీమ! క్రమముగా విషయ మంతయు స్పష్టమగుచున్నది. నీవు మిక్కిలి కుశాగ్రబుద్ధివి. సందేహములేదు. సాక్ష్యభాగము లగుపడ కుండ నేఁ డొక కార్యమును చేయింపఁ బడితివని యంగీకరించుచున్నాను. కాని యుండిన సాక్ష్యములు బహుళ ముగ నుండుటచే నిన్ను స్వేచ్ఛగ విడువఁజాలను. నీ పుత్రియం దెట్టి నమ్మక మున్నను చెప్పలేము. చెప్పక తప్పించుకొనుటకు వీలు లేదు. నిన్ను క్షమించి నీ బానిసతనమునకుఁ దొలఁగించివేసెద. నీవు తిరిగి నీ స్వస్థానమునకుఁ బోవచ్చును. లేదా యిక్కడనే స్థిరనివాసముగ నుండవచ్చును. అట్లుగాక నీవు సత్యము వచింపనిచో నాకు యథార్థము తెలియునంతవఱకు నిక్కడనే నిర్బంధించుచున్నాను. నీవు కోరినది ఋజువైన యెడల నిరపరాధిగ వదలుదుము. తప్పదు. నీయుత్తరమును చూచిన ముందే యుటుకఁ బిలిపించితిని. నయమున నడిగి చూచితిని. నిక్కడి కక్కడికే యుక్తి చెప్పుచుంటివి. (నవ్వుచు) అబద్ధమునే నిజములాగునఁ జెప్పు మాటలివి కాఁబోలు. చాలు. ఇట్టి ప్రసంగము లిఁకఁ జాలును. నీవు నిజము చెప్పి సుఖముఁ బడెదవా? లేనిచోఁ గష్టముల పాలగుటకు సిద్ధముగ నుంటివా?

ప్రియం:—(చాలసేపూరకుండి చేతి వ్రేలి నున్న వజ్రపుటుంగరమును మెల్లఁగఁదీసి నోటవైచికొని గంభీరముగా) అలకసుందరా! నేను శాసినను. నిజమే. నాదేహముపైననే మీ యధికారము కాని నామనసుపై మీ కించుకైన నధికారము లేదు. ఎట్టిసుఖ మైనను, నెంతటికష్ట మైనను మరణమునకుకే. నే నార్యయువతిని. స్వామిద్రోహము చేయఁజాలను. రంజని నాప్రాణము. ప్రభాకరుఁడు మాపాలిటి దేవుఁడు. "పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచ దుష్కృతాం. ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" యని చేసినవాగ్దానప్రకార మవతరించిన యవతారమూర్తి యాప్రభాకరుఁడు... ఆరత్నహారము ప్రభాకరునిచేతనే పడును. మీరాజనిమేడలో—... ......వ.........డ........." ఇట్లు పల్కుచుండఁగనే ప్రాణములు విడిచెను.

అలకసుందరుఁడు నిశ్చేష్టుఁడై తెల్లబోయి చూచుచు నిలువఁబడెను. [illegible] బల్లెము [illegible]ను శరములును తటతట గొట్టుకొని యెగురఁజొచ్చెను.

౧౦

ప్రభాకరుఁడు నిరాటంకముగా స్వదేశాభిముఖుఁడై చనుచుండెను, వానిఛాయవలె రంజనియు, వానివెన్వెంటనే ప్రచ్ఛన్నముగఁ బోవుచుండెను. ప్రభాకరుఁ డామెకూడ వచ్చుచున్న దని యెఱుఁగఁడు. రంజనిప్రభాకరులఁ బట్టితెండని యలకసుందరుఁడు నియమించిన సైన్యమున కంతలోనే వెనుదిరిగి రావలసిన దని యాజ్ఞ యయ్యెను. యవనదేశ మంతయుకలహములలో మునిఁగిపోవుచుండెను. అలకసుందరునిపక్షమునఁ గొందఱును నంతియోకునిపక్షమునఁ గొందరును వహించిరి. ఘోరరక్తపాత మగుచుండెను. అంతియోకుఁడు గూడఁ

గుట్రిలోఁ జేరెనని యలకసుందరుఁడు నిశ్చయించెను. అలకసుంద రుఁడు కూఁతుచేతి కీల్బొమ్మయై సామ్రాజ్యము ధ్వంసము జేయుచు న్నాఁడని యంతియోకుఁడు ప్రజలలో రాజద్వేషము బురికొల్పు చుండెను. అంతియోకునకు వ్రాయఁబడిన యుత్తరమును ప్రభాకరుని మందిరమునఁ బంగాలాగువానియొక్కయు, మఱికొందఱియొక్కయు సాక్ష్యమును అలకసుందరుఁ డంతియోకునిపై మోపిన నేరమును స్థిర పఱచుచున్నవి. కమలాకాంతునియం దలకసుందరుఁ డుంచినవిశ్వా సము, ప్రభాకరుని చెఱనుండి విడుదలచేయుట మొదలగువిషయములు నంతియోకుఁడు తనవాదమును బలపఱచుకొనుట కుపయోగించు చుండెను. దినదిన మరాజకము ప్రబలుచున్నది! చెఱసాల లన్ని యుఁ దెఱచి వేయఁబడెను. బందీకృతు లందఱు విడుదలగై పాఱి పోవుచుండిరి.

వృద్ధుఁడగుప్రతాపుఁడు తనకూఁతును, కొడుకును వెంటఁబెట్టు కొని స్వదేశాభిముఖుఁడై యొకవనమును బట్టి పోవుచుండెను. అంతకొంతదూర మరుగుసరికిఁ నొకకొండ యడ్డము వచ్చెను. దాని కిరుప్రక్కల రెండుదారు లున్నవి. ఏదారిని బోవలయునో ప్రతాపు నకుఁగాని, చంద్రహాసునకు గాని తెలియదు. పద్మిని యసలే యె ఱుఁగదుగదా! అప్పుడు నలువంకలు కలియఁజూడ దూరమున నొక చెట్టుక్రింద నశ్వికుఁ డొకఁ డలసటఁ దీర్చికొనుచుఁ గూర్చుండి యుండుట కానవచ్చెను. ఆసమీపముననే వానియశ్వమును మేయు చుండెను. తత్క్షణమే వీరు మువ్వురును వానిని సమీపించి "అయ్యా! ఆర్యావర్తమునకు దారియేది?" యని యడిగిరి.

రా:—మీ రెం దుండి వచ్చుచుండిరి?

ప్ర:—యవనదేశమునుండి.

రా:—మీరు యవనులా?

చంద్రి:—అయ్యా మేము చాలదూరము పోవలసి యున్నది. దయ యుంచి మీ రెఱింగిన మాకు దారిఁ జూపి పుణ్యముఁ గట్టుకొనుఁడు. లేనిచో నాకుఁ జాల నాకలిబాధగ నున్నది. అనవసరప్రశ్నల నన్ను వేధింపకుఁడు. మాకర్మ మెట్లున్న నటుపోయెదము.

ప్ర:—అయ్యా! కుఱ్ఱవాఁ డాకలిమొగమున నున్నవాఁడు. వానిమాటలు పాటిసేయకుఁడు. మే మెవ్వర మైన నేమి? మానామరూపములు మాసిపోయి చాలసంవత్సరము లాయెను. మే మిప్పుడు కడుదీనులము.

కా:—మిమ్ములఁ జూచిన నాకుఁ గడుజాలి యగుచున్నది. ఈమార్గము చీనాదేశమునకుఁ బోవును. ఇది యార్యావర్తమునకుఁ బోవును. నేనును నార్యావర్తమే పోవుచుంటిని. మన మందఱము కలసియే పోవచ్చును. మనము గాంధారము సమీపించితిమి.

ప్ర:—మీరు గుఱ్ఱముమీఁదనే వత్తు రనుకొనియెద.

కా:—లేదు.! దానికాలు మడత వడి బెణికినది. అది సరిగ నడువఁ జాలకున్నది. ఏమిచేయుదును? దాని నచ్చటనే విడిచి వేసితిని. ఇఁక నెవ్వరైనఁ దగినజట్టు దొరకునా యని నేనును జూచుచుంటిని. దైవవశమున మీరు కనఁబడిరి. కాని మీ రిప్పుడు బయలుదేరుదురా? మీపిల్లలు చాల నాకొనిన ట్లున్నారు. మీబాలిక సుందరవదన మొగము వాడియున్నదో చూడుఁడు! ఈసమీపముననే యదిగో మంచినీటికొల నొకటి యిక్కడ నున్నది. అటకుఁ బోయి శుభ్రముగ స్నానము చేసికొని రండు! చాలవఱకు శ్రమనివారణ యగును. పిదప నిదిగో నాయొద్ద నున్నఫలముల భక్షింతము.” అని యెంతో ప్రియముగఁ బలుకుచు వారి కాకొలనునకు దారిఁ జూపెను.

చంద్ర:—అయ్యా! క్షమింపుఁడు. నేఁ దెలియక నన్నమా

టలను నరకు చేయకుఁడు. మీరు చాలబుణ్యాత్ములు. అంద జామ ర్మార్గునివంటి మోసగాండ్రే యుండరుకద!" అని పల్కుచుఁ దన తండ్రిని సోదరిని వెంబడించి చనియెను.

రా:—అమాయకుఁడగు నీబాలుని నోటినుండి వచ్చిన వాక్యములు నాహృదయమున నెంతగాఢముగ నాటుకొని వేధించుచున్నవి! ఇంకను నా కీబాధ చాలదు. ఏమనఁ బ్రభాకరునిఁ దెగటార్చి, రంజనిని జేపట్టవలె నను నాశాపిశాచము నన్నింకను వదలకున్నది. అయిన నేమిచేయుదును? నాగుఱ్ఱ మింక స్వారికిఁ బనికి రాకపోయె. నే నంతలో నగరువిడిచి వచ్చుట యవనరాజ్య మనంతకలహములలో ముంచెనే! కాని నాకోర్కె యీడేరదాయె. రంజని దొరకకపోయె. చేతులారఁ గసికొనిపోయి వానికౌగిలిఁ జేర్చ యిప్పు డూరక వాపోయిన ఫలమేమి? పాపము నామూలమున యవనసామ్రాజ్యము కూలిపోవుచున్నది కాఁబోలు. నామూలముననే పెతిఁగినది కాదా? నామూలముననే నాశన మగుచున్నది. సహజమే. అదిగో తండ్రియు నన్నయు చెరియొకవైపు చేర నడువ ముద్దులుమూటఁగట్టుచు వచ్చుచున్నది. గులాబిపూవున కారంగ యూనింపు. హా శే కాని మల్లెపుష్పముయొక్క సౌమ్యత, సౌరభ్యము, సాత్త్విక సౌందర్యము పై మెఱుఁగులచేఁ బూవులలో రాణి యని పిలువఁబడుటయే కాని గులాబి కబ్బునా?" యని రంజనిపద్మినుల సౌందర్యముల తారతమ్యము లరయుచుండెను.

ప్రతాపుఁడు, చంద్రహాసుఁడు, పద్మిని, స్నానమాడివచ్చి ఫలహారములు చేయుచుండిరి. అశ్వికుఁడును వారిసమీపముననే కూర్చుని ప్రసంగించుచుండెను.

పద్మిని:—నాన్నగారూ! ఈయన యెవరో మనకు మార్గమధ్యమున దైవమువలె మహోపకారము చేయుచున్నాఁడు.

ప్రితా:—నిజముగ నయ్యా! మిమ్ముఁబోలుపుణ్యపురుషు లక్కడక్కడింకను నుండని-చో లోక మిట్లే నిలచియుండును. మీనామధేయాదులు మే మడుగవచ్చునా?

రా:—ఈలోకమున బుణ్యజనుల కేమికొదవ! నాపేరులో నేమున్నది! పేరును బట్టియు, నూరును బట్టియు మనుజుని స్వభావము తెలియదుగద!

చంద్ర:—నిజమే! వంశమును బట్టికాని జాతినిబట్టి కాని నిర్ధారణ చేయఁజాలము.

పద్మిని:—కమలాకాంతుఁడును నార్యవంశసంభూతుడేగదా!

ప్రితా:—వానిమాట నిప్పుడు తలపెట్టకుడు. అయిన నట్టి ద్రోహికి గూడ నయ్యా! మేము కృతజ్ఞత జూపవలసి యున్నది. ఏమందురా? వానిమూలముననే యవనదేశ మరాజక మైనది. తన్మూలమున మాకు స్వేచ్ఛనుండి విముక్తి కలిగినది!

రా:—సత్యమే! ఈసృష్టియందు కేవలము దుఃఖమును జెడుగును నష్టమును గలిగించున దెద్దియును లేదు. ప్రతిదానియందును సుఖదుఃఖములు, లాభనష్టములు, మంచిచెడ్డలు జూడ నగును. తీవ్రముగుజ్వరము కాయుటచే దేహమునకు మిక్కిలి యారోగ్య మంట! అయినను జ్వరము చెడ్డ దని దానిని నరుడు కోరడు. కాని మీరార్యావర్తమున నేమిచేయుదురు?

ప్రి:—స్వదేశముచేరితిమా చాలును. నేమిక్కిలి వృద్ధుడనైతిని. స్వేచ్ఛగ నివసించుటకు సుఖముగ మరణించుటకునుగూడ బ్రతిప్రాణియు స్వదేశమును గోరుచుండునుగదా? ఇది ముద్దరాలు. వాఁడు బాలుఁడు. వీరితల్లి చిన్ననాఁడె గతించినది. గతించిన మొదటి మాసములోనే యవనులు మమ్ము బంధించి యవనదేశమునకు గొంపోయిరి. అప్పుడు మాతోబాటు పదివందెండ్ల ప్రాయంవా డగు ప్రభాక

రుఁడు గూడ బంధింపఁబడెను! అయ్యో! మీ రా ప్రభాకరుని నెఱుఁగుదురా? వాని దేమిచక్కఁదనము! ఎంతసమర్థత, నమ్రతలోఁ గాంభీర్య మెంత! మహారాజున కుండవలసిన లక్షణము లన్నియు వానియందు మొగ్గతొడుగుచున్నట్లుండెనే! వాని మీ రెఱుఁగుదురా? ఇప్పు డెక్కడ నుండునో? నేఁటికి వానికిఁ బెండ్లియు నయ్యె నేమో!

కా:—[పరధ్యానమునఁ బ్రక్కకుఁ జూచుచు] నేను వాని నెన్నఁడును జూచి లేదు. కాని వాఁడు బాలుఁడు, సోదరుఁడు కాని వా మీముద్దుల తనయునిఁ దగిన సమయమునఁ గాఁగిలి నుంచెడివాఁడు. మీరిటు వచ్చుటకుఁ బూర్వమే యొకనాఁడు వచ్చి యిటు విడిచి పోయెను. నాఁడు వానిని గురించి యెట్లు ప్రస్తావించుకొనుచుండఁగ వింటిని. ఆ ప్రభాకరుఁడు, మీరన్నవాఁడు నొక్కఁడే యనుకొనుచున్నాను.

చంద్రి:—వానినిఁ బ్రత్యక్షముగ నిరీక్షించి గుర్తింపఁగలవు!

కా:—అవును స్వామీ.

పద్మిని:—(స్వగతము) నే నాతనిపై నాశలు నమ్మఁజాలను.

కా:—మహాత్ముల చరిత్ర స్మరించ దానిని—

అని యనుచుండఁగ నాతని మొగము చిన్నఁబోయినది. "నీవు దురాత్ముఁడవు కావా? పోరా!" యని యాతని యంతరాత్మ నాలనాడుచుండెను. ఆ బాధను మఱచి పోవుటకుఁ బ్రయత్నించుచు, "తమ్ముఁడా నీవే మేమి? ఈ వన మెంతరమ్యముగ నున్నదో చూచితివా? పెళ్ళివారుద్యానవనములో విందుగుడుచుచున్నట్లు లేదా?" యని చంద్రహాసునితో సల్లాపము లాడుచుఁ బచ్చపచ్చులు వర్ణించి మెచ్చుకొనుచుఁ బుష్పచ్ఛాయలకును, మృదుత్వమునకును నుపమానముల వెదకుచు, వనముయొక్క సౌందర్యమును జూచి యానందించుచు, నెంతయుఁ బ్రొద్దు వృక్షముక్రిందఁ గూర్చుండి ఫలము లారగించిరి. పిదప బయలుదేరి భరతఖండాభిముఖులై కొండప్రక్కనుండి

దారితీసిరి. కాని కమలాకాంతుఁడు- ఆరాత్రి కమలాకాంతుఁ డని పాఠకు లీపాటి గ్రహించియే యుందురు- తనగుట్టు బైటపెట్టలేదు. పేరైనఁజెప్పలేదు. లోలోనమాత్రము తన్ను మిక్కిలి నీచునిగ గ్రహించి నిజముగఁ బశ్చాత్తాపపడఁజొచ్చెను. రంజనికన్న పద్మిని యందె మెక్కు డుమనోహరముగ నున్న దని వితర్కింపఁ జొచ్చెను. నిష్కపటు లగునామువ్వురిచరితమును బూర్తిగఁ దెలిసికొనుచుండెను. ఇట్లు ప్రయాణము గావించుచుఁ, గతిపయదినములలో వారు పాంచాలము ప్రవేశించిరి. అక్కడనుండి కమలాకాంతుఁడు దేశసేవాతత్పరుఁడై, తనమార్గమునఁ బోయెను. వృద్ధుఁ డగుప్రతాపుఁడు, కూఁతును గొమరుని వెంటఁబెట్టుకొని, తనజమీాప్రవేశించి, యందుఁ బాడుపడి యున్నదుర్గము నించుక బాగుచేయించుకొని, యందుఁ దిరుగ దీపము పెట్టికొని కాపుర ముండెను. పూర్వము తన్నుఁ గొలిచి యవనులతోఁ బోరినముసలిసేవకులు తిరిగి వచ్చి కొలువునకుఁ గుదిరిరి. పద్మిని తన్నుచిన్ననాఁడు నావమీఁద యమునపైఁ ద్రిప్పి యాడించినవృద్ధసేవకునిఁ జూచి చిన్నపిల్లవలెఁబట్టరానియానందమున “తాత! నన్ను మఱచి పోలేదా? అని యామె ముద్దుగ సేవకునిఁ బలుకరించెను. కాని క్రూరు లగు యవనులు వానినాలుక కోసివేయుటచేఁ బ్రత్యుత్తరము చెప్పఁ జాలక సాగిలపడి బాలిక చిన్నిపాదములకు, మొక్కి వ్రేళ్ళను ముద్దుపెట్టుకొనెను.

౧౧

సంధ్యాసమయ మైనది. నిరంతరపరిశ్రమచే డస్సి, దినము విశ్రాంతిఁ గోరుచున్నది. ప్రకృతి శాంతభావముద్రితమై యున్నది. పూర్వపశ్చిమార్ధగోళములకుఁ జెరిసగముగ సూర్యబింబము నిలిచి యున్నది. భూమ్యాకాశంబు లరుణకాంతులపూఁతలతో మెఱుఁ గెక్కి తమనల్లి

రంగును, నీలివర్ణమును గొంతవఱకుఁ గోల్పోవుచున్నవి. అంబరవీథిని నంబుదంబులు చిత్రవర్ణశృంగారపుంజంబులో యనఁజరగి పోవుచుండెను. జగన్నాటకసూత్రధారి నిశాప్రవేశానుగుణ్యముగఁ దెరల మార్చుచుండెను. రంగురంగులపక్షు లామ్రబ్బులక్రిందనుండి కిచకిచలాడుచు, శ్రేణులుగట్టి యెగురుచుండెను. క్రమక్రమముగఁ దమ నివాసములఁ జేరుచుండెను. క్రింద దట్టమగువన మొకించుక శిరమూఁపుచు, నస్తమించెడిసూర్యభగవానునికడనుండి సెలవు గైకొనుచుండెను. భూమిపై రక్తిమ, వనాగ్రభాగములకుఁ జేరుకొనుచుండెను. అక్కడకూడ నదిక్రమక్రమముగ మాసిపోవుచుండెను. దాన నీగహ్వరంబు విజాతీయంబగుసంధ్యాకాంతితో నిండెను. అందుండి పూర్వదిక్కునఁ బూర్ణచంద్రుఁ డుదయించె. తొల్లి బృందావనంబు శ్రీకృష్ణమోహనగానముచే నూతనరసార్ద్రమై పులకసిల్లినట్టుల నేఁటి చంద్రోదయసమయంబున నీకాంతారము దెల్ల నూతనరాగరసోత్పత్తి యగుచున్నది. అమృతతుల్యంబగుస్వచ్ఛందచంద్రికాకాసారమున జలకమాడుచు వనలక్ష్మి నూతనయౌవనోజ్వలాంగియై, వినూతనలావణ్యవిలాసినియై, యపూర్వశృంగారశోభినియై యొప్పె.

శరవేగమునఁ బ్రభాకరుఁ డావనమధ్యమునుండి తెల్లగుఱ్ఱముపై రివ్వునదాటి పోవుచుండెను. మెఱపు మెఱసిపోయిన ట్లయ్యెను. ఏదో దివ్యశక్తియే యీవ్యక్తి నంతవేగముగ లాగుకొనుచుండవలయును.

కలఁగిననీరు మరలఁ దేరినట్టుల వన మంతయుఁ దిరిగి నిశ్శబ్దము నిశ్చలము. కొంతసేపటికి నీలాశ్వారూఢయై రంజని యావనమధ్యముఁ జొచ్చెను. ఆమె విశాలసుందరనేత్రము లన్వేషణపరత్వమును సూచించుచున్నవి. ముఖకమలము మిగులడస్సి వాడియు, సహజసౌందర్యముఁ బాయలేదు. అశ్వము మేనంతముఁగూడ చెమటలు గారుచుండెను. నోట నురగ గార వగర్చుచుండెను. రంజని ముందునకు వంగి

నేలఁబరిశీలించి చూచుచు, "నెట్లుబోయియుండును? ఇంతవఱకు నున్న దెక్కడఁబడ యే నిటుపైఁ గానరాదు! ఏమిమాయ! ఎటుబోయి యుండును? ఇంతకునే నాస్వాప్నము రాఁగానే పురుషవేషము తీసివేసితి నేల? అంగుళీయమునకై దూరదూర ముండవలసి వచ్చినది. తుద కింత గ్రమ్మినది. ఇఁక నెందుఁబోదును?- ఎందుఁబోదు ననవేల? ఎందుఁబోయినను, నేఁజూచినను, నావృక్షములు, లతలు, పుష్పములు, ఫలములు, సెలయేళ్ళు, నదులు, కొండలు, వినీలాకారము, నీచల్లనివాయువు మనోహర మగువెన్నెల సర్వము నామనోహరుని శుభలక్షణములనే గాంచి యున్నవి. ఈప్రకృతియంతయు నాకొఱకై నేఁడు ప్రభాకరుని దివ్యాకారమును దాల్చినదా?- ఏమిది! నా యొడలుభగ్గు మనుచున్నది! అన్యు లివి శుభశకునంబు లందురు. నాకిది శుభమేనా? ఇంకను నగుచున్నది." గుల్మము కదలి నంతటఁ దానే నాచెలియుఁ గాంచి "యోయశ్వమా, నీయిచ్చవచ్చిన ంబల నాధిక్రియుము. నీవు నిర్భాగ్యవి.- పాపము శాంతించుఁగాక! ఆమనోహరమూర్తి నన్నుఁ బరిగ్రహించునా? పాణిగ్రహణము చేయనిచోఁ బ్రాణగ్రహణము చేయునుగాక! × ×

చాలవఱకు గగనమార్గమున పక్షివలె యెగిరి వచ్చిన తెల్లగుఱ్ఱము త్రినేత్రసంగము సమీపించినంతనే ప్రాణముల విడిచి నేలఁబడిపోయెను. ప్రభాకరుఁడు మెలఁకువతోఁ గ్రిందకు దిగ్గ నుఱికెను గాని యొకగడియవఱకుఁ దలతిమ్మిరిచేఁ దానెచటనుండెనో కూడఁ దెలియక కన్నులు మూసికొని నేలపైఁ బడిపోయెను. తిరిగి కన్నులు తెఱచి చూచునప్పటికి తా నొకవిశాలమగు రాతిపలకపైఁ గూర్పఁబడినఁ బొగడపూసెజ్జపైఁ బడియుండినట్లు గ్రహించెను. పైనఁ బచ్చని చాందినివలెఁ బొగడ, యడవిమల్లె, మొదలగు చెట్లపూగుజొంపములు పూలతో వ్రేలాడుచు నాదమునఁ గప్పట్టుచుండె..పశ్చిమము

సఁ గ్రీడుగఁ జేయిచాచిన నందములాగునఁ బూర్ణచంద్రబింబ మాహ్లాదకరమై యుండెను. దూరమునుండి గంగాయమునాపావనసంగమగానము శ్రావ్యముగ విననచ్చుచుండెను. మలయానిలుఁడు పండువెన్నెలలో వికసించుచున్న యాయుద్యానవనమందలి పూలయొక్క సౌరభము నెల్లఁ గొల్లగొట్టుకొని వచ్చుచుండెను. ప్రభాకరుఁడు లేచి కూర్చుండి నలువంకలఁ గలయఁ జూచెను. చుట్టును మొగలిడొంకలు పూలతో నిండి యుండెను. కొంచెము దవ్వులనే [illegible] కట్టును గలవు. తా నెక్కివచ్చినగుఱ్ఱము చచ్చి యెదుట మొగలిడొంకలలోఁ బడియుండెను.

“నీవు దివ్యాంశసంజనిత వనుకొంటిని. న న్నెంతదూరము— ఎక్కడనుండి యెక్కడికి కెంత సేపటిలోఁ దీసికొని వచ్చితివి! నన్ను నీవు తీసికొనివచ్చితివో, నిన్ను నేను తీసికొనివచ్చితినో నే నెఱుఁగ. కాని మనల నిరువుర నీపాతివ్రతమున కేదియో మహత్త్వ మున్నదో యిట్టుల నాకన్పించి యుండు నని తోఁచుచున్నది. అందులకు ఫలముగ నీకు మరణము కలిగినది. నా కేమిఫలముగ నున్నదో కదా! పాతివ్రతముల నరుఁ డెన్నఁడైన నడుగు నెట్టి యుండునా? నే నెంతయొంటరిగ నుంటిని. ఉత్తరుల తాగుల్మము లెల్ల నాత్మారాములై యానందించుచున్నవి. కాని నన్ను సరకుచేయుటలేదు. ఆహా! ముండ్లడొంకలలో నీసన్నజాజిపూ నెటుల నిర్మలవికాసముతోఁ గన్పట్టుచున్నది. ఆచెఱసాలయందలి పద్మినిగుమోము సుకుమారత నాతలఁపునకు వచ్చుచున్నది. ఇప్పు డాబాలిక యెచ్చట నున్నదో! అక్కటా యెంతకష్టము! నే నాయవనదేశవృత్తాంతముల నెల్ల మఱచిపోవలెను. ఆసుఖదుఃఖానుభవములన్నే నెన్నఁడును స్మరింపరాదు. ఆనయవినయములు, ప్రేమానురాగములు, హాస్యమధురోక్తులు, తళుకుబెళుకుచూపులు, నాహృదయమున గాఢముగ నాఁటుకొన్నవి.

నానిర్మలజీవితమున కామినీగాత్రవికాసమును గొల్పెను. ఇంకఁ బ్రి వాహమంతరింపకుండ వికాస మంతరింపఁగలదా? ఈచంద్రుని వెన్నె *లపోలికయున్న సిరిసహజమా? అసహజమా? చంద్రునకుఁ జంద్రిక సహజమైన, హృదయమునకుఁ గోమలానురాగ మసహజ మెట్లగు ను? సహజమైనను నసహజమైనను నే నీకరంజని దివ్యమోహనమూ ర్తి మఱచిపోవలెను! లేనిచో నీసౌందర్యమునందు మత్తుఁడనై యున్న ది. సన్న్యాసునిగఁ జేయును. ధర్మవ్యాఘాతుఁడ నగుదును. ఏమిచి త్రము! నేఁడు నే ననుకొన్నకోరిక నామనస్సున కింతకంటెను సులభమగుచున్నది! అయ్యో! నిశ్చలముగఁ దనుకొన్న కెల్లసుఖములు మ నమున నిష్ప్రకంపనమును గలుగుచుండుట లేదుగదా! నిజముగ మరణము *సౌఖ్యదాయకము కాదా! ఈనిరంతరధర్మసందిగ్ధసంక్లిష్ట సమస్యలెల్లను, మరణమునకు పూర్వకాలమువఱకు మంచువలె విడి మాయ మగునుగదా! లేక యొక్కకాలమున సత్యాసత్యవిభేదములవ లెం దాత్కాలికముగ నుండునుగదా? తిరిగి యొక సమస్య— సర్వజ్ఞుఁ డగుబ్రహ్మయ్యని తప్పు దగిలించినవాఁ డెవ్వఁడు నొంటరి గ నిర్వాహకారిగా కూర్చుండఁ దగదు. కూర్చున్నచో వానిమనసే వానిశత్రువులం జేసిన నెన్నఁటికి శోధించుచుండును. కావున నే నీసన్నజాజుల నెల్లఁ గోయుచుందును! ఏదో యొకపని యుండవల యును! లేనిచో రంజని తిరిగి వచ్చును "అని యనుకొనుచుఁ బ్రి భాకరుఁడు రాత్రిపలకరింగి పూలు గోయుచుండెను. తూర్పుదిక్కున నరుణకాంతులు ప్రసరించుచున్నవి. కాని వెన్నెలయుఁ బూర్తిగ మా యలేదు. పక్షు లన్నియు నిద్రనుండి మేల్కాంచి కంఠమెత్తి యొ క్కుమ్మడి యుషస్సునకు స్తోత్రపాఠములు చదువుచుండెను. ఆనం దడి ప్రభాకరునకు మిక్కిలి ప్రియమై కొంతమనశ్శాంతి కలిగించు చుండెను. రజనంతలాముఖమున వెలువడుచున్న ప్రభాతగానలహ రితో మేళవించుచు రంజనిగానముకూడ వినవచ్చుచున్నది.—

"మన్మథుఁడా గుర్తించావా-మనుజులదా గుర్తింతువము
ప్రియుని వెనుక నరుగుచుండి-ప్రియుని దాఁటి గాన [illegible]
మన్మథుఁడా గుర్తించావా-మనుజులదా గుర్తింతువము
ఖండములను దాఁటి వచ్చిన-కానసములనను [illegible]
వెతకి వెతకి నన్నె యింటుల-వేధించు మనసన్న వాఁడు
మన్మథుఁడా గుర్తించావా-మనుజులదా! గుర్తింతువము"

యని రంజని మూఁగాపించు గానము నాలించుచు [illegible] ప్రభా[illegible] లేఁడు. అతని మనసంతయు [illegible] దే [illegible] యుండెను. [illegible] చేసెను. [illegible]. కొం[illegible] వేసెను. [illegible] సేకరించుచుండెను. [illegible] మలో [illegible] [illegible]. [illegible] "[illegible]! [illegible]" [illegible] [illegible] "[illegible]" యని [illegible] [illegible]. ప్రభాకరుండు [illegible] [illegible] యని [illegible] [illegible]! [illegible] వచ్చి నిలిచి యుండెను! [illegible] పూల [illegible] రంజని [illegible] యువతి [illegible] యువక [illegible] [illegible] నిలిచి యుండెను. ఆ [illegible] [illegible] చేతఁ బట్టుకొని యున్నది. [illegible] వచ్చిరి. మఱి మాటలు లేవు. "రంజనీ! ప్రాణేశ్వరీ!" యని సంబోధించుచుఁ ప్రభాకరుండు తనచేత నున్న మణిహారము నాయువతికంఠమున వేసెను. "ప్రభాకర! ప్రాణేశ్వర!" యని పలుకుచు రంజనియుఁ దనను [illegible]పూలహారము నాయువకునిమెడలో వైచెను. "అయ్య! ముహూర్తస్సుముహూర్తోఽస్తు" అని దీవించుచుఁ దెల్లగడ్డము నలిముని వె

నుక నిల్చి యుండెను. అతఁడే ప్రభాకరుని పెంపుడుతండ్రి. రంజని రంతలో నెక్కడనుండివచ్చెనో, యీమునుసిగ్గుదొంతరలు తెలియరాదు. తలవంచికొని యోరచూపుల నామునలిమునిముఖముఁ బరీక్షించు చుండెను. ప్రభాకరుఁడు గొప్పదోషము చేసినవానివలెఁ దెల్లబోయి చూచుచు నిలువఁబడెను. ముని యంతట వధూవరుల నిరువురఁ జేరియొకచేతఁ బట్టుకొని, దగ్గఱకుఁ దీసి యొండొరులపాణిగ్రహణ మొనరింపఁ జేసి "వత్సా! ప్రభాకరా! అమ్మా! రంజనీ! విధి మీ కిరువురకు విచిత్రసంఘటన మొనర్చె. అందులకై యెవరను కొనవలసిన దేమున్నది. కాని ప్రభాకరా! యీమణిహారము నీవుగు ర్తెఱిఁగి యుంటివిగదా! ఏది యెట్లు జరుగునో యని నే నింతసేపటి నుండియుఁ జూచుచుంటిని. దీనిమహిమము ఫలితమును మీరు నిటుపైఁ జూచెదరుగాక! ఇఁక మీ కిరువురకు యథావిధివివాహము చేయవలయును. నేఁడె శుభముహూర్తము. ఈవాల్మీకిమునికోటికెల్ల నెఱిఁగించి వచ్చెదను. అదిగో నచ్చట గంగాయమునాసరస్వతులు మూఁడు కలయుచున్నవి. ఆత్రివేణిసంగమసమీపమున మఱ్ఱిచెట్టు కానవచ్చుట లేదా? ఆచెట్టుక్రింద నే నుండునది యొకపర్ణశాల కలదు. మీరటు చనుఁడు. నేనును రెండుగడియలలో వచ్చెదను. నేఁడు మీరు దీక్షలో నుండవలెను. ఏమియు భుజింపరాదు." అని చెప్పి వెడలి పోయెను. తరువాతఁ గొంతసేపటివఱకు రంజనీప్రభాకరులు ముగ్ధులై యొకరితో నొకరు ప్రసంగించుటకు, నెట్లు మొదలిడవలయునో తెలియక తలలు వంచికొని య్యాత్మావలోకనము చేసికొనుచు నారాతిపలకపైఁ గూర్చుండిరి. తుదకుఁ బ్రభాకరుఁడు నిశ్శబ్దము భేదింప సాహసించెను.

"నీవు నావెంట వచ్చుచుంటి వని నే ననుకొనలేదుసుమా! ఇంతకు విధిబలమే మనల నిరువుర నిక్కడకుఁ దీసికొని వచ్చెను. తుదకా మణిహారము మొదట నీమెడలోనే పడినది.

రంజ:—ఆర్యపుత్రి! భిక్షుకురాలిని సామ్రాజ్ఞిని జేసితిరే!

ప్రభా:—నీవు జన్మముచేతనే సామ్రాజ్ఞివైన కేసిపుత్రికవు!

రంజ:—అమ్మో! నాగుల్లము పాపము మరిచెంచినదా?

ప్రభా:—నే నెప్పటికి దీనికి గృహిణ్యుడను. కాని మనము ప స్త్రశాలఁ బ్రవేశింతుమా?

రంజ:—అదిగో నాగుల్ల ... లనే ... మ... మనము బోవుదము. కాని (తనవక్షమున వ్రేలాడుచున్న మ... హారము... కొని) ఈహారము దాల్చుటకు నే ... నా? ... ము. పా ... ము! దీనికొఱకై యెంతప్రయత్నములు చేసిరి. ... ప్రా...ము లు గోల్పోయిరి! ఆహా! యేమి దీనిమహిమ!

ప్రభా:—ఇక ... మ... లో ... నే మి? ... వుండ నాకు వేఱుసామ్రాజ్య మేల? కాని మనము ... దీక్ష తో, నిష్ఠతో నుపవాసవ్రతము ... మ ... పాసన ... లగుకొ ... ల నాచరింపవలసి యు... కావున వేగము ... శాల చేయు ... మా?

రం జ:—"... ను సరించి ... ను ...?"

ఇరువురును ద్రివేదీసంగమస... ము ... ని ... ల ... శాలాభిముఖులై ... చరిరి. ... భానుఁ ... కిఁ బూర్ణ తేజోవిభవములతో ... సమ... ప్రభ ... మ ... ద్దేశయువరాజ్యచంద్రమున ... ములవలెను ... జేసిన సామ్రాజ్య మొకసారి కలయఁ జూచుచుండెను.

౧౨

సావిత్రీసత్యవ ... తులవివాహమువలె, ... ప్రభా ... వివాహము ... క్కిలి యోగ్యముగఁ ద్రివేదీసంగమప్రాంతమున మహారణ్యములో ఋషివాటికయందు జరుగుచున్నది.

యవన దేశ [illegible]లలో మునిగి యుండుటచే భారత ఖండమున నున్న యవనాధికారులు స్వదేశాభిముఖులై పోయిరి. భారతీయులు స్వతంత్రము [illegible]మున, నేత్రమమున [illegible]మొ, [illegible] కాచుకొని[illegible]మొ, నాయకుల నేర్పఱచుకొని స్వతంత్రముగ [illegible]. బలశౌర్యసాహసములు గల్గి యున్న [illegible] గల్గిన [illegible] నాయకులకు [illegible]. [illegible] నొకటి [illegible] చుకొను చుండిరి. [illegible] యవన [illegible] పాలించిరి. యవనసా[illegible] [illegible]. [illegible] సామ్రాజ్య[illegible]. [illegible] పద[illegible] సంపాదించుచుండిరి.

ఇంతలో [illegible] [illegible] ప్రవేశించెనని యు, [illegible] [illegible] [illegible] ననియు [illegible] [illegible] యమునను [illegible] [illegible] [illegible], [illegible] [illegible] యుండెననియు, [illegible] [illegible] [illegible] గావించుచు [illegible], [illegible] [illegible] వ్యాపించెను. భారతీయ [illegible] [illegible] మును కాపాడ[illegible] [illegible].

“[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] యుండిరి. [illegible] [illegible] ములుగ వచ్చు చుండెను.

మహా[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గావించుచుండె, [illegible] [illegible] యుం డు, ఋషిపత్నులు [illegible] [illegible] నిలిచి [illegible]చుచుం

రి. వివిధ దేశాగతు లగు రాజులను [illegible] వే [illegible]
స్థానమునం దుంచి కన్యలపరంపరగాఁ [illegible] రి.
[illegible] యువబాలికను [illegible]
[illegible] ఘోషములు గావించెను. [illegible]
యనములతోఁ [illegible]
[illegible] జరిగెను. అప్పుడు [illegible]
[illegible] చేసిన [illegible]

వివాహము పూర్తి [illegible]
[illegible] వచ్చి [illegible]
[illegible] సీతారాముల [illegible]
[illegible] యుండి [illegible]
[illegible]
[illegible]
[illegible] యుండెను.

[illegible] [illegible] యుండెను. [illegible]
[illegible]
[illegible]
[illegible] వచ్చి [illegible]
[illegible] కన్యలపరంపర [illegible]
ములు, [illegible]
[illegible] వచ్చి [illegible]
[illegible] జరిగి యుండలేదు. కావున [illegible]
[illegible]
జ్ఞానముచేతను [illegible]

ణస్వరూపమగు మహాసభకు నమస్కారము గావించి యిట్లు చెప్పఁ దొడఁగెను. "ఆర్యవర్యులారా! మిమ్ముల నెల్ల నిటకు సమావేశము చేసినకారణము తెలియఁ జేసెదను. చెవియొగ్గి శ్రద్ధతో విందురుగాక యని ప్రార్థించుచున్నాను. పరమేశ్వరుని కరుణాకటాక్షము వలన నేఁడు తిరిగి మనజన్మభూమి పరదాస్యవిముక్తిఁ గాంచెను. యవనదేశ మిప్పుడంతఃకలహములతో నిండి యున్నది. కావున నె మనభరతవర్షమున కిట్టి విమోచనభాగ్య మబ్బిన దన్నవిషయము మీ రరయఁ జాలితిరి కదా! నేఁడు మనకు స్వతంత్ర మగునీశుభ తరుణము జారవిడువఁ దగదు. శత్రువు దుర్బలుఁడై యున్నప్పుడే మనము మనయింటిని గట్టిపఱచి బాగుచేసికొనవలయును. అది ముఖ్యముగ గమనింపవలసిన రాజనీతి. ఆసేతుహిమాచలము సింధు మొదలు బ్రహ్మపుత్రవఱకు వ్యాపించి యున్న భరతవర్షమున మహావీరులకుఁ గొదువ లేదు. బాహుబలమునకు లోటు లేదు. బుద్ధిబలమునకుఁ దీసిపోదు. అయినను పరరాజు వచ్చి తనపతాకము నీయార్యావర్తమునకు నెలకొల్పుటకు కారణములు యోచించితిరా? మనలో మన కైకమత్యము లేకపోవుటయే! నేఁడు తిరిగి నైకమత్యము తొలిలోపము కాన్పించుచున్నది. క్రొత్తగా మనకుఁ గలిగినయీ రాజకీయస్వేచ్ఛను దుర్వినియోగము చేసికొనుచున్నారము. పొరుగుపొరుగు గ్రామములవారు పట్టణములవారు రాష్ట్రములవారు కలహించి కత్తి దూయుచున్నారు. ఇందుమూలమున నార్యజాతి యాత్మహత్యకరమగుపంథఁ బ్రాకుచున్నది. సర్వేశ్వరునిసృష్టిలో మనము స్వరాజ్య మనుభవించుట కనర్హుల మని పరిగణింపఁబడుచున్నాము. తిరిగి యవనుఁడో లేక మఱి యెవఁడో మనల జయించి పరిపాలించుటకుఁ బ్రోత్సహింపఁ బడుటకుఁ బూర్వమే మనము నీతికలిగి జాతియొక్క గౌరవము కాపాడుకొనవలయును. లేనిచో మీజాతీయత, వ్యక్తి

[illegible]మ్యము, ధర్మము నశించును. [illegible] మనుజులు [illegible] భూమికి భారహేతువగుటయేకాని మఱియెట్టి ప్రయోజనము కలుగఁ బోదు. కావున మీరైకమత్యము కలిగి యుండుఁడు. [illegible] [illegible]ము వహించి మీమీ శౌర్యధైర్యసాహసములఁ [illegible]ము [illegible]నించి తన్మూలమున మన దేశమునకుఁ [illegible] [illegible] గుణపీడితంబులగు [illegible] [illegible] [illegible] కలుగకుండఁ [illegible] [illegible] [illegible]. [illegible] దేశమునకిట్టి [illegible]. [illegible] దేశమునకు [illegible] వచ్చినవి. కావున [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]." అని [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ము [illegible] లేదని [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] హృదయము [illegible]. [illegible] [illegible]ములు మానవవీధి విడిచి పోయినవి. [illegible] [illegible] [illegible] [illegible] నేకగ్రీవముగ [illegible] నాయకత్వము [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] నాయెన్నిక [illegible] [illegible] [illegible]నికి దిగ్విజయము [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] భరతసామ్రాజ్య [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] జయ [illegible] [illegible] [illegible]ముగిసినది.

౧౩

"వత్సా! ప్రభాకరా! [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]భ్యాసమువలన [illegible] [illegible] [illegible] [illegible]ము [illegible]. నీకు [illegible] [illegible] [illegible]" యని [illegible] ప్రభాకరునిఁ జేరెను.

ప్రభా:—గురువులయాజ్ఞ శిరసావహింపం దగినదిగద!

వశి:—నీయందుం బ్రజ్ఞ కొఱంతవడినచో సామంతులు మనసులో నైనం జులకనగం జూతురు. అది యెప్పటికైన ననర్థదాయకము. అన్నివిధములవారిని మించియుండి నీవు వారిని బ్రేమించుచు మిక్కిలి గౌరవించుచు నిష్పక్షపాతముగ మచ్చిక నిచ్చుచు మెలంగవలయునుసుమా! అట్టియెడ నెవ్వరైన దురాత్ములున్నను లేక వైరి పంపున వచ్చిన గూఢచారు లున్నను సప్తవ్యసనములలో నెద్దానియందైన నీమనసు లగ్నమగునట్లు చేయం జూతురు. మెలంకువ గలిగి ప్రవర్తింపవలయునుసుమా! ధర్మార్థకామమోక్షములు నాలుగుపురుషార్థములు, అందర్థకామములు ధర్మమోక్షములకు లోబడి ప్రవర్తించుటయం దేమాత్రము నేమరిపా టెవ్వనికిని దగదు.— ఇంక సామ్రాజ్యభార మెల్ల దనభుజములపై నవహించిన సార్వభౌముని విషయమై వేఱుగం జెప్పవలసిన దేమున్నది. అధికారౌన్నత్యము గాని వనితాసౌందర్యముగాని, నిన్ను బ్రజాసేవనుండి మరలింపకుండుంగాక!

ప్రభా:—తమహితము ననుసరించియే నడుచుకొందును! దేవుఁడు నాకుం దోడగుంగాక!

వశి:—అట్లేయగు! అగ్న్యుపాసన (సాయంవిధుల)కు సమయమగుచున్నది. నేం బోయి వచ్చెదను.

ముని చనిన వెనుక దముపదేశవాక్యములం దిరిగి తిరిగి ప్రభాకరుఁడు జ్ఞప్తికిం దెచ్చికొని మననము చేయుచుండెను. "ఆహా! ధర్మదండ మెంతభారము! కిరీటధారి కెంతకష్టము! ఉర్వియందలి భోగభాగ్యము లెన్నికలవో యన్నియుం దనచుట్టు వెలయుచుండ దేనిని నంటక ముట్టక మెలంకువతోం బ్రవర్తిల్లవలయును! వేలు లక్షలు కోట్లు ప్రజలధనప్రాణమానముల కొక్కఁడు పూటకాపై నిలువవలయు!

ఈశ్వరా! నన్నీకఠోరాసిధారావ్రతధర్మపరిపాలనదీక్షాకంకణబద్ధుం డను గమ్మనియే నీయాజ్ఞ యైనదా? సరియే! భవదీయసేవకుండు సర్వదా విధేయుఁడే.”

ఇంతలోఁ బుష్పమాలాలంకృతశోభనాంగి యగు రంజని దివ్యసుందరవిగ్రహము మందహాసవిలసితనేత్రాధరయై సాక్షాత్కరించెను. ప్రభాకరుఁ డింకను నాలోచనానిమగ్నుఁడై పరధ్యానంబుతోఁ జూచుచుండెను. రంజని వానిసమీపమునకుఁ బోయి ప్రియునిహస్తమును దనముద్దుఁ జేతులఁ బట్టి మృదువుగ నొక్కుచు ముద్దిడికొని “ప్రాణప్రియా” యని సంబోధించెను.

ప్రభా:—(ఉలికిపడి) ప్రాణేశ్వరీ! ఇప్పు డెప్పుడు వచ్చితివి?

రంజ:—ఒంటరిగ నన్యదేశమునుండి [illegible] నిన్నాఁటనే వచ్చితినిగదా! క్రొత్తగ నడిగెద వేల?

ప్రభా:—పరిహాసమునకు వేళ లేదా?

రంజ:—వేళ కాదా యిది! చూడుము, మబ్బు ముసుఁగు దీసికొనుచుఁ జందమామ వనలక్ష్మిపై వెన్నెలఁ జల్లుచుండ, వనలక్ష్మియుఁ జంద్రునిఁ జూడి జ్యోత్స్నాపిచికల నూఁగియూఁగి కేళిసల్పుచుఁ గేరింతలాడుచుండఁ బ్రకృతి యెల్ల యనురాగపూరితంబగుచు సుగంధనిశ్వాసపవనంబుల విడుచుచుండ, బొండుమల్లెలు వసంతంబునకుఁ జుట్టు వికసించుచుండ, గోవత్సంబులు తల్లులయెదుట నానందపారవశ్యముచేఁ గాలము లెత్తి చిందులు త్రొక్కుచుండ నిశ్చయముగ నిదియె పురుషుల దీర్ఘాలోచనలకుఁ దగినతరుణము! కాని పరిహాసములకు వేళయా?

ప్రభా:—ఏమందువు.

రంజ:—ఆ రెండుగోవవంకలు చూడ ముచ్చటగఁ గొమ్మపై నెట్లు కూర్చున్నవో?

ప్రభా:—నిద్రపోవుట లేదు ! కాని యెంతనిశ్శబ్దముగ నిశ్చలముగఁ జూచుకొనుచున్నవి. ఆనంద మనిర్వాచ్యముగద !

రంజ:—కాని-

ప్రభా:—కాని మానవున కట్టినిత్యనిర్మలానంద మెన్నఁడైన గలుగునా ? ప్రియా ? సఖుఁ డేల సృజింపఁబడెనో ? కష్టములపాలగుటకా ?

రంజ:—కాదు. సుఖమునకే. జీవితఫలసిద్ధి యానందరసానుభవమునందె కలదు. లేనిచో నీచంద్రబింబ మింతయాహ్లాదకరమై పొడసూప నేల ?- పుష్పమున కంతసౌరభ మెందులకు- గోక్షీరము లమాధుర్య మెందుకొఱకు- ఆకసము వర్షించుట పుడమి సస్యముల ఫలించుట- అగ్ని ప్రజ్వలించుట-నదులు ప్రవహించుట-వాయువులు విసరుట మానవునిసౌఖ్యముకొఱకు కాదా ? దయామయుండగు భగవంతుఁడు నిర్ణయించినది ?

ప్రభా:—అగును- కాని లోకమున నట్టి యున్నతస్థానమంది యున్నమానవునకు లోకసంగ్రహార్థము పాటుఁబడవలసిన బాధ్యత కూడఁ దోడనే యున్నదిగద !

రంజ;—నాకీ తత్త్వవిచారము చూడ నవ్వు వచ్చుచుండును.- మనోహర ! నిన్నే దిదో యడుగవలె ననుకొనుచుంటిని. ......

ఇంతలో విజయసింహుఁడు వచ్చి ,రంజనీప్రభాకరులఁ జూచి సంకోచించుచు, మరలిపోవ నుద్యుక్తుఁ డయ్యెను.

ప్రభా:—మిత్రమా ! రమ్ము. విజయసింహా ! సంకోచ మన వసరము. ప్రియా ! నిన్నుఁ జూచి ముందునకు రానందేహించి, మన విజయుఁడు వెనుకకు మరలుచున్నాఁడు,

రంజ:—మాయొద్ద నీ కేన్నఁడు నట్టిసందేహములు వలదు. విజయచంద్రా ! వచ్చి స్వేచ్ఛగ మాటలాడవచ్చును.

ప్రభా:—నిజముగ నీతండు చంద్రుడే. యుద్ధరంగమునమా
తరము నీవు సింహుఁడవు. సోదరా! నీవు వచ్చినకార్య మేమి?

విజ:—అలంకృతంబై హస్తినాపుర మంతయు మీరాకకై యెదురు చూచుచున్నది. నానా రాష్ట్రాధిపతులును నానావిశ్వుల సంపసియు వచ్చిరి. భరతసామ్రాజ్యపట్టాభిషేకంబు నొందుటకు ధర్మపత్నీసమేతుఁడవై నావెంటఁ దరలి రమ్ము.

ప్రభా:—సోదరా! విజయా! నిజము చెప్పుచున్నాము. అడవులలో స్వేచ్ఛగఁ దిరుగుచున్నయశ్వమును దీసికొని వచ్చి పటిగాలతోడను, గజ్జెలతోడ నలంకరించి రథమున కంటఁగట్టుట సుమా పట్టాభిషేక మనిన. గుఱ్ఱమున కినుము, తోలు నుపయోగించిన, మానవునకు బంగారము. పట్టుదాముదురు. సామ్రాజ్యమనెడిరథమున కంటకట్టుదురు. అంతియె వ్యత్యాసము. స్వేచ్ఛ యికపురకును బోవుచున్నది. మిత్రమా, మఱచితివా? తొల్లి మన మిచ్చటనే యాయసుకతిన్నెలపై, నీచెట్లకొమ్మలపై, నిష్టమెఱుఁగక, సుఖమెఱుఁగక, యెట్టుల కాలము గడిపితిమో? ఆదినము జ్ఞాపకము లేదా? దండు, దండ మని నేకేక వేయగా, అందఱు నే నబద్ధమాడితి నని వాదించిరి. నీ వొక్కఁడవు మాత్రమే నే నసత్యముపలుక నని చెప్పి నమ్మితివి. ఆబాల్యమందలి తగువులాటలయందుకూడ నొక విధ మగుయానంద మున్నదిగదా?

విజయ:—ఆవెంటనే మన కెడఁబాటు కలిగినది. ఒకసడి చీలి రెండుపాయలై వేర్వేఱు దేశముల బ్రవహించి, యిటతిరిగి నేఁడు కలిసినది.

ప్రభా:—ఆనఁడుమ నాయాపరిస్థితులఁ బట్టి పోలికలే మాఱిపోయెను. ఈశ్వరవిలాసములు. నీకు వివాహ మైనదా?

వంజకని విజయునిమోము రహస్యముగఁ బరీక్షించుచున్నది. విజయుఁ

[illegible] వంచి "లేదు- కాలేదు." అని [illegible] లకు వలెనే బ్రహ్మచారులకును వివాహా[illegible] సిగ్గుగు నాగఁబోలు !

ప్రభా:—గురువులసందర్శించి వచ్చితివా ?

విజ:—లేదు. వారు జపములో నున్నారఁట !

ప్రభా:—జపము చాలి చువేళ కానచ్చినది. లేచి రేవా [illegible] బోయి గూచి వత్తునా ?

అనితటాలుసఁ ఎర శాలలోని కరిగెను. విజయుఁడును లేచిలోని కరుగుకునా యని తలపోయుచుండ

రంజ:—విజయ [illegible]! నీనివాస మెచ్చట ?

విజ:—హిమవత్పర్వతములలోని నేపాళసీమ. నాతలిదండ్రు లచ్చట రాజ్యము చేసిరి. కాని నేఁడు భరతఖండము- అదేల భూగోళ మంతయు నానివాసభూమియే. దేవీ ! యేమందువా, యవన రాజ్యములోఁ బూర్వపుహద్దు లన్నియు బోయినవి. నేఁడు తిరిగి మీారెందుండ మని నియమించిన నందరయుండఁగలవాఁడను.

రంజ:—నీవినయగౌరవంబుల నన్నిఁటి నిప్పుడే యుపయోగించి వేయు చుంటి వేమి ? ముందు మాకోడఁ గలసి మెలసి మచ్చికతో నుండుమని భావమా ? నీసోదరుఁ డిదె.వచ్చుచున్నాఁడు.

ఇంతలో ప్రభాకరుఁడు తిరిగి వచ్చి, "రమ్ము విజయా ! లోనికి రమ్ము. గురువులయాజ్ఞ యైనది."

విజయ:—దేవీ:—పోయివత్తునా !

రంజ:—మంచిది !

విజయప్రభాకరులు లోని కరిగిరి. రంజనితల నించుక వంచుకొని [illegible] జంటగా బ్రవహించుచున్న గంగాయమునల [illegible] మనకు నడ [illegible]. [illegible]

తరంగములయందు తూగుటుయ్యాల లూగుచుండెను. వన మంత యు నిశ్చలముగ నుండెను. దిక్కులనుండి శబ్దమునకు మాఱుశబ్దము వినవచ్చుచుండెను. బాహ్యప్రకృతి యెంతయు నిర్మలప్రశాంతభా వముద్రితమై యుండ, నానదుమ, నదీతీరమున నిసుకతిన్నెపై, హా చేతి నానుకొని పరుండి యున్న పఱువమమోహినియు, నింటుజవ్వని యు నగుయువనసుందరి హృదయమునందు మాటల కందనియాందో ళనము పుట్టుచున్నది. వర్ణింప నలవికాని సంకులసమరము జరుగుచు న్నది. భావాతీత మగునావేదన కలుగుచున్నది. రంజని కెంపెదవు లనుండి యప్పు డప్పుడీమాటలు వెలువడుచున్నవి.

“ప్రియంవదా......తుదకు దూరపుకొండలు నును పనున ట్లా యెగదా ?......చిత్తరువునందలి యందము, నాటకమునందలి సౌ ఖ్యము,...... జీవితమునందు కలుపనా ? కూడదగునా...... విజయు డెట్లుండు మని కోరిన నట్లుండువాడా ?—ప్రభాకరుడు రథ మున కంటగట్టబడి స్వేచ్ఛను గోల్పోవుచుండెను. సామ్రాజ్యరథము పెద్దదిగనుక జోడుగుఱ్ఱముల గట్టజూతురు— కాని యున్నతపదవికి సౌఖ్యము ననుభవించుటకు గాదట ! నా కీతత్వములు తల కెక్కు కున్నవి......కోరినతులచేతువా ? నిజమేనా విజయా ! చంద్రా!”

విజయసింహుడును ప్రభాకరుడును పదమ్ప్రాణస్నేహము బయ ల్పడ నొకరిభుజములపై నొకరు చేతుల వేసికొనుచు వచ్చుచుండిరి. తటాలున రంజనియు లేచి నిలువబడి తల యించుక వంచుకొని యావచ్చుమిత్రద్వందమును వాల్చూపులు పఱపి తిలకించుచుండెను.

ప్రభా:—పాత్రేశ్వరి ! ఇంతద వ్వేతెంచితివేల ? ఎచ్చట దాచితివి, మరదలంమూడ నిచ్చిన కాన్క కనుపఱపవా యని విజయ్ కీ రోశ్చని వడుగవలె ననుకొనుచుంటిని.

విజయ:—ప్లుయాదిపోయితిని. వివాహవేళ నాముచ్చ

లేదు. కావున నట్లు చేసినబాగుగ నుండెడిది. కాని మఱచి పోయితిని.

రంజ:—ఏమియును దోచక వెన్నెల కాదా యని యిట్టు వచ్చి కూర్చుంటిని.

ప్రభా:—మనము హస్తినాపురమున కరిగిన వెంటనే రాజ్యభారము వహింపు మని గురువులయాజ్ఞ యైనది. కావున బయలు దేఱుదమా?

విజ.—కాలవిలంబన మొప్పదు. నావెంటనే రావలయును.

రంజ.—అటులనే వచ్చెదను. ఇప్పుడే బయలుదేఱుదము.

విజ.—వెన్నెలకూడ చాలహాయి నిచ్చుచున్నది. పూలరథముకూడ సిద్ధము చేసి యుంటిమి.

ప్రభా.—అర్ధాంగీ! రమ్ము.

అని ప్రభాకరుడు రంజనిమృదుహస్తము తనచేత మెల్లగ బట్టుకొని నడువ బ్రారంభించెను. మువ్వురును విజయసింహుడు ముందుదారి చూప రథాభిముఖులై పోయిరి.

౧౪

యవనదేశమునం దిరిగి శాంతి స్థాపిత మైనది. అలకసుందరుం డంతియోకుని క్షమించెను. అంతియోకుడును నలకసుందరునిం వ్రాల్లిటి వలె గౌరవింపం జొచ్చెను. తమలోం దాము పోరాడుకొనుచుండుట వలననే భరతఖండము తమచేతినుండి జాఱిపోవంగల్గె నని తెలిసికొనిరి. జరిగినపొరపాట్ల కన్నిటికిని పశ్చాత్తాపము కలిగినది. ముందు జాగరూకత వహించి కలిగిననష్టములు కూడదీయుటకై మంత్రాంగము చేసిరి. దీర్ఘాలోచన చేసి యొకచతురుం డగు రాయబారిని ప్రభాకరునియాస్థానమున కంపి వానిరాకకై యెదురుచూచు చుండిరి.

మంత్రాలోచనామందిరమున నాకనాథుఁ మహారాజు అలక సుందరుఁడును నతిరాథుఁడును గలిసి సంభాషించుచుండిరి.

అల:—చిత్రము. మణిహారము చివఱకు వారికే దొరకెనా? నేనా మణిహారమున నేమో గొప్పమహిమ యున్న దని కాదా చెప్పినది. మనమన్నిసంవత్సరములు వెదకించినను గంటబడనిది వాని కంతసునాయాసముగ దొరకుటమాత్రము చాలవిచిత్రముగ నున్నది! దాని కేమిగాని మనము రాయబారిచే యుద్ధమునకు సిద్ధముకం డన్నటులనే సందేశ మంపితిమి. వారు తొంబదిపాళ్ళు యుద్ధమునకు సిద్ధపడరు. ఏదో రాజీకి వత్తురు. ఒకవేళ యుద్ధమే నిశ్చయ మన్నచో మనబలములు సిద్ధముగ నున్నవా?

అంతి:—నిన్నటివఱకు మనప్రతాప మద్వితీయము, నిరాఘాటమునని లోకప్రసిద్ధికదా! ఇఁక నార్యులన్ననో నేఁటియుదయముననే తమదియు నొకరాజ్యమే యని పేరుపెట్టుకొని మధ్యాహ్నమే మనతో యుద్ధమునకు దలపడరు. పైకి దా మొకజాతివార మని చెప్పుకొనుచున్నను బేరునిల్పికొనుటకుఁ గత్తిదూయుటకు వెనుదీయ మని చెప్పికొనినన్ను వా గీరాత్రియె వచ్చి మనపైఁ బడజాలరు. యుద్ధసన్నద్ధులై మన కెదురు నిల్చుటకు వారికిని జాలగాలము పట్టును. ఆలోపుననే మనము సౌజుల సిద్ధము చేసికొని మిత్రమండలిని గూర్చుకొనగలము.

ఇంతలో రాయబారి వచ్చె ననువార్త వచ్చెను. తత్క్షణము ప్రవేశపెట్టుటకు రాజాజ్ఞ యీయఁబడెను. రాయబారి యమూల్యము లగు ననేకపుగానుకలతో బ్రవేశించి యలకసుందరునకు, మొక్కి వానిని యాతనిముందర బెట్టించెను.

అంతి:—ఓహో! ఏమీ యీ కానుకలు వారు భీతిల్లి [illegible]

(పాయ:—తలాటుబవలు, పెట్టెలు, హారములు [illegible]

(౧౩)

గౌరవార్థమును పూర్వస్నేహమును దలంచియు నూతనబాంధవ్యము నెంచియు యవనసార్వభౌమునికి వారియల్లుడు పంపె నని విన్నవింపు మనిరెను.

అల:—ఏమి యీకావరము! తరువాత

రాయ:—తరువాత మీపుత్రిక యీలేఖ మీ కిమ్మని రెను.

అలకసుందరుడా లేఖ నందుకొని చదువగనే యేదో యాలోచించుచు దల పంకించుచుండెను.

రాయ:—మీసందేశము సమ్ముఖమున వారు సావధానముగ నిదివఱకు నాలకించిరి.

అల:—రంజనిగూడ నాటిసభయం దున్నదా? పర్యవసానమును ముం దెఱిఁగింపుము. విశేషములు నెమ్మదిమీఁద వివరింపవచ్చును.

రాయ:—ఆనలించిన శ్రేణులు లెక్కపెట్టు నెరసినగడములు కాషాయకౌపీనములు పెట్టబెట్టుకొని వరుసలుదీరి యాసభ నలంకరించియుండ పర్యవసానమున కేమున్నది? ఆత్మగౌరవభంగకరముగ నార్యు డెన్నటికి వర్తింపజాల డనియు నవసర మగుచో యుద్ధమునకే సంసిద్ధు డనియు రణరంగమున నోటమియే కలిగినను మృత్యువు వారియశోరక్షకులై యున్న దనియు స్పష్టముగ ప్రభాకరుడే లేచి వచించెను. రంజనియు సరసను నిలిచి యందుల కామోదించెను. సభ యంతయుఁ దదంగీకారసూచకముగ నానందమున బెద్దకోలాహలము గావించెను.

అంతి:—అయినచో వారు మనపై దండెత్తి రానుండిరా? ఎప్పుడు?

రాయ:—అన్యరాజ్యాక్రమణము వారియున్నతధర్మశాస్త్రము

మునకు విరుద్ధ మఁట! విజయసింహుఁడు—సేనానికావలయు—ఎక్కుడులేనిదర్పమును నటించుచు నుడివెను.

అంతి:—(పక్కున నవ్వి) మహారాజా! విశదమైనదా?

అల:—(మందహాసముతో) ఇంకను విశేషము లేమి? మనము వారిస్వాతంత్ర్య మంగీకరించెద మనియు మనసామ్రాజ్యములో జేరి యుండెద మన్నచో వారికి యితరరాజులదాడివలన భయమావంతయు నక్కఱ లేదని విపులముగ నుపన్యసించితివా? కప్పముగట్టుట యనగా సాలుసాలునకు లెక్కచూచి బంగారము మనకిక్కడకు పంప నక్కఱ లేదనియు వారిప్రజలకును మనప్రజలకునుగూడ మిక్కిలి యుపయోగకర మగువర్తకవ్యాపారములలో యవనులసరకులపై సుంకము తక్కిన దేశస్థులసరకులపై వేయుసుంకముకంటె నించుక తగ్గించి వేసిన నాలాభమునే మనము కప్పముక్రిందజమకట్టుకొందు మనియు నెల్లరికిఁ దెలియునట్లు విశదపఱచితివా?

రాయ:—కప్ప మన్నశబ్దమే వారి కేవగింపు కలిగించునఁట. కావలసినచో స్నేహబాంధవ్యముల ననుసరించి యప్పుడప్పుడు కానుకల నీయవచ్చునఁట—కాని కప్ప మన్నమాట యుచ్చరింపవలనుపడ దఁట.

అల:—అమాయకురాలగు రాజకన్యకను బలాంగతముగ లేవదీసికొనిపోవుట వారి యున్నతధర్మాశయములకు సంబంధించి యుండుటచేతనే క్షమార్పణ కోర నక్కఱలేదనెనా? యవనస్త్రీని పరిణయమైన సూర్యుఁడు యవనజాతి కంతకును లాఘవము కళంకము దెచ్చినందుల కేమనెను?

రాయ:—మహారాజా! యీప్రశ్న వచ్చినపుడు ప్రభాకరుఁ డేమియు మాటలాడలేదు. రంజనీదేవి యీప్రత్యుత్తరమును వ్రాయించెను. అప్పు డాకమూలనుండి రాజద్రోహి కమలాకాంతుఁడు

[illegible] యుబారీ ! యువనుని గౌరవ [illegible] కమలాకాంతు డీభయం దున్నా [illegible] గుణలకసుందరునకు నావాక్యముగా నెఱింగింపుము [illegible] భావముతో జెప్పెను.

అంతి:—కమలాకాంతుడు చావలేదా ? జీవించి యుండెనా ?

అల:—ఎటులయిన వానికి దగినపరాభవము చేసి తీరవలెను.

అంతి:—ఇఁక నచ్చటివారి యుత్సాహము ప్రయత్నములు నెట్లున్నవి ? ఆతడు మెత్తనైనగుజ్జము మూడుకాళ్ళపై బరుగెత్తునఁట ?

రాయ:—దేశమునం దెల్ల శౌర్యధైర్యోత్సాహములు పురిగొల్పుచు నాయుధవిద్యయం దెల్లరకు నభిరుచి కల్గించుచు రణవిద్యాశిక్షణ మాసేతుహిమాచలము నెలకొల్పుచుండిరి. దానికి తగినప్రోత్సాహ మొసంగుచుండి దేశమున నెల్లెడల శస్త్రవిద్యాప్రదర్శనపరీక్షలు పెట్టి గొప్పగొప్పబహుమానములు నిచ్చుచుండిరి. నేఁడార్యావర్తమునం దెన్నఁడు లేని యైకమత్యము దేశభక్తి శౌర్యదీక్ష సాహసము నుత్సాహము వెల్లివిరియుచున్నవి. ప్రభాకరుడు కేవల మవతారమూర్తి యని వారిదృఢవిశ్వాసము. మఱచితిని. నేను బారశీకముదాటి వచ్చుచుండగ నొకవార్త వింటిని. దేవదత్తము, మహోత్తరము నని చెప్పఁబడుమణిహారమును రంజనీదేవి స్వయముగఁ దన కంఠమునుండి దీసి తెచ్చి కురుక్షేత్రమందు జరుగఁబోవుశస్త్రవిద్యాప్రదర్శనమునం దుత్తమున కిచ్చుటకుఁ బందెము పెట్టుచు, నైకమత్యావశ్యకతను, బోధించుచు, క్షాత్రతేజమును రగుల్కొల్పుచు, గంభీరోపన్యాసము గావించె నఁట. ఆహారమును విజయసింహుఁడు పొందఁగలఁడా యనిజనుల ప్రతీతి వ్యాపించి యున్నది.

[illegible]లు. ఇఁక విశ్రమింపుము. [illegible]

లన్నియుఁ [illegible] వణఁకుచున్న లేఖను విప్పి చదువ మొదలుపెట్టి "శ్రీయుతజనకా! నీతనయ-" ఛీ పాపాత్మురాలా! కులద్రోహిణీ! కులటా! శత్రుగృహమా! నీవు నాతనయవా? నేను నీప్రియజనకుఁడనా? ఈనీచురాలు వ్రాసినయుత్తరమును సాదరముగ యవనసార్వభౌముఁడు పఠించుటా?" యని యుత్తరమును చించి పాఱవేసెను.

"ఈకానుకలనుగూడ నే నంగీకరింపను. త్రోసి" యని యన్నియు నేలపైఁ జెదరిపడునటుల బల్లపైనుండి క్రిందకు ద్రోసివేసి, "త[illegible]లఁబెట్టుఁడు. అంతియోకుఁడా లే, లెమ్ము. మన మింక నార్యావర్తమునే మంటఁగలుపవలయు. గంగానదిలో నీరుబదులు రక్తముప్రవహించవలెను." అని గర్జించుచు సార్వభౌముఁడు దిగ్గున లేచెను. అంతియోకుఁడును రాయబారికూడ వెనువెంటనే లేచి నిలువఁబడిరి.

అల:—అంతియోకుఁడా! అదిగో! నచ్చటనే నాఁడు ప్రియంవద దురాత్మహత్య గావించుకొనినది. ఇదిగో! వచ్చి నానిఁ జూచిన ట్ల నన్నుఁ జూచి......నాయెదుట నిలిచి.......ఇదిగో నవ్వుచున్నది."

కౌంతవతికు నిశ్చేష్టుఁడై నిలిచి కన్నులుమూసికొని, "వారు పట్టుదల గలవారు. అవసరమగు చో నార్యజాతిని గూల్చుమాపుదురు. మనము పట్టుదల వదలరాదు! తెలిసినదా! పొండు. మీమీయుద్యోగంబులయం దుండుఁడు."

అంతి:—మహారాజా! దేవరయాజ్ఞ నెఱవేఱినది! ఇఁక సేవకుఁడు పోయివచ్చు" నని వందనము చేసి పోయెను. రాయబారికూడ సెలవుగైకొని యాతని వెంబడించెను.

[illegible]మునుతరువాత సేవకుఁ డొకఁడు ప్రవేశించి [illegible]

పారశీకసుందరు లిరువురు గొప్పగాయకశిఖామణులు తమదర్శనంబు నకై వేచి యుండిరి.”

అల:—ఏమి! చంపినను వచ్చువారు కారా! ప్రియంవదా! ఉండు మీగదియందే యుండుము! ఎవరురా అక్కడ?

సేవ:—ప్రభువులయాజ్ఞ!

అల:—ఏమి యిటు వచ్చితివి?

సేవ:—మహారాజా! పారశీకసుందరు లిరువురు గాయకశిఖామణు లంట, దేవరదర్శనము వేడుచున్నారు.

అల:—(కొంచెమునే పొంగి) వినోదమందిరమునఁ బ్రవేశపెట్టుము.” సేవకుఁడు వంగివంగి సలాము చేయుచు దారిచూప, చక్రవర్తి వాని వెనువెంబడి వినోదమందిరాభిముఖుఁడై చనెను.

౧౫

జాము రాత్రి యయ్యెను. నిర్మలనీలాకాశము నక్షత్రకాంతులతో నిండి మనోహరముగఁ బ్రకాశించుచున్నది. చంద్రోదయము కాఁబోవుచున్నది. నిశాకాంతమందహాసమువలె, తూర్పున రజతరేఖ దోఁచుచుండెను. అంతఃపురసౌధోపరిభాగమున రంజని, సోఫాపై మేను జేర్చి, గగనవికాసముఁ దిలకించుచుఁ దనలోఁ దా నిట్లు తలపోయుచుండెను.

“అదిగో చంద్రోదయ మగుచున్నది. ఎంతభావపూరితము-మనోహరము-, ఆనందాబ్ధి యుప్పొంగి వెల్లివిరియుచున్నది. ఎండి, మోడగుచిత్తమునఁగూడఁ గోరిక లీరిక లెత్తుచున్నవి. రసవిహీనమై, బీడువారినహృదయసీమ యీచంద్రికలశామృతసేచనంబునఁ దిరిగి సారవంతమై సరసవాంఛనంబులకుఁ దావగుచున్నది. ఓ చంద్రా! నావిజయచంద్రుఁడు చెప్పుచుండెడికథల నన్నిటఁ గథానాయకుఁ

డవు నీవేనా? ఈహారమును నాచేతులతో విజయునికంఠమున నలం
కరించి యానగుమోము తిలకింతునా? ప్రేమపాశ మిందువలన
బలపడదా?——"

ఇంతలోఁ బ్రభాకరుఁడు రంజనీయంతఃపురముఁ జొచ్చి యామెను
సమీపించుచుండెను.

రంజని:—తనలో "నక్కటా! ప్రభాకరా! మనయిరువురకును న
డుమ నేదియో నిలిచి, వేఱు చేయుచున్నది. అది నా కన్నులకుఁ గా
నరాకున్నది. మాటలఁ జెప్పుటకుఁ జిక్కకున్నది. నిన్నేదియో యు
డుగవలె నని యుందును. కాని యేమిచేతును." యని యనుకొను
చుండఁ బ్రభాకరుఁ డామెను జేరి "దేవీ! ఏమి యాలోచించు
చుంటివి?":

రంజ:—ఆచందమామను జూచిన నాకు మనవిజయుఁడు చె
ప్పినకథ యొకటి జ్ఞాపకము వచ్చుచున్నది. నాథా! అది సత్యమా,
అసత్యమా యని యాలోచించుచుంటిని.

ప్రభా:—అది యేమికథ! నీవు గాన మన్నను, గథ లన్న
ను మిక్కిలి ప్రేమింతువు.

రంజ:—ఈవెలుంగుజాబిల్లికిఁ దారామనోహరుఁ డని పే
రఁటకదా! అ ట్లేల కలిగెను?

ప్రభా:—నక్షత్రములన్నియుఁ జుట్టును మెఱయుచుండ, నడు
మఁ బూర్ణచంద్రుఁడు మిక్కిలి యాహ్లాదకరముగఁ బ్రకాశించుచుం
డును. గాన, గవులు తమభావనాతిశయమున నట్లుత్ప్రేక్షించిరి.

రంజ:—అంతియేనా?—బృహస్పతి యనుగొప్పవిద్వాంసుఁ
డుతత్త్వవేత్తయు, కర్మిష్ఠియు నొకఁడు కలఁ డఁట. మిక్కిలి
లావణ్యవతి యగుతార యనుజవ్వని యాతనికి భార్యయై సేవించు
చుండెడిదట.——

ప్రభా:—అయిన.

రంజ:—షోడశకళాభిరామచంద్రుడు భువనైకమోహనా[illegible] సురసౌందర్యవిలాసవంతుండును నగుచంద్రుఁ డాబృహస్పతియొద్ద శిష్యుఁడై విద్యల నేర్చుచుండె నఁట.

ప్రభా:—పిమ్మట.

రంజ:—మహాత్ముఁ డగుబృహస్పతి దేవగురుఁడై దేవకార్యనిర్వహణదీక్షాపరాయణుండై తదేకకార్యధ్యాననిరతుండై, యున్యంబు మఱచి ప్రవర్తించుచు కొన్నాఁడు త్రిలోకాధినాథుం డగు దేవేంద్రునిచే సంకల్పింపఁబడిన మహాక్రతువున కాహూతుఁడై చనె నఁట.

ప్రభా:—ఆహా! కర్మయోగియొక్క కార్యదీక్ష యెట్టిదో చూచితివా? సఖీ! తరువాత నేమి జరిగినది? నీకథాకౌశలము వినిన కొలఁదియు వినముచ్చటగుచున్నది.

రంజ:—ఇంచుక సిగ్గుతోఁ దలవంచుకొని ప్రభాకరుని ముఖముపై వాలుచూపులు పఱపుచుండెను. "పై నేమిజరిగినదో నీ కింకను నిజముగాఁ దెలియనే లేదా?" యని యాచూపులు స్పష్టముగ నడుగుచున్నట్లుండెను.

ప్రభా:—క్రతువున కేమైనవిఘ్నము కలిగెనా? చెప్పుటకు సంకోచించెద వేల? నాయొద్ద నీకు సందేహమేల? రహస్య మున్నదా?

రంజ:—(స్వగతమున) ప్రభాకరా! నిన్ను జూచిన నాకు జాలి యగుచున్నది. [ప్రకాశముగ] తారాశశాంకుల సమాగమ[illegible] యిరువుర బద్ధులఁజేసి పీడించి యన్యోన్య[illegible] గావించెను. అటుల నిజముగ జరిగె [illegible]

నీవు నమ్ముచుంటివా ? జరిగినకార్యము పాపకార్య మైనచో ముగ్గురిలో దోషి యెవ్వ రని నీ యభిప్రాయము ?

ప్రభా:—ప్రేయసీ! నాబుద్ధి కీకథ కల్పిత మనియు సట్టిప్రవర్తన దేవమానవజాతులయం దసహజ మనియుఁ దోఁచుచున్నది. మన మట్టికథలనుగూర్చి విశేషముగఁ దలఁచుటకూడఁ దగదు... అప్పుడే యర్ధరాత్రము కావచ్చినది. మన దేశమందలి మహావీరుల యస్త్రవిద్యాప్రదర్శనదిన మెల్లుండి మనము తెల్లవారుజామున నే బయలుదేరి కురుక్షేత్రమున కరుగుదుమా ? విజయసింహాదిబలపరాక్రమములు చూచుటకు నీవు ముచ్చట పడుచుందువు ?

ప్రభాకరునిమాట ముగియకపూర్వమే విజయసింహుఁడు రంజ దేవి యంతఃపురము ప్రవేశించెను.

రంజ:—నాథ ! నా కేదేమో చాల యస్థిమితముగా నున్నది; కాన నీతో నిట్టితరుణమున రాఁజాలకుంటిని కదా యని విచారించుచున్నాను. అయినను ప్రభాకర ! నీ వాఁగఁజనదు. పోయి రమ్ము ! తరువాత మనము విజయు నిచ్చటనే గౌరవింతము.

ప్రభా:—విజయ మందినవాని కార్తస్వేదజలబిందువు లారకమునుపే రంగస్థలమునందే బహూకరించుట మిక్కిలి సరసముగా నుండును. మనహృదయముల దివ్యానుబంధమునకు భౌతికచిహ్నమగుదివ్యమణిహారమును మనప్రజలక్షేమమునకొఱకు వారియందలి మహావీరాగ్రణి కొసంగుట కిదివఱకే నిశ్చయించుకొంటిమి గద ! యిప్పు డిచ్చట.......

రంజ:—[మాఱుమాటాడక తలవంచుకొని మణిహారమును దీసి ప్రభాకరునిచేతి కందిచ్చుచు] నా కింతగఁ జెప్పవలయునే! నాథా ! సదా మీకోర్కెల ననుసరించియె మెలఁగుచుంటిని.

ప్రభా:—[హారము చేత వ్రేలాడుచుండ] విశ్వవిద్యాగము

నిలిచి నన్నుఁ బ్రోత్సహించు...
...న విజయసింహా! నీమాట యేమి?...
...? ఇంక నిటులనే యుంటివిక దా?
...:—మహారాజా! మొన్నటిబాణమువలనఁ గలిగిన
...ంకను నీపార్శ్వమునఁ బూర్తిగ మానలేదు. పచ్చిగనే
...న్నది. ఏమిచేతును? ఇట్టిముఖ్యావసరంబున నిట్టియాటంకము
దైవముకల్పించెఁ గదా యని విచారించుచుంటిని.

పరిభ:—మంచిది. నేఁబోయి వచ్చెదను. మీ యిరువురకును దేవుఁడు త్వరలోఁ బూర్ణారోగ్య మొసంగుగాక!

అని యాశీర్వదించుచు, నిరువురిమోముల నావెన్నెలవెలుగున నించుక పాఱఁజూచి వెడలిపోయెను. ఆచూపునం దనుమానము పొడగట్టెనా యని యిరువురకు నొక్కక్షణకాలము మాత్రము సందేహ మొదవెను.

రంజ:—"దేవజాతియం దట్టియనుమానమును యసహజము" అని యనుకొని మనస్సమాధానము చేసికొనుచుండెను.

విజ:—ప్రియా! ఏమి? నీ కెటులున్నది?

రంజ:—నీవు చాలఁ దప్పు చేసితివి?—గొప్పతప్పు చేసితివి. నీవు కురుక్షేత్రమున కేలయరుగవైతివి? అందఱు వెడలుచుండ మన మిరువుర మింటనిలచిన లోక మనుమానించదా? మనసౌఖ్యమును జూచి యోర్వలేమిచేఁ బలువిధముల రొదచేయక మానునా? ప్రాణసఖా! పాసిష్ఠలోకముతో మన కేమి—దానిరొద దోమరొద. ఋషుల నేమిచేయు ననుకొన్నచో మన మత్యంతైక్యభావంబున నేక మానసులమై స్వర్గసౌఖ్యంబుల మునిఁగి తేలుచు మైమఱచి యున్నతఱిఁ, నాదోషమైు యొకశాపు వైచి మనసుఖస్వప్నంబులను విచ్ఛిన్నంబు సేయుదురో యని భయము.

[illegible]! ప్రియసఖా—నీవలన నేఁడువింతలు వినఁబడుచున్నవి! [illegible]! అది యీనాఁడె క్రొత్తగ వచ్చినది కాఁబోలు! ఏమి! మాటనేర్పు! అలనాటిసంజవేళ జ్ఞాపక మున్నదో మేడమీఁద యమునవైపుగదిలో గవాక్షముకడ మన కేలోక మేమైనకనఁబడినదా? ఇట్టిమాట లేల? రంజనీ! నీవు రాణివి! ప్రభాకర మహారాజునకు ద్రోహముచేయ నేలయని నీకు నిజముగ కించయే గలుగుచున్నచో నీవటులే యుండుము. నేను ధర్మప్రీతితోఁ దదనుగుణ్యముగనే ప్రవర్తించెదను.

రంజ:—మత్ప్రేమైకనిధానమ వగునీ వెఱింగియు నిటుల నిష్ఠురము లాడుట క్రూరముకాదా! నిర్దయుఁడగుమన్మథునిపూములుకులచేతనే గాయపడి వేదన నొందుచున్ననాహృదయమును జూడుము—దానిపై నీవాగ్బాణములుకూడ నెటులనాటికొన్నవో! ఇది నీకుఁ దగునా? నాయానందమున కెల్ల నిన్నే నమ్మినదానను అది నీ వెఱుఁగవా? ప్రభాకరుఁడు సార్వభౌముఁడు నా కానంద మీయఁజాలఁడు. అతఁడు పరిపూర్ణుఁడు.- తేజశ్శాలి.- మధ్యాహ్న మార్తాండుఁడు నాకు దుర్నిరీక్ష్యుఁడు నన్నుఁ బ్రేమించువానికి- నేను ప్రేమింపగలవానికి నీలోకమున సాటి యుండవలెను. విజయచంద్ర! నాహృదయకమలము చంద్రదర్శనమున విచిత్రముగ వికసించినది. నీవ నాప్రేమైకవిధానము-ఆనందకందము-ప్రాణసఖ! ప్రభాకరుఁడు కేవలపాణిగ్రహణమాత్రంబుననె నాపతి యాయెను. మణిహారమును నామెడను వేసి నన్ను గాంధర్వవివాహంబున భార్యగఁ బడసెను. నేటితరుణమున నీహారముతో నేను స్వయముగ నీకంఠ మలంకరింపవలె ననియెంతయో ముచ్చట పడుచుండ నీ వాయవకాశము [illegible] [illegible] నా ముచ్చట తీర్చఁజాలకపోతివి. మనోహర! [illegible]

దైన్యమిటించిన దేమి. నీవు బయలుదేరి చని, విజయసింహా! నీనామ
ము సార్థకము చేసికొనవా!

విజ:—నావంకఁజూచుచు నస్తమితముగా నున్నదని చెప్పిన
పుడు నన్నాగుమంటి వేమో యని తలఁచితిని. మఱి యిప్పు డేమి
చేతును? ఏదియో సాకుచెప్పి రానని నతరువాతఁ దిరిగి రంగస్థలమున
కేనికి నా మో మెటులఁ గన్పరుతును. సత్యహరిశ్చంద్రు నిమించిన
సత్యవ్రతుని యెదుట నా మో మెటులఁగన్పరుపఁగలనో తోఁచకున్నది.
ప్రియసఖీ! ఏమిచేయుమనెదవు!

రంజ:—నిర్మలమనస్కుఁడు. నిష్కళంకహృదయుఁడు- పసి
బాలుఁడు!- లోకప్రమాయమర్మముల నెఱిగి -పాలించుచతురుఁడు
గాఁడు. మఱియేలాగైనఁ దనపజ్జ నున్న నన్ను- నాప్రసక్తియే లేక
విడచి పోయెడివానికి నేనుమాత్ర మేదో యించుక యనుమానము
కలిగినట్లు పొడగట్టినది. కాని మందలించుటయే యెఱుఁగఁడు. అది
యొక్కటియే ఆదివ్యపురుషుని కడ దోషముగాఁ గనుపించుచున్నది.
అట్టివానికి సమాధానము చెప్పుట కష్టమా నీవు వెళ్ళుము. మాఱు
వేసమున వెళ్ళుము- పసిప రాఁజాలనంటివే యేలవచ్చితి వని'' య
డిగినచో ''నా కిదివఱలో నేర్పడి యున్నప్రతిష్టమూలమున నె యి
తరులు జంకి నాకుఁ జయము విడుచుచున్నా రనుకొక్కయపవాదము
బయలుదేరుచున్నది. కావున నీపన్నాగ మవసరమైన ద''ని చెప్ప
వచ్చును. లెమ్మా! విజయము నందుము [అని ముద్దుపెట్టికొని]
ఇందుమూలమున నీకు నిజముగ విజయము సమకూఁరుగాక! పో
యిరమ్మా. విజయా! రణరంగమున నీవు విజయసింహుఁడ వఁటకదా!
వేఱుయోచనలు చేయక పోయి గౌరవపదవి నందిరమ్మా.

విజ:—[అర్థచంద్రునిశోభతో నొప్పుచున్నరంజనిఫాలమున
[illegible]ముద్దుపెట్టుకొని.]

రంజనీ! నాహృదయరంజనీ చక్కఁగఁ గనుపెట్టితివి. శత్రునాశన విషయమును దప్పఁ దక్కినవిషయములఁ జక్రవర్తి తా నంతగఁ బాటింపకున్నను తనయనుచరులు కీర్తికాము లగుట చూచి మిక్కిలి యానందించుచుండును. నీకుటిలాలకములమాటున నెంత లెంతలు యోజన లున్నవి? ఇఁక జాగు సేయ నేల- నీయాజ్ఞ నీవిజయుఁడు శిరసా వహించుచున్నాఁడు. అచిరకాలముననె నీని క్షేత్రమరాజ్యలక్ష్మీమోహనసౌందర్యపునర్దర్శనగౌరవభాగ్య మబ్బుఁగాక!

రంజ:—విజయసింహునిచేయి ముద్దుపెట్టుకొనుచు

"నీకువిజయము నిశ్చయ మనియెను. విజయుఁడు రంజనికోరికచొప్పునఁ గురుక్షేత్రమునకు రహస్యముగఁ బయన మయ్యెను. అతని గుఱ్ఱము చక్కఁగ నలిగినరాజబాటను విడిచి ప్రక్కమార్గములఁ జనుచుండెను. విజయుఁడు తనముందుదారి చూచుకొనుట లేదు. తనకును బ్రభాకరునకుఁ గలవ్యత్యాసమును గూర్చి తలపోయుచుండెను. కొండల నెక్కుచుండెను.- లోయలలోనికి దిగుచుండెను. గుట్టల దాటుచుండెను. తాను చేయుచున్న మోసము- దోషము- పాపము, నాతనిమనసు నించుక కలవరపెట్టుచుండెను. భూలోకమోహిని యగురంజని మందహాసము తిరిగియాకలఁతల నెల్లనివారించి నూతన వాంఛల బ్రేరేపించుచుండెను- అంతఃపురమందు రంజని మిక్కిలి యుల్లాసముతోఁ జెలికత్తెలఁ గూడి యుపవనంబుల విహరించుచు వినోదంబులఁ గాలముగడుపుచున్నది.

౧౬

ప్రతాపసింహుఁడు నేఁడు మిక్కిలి ముసలివాఁడు. జన్మభూమిపరాక్రాంతము కాఁబోవుచున్నసమయమున మిగులధైర్యసాహసములతో శత్రువున కెదురునిల్చి రణరంగమున పరాక్రమమును జూపి తనవిధ్యుక్త

[illegible]ధర్మములు నిర్వర్తించి దైవయోగమునఁ బరాజితుఁడై నిజపుత్రి
పుత్రికాసహితంబుగ యవనచెఱశాలల బంధింపఁబడుటయు! తిరిగి
చెరనుండి విముక్తుఁడై భరతఖండమును జేరినవిధంబును బ్రతాపసిం
హునకు సర్వము దైవాయత్తమను విశ్వాసమును దృఢతరముగా
నించి యాతనిప్రవర్తనమునకు నొకవిధ మగుమార్పును గలుగఁజే
సెను. నేఁడు యవను లార్యావర్తమునుండి లేచిపోయినను బ్రభాక
రుఁడు నూతనసామ్రాజ్యమును స్థాపించినను బ్రతాపసింహున కా
నందమువూత్రమె కలిగినది. కాని యీనూతనపరిస్థితులలోఁ దాను
కూడ పాల్గొని పనిచేయవలెనను కార్యోత్సాహము కలుగలేదు. అతఁ
డు నిష్కల్మషమనస్కుఁడై తనహృదయములో దైవభక్తి గలిగి
యతిథిపూజలఁ జేసికొనుచు, కొడుకును గూతును జూచుకొనుచు
మిక్కిలి పురాతన మగుతనచిన్నదుర్గమందుఁ గాలము గడుపుచుం
డెను. చంద్రహాసుఁడా ప్రాంతమునందె యొకకొండగుహాయందు దా
శ్రమ మేర్పఱచుకొని యున్నయొకవానప్రస్థు నొద్దవిలువిద్యయు,
సంగీతమును, గణితజ్యోతిషశాస్త్రముల నభ్యసించుచుండెను. పద్మినీ
చంద్రహాసు లన్నదమ్ములవలె నాటపాటలయందుఁ గాలము గడుపు
చుండిరి. ప్రతాపసింహుఁడును దల్లిలేనిపిల్ల యగుపద్మినిని గొమరుని
వలెనే చూచుకొనుచుండెను. ఒక్కొక్కప్పుడు పద్మినితండ్రి దేవ
తార్చనకుఁ బూలుకోయుట మాని యన్నతోఁ గలసి గుహ కరిగి
మురళి యూదుచు గురువునకుఁ దనసహజగానకళాకౌశలమును జూపి
యచ్చెరువు గలిగించుచుండును. ఆ రాజయోగి బాలికచూపురేఖావిలా
సముల సాముద్రికము పరిశీలించి చంద్రహాసునితో రహస్యముగ
"సీమంతినీమణి మహారాణిని బెంచి తనపావనకీర్తిచంద్రికను దిగం
తవిశ్రాంతముగను గాలాంతసుస్థిరముగను జేయు నని చెప్పుచుండును.
[illegible] పద్మినిచంద్రహాసు [illegible]

మనోహరతరంగములతోఁ గూడఁ గ్రిందుమీఁదుల కూఁగఁ జూచుచు జాబిల్లిమీఁదను వెన్నెల వచ్చువఱకు పోవుచుందురు. ఒకనాటిరేఁతవె న్నెలలో యమునయందు నావపైఁ బద్మిని సోదరునియంకభాగ మునఁ దనశిరమిడి పండుకొని గగనతలమును రెప్పవాల్పక చూచు చు "నే నీవిశ్వము నెంతగ్రొత్తగ వింతగఁ జూచుచుంటినో, యీ విశ్వమును నన్నంతవింతగఁ గ్రొత్తగఁ జూచుచున్నట్టు లున్నది. లేచిచో నేమి యీవిశ్వభ్రమము? నీలకాంతి యెంతసుందరము ఆహ్లాదక రము! అన్నా! నీ కీనక్షత్రములఁ గురించి యోగి యేమిచెప్పెను. అవి కాంతిపుంజ మగుస్వర్గమండలి గవాక్షములా? ఈలోకము నెల్ల దయామయుఁడై సదా కనిపెట్టి చూచు చుండుపరమేశ్వరుని నేత్ర ములా? లేక మహాత్ము లగుఋషులును, పుణ్యపురుషులును నక్షత్ర ములం దుండు రందురు. మన మీనావయందుండి విహారము సలుపు చున్నట్టులనే వారును యానక్షత్రములం దుండి యానీలసముద్ర మున విహారము సలుపుచుందురా? యని యడిగెను. చంద్రహాసుఁడు తనచెల్లె లట్లడుగుచుండగా నాపె మోము నూరక తనివితీరక తిల కించుచు నమందానందకందళితహృదయారవిందుఁడై సోదరవాత్స ల్యాతిశయము ప్రకటముగాఁ బద్మినిశిరము ముద్దుపెట్టుకొని "నాకు గురువు చెప్పినదానికంటె నీవు చెప్పినవే సత్యములు పరమప్రమాణ ములు. అని హృదయమున కనుభవపూర్వకముగఁ దట్టుచున్నది.- ఆయోగి చెప్పినది కూడ వినుము. చాలవిచిత్రముగ నుండును. ఆ మినుకుమినుకు మనుచున్న వన్నియు మనభూమికంటె యెన్నివంద ల వేలరెట్లో పెద్ద వఁట- వానికాంతి కిరణము భూమిపైఁ బడుసరికి ననేక సంవత్సరములు పట్టు నట- అందు కొన్నిటికాంతి యింకను నేఁటివ ఱకు మనభూమిని చేరనే లే దఁట. అందుకొన్ని సూర్యునికంటెఁ, పె ద్దవియు, తేజోవంతములు నై యుండునట. సూర్యునిచుట్టు భూమియు

గ్రహములు తిరుగుచున్నటులనే యాసూర్యుఁడు నీభూమియొక్కయు గ్రహములయొక్కయు జుట్టును తిరుగు చుండునఁట.

పద్మ:—అయినచో నీయాకాశ మెంతవిశాలమైనదో?— మున్నటిగారడీవాఁడు బంతుల నెగురవేసినటులనే యీమనభూమిని దక్కినయాగోళముల నన్నింటి నొక్కమాఱుగ నాకాశమున నెగుర వేసి త్రిప్పి త్రిప్పి యాడించుచుండెనా- ఆదేవుఁడు అయినచో నీ యాటఁజూచి యానందించువా రేరి? వా రెచ్చటఁగూర్చుండిరో! చూడుము- నా వేలునకుఁ జిన్నగనున్ననక్షత్ర మెంత సూక్ష్మముగ నున్నదో!

చంద్ర:—నీవు మహాపతివ్రతాశిరోమణియు కళ్యాణపరిధా దాయనియు నగునరుంధతీదేవిని జూచుచున్నావు. ఆమెకుఁ గేలు మోడ్చి నమస్కరింపుము.

పద్మిని తటాలున లేచి నోవయందు నిలిచి యరుంధతీదేవికి నమస్కరించెను.- శరీరమునకు జవ్వనమునలెనే యామెసౌందర్యము లు కాబాలచంద్రిక యినుమడించి శోభావిలాసములను గలిగించెను.

పద్మ:—అన్నా! పెండ్లి యనఁగా నేమిచేతురు?

చంద్ర:—ఒండొరులఁ బ్రేమించుకొనుచున్న స్త్రీపురుషుల జీవితప్రవాహములఁ గలిపి యేకముచేయుదురు. నాఁటినుండి యిరు వురు నొక్కహృదయము, యొక్కమనస్సు నొక్క ప్రాణము, రెండు దేహములను గలిగి యీలోకమునఁ గూడ సుఖించెదరు. అగ్రహము లెవ రెవరికూడిక నిర్ణయించునో వారువారిని బ్రేమింతు రఁట.

పద్మ:—ప్రేమించు టనగా నేమి? నీ వెవరిని ప్రేమించు చుంటివి?

చంద్ర:— నాకు బాగుగఁ దెలియదు.

పద్మ:—నావన్న నడుగుదుమా?

చంద్ర:—తప్పు! తప్పు! నీ వడుగకూడదు. చాలరాత్రి యయినది. మన యింటికిఁ బోదము. నాన్న మనకొఱకు వెదకించు చుండును. ముసలి సేవకుఁడు.—

పద్మ:—పాప మాముసలితాత నేనొకక్షణము కనఁబడనిచోఁ గన్నుల నీరుపెట్టుకొనును. నోట నాలుక లేదు. మాట రాదు. ఏమియుఁ జెప్పలేఁడు. కాని నన్నాజాలిగొనుకన్నులతో నెన్నియో నడుగుచుండును. ఏమియో చెప్పుచుండును.—

చంద్రి:—యవనరాక్షసు లంతచేసిరి.

పద్మ:—మనము చెఱలో నున్నప్పుడు మనయెదుటికొట్టులోనే యొకసుకుమారుఁ డగుబాలుఁ డుండెడివాఁడు. నీకు జ్ఞాపకము లేదా? వాఁడె నాఁడాగల్లత్రాళ్ళను ద్రెంపి నన్నుఁ గాపాడినవాఁడు ప్రభాకరుఁ డనికాదా వానిపేరు.

చంద్రి:—వెఱ్ఱితల్లి! వాఁడే కా. ఓయమ్మ నేఁడు మనకుఁ జక్రవర్తియై మనల నింకను గాపాడఁ గంకణము కట్టుకొనెను. ఆప్రభాకరుఁడె యీప్రభాకరుఁడు!

అని సోదరీసోదరులు కష్టసుఖములఁ జెప్పికొనుచు ముచ్చటలాడుకొనుచు నింటికి నిండుక పొద్దుపోయి చేరిరి.

ఈవిధముగ నాకోటలోనివారు స్వదేశముతో విశేషసంబంధము లేకుండగనె సుఖముగఁ గాలక్షేపము చేయుచుండిరి. కాని బొమ్మచెముడుతోడను నితరయడవిచెట్లతోడను లతలతోడను గప్పఁబడినబురుజులతో నాదుర్గ మెచ్చటనో మాఱుమూల యమున నంటి వనమధ్యమం దున్నను నప్పు డప్పు డెవరో యొకఁ డచ్చటకు వచ్చి దేశపరిస్థితుల నాదుర్గములోనివారి చెవిని వేయుచునే యుందురు. ప్రభాకరసార్వభౌముఁడు తనసామ్రాజ్యమందలి మహావీరుల నెల్ల నొక్కచోఁ జేర్చి సంఘముగ నేర్పఱచి దానికి భరతమాత కమ్మా

[illegible] "మణిహార" మని పేరుపెట్టె ననియు, [illegible] మండలి [illegible]లయొక్క చారిత్రము లిట్టి వనియు [illegible] [illegible] [illegible]కొనుటకు దేశీయులయందలి బలపరాక్రమముల [illegible]చునుద్దేశ్యముతోఁ గురుక్షేత్రమున శస్త్రవిద్యాప్రదర్శ[illegible] నిర్ణయించి యందు మెప్పుఁబడసినవానికి మహారాణి [illegible]కరించుచున్న మణిహారమునె బహుమానముగ నిచ్చుటకుఁ బ్రక టించె ననియు మొదలగువిషయము లాప్రతాపసింహుని కవ్రి[illegible]త్నముగనె తెలియవచ్చుచుండెను. ఆచిన్నకోటలో నన్ని వృత్తాంత ములకంటెను మణిహారబహుమానవృత్తాంత మెక్కువచర్చలకుఁ గారణ మయ్యె.-తుదకు ప్రభాకరుఁడు చేసిననిర్ణయము-దేశాభ్యుద యముకొఱకు భార్యమెడనుండి దివ్యమగుమణిహారమును దీసి యి చ్చుట—ప్రభాకరునివంటిమహాపురుషునికిఁ దగి యున్న దనిరి. బిడ్డ లకుఁ దల్లినగలను బెట్టుటయం దాక్షేపణ యేమియు నుండఁజాల దని నిశ్చయించిరి.

నేఁ డుదయముననే లేఁచి పద్మిని యించుకఖిన్నవదనయై కనుప ట్టెను. సదా కలకలలాడుచుండుముఖపద్మ మానాఁడు వేఱువిధము గా నుండుటఁ జూచినతోడనే తండ్రియు సోదరుఁడును బద్మినిఁ జేరఁ జేరి "అమ్మా! నేఁడు నీ వీలాగున నుంటి వేమి! చిట్టితల్లీ! నీ కోమలమైన శరీరమునందు బాధగ నున్నదా? చెప్పుము. అమ్మా! ఏల నేత్రములనుండి విచారముందొంగిచూచుచున్నది?" అని యడుగ పద్మినియు నొక్కింత సిగ్గునఁదలవంచుకొని యిట్లు చెప్పఁదొడఁగెను.

"తండ్రి! యేమియును లేదు. నాశరీర మారోగ్యవంతముగనే యున్నది—నాకు నిన్నరాత్రి యొకకల వచ్చినది. అది [illegible] [illegible]గా నున్నది. అయిన నేలనోగాని నామనసున [illegible] [illegible] [illegible]చున్నది; సంకోచము కలిగించుచున్నది."

శం:—ఏమినాముద్దుచెల్లెలు కలగనుటయు—అది కీడగుటయు సంభవమునా?

ప్రీతా:—ఏమికల?

పద్మి:—యమునపై నేనొంటరిగఁ బండుకొని యుంటిని.—నాముఖమున కెదురుగఁ బూర్ణచంద్రబింబము వెలుగుచుండెను. కాని పదిదిక్కులఁ జీఁకటి దట్టముగ నిండియుండెను. నాసోదరుఁడు కురురంగమును గెల్చి మెప్పువడసెనఁట—పట్ట మగునాచీఁకటిలో నాకోలాహలము బాగుగ వినిపించుచుండెను. ఇంతలో నెవ్వరో వచ్చి శమంతకమువంటిమణినిఁ దెచ్చి నాచేతఁ బెట్టిరి. నాచిన్నచేత నదియిమడక యమునలోఁ బడిపోయెను. పైనుండి చూచుచున్న చంద్రబింబము-అది చంద్రబింబము కాదు.—చంద్రవదన నన్నుఁ జూచి నవ్వి మంచిపని జరిగినది. నీవు నిజముగ నంతకంటె నెక్కువ పెట్టిపుట్టితివా?-అంతర మెరిగి మసలుకో యని హేళన చేసెను. ఆమె నవ్వగనే చీఁకటి మాసి మాయ మాయెను. బాగుగఁజుట్టును వెలుఁగు వచ్చినది. వెంటనే నాకు మెలఁకువ కలిగినది.”

ప్రతాపసింహుఁ డాస్వప్నవృత్తాంత మంతయు శ్రద్ధగా నామూలాగ్రముగా విని వాత్సల్యంబునఁ దనయశిరము మూర్కొని నిమురుచు మందహాసముతో నిట్లనియెను.

“కళ్యాణప్రద మగుకలఁ గంటివి! నదీదర్శనము—మణిదర్శనము—పూర్ణచంద్రదర్శనము శుభప్రదములు. విచారమనవసరము.”

చంద్రహాసుఁడు తండ్రివాక్యము ముగియకపూర్వమే.

“అకవచధారివో మేమైనజ్ఞాపక మున్నదా? తేవు వివాహవేళ వోల్చుకొనఁగలవా?” అని పరిహాస మాడఁ బద్మిని సిగ్గుచే నవ్వుటఁ జూసి పోమంకింప నామెచేయి పట్టుకొని వెండియు నిట్లనియెను.

“నేను నీవు కురుక్షేత్రమునకుఁ బోయి గెల్చితినేని యీచిన్న చేత [illegible] పెట్టి [illegible]?”

ప్రతా:—ఎన్ని మరతులు !

పద్మిని నడుమ కూర్చుండఁబెట్టుకొని సోదరుఁడును దండ్రియుఁ గూడ నీరీతి మృదువుగఁ బరిహాసము లాడుచు మందహాసము చేయుచుండిరి. కన్నతండ్రియుఁ దోడఁబుట్టినసోదరుఁడును గూడ నొక్కొకసమయమున బిడ్డను సోదరినిఁ బరిహాసము చేసి యానందింతురు కదా! పద్మిని పెండ్లికూతురువలెఁ దల వంచుకొని కూరుచుండెను.

ఇంతలో మూఁగసేవకుఁడు దారిఁజూపఁ గవచధారి యగువిజయసింహుఁడు ప్రవేశించెను. మూగఁవాఁడు వెడలిపోయెను. నూతన పురుషునిఁ జూచినంతనే ప్రతాపుఁడును చంద్రహాసుఁడును దమమంద హాసముల డిందుపఱచి వచ్చినయతిథి కెదు రేఁగి స్వాగత మొసఁగి యుచితాసనముఁ జూపిరి. విజయసింహుఁడును దనకవచమును విప్పి కొని నిర్దిష్టాసన మలంకరించి సేదఁదీర్చుకొనుచుండెను. ప్రతాపుఁడతిథికి సర్వోపచారాదుల నొసంగినపిదప యందఱునుతిరిగి కూర్చుండిరి. యథోచితంబుగ స్వగ్రామనామకుశలప్రశ్నలఁ గుచ్ఛితుఁడై విజయసింహుఁడు తనకథ వారల కిట్లెఱింగించెను.

“ నాయది హస్తినాపురము. ప్రభాకరసార్వభౌముని వీరహారమందుఁ జేరి యుంటిని. రేపు కురుక్షేత్రమున జరుగుశస్త్రవిద్యాప్రదర్శనముఁ జూడఁ గుతూహలుండనై యరుగుచుంటిని. కారణాంతరములచేఁ బ్రచ్ఛన్నుఁడనై పోవలసియున్నది. కావున నానామము నెఱింగింపఁజాల నందులకు మన్నింపవేడుచున్నాను.”

ప్రతా:—నేనును మనసార్వభౌముని కొలువునకు వచ్చి ప్రత్యక్షముగఁ దద్వైభవము చూడఁజాలకపోయినను నచ్చటివిశేషము లెల్లఁ దమబోటిమహాపురుషులవల్ల నప్పుడప్పుడు తెలుసుకొనుచునే యుంటిని. భరతమాత వీరహారమందలి నాయకమణి నేఁడు మా మందిర మలంకరించుటచే ధన్యుల మైతిమి—కమలాకాంతునిఁగూడ

సార్వభౌముఁడు చేర్చుకొనె నఁట ఆహా? యేమి తమాయౌదార్యము!

విజ:—ఎట్టిదోహీపాతకి యైనను నిజముగి పశ్చాత్తాపహృదయుఁ డగుచోఁ బరిశుద్ధుఁడేయని సార్వభౌముని సిద్ధాంతము ప్రభాకరుఁ డెంత తేజశ్శాలియో యంతకరుణాసముద్రుఁడు.

చం:—వీరాగ్రణీ! విజయసింహులు శీమారు వచ్చుటలేదఁట నిజమేనా? ఏమికారణము?

విజ:—"బాణవేధితుఁడై యింట నుండఁదలఁచెను.

పద్మి:—విజయమూర్తి! దేశాభ్యుదయమునకై నేఁడు వీరరసముప్పొంగింపఁ దలచి తన మెడ నున్న మణిహారమును దీసి దేశమండలి మహావీరునిసంభావించ సమకట్టెనత్తి—సాధ్వీమణి—మహారాణి—రంజనీదేవి, పాపము! నేఁడు వ్యాధిగ్రస్తయైనదని వింటిమి సురుంగమునకు వచ్చుటలేదా?

బంగరుగంటవలెఁ బలుకుచున్న యీవాక్యములు వినినంతనే, తంద్రిచారునవనుండి సోపానము దిగినసరసును వచ్చి నిలచినపద్మినిని బంగరుబొమ్మను, ముద్దులగుమ్మను విజయసింహుఁడు రెప్పవాల్చక కన్నెత్తిచూచెను. దేవాలయమునకు వచ్చుపూజారి వాన్ద్వారము దర్శించినప్పుడెంతటిపాపి యైనఁ జారినపాపనను హృదయమునం దెట్టిప్రశాంతనిర్మలానందము కలుగునో యట్టియానందమె విజయసింహుఁడా పద్మినిపావనసౌందర్యమును జూచి నప్పుడు వానిహృదయమునఁ గలిగి మనసునకుఁ గొంత యుపశమనమును గలిగించెను. ఒక్కక్షణ కాలముకంటె వాని కన్నులా సువర్ణదివ్యసుందరవిగ్రహమును సమగ్రముగ దర్శింపఁ జాలక యామెపాదపద్మములపై వ్రాలి యటనుండి ప్రక్కకుఁ బోరలి తావచ్చినద్వారమువైపు చూచుచుండెను. పద్మినియు విజయసింహునిముఖమును జూచుచు వానినమ్రమగుచూపులకు మధ్యమార్గంబుననె బహూకరించి తనజనకసోదరులవంకయా

మారల్చెను. పద్మినిహృదయమున "ఆకష్టజీవికి నే నేమియు సాయప డఁజాలను వానిముఖమున ముద్రితమై కానవచ్చెడికష్టము తీసివేయ జాలనో!—పురుషుని కష్టసాయము చేయఁజాలనిచో లోకమున స్త్రీ యుండి యేమిప్రయోజనము?" అని తలపోయసాఁగెను. విజయసింహుఁ డీనానాథభావానుభవంబున నిమగ్నుఁడై పద్మిని యడిగినప్రశ్నకు సమాధానముఁ జెప్పుటయే మఱచిపోయెను. ప్రతాపసింహుఁ డీభాషణపరివర్తనము నెందుకుఁ గవిపెట్టెనో తెలియదు ఊరకచూచుచుండెను.

చం:—"సుహారాణి యగునాజనదేవి యస్వస్థగా యున్నదా!" యని తనచెప్పలు వేసినప్రశ్నను సంక్షిప్తముగాఁ దిరిగి యడిగెను

వి:—సుందరిక యొక్కగనే యున్నది; కాని త్వరలో నెమ్మది కలుగఁగలదు.

అని విజయసింహుఁడు తలపించుకొని సమాధానము చెప్పెను. వానిహృదయమునకుఁ జాలకష్టము తోఁపము కలుగుచుండెను. కాని సంప్రసంగమును మాఱియుంక మార్గమునకుఁ ద్రిప్పింప నెంచెను.

వి:—ప్రియసోదరా! నే నింకను సార్వభౌమునిదర్శనము చేయలేదేమి? నీవుకూడ నాతోడఁ గురుక్షేత్రమునకు వచ్చెదవని తలంచెదను.

ప్రతా:—తప్పక వచ్చెను:

చంద్ర:—నాచెల్లెలు కలదని నేను దానిని నిజముచేతును! ఏమొ! ఎవరు చెప్పఁగలరు. మీరు కట్టనెటు లేమి?

ప్రతా:—నీ వందు నుండుట యెట్లున్నదో, మనపద్మిని కామణిహారము వంటిదియుచ్ఛ్రియే యుండును. దేవతలచే సేయఁబడినదియు, మహారాణిచే ధరింపఁబడుచున్నదియు నగుమణిహారమ మీరాణీనపద్మిని ధరించుట కెంతయుచితమో యట్టిమహావీరాధివీరులు నిల్చినరంగము

న నీవు జయము నంది మెప్పువడని మణిహారము తెచ్చుటయు న తన సంభవమె—సందేహము లేదు.

విజ:—కాదు. కాదు. ప్రతాపసింహప్రభు [illegible] తెలుపగా—ప్రతాపసింహకిశోరంబునకుఁ గొన్ని కార్యంబు [illegible] వా? "సుందరాభరణంబు [illegible] గలకే తగు" నన్న [illegible] తయు విరుద్ధము లేకుండ [illegible] నగను బెట్టుకొనవచ్చు ననియే నాయభిప్రాయము. [illegible] హారము దివ్యసుందరవిగ్రహము [illegible] [illegible] ధరించఁబడిన [illegible] మిక్కిలి యతిశయము గలదు.

విజయసింహుఁడు [illegible] వచ్చుచుండెను. [illegible] [illegible] నిక [illegible] విజయసింహుని [illegible] [illegible] నాసికయును [illegible] [illegible] బాహుద్వయంబును, [illegible] వికసనంబును [illegible] సింహాసించి [illegible].

పరితా:—వాత్సల్యాతిశయంబున [illegible].

చంద్ర:—అయ్యో నేను [illegible] గెంచెద.—

విజ:—మనము మిక్కిలి సంతోషముతోఁ గలసి మెలసి మాటలాడుకొనుచుఁ బోయిన దూరము కనఁబడదు. నే [illegible] బయలు దేరి వచ్చునప్పుడు నాకనుకలసిన సోదరునకు [illegible] యందలి యానంద మెంతయుండునో యనుభావము [illegible] బాగుగ న

సుభగ మైనది; కాని నా [illegible] కలదు.

పద్మినితల [illegible] మాటాడెను.

పద్మ:—మాకౌ [illegible] నాకేల [illegible]

మా కానంద [illegible]?

వి:—[illegible] యుండవలయు; కావున [illegible]

లును [illegible] నన్న [illegible]

ని [illegible] కలదు.

ప్ర:—[illegible] సత్యమ్మైన [illegible]

లున్నది. [illegible]?

[illegible] పద్మిని [illegible].

వి:—నా [illegible] యున్న [illegible]

నన్నుబయ [illegible]. [illegible]

నిలిచి పోయిన [illegible].

వాలు [illegible].

వి:—నా [illegible] ము [illegible]

వాలు [illegible] చియు [illegible].

పద్మ:—[illegible]! [illegible]. [illegible]

చిన్నయున్నది. [illegible]. యువనా [illegible]

సాలు [illegible]. నేను [illegible]

[illegible].

వి:—[illegible] నా [illegible] పోవుచుంటిని. అ [illegible]

లుగ [illegible] నా ప్రాణము [illegible] యిచ్చుచుంటిని. [illegible] నా

[illegible] నీయది.

పద్మిని [illegible] నా [illegible] ము [illegible].

పద్మి:—నా ప్రాణములు [illegible] జూచుకొనును.

తరువాత [illegible] వి [illegible]. [illegible]

పొఁడగుచంద్రహాసుఁడు గూడఁ గురంగమునకుఁ బయనము కా బోవుచుండెను. కావున నెన్నియో పిండివంటలతో పాకములతో ఫలములతో విందు లారగించిరి. విజయసింహునకును చంద్రహాసునకుఁ జాలచనువు స్నేహము కుదిరి బలమగు [illegible] [illegible] ంచుకమృదువుగఁ బరిహాసము చేసుకొనుచుండిరి. [illegible] [illegible]కేమికావలయునో కనిపెట్టి యడుగుచుండెను. [illegible] [illegible]న్ని పానకములను ఫలములను పద్మిని [illegible] యునకు ప్రియముగ [illegible]చుచుండెను. భోజనము [illegible] పద్మిని [illegible] మిచియు నోటికి రుచిగఁ [illegible]. [illegible] [illegible]గెను. పరితాపుఁడు చంద్రహాసునియందు [illegible] ము [illegible] దానిని [illegible]ము చేయుచుండెను. విజయసింహుని [illegible] [illegible] తిరిగి పరిహారమును [illegible] నుండెను. [illegible] చంద్రహా [illegible] పరితాపునికడ [illegible] కొనుచుండి. [illegible] [illegible] తలుపుజేరవైచుకొని విజయుఁడాలకించు [illegible] చుండెను. ప్రతాపసింహుఁడు తనకు నమస్కరించిన వారిని [illegible] [illegible] యని దీవించెను. [illegible] చంద్రహాసుఁడు పద్మిని [illegible] ము నాముగ[illegible]నికి [illegible]ను. [illegible] పద్మిని [illegible]యనాగారమున కిటికిల నిలిచెను. చంద్రహాసుఁడు [illegible] [illegible]మ్మ మిత్రమా! రమ్ము. [illegible] మేలు యని పిలిచెను. [illegible] [illegible]ని కనుగునప్పటికి చంద్రహాసుఁడు [illegible] [illegible]మునది. పద్మిని తనచేత [illegible] [illegible] యుండెను.

పద్మిని:—నాకు నొకచిన్నకోరిక గలదు. అడుగు మనినా?

పద్మినిహస్త ముంచుక కంపించుచుచే నామెచేత నున్నపత్రహార ముముందువెనుకల కూగుచుండెను.

విజ:—అటులగుము.

పద్మి:—విరాగిణీ! ఈ మణిహారమును ధరింపుము.

విజ:—నేటివఱకెన్నఁడును వనితాదత్తమగుహారమెద్దియు నేధరింపలేదు.

పద్మి:—అయినచో నిప్పుడు ధరింపుమని నేను మిక్కిలి కోరుచున్నాను. నీయభీష్టమును నెఱవేర్చుము. నిన్నెవ్వరును గుర్తింపఁజాలరు.

పద్మినిహృదయ మెంతయూ వేగముతోఁ గొట్టుకొనుచుండెనో విజయసింహునిమనసునందలి యోజన లంత వేగము జరిగిపోవుచుండెను.—"ఈగాలిక హారము నంగీకరించినఁ బ్రమాద ముండదు." అని యనుకొని విజయసింహుఁడు మాఱు మాట్లాడక తలవంచుకొని చేతులఁ జాపెను. పద్మిని మడను లెత్తి గాలిబొట్టన వ్రేళ్ళపై తేఁచి బాహువులను సాఁచి వ్రేళ్ళతోఁ బట్టుకొన్న కంఠహారమామహావీరుని కంఠమున వైచెను. విజయసింహుఁడు నిశ్చేష్టుఁడై పోయెను. ఆతని కదియొకయుత్కటనమువలె హృదయమునఁ జురుక్కున నాటెను. కాని మోమున నట్టిభావ మేమియుఁ గానబడనీయక మందహాసము తెచ్చుకొని.

విజ:—సెలవా?

పద్మి:—విజయుఁడవై తిరిగి రమ్ము-

పద్మినిహృదయమున కొక్కమాఱెక్కడలేనిశాంతియుఁ జేకూరినది. ఆమె మేడమెట్లు సగము దిగునప్పటికప్పుడే విజయచంద్రహాసు లశ్వములపై నెక్కిరి. కళ్ళెములు వదలుచుండిరి. కావున వేగముగ మేడపైకెక్కి గవాక్షము తెఱచి చూపానునఱకు విజయచంద్రహాసుల తెప్పవాల్పక చూచుచు నిలువఁబడెను. వాయుప్రసారమునఁ గేశము లాముఖచంద్రముపైఁ బడి నిశ్చలదృష్టి కడ్డువచ్చుచు

స్తవి. అయినను నామొకరుంతలములసవరించుకొనుట లేదు. అటులనే బంగరుబొమ్మవలె నిలిచి యుండెను.

౧౮

విజయసింహుఁడు చంద్రహాసుని వెంటఁ బెట్టుకొని పురగమనమునకు బయలు దేరెను. బయలుదేరినది మొదలు చంద్రహాసుఁడు ప్రభాకరుని సాక్షియు- వీరహారమును సాక్షియు- విక్రమసింహ శౌర్యపరాక్రమాతి శయంబులఁ బ్రకటించిన యుద్ధరంగములు సాక్షియుఁ బల్కులతో విజయసింహుని ముంచివేయుచుండెను. విజయసింహుఁడు వినుచు నుండక చంద్రహాసుని కాననచరిత్రము నెల్ల నామూలాగ్రముగఁ బూసగ్రుచ్చినట్టులఁ జెప్పుచుండెను. విజయుని పలుకుల నాలకించు చుఁ జంద్రహాసుఁ డింతట తనవాని మానసము నొందుచుండెను. వాని హృదయమునందలి సహోదరప్రేమ సహోదరభావములు తేటపడు చుండెను.—

చం:—సోదరా! నేత్రపర్వముగ నా విజయచంద్రప్రభాకరుల దర్శనభాగ్య మెప్పుడు గల్గునో! ఇంకను ననగనెన్నట్లొ మోమురావలె మున్నది? కన్నులున్న మనుష్యులు మాసూర్యచంద్రుల నెప్పుడుఁ గాంచుటయేగదా! అయ్యో! మఱచితిని- విజయుఁడు నగరమున నే నిలిచి యుండెను.—ఆవీరావతారుని, తేజశ్శాలిని, విజయమూర్తిని, వీరహారమునందలి నాయకమణిని, సకలసద్గుణయశోరాశిని నేను గన్నులార నేఁడు గాంచఁ బోలునుగదా!

విజ:—(స్వగతము)- విజయచంద్రప్రభాకరులా!- నాయనుం గురంజనియు నన్నట్టులనే పిలిచినది- (చిఱునగవుతో) ఇటువలె పొరబడిరా?

(ప్రకాశముగా)- చంద్రహాస- వాని నంతయును విజయసింహుఁ

డందురు. ఒక్కమహారాణీమాత్రమే విజయచంద్ర! యని సంబో ధించును.

చం:—వీరాగ్రణీ! అట్లయినచో వానియందు నవరసములు మూర్తీభవించి యుండవలయు- శత్రుజీవికిడఁ గానవచ్చు మోటుతనము లేక శాంతసమయముల నిక్కిలి యుచితమై యొప్పు సౌమ్యత సరసత, చతురత, మొదలగుగుణంబులును గలవా? విజయా! నీవు కదనరంగమున ధైర్యసాహసపరాక్రమంబులఁ జూపి సింహమును మించితివి. చల్లని శాంతిసమయమున నాహ్లాదకరుఁడవై హృదయరంజకుఁడవై చంద్రునికూడ మించుచుంటివా! సోదరా! నీవాతనిచారిత్రము చెప్పుచుండఁగ నేను వినినకొలఁది యాతనియెడ నాకు గాఢమగుస్నేహమును గౌరవభావమునుగూడఁ గలుగుచున్నది! ఆహా! ఆవిజయసింహునిదర్శనము నా కెప్పుడు కలుగదా?

వి:—సోదరా! నీహృదయ మతినిర్మలము- నీప్రవర్తనము నిష్కళంకము. ఆవిజయసింహుఁడు నీవంటివానిచేఁగూడ నంతపొగడఁ బడఁదగినవాఁడు కాఁడు. అతఁడును మానవమాత్రుఁడే. భూలోకమున సంచరించుచున్నదివ్యమూర్తి ప్రభాకరుఁడు పవిత్రతాపరిపూర్ణత యాతనియందె జూడ నగు. ఈలోకమునందుఁ జూడఁదగినమహాదర్థంబులలో మహాదర్థంబు నీనేత్రసాఫల్యము చేయఁబోవుచునే యుండెను. అట్టితేజోపుంజమునకుఁ బార్శ్వవర్తి యగుటచేఁ దత్కిరణలేశ మొకటి తనయందునఁబడ నించుక వెలుగుచున్నవిజయునిగూర్చి యంతగఁదలపోయనేల?

చం:—మహాపురుషులు తాము శ్లాఘించుకొనుటకు గాని శ్లాఘింపఁబడుటకు గాని యెంతమాత్రము సహింపరు.

అని చెప్పుచుఁ దనమిత్రునిమొగము రెప్పవేయక పరిశీలించుచుండెను. విజయసింహునిగుట్టు చాలవఱకు బయటఁ బడఁజొచ్చెను.

కావునఁదోడనే

విజ:—మిత్రమా! అదిగో నొక యోగిపుంగవుని యాశ్రమము కానవచ్చుచున్నది. మన మీపూట కాప్రాంతమున శ్రమదీర్చుకొని తిరిగి బయలుదేఱుదము. నీవును మిగుల డస్సినటులఁ గనఁబడుచుంటివి. ముఖమంతయుఁ గంది యెఱ్ఱబాఱినది. కణతల ముత్యములవలెఁ జెమటబిందువు లేర్పడుచున్నవి. మనము చాలదూరము వచ్చితిమి. అశ్వములుఁగూడ విశ్రాంతి గోరుచున్నవి. లేనిచో జేవురంగభూమిని సరిగ నుపచరింపఁజాలవు.

చంద్ర:—అగు నట్లనే యొనరుదము. (అని నలువంకలఁ బరికించి చూచి) ఏమిది - యెంత ప్రశాంతము! - సాత్త్వికభావనిబిడకృతము! పవిత్రతేజఃపుంజవిరాజితము - మా గురుని యాశ్రమమువలెఁ బొడగట్టుచున్నది. వారు తమ యాశ్రమము నిచ్చటకు మార్చిరా? వటవృక్షరాజపరివృతమై సమీపమునకు వచ్చినఁగాని యిచ్చట నాశ్రమ మున్నటుల కానరాదయ్యె - మిత్రమా! ఎంత చల్లగ నున్నదో యిక్కడ!

విజ:—నిజము - సంసారతాపసంతప్తులగు నరుల కాశ్రమప్రాంతమునఁ దాపనివారణ మొనర్చి నిజశీతలచ్ఛాయ నొసంగి సేదఁదీర్చుచున్నవి. వటరాజములు సమాధియందుండి తమ తపోమహిమంబున నావృక్షంబులనె యతిథిసత్కారవిధియందు నియోగించెం గాఁబోలు నామునిపుంగవుండు!

చంద్ర:—కాదు - వారు సమాధియందు లేరు - వారు నివ్వరిధాన్యమును బచనముచేసి మాయన్నకబళము చేతఁ బట్టుకొని భూతబలి బెట్ట నీవలకు వచ్చుచుండిరి. విజయచంద్రహాసు లిరువురును తటాలున గుఱ్ఱములనుండి దిగి తమతమ వంశనామగోత్రముల నెఱిగించుకొనుచు మునిశ్రేష్ఠునకు సాష్టాంగప్రణామంబు లొనర్చి మునిపుంగవుండిరువురను “మనోరథసిద్ధిఁబడయుఁడ”ని యాశీర్వదించి వా

రలను దనపర్ణకుటీరములోనికి రండని యాహ్వానించి స్నానముజే యుటకుఁ గొలను జూపించి తనకొఱకై వండుకొన్న యన్నమును కందమూలాదులను నతిథులకుఁ బెట్టి నావనంబున కరిగి కొన్ని ఫలములను దెచ్చి వానిపైఁ బూతోదకంబులఁ బ్రోక్షించి యీశ్వరనివేదనఁ గావించి యందున సగ మతిథులముందు బెట్టి మిగిలినభాగము తాను భుజించెను. తనతోఁగూడ వచ్చుచున్నవాఁడే విజయసింహుఁడని వినినతోడనే చంద్రహాసునకు వర్ణింపనలవికాని యానందము కలిగెను. తొల్లి యుత్తరకుమారుఁడు బృహన్నల నర్జునునిగాఁ దెలిసికొనినప్పుడైన నేఁడు చంద్రహాసుఁడు పొందుచున్న యాశ్చర్యము, నానందము పొంది యుండఁడు. ఊరక తనివితీరనిచూపులతో విజయసింహుని గన్నువేయుచుండెను. మునుపటివలె జనువుగ మాటాడుటకు జంకుచుండెను. స్నానము చేయునప్పుడు మాత్ర మొక్క మాఱు విజయసింహా!" అని పిలిచెను. విజయసింహుఁడు తనవంకకు తిరిగి చూచునది కేమనుటకు నేరక తలవంచుకొని మందహాసము చేసెను. "ఆచారము నొప్పని ఋషిపుంగవున కభివందన మొనర్చునప్పుడు వీఁడు నానామ మెఱిఁగి మ్రొగ్గినవలె నిట్లయ్యెనే" యని తలపోయుచు విజయసింహునియధరముపైఁ బలునవరస యుంచుక గాన్పింపఁ జిఱునవ్వు నవ్వెను. "లోకముతో విశేషసంబంధము లేని యీయొక్క మాఱుమూలకోటలో బెఱుఁగుటచే సహాయస్ఫూర్తిచతురత లేక యట్లుండెను" అని నిశ్చయించుచుండెను.

"ఇంతవఱకు స్నేహితుఁడైనను సోదరి యైనను పద్మినియే యై యుండుటచేత నా ప్రేమమునకు నగుకోమలాంగిస్వభావము పోలికయు వీనియందును బూర్తిగాఁ గానవచ్చుచుండె" నని యూహించుచుండెను. ఆప్రకారము విజయచంద్రహాసు లిరువురు నొండొరులతో మాటలాడక మౌనమును వహించియే యొండొరులగూర్చి విశేషముగఁ దెలిసికొనుచుండిరి.

భోజనము లైనవి. పర్ణకుటీరముముంగిట దట్టముగ వ్యాపించిన యశ్వత్థవృక్ష మొకటి కలదు. మువ్వురును వచ్చి దానినీడను దర్భాసనంబులఁ బఱచుకొని కూర్చుండిరి. బాగుగఁబూచినతీయమామిడి యొకటి కుడివైపున గానవచ్చుచుండెను. దానిప్రక్కనె నవమల్లిక పారిజాతములు నాటఁబడి యుండెను. ఇంచుకదూరమున నున్నకొలనులోఁ పద్మము లన్నియు బాగుగ వికసించి చూడమనోహర మగుచుండెను. ఆవైపునుండి చల్లనిగాలి వచ్చునపుడాపద్మములపై నించుకసేపు పాగి యానందించి మఱలివచ్చుచుండెను. సూర్యకిరణప్రకాశితమై వినీలగగనఖండము భగవానునిమైచాయను ప్రకటించుచుండెను.

ముని:—విజయసింహా! దేశము సుభిక్షముగా నున్నదా? మీనూతనసార్వభౌముఁడు ప్రజానురంజకుఁడై పరిపాలించుచున్నాఁడా? మహారాణియు నాప్తులఁ బోషించుచున్నదా? యవనులదాడివలన భయ మేమియు నిప్పుడు లేదుగదా!.

విజ:—మహాత్మా! మీయాశీర్వచనమే మమ్ములను సదా కాపాడుచుండును. ప్రభాకరసార్వభౌముఁ డహోరాత్రములు ప్రజల యభివృద్ధినిగూర్చినచింతయే గాని యన్యచింతన లేక కాలము గడపి తండ్రివలె పాలించుచుండెను. నిజజనకులందఱును జన్మమునకు మాత్రమె కారణమగుచుండిరి. యవనుఁడు గాఁడు, యముఁడు వచ్చినను భారతీయసార్వభౌముని యాజ్ఞ వానిని సామ్రాజ్యమునకు వెలుపలనె నిల్పి యుంచును. జాతియందణఁగి యున్నక్షాత్రపరితాపమును బ్రేరేపుటకే కురుక్షేత్రమున వీరుల సందడి గావించి శస్త్రవిద్యాప్రదర్శన మేర్పాటు గావించిరి. మహారాణియు నందు మెప్పువడసిన వానిని దనకంఠ మలంకరించుచున్నమణిహారముతో సంభావింప నిశ్చయించెను.

ముని:—(కనులమూసికొని ధ్యానించుచుఁ దనలో) విధి బలవత్తరమైనది. ఆహా! నిశ్చయంబుగ బలవత్తరమైనది. కానిచో నాఁడట్లేల జరగును?

చం:—గురువర్యా! నేఁడు నమస్కరించుట కమ్మగారు కానరారు.

ముని:—కుమారా! పరలోకమున కరిగెను. ఇప్పుడు నాయర్ధభాగమే యీభూతలమున నున్నది. పూర్వాశ్రమమందలి యాకొండగుహను విడిచి యీకుటీరముఁ జేరితిని.

తల్లినిబాసినపిల్లవిధంబునఁ జంద్రహాసుఁడావార్త విని కంటదడి పెట్టుకొనుచుండెను. గురువుగారు ముం దుండుటచే బారున నేడ్చుట కవరోధము కలుగుచుండెను. కాని యెంతయాపినను నాగక నయనములవెంట సంతతధారగా బాష్పజలము ప్రవహించుచున్నది. అట్లునిశ్శబ్దముగ విచారించుచున్న శిష్యునిఁ జూచి ముని వాత్సల్యాతిశయంబున

ముని:—నాయన! ఏలవిచారించెదవు? ఊరడిల్లుము. వత్సా! వివాహ మొకజన్మములో జరుగునది కాదు. ఒకజన్మముతో నంతరించునది కాదు. ఆర్యుని సంబంధము నిత్యము. విధ్యుక్తము. అవిలంఘనీయము—కుమారా! పరలోకమున కరిగినవారికొఱకు విచారించుట బేలతనము—మృత్యువనెడిరేవు నావ నొకరి నిద్దఱిని జేర్చి రెండవవారని జేర్చుకుండునే?

విజయసింహుఁడు చంద్రహాసునికన్నీరు తుడిచి దుఃఖ ముపశమింపఁజేయుచుండెను. చల్లనిగాలి వీచి యాచెట్లయాకుల నొకమాఱు గలగలలాడించెను. పూచినతీయమామిడిపై నుండి కోకిల యొక్కమాఱు కంఠ మెత్తి "కో" యని పలుకరించెను. విజయసింహునిమనమున "ఆబంధము నిత్యమా? విధ్యుక్తమా? అవిలంఘ

నియమమా ?" అని పలుమారు సందియము తట్టుచుండెను. "మునినే యగుదునా ? అగుట సాహసముకాదా ?" అని యొక్కొకమారు నిశ్చయించుకొనుచుండెను. ఎట్టకేలకు సాహసించి

విజ:—మహాత్మా ! ఈయజ్ఞాని కొకచిన్న సంశయము మున్నది. అగుగసాహసించినందులకు మన్నింప వేడుచున్నాను.

ఋషి:—వత్సా ! జ్ఞానము సూర్యకాంతివంటిది. ఒకనిసొత్తు కాదు. తప్పక యడుగవచ్చును. సందేహ మేమి ?

విజ:—సంసారము సాగర మనియు, దుఃఖభాజన మనియు, మోక్షద్వార మనియు, బ్రహ్మచర్యాశ్రమమే పరమోత్కృష్ట మనియు, జ్ఞానప్రద మనియు, బంధరహిత మనియు, తపోయోగ్య మనియుఁ, దలచుచుఁ జెప్పుచుందురు. తలిని కట్టుకొనుట యనగా మెడకు గుదికట్ట కట్టుకొనుట యని లోకములో వాడుక !"

ఋషి:—(గంభీరముగ దహాసవికసితవదనుఁడై)-నీ మనసులోని యాశయము తెలిసినది. ఆ నింగినక్షత్రములనుఁ జూడు మెన్నిపంచున్నవో! అందొకదానిలో నున్న పురుగునకు దానియందే బ్రహ్మాండము. దాని నీసృష్టి కదియొకపంథ. అట్టి వనేకపంక్తు లీనొదుట వ్రేలాడుచున్నవి. హ్రస్వదృష్టికి తనసంసారమే పెద్దసాగరముగ నుండును. సుఖదుఃఖము లనెడుయలలు పైనుండి దొరలిపోవుచుండును. వాటి కొకవరుస క్రమము లేనట్లు తోఁచుచుండును. అల్పకల్లోలసాగరపరి వృతుఁడై పటుల భావించుకొనుచుండును. అది సత్యమా! సమగ్ర దృష్టితోఁ జూచినసాగర మనుకొనునది యొకజలకణమే యని తెలియును. అట్టిజలకణము లనంతములు కావచ్చును. అట్టిదృష్టితోఁ జూచుపురుషుఁడు సంసారములోనుండియు సంసారమున్ప్రవాహము తెలియక భ్రాంతిచెందఁడు. భయపడఁడు. తనకుఁగలిగినదివ్య దృష్టి నితరులకు ప్రసాదించి వారలచేఁగూడ నీవిశ్వస్వరూపసందర్శ

నము చేయింపఁ జూచును. అంతియేగాని సంసారమును జూచి భయపడి పారిపోవ నుంకించినవానికిఁ దననీడ చూచి బెదరి పరుగిడుచున్న లేడివలె నెచ్చటికిఁబోయినను మనస్సున కాబెదురు పోజాలదు. సన్యసించి యడవికిఁ బోయినకొలఁదిమీఁది మమకార మేలేడి పిల్లమీఁదకో మారును. స్థానము మారునుగాని స్వభావము మారునా? కావున ముందు కావలసినది చిత్తపరిపక్వము. చిత్తపరిపక్వమునకు రసానుభవము మూలము. ఈసృష్టి యనెడుచిత్రపటమునొక్క సౌందర్యము చూచుటకు నీప్రపంచ మనెడునాట్యరంగమునందలి పాత్రల చర్యల నవగాహన చేసుకొనుటకు సూర్యకాంతి చాలదు.—శుష్కతర్కము చాలదు—హృదయమునుండి దశదిశలకుఁ బ్రేమకాంతిప్రసరింపవలె. సానుభూతి వికసింపవలె. పంపానదిమీఁద సూర్యచంద్రకాంతులు ప్రసరించుచునే యుండెను. కాని యొకనాఁడు శ్రీరామచంద్రునిహృదయమునుండి ప్రేమ ప్రసరించుటచే నీసనదీశోభ శతసహస్రగుణితము విలసిల్లినది. భరతుఁడు శ్రీరామపాదుకలకుఁ బట్టముగట్టి తాను బడదారియగుటకుఁ గారణము శుష్కతర్కవితర్కములచే నెవ్వరికైనఁ దెలియునా? కావున కుమారా? ప్రేమింపుము. తొలుత మానవత్వము నిచ్చుటకును పిదప దేవత్వము ప్రసాదించుటకును ప్రేమయే యాధారము కావున కుమారా ప్రేమింపుము. శైశవము పువ్వు, బాల్యము, పిందె, బ్రహ్మచర్యము కాయ—గార్హస్థ్యము ఫలము-సన్యాసము బంధమోక్షము—స్వార్థత్యాగశీలముతో నన్యులసుఖముకొఱకు తనరూపము చాలించి ధన్యత గాంచును. అది సహజపరిణామము. అంతియకాని పచ్చికాయ తాపముచే నుడికి యెండవెట్టిన రాలిపోవుట సహజము,- అధర్మము, కాయను దీయనిరసముతోఁ గ్రమముగా నిండనిమ్ము. ఫలము పురుషుఁడు—రసము స్త్రీ, చంద్రుఁడు పురుషుఁడు, చంద్రిక

స్త్రీ, గానము పురుషుఁడు, శ్రుతి స్త్రీ. నావ పురుషుఁడు చుక్కాని స్త్రీ. పరమాత్మ పురుషుఁడు ప్రకృతి స్త్రీ. కావున మోహనవలె బ్రహ్మచారివి గాక కామప్రేరితుఁడవై తిర్యగ్జంతువవు గాక పురుషార్థముల నెఱింగి యనుకూలవతి యగు ధర్మపత్నిని బరిగ్రహింపుము.

విజ:—అనుగ్రహింపఁబడితిని. అంబరమున సంచరించు పగిది కలలు గంటిని కాని యెట్లు దిగుచుంటినో యిప్పుడైనను దెలియరాదు.

ఋషి:—పురాకృతకర్మసూత్రబద్ధులై నడచుచుందురు.

విజ:—నిశ్చయము.—కావుననే నేనిట్లుంటిని. సన్న్యాసము దైవాయత్తము.

ఋషి:—కాదు. పురుషునకు నొంతవరకు భావికర్మస్వాతంత్ర్యాధికార మున్నది. లేనిచో స్వకర్మమునకుఁ బురుషుఁడు కర్తవాఁడెట్లు కాఁజాలఁడు.

విజ:—అయినచో నిరాక్షేపము నిర్బంధము మనుష్యులనేని ఏ స్త్రీని ప్రేమింపుము.—ఈ స్త్రీని ప్రేమింపకుము. అని శాసించు చెప్పునరుఁడు త్రికరణశుద్ధిగఁ బ్రవర్తింపఁగలఁడా?

హోరుమను గాలి వీచుచున్నది. చెట్లకొమ్మ లన్నియు గలగలమని రొద చేయుచున్నవి. గగనమును మేఘావృతమై యున్నది.

ఋషి:—విజయసింహా! బాగుగ నాలోచించుకొనుము. అగ్నికుండముపైఁ బుష్పశయ్య సుఖదాయకము కాదు. సముద్రమునం దెంత మకరందము వర్షించినను లాభకారి కాదు. పాలు స్వచ్ఛమైనవే. అమృతతుల్యంబులే. కాని యించుక రాగి సోకినంతనే విషతుల్యములై పోవును. లోకధర్మములు నీకును దెలియును. చంద్రహాసా? గాలి రేఁగినది. పర్ణశాలలోని కరుగుదము రండు—

ఋషిపుంగవుఁడు ముందునడువ వెనుక చంద్రహాసుఁడును నావె

నిక విజయసింహుఁడును బర్హిశాలలోని కరిగిరి. ఆహోరుగాలిలో నడుమనడుమ కోకిలపంచమస్వర మించుకించుక వినఁబడుచుండెను. విజయసింహునిహృదయమునుండి బయలుదేఱినభావసంకులసమరమందును రంజనిప్రేమమయకంఠస్వర మించుకించుక వినఁబడుచుండెను.

౧౮

హాస్తినాపతిమున సౌధాగ్రమున మేడపైని గదిలో సువర్ణపుష్పాభరణాలంకారిణియై రంజని, నిలువుటద్దమున కెదురుగ నిలిచి నిరుపమానలోకసమ్మోహకనిజసౌందర్యవిభవమును జూచుకొనుచుండెను. గవాక్షమునుండి పూర్ణచంద్రబింబము నిలువుటద్దమున ప్రతిఫలించుచు నామె బుగ్గను ముద్దుపెట్టుకొనుచున్నట్లుండెను. "విజయచంద్రా! మన కిరువురకు భేదమేమి? నీనామమందె నీరూప మున్నది! విజయచంద్రా! కావున నను విడచి నీవుపోఁజాల" వని యేమోయనుకొనుచుండఁగఁ బరిచారిక ప్రవేశించి "అమ్మా! మీపెంపుడుచిలుక పంజరమునుండి తప్పించుకొని పారిపోవుచున్నది." అని చెప్పెను. రంజని పరిహాసముగ బరిచారికబుగ్గ పట్టుకొని "ఏమే! కల్ల లాడెదవు! విచ్చలవిడిగనుండియు నాయలుక దేనంతన వచ్చి నాచేతిపై వ్రాలున దిప్పుడు తప్పించుకొని పోవునే! పద-చూపుము-విజయా" అని పరిచారిక ముందునడువఁ జిలుక కొఱకరిగెను. రామచిలుక కా ముద్దుపేరు పెట్టుకొనెను కాంబోలు!

అరుణోదయ మగుచుండఁగనా బాలారుణకిరణములు వెంటనే వచ్చి విజయసింహునిడాలుపైఁబడి ప్రతిఫలించిపద్మినిగది నంతయు నూతనకాంతితో నింపుచుండెను. ఇష్టదైవమును బాదపీఠముకడ ధ్యానముచేసుకొను భక్తురాలివలెఁ బద్మిని నిర్మలప్రేమపూరితహృదయముతో తదేకలగ్న మగుమనస్సుతో నిశ్చలభావగర్భితము లగుచూ

మ్రులతో విజయసింహునిడాలుపజ్జఁ గూర్చుండెను. ఆడాలున కొక మనోహర మగుపట్టుతొడుగు నిర్మించుచుండెను.

పావన ప్రేమ ప్రేరితయై తన చిత్రకళాకౌశలము నెల్ల వికసింప నాడాలుపై నున్నచిత్రముల నెల్ల పట్టుతొడుగుపై యథారూపవర్ణ ములచ్చుపడఁ జిత్రించుచుండెను. అంతటఁ దనివితీరక యాచి త్రములచుట్టును తనసహజభావనవిశేషము బయల్పడఁ గోమల మగుపూలతీగ నొకదానిని నిర్మించెను. అందు ప్రేమరుతముల నొప్పా ననిచిపట్టను గూర్చుండఁబెట్టును గా-ఆకళాకౌశలము-భావనాతిశయ ము-ప్రేమవాహిని-భక్తియునుత్తమై కానవచ్చుచున్నవి.

యవనదేశమున నలకినుగరుని సేనలు కూడుచున్నవి—కండ నాథుండు సైన్యవిన్యాసము తీర్చుచుండెను. భరతఖండమునందు నేత్రమాత్రమున నెట్టి సన్నాహము లెల్ల ననుగ్రముగ బూర్తియ గుచుండెను. కమలాకాంతుఁడు సముద్రగుప్తుని కిరువంచి విజయసిం హుని మొగసాలయందు కౌవరలతోను నకులతో సేనను సమయము నిశ్చయ మని నమ్మి తనవాగ్మిత్వమునఁ బన్నసిపాత్రగ్రహణ మొనర్పఁగల నని విశ్వసించి యుప్పొంగుచుండెను.

ప్రభాకరునిశిబిరమునకు నియమితోద్యోగులంతయును వచ్చి ప్రే క్షకులగుస్త్రీపురుషుల కెల్ల వేర్వేరుగ నర్హవందార్హకావ్యముగ మం చెలనిర్మించితి మనియు నటుల రంగస్థల మంతయు కంటకాదిరహి తముగ గావించి సమము చేయించి తడిపించితి మనియు సార్వభౌముని యాసనమును మణిహారము నుంచుటకుఁ దగినవేదికలకలవపువ్వు నుచితరీతి నమర్చితి మనియు, వేయేల పలయునేర్పాటుల నెల్ల గావిం చితి మని విన్నవించిపోయిరి. రాత్రి మొదటిజాము గడచినది. రెం డవజాము సగమువఱకు గతించినది. సార్వభౌమునిశిబిరమున సుగంధ తైలదీపములును సువర్ణఖచితమాణిక్యదీపములును గలిసి మెఱయు

చుండెను. ప్రభాకరుడు పట్టుదింపు నాని పరుండి యుండెను. కాని యింకను నిద్ర పట్టలేదు. నిద్రకు సమయమైనది. సార్వభౌముడు దైవప్రార్థనము గావించుచుండెను. "పరాత్పరా! మహాకాలస్వరూపా! ధర్మమూర్తీ! జగద్ధాత్రినుసంధాయి! సాధనము, విద్య, బలము, ధైర్యము, వీర్యము, ప్రాణము, మానము సర్వస్వము నీ కర్పణ చేయుచున్నాను. భారతధర్మమునకు నీ విశ్వాసమం దొకింతకాల ముండదగు ననియే కైలాస మగునేని భారతజాతికి స్వధర్మపాలనాశక్తికై స్వరాజ్యము నిలువ పెట్టవే! భారతవీరులు ధర్మపథులగుదురుగాను. భారతరమణులసతీత్వ మాచంద్రార్కము నిష్కళంకమై నిలుచునట్లుల ననుగ్రహింపవే. సముద్రుని శోషింపఁ జేసిన వసుమతి ననుగ్రహించి సస్యశ్యామలశోభితం గావించినటులనే- ఈ ధర్మయుద్ధమునఁ బూర్ణాహుతికి సంసిద్ధుఁడనై యున్నన న్నదరి గ్రహించి ఓయన్నపూర్ణా, నా దేశము ననుగ్రహించి సముద్ధరింపవే!"

ప్రభాకరునకు సుఖముగాఁ గన్నులుఁ గ్రమ్ముచుండెను. సర్వలోకసంరక్షకుం డగుమహావిష్ణు వెదుట సాక్షాత్కరించెను. హిమవన్నగమువలె ధగధగాయమానమై ప్రకాశించుచున్న కిరీటము ధరించి, గంగా, గోదావరీ, కృష్ణవేణీ, కావేరీ మొదలగునదులవలె మనోహరనవరళహారములఁ దాల్చి, సస్యశ్యామలవర్ణం బగుచీనాంబరము ధరించి, మెట్టనిధాతురాలతో నొప్పువింధ్యపర్వతమును దలపించుమాణిక్యఖచిత మగునొడ్డాణమును ధరించినసుందరి యేలనో దీనవదనయై చేతులుజోడించి వారిపార్శ్వమున నించుక నెడముగ నిలిచి యుండెను. మహావిష్ణువు కరుణాపాంగవీక్షణంబుల సారించుచు చేయెత్తి మేఘగంభీరస్వరంబున నేమొ చెప్పఁబోవఁగను.

ఇంతలో నాదివ్యదృశ్య మదృశ్య మాయెను- చీమలేనిచిట్టడవి, కాకిలేనికాఱడవిగ మాఱిపోయెను. ఆఘోరకీకారణ్యమం దొకకొం

దగుహ- ఆగుహాయందా శాకముని తపముచేసికొనుసమాధినుండి లేచి కనులు విచ్చి ప్రభాకరుని జూచిన ట్లయ్యెను. అంధకారమున నాకార మేమియుఁ గానవచ్చుట లేదు కాని నేత్రములు రెండును మిణుగురుపురుగులవలె మెఱయుచుండెను. "వత్సా! వచ్చితివా! నీసామ్రాజ్యలక్ష్మి దీనవదనము- వేదశాస్త్రములు కనుగానరాని- ధర్మసంకలిత మనువిధి నిర్గయి- జాతికులసాంకర్యము దోషము. దోషయూనుఁడీహారముదాల్చుట! పాపపిశాచావేశితుఁడవై ధర్మపరిపాలనా దీక్షను మఱచితివా! విచారింపుము- ఏమిచేతువు- మనము మందాదృష్టవంతులమే!', ఆకంఠస్వరము ప్రభాకరుని బాల్యమునందుంచినముసలిమునిది. ప్రభాకరునకు హృదయమున నెక్కడలేనిభయము పుట్టుట మయ్యెను. అభయము [illegible] మొదలుగ యెట్టెట్టో [illegible]పోయెను. దేహము వణంకుచుండెను. నీలకాంతులు వెల్లుటివలెనే ప్రకాశించుచుండెను.

అంతయు నిశ్శబ్దముగ నున్నది. మెల్లగ నొక గూఢచారి ప్రవేశించి.

గూఢ:—స్వామీ!

ప్రభా:—[ఉలికిపడి తటాలున లేచి]- దండనాథ! ఇప్పుడే వచ్చితివా?

గూఢ:—[నివ్వెరపాటున] దేవా! నేను జయసింగును దేవరప్రతినిధిని. దాసుడను.

ప్రభా:—నీవా? ఏమి?

గూఢ:—సావధానచిత్తులై వినవలయు-యనుచు గూఢమార్గమున ఘనాంధకారము ప్రవేశించుచుండిరి. చీకటి [illegible] వచ్చుచుండిరి.

ప్రభా:—మంచిది నీవు పొమ్ము. విజయసింహుని వార్త

నీవె స్వయముగా నెఱిగింపుము. పొమ్ము. విజయసింహుఁడిచ్చటకు రాలేదు. రాజధాని కరిగి వాని గలిసికొనుము

గూఢచారి వెడలిపోయెను. ప్రభాకరుఁడూరక తనలోఁ దా నిట్లు చింతించుచుండెను. “ద్రోహమా?-అనుప్రాయశ్చిత్తము కలదు. రంజనిని విసర్జించుటయా?-పాపము కొనుచుండు గాక! పాపము-అనూంగత్యము, స్వామిద్రోహము-క్రూరవర్తనము. అమానుష్యము-అచింతనీయము. అట్లైనన్నటికిని జనఁగఁజాలను. ఏమన నేను ప్రభాకరుఁడను-కర్కోటకుఁడను గాను. కారవారివనవకరూపులు ద్రోహియుఁబడిన నం దిరుపురము కలిసియేపకుదురు.- నాకు దేశహితమో? ధర్మమో? ఇనుమయస్కాంతముచే నాకర్షింపఁబడుట ధర్మము కాదా? చంద్రదర్శనమునఁ గలువ వికసించుట ధర్మము కాదా? వృక్షమూర్ధ్వగామియై వృద్ధిగాంచుట ధర్మము కాని వేరధోముఖియై రసాతలము లోనికి పెఱుఁగనేర్చునే? అన్యదేశము లగుపుష్పములు కన్నుల కింపగుట లేదా? ఫలములు మధురించినను విదేశీయ మైనకారణమున వెగటగుచున్నదా? గుణము ప్రధానమా? వ్యక్తిప్రధానమా? వజ్రమెక్కడిదైనను వజ్రమే! గాజుపూస యెంత మెరిగినను గాజుపూసయే.. గుణ మెందున్నను గ్రాహ్యమే! దోష మెందున్నను త్యాజ్యమే.- ధర్మమె తద్వ్యతిరిక్త మగునేని “అధర్మము నిజమగుధర్మము”నకు పర్యాయపద మగుచున్నది. పరమేశ్వరుని ఓ అధర్మమూర్తీ!” అని సంబోధించెదను. పరిత్యజించుటయే ధర్మమైనఁ బరిత్యజించెదను. రంజనిని నాప్రాణములను గూడ పరిత్యజించెదను. నాకు బూజ్య మగునంతరాత్మయె సాక్షి.”

సీ॥ పౌలోమి తనబాలుపాన్పుపైఁ గట్టంగఁ,
బన్నగపవడంపుఁబతిక యనఁగ
నాయురర్థములవ్యయం బాత్తిలిచాటు,
కాలజాంఘికుచేతిఘంట యనఁగ

ఘనకుంభమున జీవితకాలరాసుల విధి
కొలువ నెత్తిన హేమకుంభ మనఁగ,
పశ్చిమదిక్కాంత పరగఁ గ్రొత్త సేయు నో
ముందర నిడు కొన్న ముకుర మనఁగ,
లోకతాపోపశమ దివ్యఘుటిక యనఁగ,
పద్మినీకాంతనోముల ఫల మనంగ,
మూఁడుమూర్తుల సారంపు ముద్ద యనఁగ,
మిహిరమండల మొప్పారె చరమాద్రిమీఁద నొప్పె."
(భాగవతము దశమస్కంధము.)

౧౯

సూర్యోదయ మయ్యెను.- ఆ ప్రొద్దులిమున నా నగరి యందుండె భాగ మ్పటముకుండి ఫలసహితం బగు రసాల ముక్కలి విరిగుఁ గురుక్షేత్రి మున స్వర్ణపటనిర్మితంబును స్వర్గపురతుల్యంబు నగు నగరరాజభవం మునిర్మితమై కన్నులఁబండువు చేయుచుండెను. పురజనసంగము తక్క మిగిలిన చుట్టు నుండు నేల యంతయుఁ బచ్చని పట్టుచేఁ గప్పఁ బడియుండెను. చుట్టున్న దేశములనుండియు వచ్చు సామంతరాజులకు వారివారి గౌరవముల కెంతమాత్రము కొఱఁతపడని చీనాంశుకమండి తరాజములు విడుదులుగ సమర్పఁబడి యున్నవి. రంగస్థలమునకుఁ బశ్చిమభాగ మంతయు వేడుకఁ జూడవచ్చిన పౌరజనులకొఱకై మంచెలు నిర్మింపఁబడినవి. దక్షిణపార్శ్వమంతయు నంతఃపురజనం బైనను వచ్చి వీరులవిద్యాప్రదర్శనంబుఁ జూచి యానందింప వీలగునటుల జవనికల నమర్చి యావెనుక ముఖమలు మెత్తలుంచిన సుఖాసముల నేర్పఱచిరి. తూర్పువైపున యువరాజబంధుమిత్రసామంతపరి

వారసమేతుఁడై సామ్రాజ్య పేరోలగంబున నుండి తనసామ్రాజ్య శౌర్యధైర్యప్రతాపముల సందర్శింప వీలగునట్టుల సర్వము రచియింప బడెను. మధ్యభాగమున మణిఖచితసువర్ణసింహాసనము సమున్నతంబై విరాజిల్లుచుండెను. అందు హంసతూలికాస్తరణ మిక్కిలి శోభాయమానమై యొప్పుచుండెను. ఆసింహాపీఠమున కిరువంకల నెఱ్ఱపట్టు మెత్తలదంతపుకుర్చీలు వేయఁబడెను. వెండి రేకులతోఁ గలువపూవు రేకులపోలికగఁ జేయఁబడినపాత్రియందు నేఁడు మెప్పువడసిన వాఁడు పొందుమణిహార ముంచఁబడెను.

సమయ మైనది. సముద్రమున చేరువాహినీప్రవాహమువలె వచ్చు పురజనులు తమ కేర్పఱచినస్థానముల సుఖాసీనులై నిశ్శబ్దముగ నచ్చటియేర్పాటులయొప్పిదములను విభవములనుజూచి యానందించుచు శాంతమహాసముద్రముఁబోడి సామ్యమున కర్హులై యుండిరి. చంద్రముఖులును వచ్చినటులఁ గరకంకణములసువర్ణ సౌమ్యనాదములును, హంసయానముగతిఁ దెల్పుచున్న నూపురధ్వనులును ననుమానప్రమాణ మొసంగుటయే కాక నెల్లమబ్బున నున్న చంద్రునివలె నాజవనికమఱుగునఁ జంద్రముఖులును నిజతనుకాంతిచంద్రికలనించు కించిక నీవలకుఁ బ్రసరింపఁజేయుచుఁ గొంచెము ప్రత్యక్షప్రమాణమునుగూడఁ జేయుచుండిరి. కలువలకుఁ జెంగలువలకును శోభయినుమడింపఁ గలువలఱేఁడు నక్షత్రకోటిఁచుట్టును బలిసియుండ గొలువు దీర్చినవిధంబునఁ గట్టెదుటఁ బ్రజలముఖములు తనసందర్శనమాత్రమున నానందముతో వికసింప నిష్టరాజబంధుమిత్రసామంత పరివృతుండై ప్రభాకరచక్రవర్తి విచ్చేసి ప్రాగ్దిశ నలంకరించి శోభాయమానము గావించెను. ఆదిశేషునితలమానికముల నొల్చి కూర్చినసరమో యన ధగధగాయమానముగాఁ బ్రకాశించుచున్న మణిహారముచేత రేకులుకలువపూవునందు కుండలాకృతిఁ దాల్చి మనోజ్ఞమయ్యు హృదయమున నానందోళనము కలుగఁజేయుచుండెను

తూర్యధ్వను లొక్కుమ్మడిని మిన్నుముట్టి నంతలో నిశ్శబ్ద మయ్యెను. వీరులు, మహావీరులు, వీరాధివీరు లందఱును నిర్దిష్టమార్గమునఁ బ్రవేశించి రెండుభాగములుగా నిల్చి సార్వభౌమునకు వంగి నమస్కరించి సంధింపఁబడినబాణములవలె సాగి నిలిచి యుండిరి. సార్వభౌముఁడు లేచినిలువఁబడె.

“నా సామ్రాజ్యముయొక్క పరాక్రమప్రతాప మంతయు నేఁ డీరంగమునఁ బుంజీభవించి నాహృదయమున కానంద మొసఁగుచున్నది. ఇంక నగ్రస్థానము వహించిన మొదటిపరాక్రమ మీ మణిహారముచే నలంకరింపఁబడుఁగాక! అచిరకాలముననే మీ రెల్లరు మీబాహుదర్పముల విజృంభింపఁ జేయుకాలముగూడఁ బరమేశ్వరుఁ డనుగ్రహింపనున్నాఁడు. ధర్మమే మన జయము!” అనిసంక్షిప్తముగ నుపన్యసించి నిజాసన మలంకరించెను.

సంధింపఁబడియున్న బాణములు విడువఁబడినవి. ఒరలనుండి కత్తులు లేచి తాచులవలె నిలిచి యాడుచున్నవి. సూర్యకిరణములవలె బల్లెములు తెల్లదేలఁ దళతళ మెఱయుచున్నవి. ఇరుపక్షములవారు ఒంటారుల వెనుకకు నెట్టివేయుచుండిరి. దివారాత్రములవలెఁ బోరుచుండిరి.

చమురు తగ్గినదీపమువలె నొకపక్షము క్రమక్రమముగఁ దేజోహీన మగుచుండెను. విజయసింహుఁ డాకసమునుండి వ్రాలినట్టుల నాపక్షములో వచ్చి చేరెను. “ఇంతవఱకు నూరకచూచుచుండి యోడిపోవుచున్నవారితోఁ గలియు నాతఁ డెవ్వఁడై యుండును” అనుసందియ మందఱిమనముల కొక్కమాఱె నాఁటెను. గుసగుసలు ప్రారంభ మయ్యెను. ఊహలు వ్యాపించుచున్నవి. వాదప్రతివాదములు బలియుచున్నవి. చక్రవర్తి మొదలు సామాన్యునివఱకు విజయసింహుఁడే జ్ఞప్తికి వచ్చుచుండెను. కాని యీనూతనవీరుఁ డొకసుందరి

యిచ్చినపచ్చలపేరుఁ దాల్చి యుండెనే? పురుషవేషముఁ దాల్చిన పడఁతివలెఁ గన్పట్టునాయనుచరుఁడుకూడఁ బ్రేక్షకులమనములకు పెక్కుసందేహములు కల్పించియుండెను. కాని చో రెండవవానికి జలముదొరికిన నానీ రెక్కడిది? ఎట్లువచ్చినది మున్నగుప్రశ్నలు వానిమనస్సునకుఁ దట్టనే తట్టవు. అటులనే పరాజయ మొందుచున్న వారికి దేవునివలెఁ గాన్పించినవాఁ డెవ్వఁడు? ఎందుండి వచ్చెననుతలం పే లేదు. విజయుని హస్తము సవ్యసాచివలె నిర్విరామవిక్రమం బతిశ యిల్ల నెదిరికి దుర్నిరీక్షుండై విజయము నందిపుచ్చుకొనుచుండెను.

అది గాంచి యోర్వలేక విజయసింహునిబంధుకోటి యెల్ల “ఎవఁడు వీఁడు? నేఁడు మనవిజయునకుఁ జెందదగినమణిహారము మెడ వేసికొని పోవఁజూచు! ఏమివీనికావరము. ఇట్టిది వానిబంధువుల మాటమన కెట్లురక్షిస్తుంచేగా “తలవంపు, లెంపు, రంపు వీనియు క్కడగింపవలయు” నని కృతనిశ్చయులై తాము నిజముగ నసరితోఁ బోవునకు దలపడుచున్నదియుఁ దెలియక విజయసింహునిపైఁ గవి సిరి. నిరాఘాటముగఁ జూపసాంప్పుగ ముందుకు వచ్చుచున్నయొకపె నొక పెద్ద కెరటము వచ్చి ముంచెత్తినట్లయినది. దశదిశలు హాహాకా రములతో నిండె.

అధర్మ మధర్మ మని” లేచి చక్రవర్తి విజయునిబంధువుల వారిం పఁబోయెను గాని యింతలో “యింతటితోనవీనుఁడుమాత్రము మధ్య నే కవసరంగము జొచ్చిన” దనిపల్కి దెబ్బకొని తిరిగి కూ ర్చుండెను.

విజయసింహునిగుఱ్ఱము ముందరికాలు తెగిపోవుటచే నదిముం దున కొరిగి పడిపోయినది. ఇంతలో నొకబల్లెము వచ్చికవచము భేదించుకొనిపోయి విజయునిప్రక్కలో నాటుకొనినది. విజయుఁడు వెనుకకుఁ దిరిగిచూచునప్పటికి తనసోదరుఁడే మందహాసముతో “గెల్వ

మఱగినదా?'' అని ప్రశ్నించెను. విజయునకు బాష్పమిశ్రితమై దుర్భరముకాగఁ గన్నులుమూసికొని తనహృదయానందకందమగు రంజనీదేవిదివ్యసుందరసమ్మోహనమూర్తిని గాంచి ధ్యానించు చుండెను. "దేవీ! ఏమైనను నీయిచ్ఛచొప్పుననే మెలంగఁ జేసిన దాను" అని నివేదించుచుండెను.

ఇంతలోఁ జంద్రహాసుఁడు వేఱొకగుఱ్ఱమును దీసికొని వచ్చి ప్రక్కను నిలిపెను. విజయుఁడును గనులవిచ్చి చంద్రహాసునిముఖముపై దృష్టి నిలిపి "ఏమనెదవు" అని యడిగెను. అప్పుడు "వీని సని పద్మినికిని బోధమునందునను, చేతలయందునను నెంతపోలిక యున్నది!" అని మనమున నొక్కమారు శోకభావము స్ఫురించినది. అంతలో వానికన్నులు పద్మిని తన కిచ్చినహారమునందే వ్రాలి నిల్చి యున్నవి. చంద్రహాసుఁడు తలవంచుకొని "మహారాజునకు నేచెప్ప వలసిన దేమున్నది." అని ప్రత్యుత్తర మిచ్చెను. వెంటనే విజయుఁ డతికష్టముమీఁద నెట్లో గుఱ్ఱముపై కెగఁబ్రాఁకి వాగెయును కేలఁబూని గుండుదెబ్బతినినబెబ్బులివలె విజృంభించి పరుగులను బఱపించుచునే పోయెను.

తిరిగి పూర్వదృశ్యములు మారినవి. వీరు మరల మూర్ఛిల్లిన విజయుని ప్రకటించిరి. "విజయుని సన్మానింప నెల్లరు సద్యస్ఫూర్తు లగుచుండ విజయుని హెచ్చరిక "సోదరా! ప్రాణములు పోవుచున్నవి. మనము పోవలయు.

చం:—మంచిది.

పడుమువాడు;—నీకు వజ్రహార మిచ్చెదను. నీవె గ్రహింపుము.

వి:—నన్నుఁ బూడ్చి పెట్టుఁడు. గాలి నిండు. అయ్యో! నాకుఁ గొంచెము గాలి నిండు"

అనుచు కన్నులను బ్రక్కకు వాలఁగిపోయెను.

వి:—నాతో మీరెవ్వరును రావలదు.

పక్షమువారు:—బహుమానము!

వి:—మరణమే బహుమానము నాకు! సోదరా! రమ్ము.

విజయసింహుఁడెటుల రంగస్థలమును ప్రవేశించెనో యటులనే యందుండి నిష్క్రమించెను. ప్రవేశము నిష్క్రమణముకూడ నింత విచిత్రమగునీపాత్ర మెట్టిదో యని యందఱు నాశ్చర్యపడిరి.

ప్రభాకరున కాక్రొత్తవ్యక్తి విజయసింహుఁడే యని పలుమాఱు స్ఫురించెను. కాని నిశ్చయముగాఁ జెప్పుట కాపద్మిని యిచ్చినపచ్చ లపతక మడ్డు చెప్పుచుండెను. ఎవరైన నేమి! ఈమణిహార మాపీనుని దైపోయినది. "కమలాకాంతా! నీవు పోయి యానూతనపురుషుని జాడఁదీసి వాని బహుమానము సగౌరవముగా సమర్పించి వానిని గూర్చి పూర్తిగా నరసి రమ్ము" అని యాజ్ఞాపించుచుఁ దక్కుంగల రాజలోకము నవలోకించుచు "మీరును చూచుచుండిరిగదా? ఆనిక్రమము పరాక్రమము, లాఘవము, నేర్పు, యందము, లీల, వేయేల సకలవిజయునివలెఁ దోఁచుచుండినవీరుఁడీమణిహారమును మనవద్దనుండి పొందుటకుఁ దగునుకా! యని ప్రశ్నింప నందఱును నైకకంఠముతో "నిజము తగును" అని ప్రత్యుత్తర మిచ్చిరి. ఇఁక నిటపై జరుగువిందులలో వినోదములలో పాల్గొనుటకు వీలు లేకపోవుచున్నదికదా యని నింపుసమ్మతి లేకపోయినను జేనియూ నతి శిరసా వహింపక తీరని దగుటచే నెట్టెటులో లేనిమందహాసము తెచ్చుకొని చక్రవర్తికడ సెలవు పుచ్చుకొని యానూతనపురుషుని వెనుక కమలాకాంతుఁడు బయలుదేఱెను.

మొట్టమొదటియేర్పాటుప్రకార మొకగొప్పవిందు జరుగవలసి యున్నది. తరువాత గాన మున్నది. పిమ్మట ఇంద్రజాలప్రదర్శన మున్నది. రాత్రి "ఈశ్వరగర్వభంగము" అనునాటకము ప్రదర్శింపఁ

బడవలసి యున్నది. జగన్మోహనరూపము దాల్చినవిష్ణువుచే నీశ్వరుఁడు భంగపుచ్చఁబడుకథ రాణీయగురంజనికి మిగులప్రీతి యగుటచే నానాటకప్రయోగము నిర్ణయింప బడినది. అయినను గాల మీలోపునఁ గొన్నిమార్పులఁ గలుగఁజేసినది. రంజని కురురంగమునకు రాలేదు, విజయుఁడచ్చటకు రాఁజాలక పోయెను. చక్రవర్తికి మనస్సునఁ గొంత యలజడి కలుగుచున్నది. ఏలనో రంజని నొకసారి జూడ నుత్సుక మతిశయించుచుండెను. యథాంగితోఁ గలసి మాట్లాడినగాని పరిష్కృతముగాని ధర్మసమస్య లతిక్లిష్టతరము లగుచున్నట్లు పొడగట్టుచుండెను. మఱియు యవనులు దాడివిషయమైన వర్తమానములుగూడ వచ్చుచున్నవి.

అట్టియెడ సార్వభౌముఁ డేమిచేయవలయును? ఏమిచేయుటకును దోఁచక నాటికిమాత్రము పగ్గములవదలి సామ్రాజ్యరథమును కాలాశ్వము లెటులాగిన నటుపోనిచ్చెను. అన్నివింతలు వినోదములును జరుగుచున్నవి. చక్రవర్తి దానందోళకచిత్రబొమ్మకైవడి సంచరించుచుండెను.

రథము నశ్వములు రాజమార్గమునుండి ప్రక్కకు లాగెను. ఇటుపై సారథి యెంతప్రయత్నించి తలక్రిందుగఁ బడిపోవుచున్నరథమును కుదురుపఱచి రాచబాటకుఁ దేగలడు?

౨౦

పున్నమనాఁడు పూర్ణచంద్రుఁడు ప్రాగ్దిశ నలంకరించుచుండెను. వనమధ్యమున మాఱుమూల యమునాతీరమునఁ బ్రాతకోటలో మేడమీఁదిగదియందు గవాక్షముకడ సోఫాలపైఁ గూర్చుండి, జాలకములనుండి, నిండుచంద్రునియందముఁ దిలకించుచు ప్రతాపసింహుఁడును పద్మినియు, నిటుల మాటలాడుకొనుచుండిరి.

పద్మ:—పగలు వెంబడి పాటుపడు మని సూర్యుఁ డాజ్ఞాపించును. పిదప యీలోకమున నేమిచేసి సౌఖ్య మనుభవింపుఁ డని యీచంద్రుఁ డుద్బోధించును. చంద్రసూర్యు లీలోకమునకుఁ దల్లిదండ్రులు.

ప్రతా:—చిట్టితల్లీ! తండ్రి యెన్నఁడును సుఖపడు మని చెప్పఁ డేటమ్మా?

పద్మ:—ఎల్లప్పుడును పనులనే చెప్పుచుండును.

ప్రతా:—తల్లి పని చెప్పదా?

పద్మిని మాఱుపలుకక తలవంచుకొని యూరకుండెను. ప్రతాపుఁడు, ఏమియుఁ, జెప్పనేరక నేలఁ జూచుచున్న తల్లిలేనిపిల్లను జూచి, "తండ్రి నిశ్చయముగఁ గ్రూరుఁడె! లేనిచో నే నిట్టిప్రశ్న నడుగఁగలనా? [illegible] నిజముగఁ తల్లియగు భూమియె యీజలముల నెల్లఁ దనలోనికి గ్రహించి, సమయమునందు తగురీతి లతాదుల కొసఁగి, పెంచి పుష్పింపఁ జేయుచుండఁ, దండ్రి పైనుండి కాంచి సంధ్యవేళమాత్రమె యొకింతసేపు పరిహాసము చేయుచుండును.. మాతృప్రేమ కామునివలెనే కష్టమును సుఖముగ మార్చి వేయఁగలమహిమ గలది. కటకటా! నాపట్టి యీ మాతృహస్తస్పర్శనాసుఖమే యెఱుఁగదుగదా! మే మిరువురము హతభాగ్యులమె!" అని చింతించుచుండ నాతని ముసలికంటికొలుకుల నప్రయత్నముగ బాష్పజలముఁ జేరఁజొచ్చెను. కావున మనస్సు మరలించుకొని, కూఁతునకుఁ దిరిగి, "యీనడుమగద విడిచి నీ వీవలకు వచ్చుటయే లేదు. అన్నకొఱకు బెంగగా నున్నదా?"

పద్మ:—అటనుండి యందఱు నెవరియిండ్లకు వారు చేరిరి. కాని మనవా రింకను రాలేదు. ఏమియును తోఁచక చిత్రములను వ్రాయుచుంటిని. ఇది చూడుము! ఎట్లున్నది?" అని తండ్రిచేతి

గ్రాకపట మందిచ్చెను. అందు జీవకళ లుట్టిపడ విజయసింహుని హప మచ్చుపడి యున్నది. ప్రతాపుడు చిత్రపువు వెన్నెలవెలుం గునఁ బరిశీలించుచు, "అయ్యయో! యీ బాలిక యంగనిపండున కాసించుచున్నదే!" అని విచారించుచుఁ బ్రకాశముగ "బాగుగనే యున్నది. కాని చెప్పనుజచితిని: మనవాఁడును, నతఁడును, నీగురు వుగారినూతనయాశ్రమమం దున్నా రఁట. అతనికే విజయము కలి గిన దఁట! కాని, బలముగుగాయము తగిలినది. యోగి చికిత్స చే యుచున్నాఁడు. సురక్షితముగనే యుంటి' మని మధ్యాహ్నము మన వాఁడు వార్త నంపెను.

పద్మి:—బలముగుగాయమే? యెక్కడ?

ప్రతా:—కుడిప్రక్క లో.

పద్మినిహృదయము ప్రైఁ జేయి నైచుకొని తలపంకించుచు "కావు ననే కాఁబోలును యెఱ్ఱరంగు నాకుంచనుండి త్రుళ్ళి యీ కుడిప్ర క్కను పడినది. అప్పుడే యేలనో నాహృదయము కుదిరుక్కు మనెను. చూడుము. ఇంక నామచ్చ యెంతప్రయత్నించినను పోవుట లేదు. ఒక్కసారి పోయి నేచూచిరావలయు.

ప్రతా:—నేఁడుండుము. రేపు పోవుదు. అట్టివానితో మనము విశేషసంబంధ ముంచుకొనఁగూడదు. కాక నీసోదరుఁడు కని పెట్టి చూచుచునే యున్నాడు.—నీ వచ్చుటి కిప్పుడు పో నక్కఱ లేదు.

పద్మి:—మంచివాని కాపద కలిగినప్పుడు ప్రతివారు సాయ పడవలసినవిధిలేదా? అట్టిచో మహావీరాగ్రేసరునకు నేసపర్య చేయఁ జనదా? అతనికిని మనకును నిదినముకే సంబంధ మేర్పడినది. "అవీ రాగ్రణి నాప్రియసోదరునిప్రాణము—"

ఇంతలో సేవకుఁడు ప్రవేశించి యెవ్వరో కుమరంగమునుండి వచ్చి వేచి యుండిరని యెఱింగించెను. తోడనే తండ్రియుఁ గూఁతురు

రునుగూడ మేడదిగి యావచ్చినకమలాకాంతున కెదు రేఁగిరి. పరితాపుఁ డాగంతున కతిథిసత్కారముల నెల్ల నుచితరీతి గావించి, యాగమనకారణం బరయ, కమలాకాంతుఁడు తావచ్చినపని సవి స్తరంబుగ నెఱింగించెను. తరువాత

ప్రతా:—వీరవరా! నీవిఁక బెక్కుచోటుల నరయ నక్కఱలేదు. ఆమహావీరాగ్రణి మాయింటికి వచ్చి తనడాలు మాయింట దాచుకొని, మాయింటిలోనిడాలు నొకదాని నడిగి తీసికొని వెళ్లెను. పచ్చలపతకము మెడను దాల్చినది నే నెఱుఁగ—

పద్మ:—పరిచ్ఛన్నత బయల్పడకుండుట కని యాపతకము నేనె యిచ్చితిని.

అని యామె తండ్రిమాటున నుండి పలుకుచుండ, వీణెపైఁ బలికించుచున్నటు లుండెను.

ప్రతా:—మాయింట నుంచినడాలును జూచిన నీ వాతనిఁ బోల్చి నిజ మగుపేరునుగూడ గ్రహింపఁగలవా?

కమలా:—తెలిసికొనవచ్చును.

పతాప్ర:—అమ్మాయీ? నీ వీతని కడ్డానిని జూపించుము. నా కనుష్ఠానమునకుఁ గాల మైనది." యని లోనికి వెడలిపోయెను.

కమలాకాంతునకుఁ బద్మినీసందర్శన మైనక్షణమునుండియు, మీసను మనసులో లేదు. హృదయము పొంగిపోవుచుండెను. అంతయు నానందమె. తా నెక్కడ నుండెనో, యేమిమాటలాడుచుండెనో, యాతఁ డెఱుఁగఁడు. తాను స్వర్గపురమందు మందాకినీతీరమున బొడ్డుమల్లియలపాన్పుపై—పారిజాతములపొదరిండ్ల నానుకొని కూరుచుండి, సువర్ణపాత్రతో నమృతంబును గ్రోలుచుఁ జంద్రిక స్వచ్ఛమా? చెంగల్వ స్వచ్ఛమా! అమృతము మధురమా? ప్రేయసియధరము మధురమా!'' యని యచ్చరలేమలు పాడుచుండ నానం

ప్రపరవశుఁ డైనటుల భావించుకొనుచుండెను. పద్మినియు మనోహరునిపరాక్రమవర్ణన మాలకించుచుఁ దన్మయత్వము చెంది, తాను విజయసింహుఁ డైనటుల నిష్కళంక మగుగర్వముతోఁ జూచుచుండెను. పద్మిని ముందునడువ, కమలుఁడు వెన్వెంట నడుగులలో నడుగులు వేయుచు, వచ్చుచుండెను. పద్మిని తనగదితలుపు తెఱచి లోనఁ బ్రవేశించెను. శ్రుతుల జతపఱుపఁబడియున్న వీణ మలయమారుతముతాకున "జయ-విజయ— తే. జయ—తే- వి-జ-య'' అని పాడుచుండెను. కమలుఁడుగూడ లోనఁ బ్రవేశించెను. కాని యాతఁ డట నిలుచుట కచేతనంబు లగుకుడ్యంబులుసహితము సమ్మతింప నటులుండెను. తీయమామిడిపండులోనికిఁ జింతపిక్క చేరినట్లున్నది. పద్మిని డాలుపైఁ దాఁగూర్చిన పట్టుతొడుగు నూడదీసి లోనిడాలును గమలునికిఁ జూపి, తల వంచుకొని నిలచి యుండెను. గదియంతయుఁ బాలవెన్నెలతో నిండి యుండెను. వెలుపల తోటలో నేచెట్టుపైనుండియో, 'కోకిల ,కో,' యని కూయుచుండెను. ఆడాలు చూచినంతనె విజయసింహుఁ డచట వీరాసనము వైచుకొని కూర్చున్నటులఁ గమలునిమనమునకుఁ దట్టెను.

కమ:—సుందరీ! త్రిలోకసుందరీ! మోహినీ! భువనైకమోహినీ! నీ వాపాపి నేల వలచెదవు? నీహృదయపాత్రియందలి ప్రేమామృతము నాపాషాణముపై నేలయభిషేకమొనర్చెదవు?

పద్మిని వంచినశిర మెత్తకుండగనే ద్వారముకడ కరుదెంచి వెనుదిరిగి చూచుచు, "ఈడా లెవరిది? వానిపే రేమి?''

కమల:—విజయుఁడు—విజయసింహుఁ డని తేఁడు పిలుచును—విజయచంద్రుఁడని రాణి రంజని పిలుచుకొనుచుండును— రమ్మా! ఇదిగో మణిహారము! రమ్మా. ఇది నీ కచ్చెదను.

పద్మ:—నా కేల?

కమల:—ప్రియుని కిచ్చుటకు—(అని తన్నుఁజూపుకొనును)

పద్మ:—సార్వభౌమునిచే నియోగింపఁబడినవారే తత్కార్యము సేయు టుచితంబు.

కమల:—ఇదిగో నేను నీ కిచ్చుచుంటిని. తిరిగి దీనిని నీవు నీప్రియున కిచ్చిన, నీచేత నలంకృతుఁడై యెంతయో యానందించును.

అని వెఱ్ఱియాశతో, యించుక వంగి తలవంచి నిలుచును.

పద్మ:—సరే! నీవు పోవచ్చును.

సహాయుఁడువలె, కమలుఁడుస్వర్గమునుండి క్రిందకుఁ ద్రోసివేయఁబడిన ట్లయ్యెను.

కమల:—సెలవా?

పద్మ:—మంచిది.

కమలుఁడు ముందునకు రెం డడుగు లిడి వెనుకకుఁ దిరిగి వచ్చి, "పోఁజాల కుంటిని"

పద్మ'—ఏల?

కమల:—ఏమి! నెఱజాణతనము! సూత్రము చేఁబట్టుకొని యెగిరిపొమ్మన నీపావుర మెట్లుఁ బోఁగలదు? గాలిపటమువలె నిటునటు నిచ్చటనే తిరుగాడవలసినది గదా? అదృశ్యమూపగంధమున బంధించి పోవిడిచితి. పొమ్మన్న నీభ్రమర మీపద్మమును విడిచి యెం దరుగఁగలదు?

పద్మ:—మీమాట ల వేమియు నా కర్థ మగుటలేదు. నీవు వెడలవచ్చును. ఈమణీహారమును బ్రతాపసింహునితనయ పద్మిని యనుకన్య విజయసింహుని కీయఁగల దని, పోయి సార్వభౌముని కెఱింగింప వచ్చును. చాలరాత్రి యైనది. తండ్రిగారు నాకొఱకై

యెదురు చూచుచుందురు. ఆయనపాదసేవ నించుక యొనర్చి నే నిద్రపోవలయు, నిద్ర వచ్చుచున్నది.

కమలా:—అయినచో, నాహృదయచకోరము నీపెన్నెలచి నుకుం గానక విరహాగ్నింబడి మ్రగ్గవలసిన దేనా?

పద్మిని:—వీరవరా? ఇది నీకుందగునా?

కమలా:—నీవు కన్యవు. నేను క్షత్రియుండను. గాంధర్వము శాస్త్రసమ్మతము. షోడశకళాపూర్ణుండై వెలుగుచున్న చంద్రుని మోలె—నిష్కళంకముతో నీలోత్పలాదులతో, మనయుపవనమున నిలిచి యుండి బ్రహ్మపీఠ మధిష్ఠింప వేచి యున్న మన్మథుని సహాయమున బ్రాహ్మవివాహమున కైన లోటులేదు.

పద్మి:—ఈమాటలు నాకు సహ్యములు కావు— నే వాని వరించితిని. ఈలోకమున లేనిచో, పైలోకమున, ఈజన్మమున లేనిచో, పైజన్మమున— నేను వానియర్ధాంగి నయ్యెదను. అది నే నెఱుంగుదును. నీవుపొమ్ము.

కమలా:—వాండీపాటికే చచ్చి యుండును. లేనిచో నిన్నుం గృణీకరించి రంజనికౌంగిలి కోరి పరుగిడును.

పద్మి:—అయిన నా కేమి? నే నిరుపురకును గూడ దాసిగా సుఖింతును." అని యుచ్చరించుచునే మూర్ఛపోయెను. ఇంతలోం బ్రతాపసింహుండు మేడపైకి వచ్చెను.

ప్రతా:—భోజనమునకు రాలే దేమి?

కమలా:—ఆవిజయసింహునిగూర్చి యడుగుచు నిటులనేగూ ర్చుండెను. అయ్యో! ఈబాలికకు వానియం దెంతవలపో కాని గాయముతగిలినవిధము చెప్పుచుండంగనే, . . . యిప్పుడే- పాపము! మూర్ఛపోయినది! ఏమిచేతునా యని చూచుచుండగా మీరా రేతెంచిరి.

ప్రతాపుఁడు వెంటనే పద్మినికి శీతలోపచారములు గావింపఁ దొడఁగెను. అందు కమలాకాంతుఁడు మిక్కిలి సహాయపడెను. పూల వీవనతో విసరఁదొడఁగెను. ప్రతాపుఁడు పన్నీటితో ముఖము తడిపెను. వృద్ధసేవకుఁడు తీసినగంధమునకుఁ బరిమితి లేదు. ఎట్టకేలకుఁ దిరిగి పద్మిని కన్నులవిచ్చి చూచెను. చీఁకటిలో మునిఁగి యున్న వారికి సూర్యోదయ మైనట్లయ్యెను. ప్రతాపసింహుఁడు మఱి పలుకరింపక జాగ్రత్తగఁ గూతుని గొనిపోయి, వేఱొకగదియందు పరుండఁబెట్టి "తల్లీ! కన్నులు మూసికొని యేమియు నాలోచనలు పెట్టుకొనక నిద్రపొమ్మా" అని చెప్పి కమలాకాంతునికడకు వచ్చెను.

కమలా:—అయ్యా! సుఖముగ నిద్రపట్టుచున్నదా?

ప్రతా:—పట్టును. కాని యావిజయసింహునిగూర్చి మీయభిప్రాయ మేమి?

కమలా:—అతఁ డన్నివిధముల మీబాలికకుఁ దగినవరుఁడే. కాని యతఁడు వివాహము చేసికొన నొల్లఁడని చెప్పుదురు!

ప్రతా:—అదేమి?

కమలా:—అదేమో యెవరు చెప్పఁగలరు? కంటితోఁ జూచినవారును లేరు. కాని యాతఁడు మహారాణిని వలచి యున్నాఁడనియు, మహారాణి వీనియెడ మిక్కిలి యనురాగము చూపుచున్నటుల నందఱు చెప్పుకొనుచుందురు. ఇంతకును సత్యము దేవుఁడెఱుఁగును.

ప్రతా:—చాల రాత్రియైనది—భోజనము చేసి......

కమలా:—వలదు. నే నిప్పుడే పోవలయు—యువనులవిషయమై కూడఁ గొన్నిరహస్యముల నరయవలయు; కావుననే హారమును గూడ మీయమ్మాయిచేతికే యిచ్చి; వాని కివ్వమని వేడితిని.

జాగు సేయఁజనదు. అని సాకుచెప్పి కనులాకాంతుఁ డటనుండి మెట్టులోఁబయటపడి బ్రతుకు జీవుఁడా యని గుఱ్ఱ మెక్కి రాజధాని కభిముఖుఁడై వెన్నెలలోఁ బాడుకొనుచుఁ బోవుచుండెను. ఆపాట తనపరాభవముయొక్క బాధను గొంతవఱ కపనయించు ననునాశయే గాని, శృంగారరసపూరిత మగుటచే నాపాటవలన, మంటపై నేయి పోసిన ట్లాయెను. పద్మినిపై మోహము—విజయునిపైఁ గ్రోధముగఁ బరిణమించెను. ఎట్లైనను వానిని వంచించి పరాభవింపవలె నని నిశ్చయము చేసికొని, పన్నుగడలు వెదకుచుఁ బోవుచుండెను.

ఇక్కడ పద్మినికి కన్ను మూత పడ దాయె— "నాప్రియుఁ డెట్లుండెనో?" అని యొక్కటేభావము. పద్మిని తటాలునఁబ్రక్కపై లేచి కూర్చుండెను. తాపముచేతఁ బూనినయోగివలె, మణిహారము కేలఁబూని, లేచి నిలువంబడి ధ్యానించుచు ముందునకు నడ వఁజొచ్చెను, పాదము లాయెను దండ్రికడకుఁ గొంపోయెను. ప్రతాపుఁడు పడుండసిద్ధముగ నుండి, కూతునకు నిద్రపట్టినది లేనిది స్వయముగఁ జూడవలె నని బయలుదేఱి తనగదినుండి యీవలకు వచ్చుచుండెను. ఇంతలోఁ బద్మినియే తన కెదురుగ నిల్చెను. కూతు మోము చూచినంతనే తండ్రికిఁ గోపము, నసహ్యము, జాలియుఁ, గూడ నొక్కమాఱే కలిగెను.

ప్రతా:—నిద్రపొమ్మంటిని కాదా? అని తనచేతితో నర్ధచంద్రునివలె మెఱయుచున్నయామెఫాలమును స్పృశించెను. నుదురు కాగుచున్నది.

పద్మి:—నిద్దుర పట్టలేదు. కంటికిఁ గూర్కు రాదు.

ప్రతా:—నీ వీపూట యేమియుఁ దినలేదు-కొంచెము—

పద్మి:—నోటికి మెతుకుపోదు.

ప్రతా:—మఱి నీ వేమిచేయుదువు.

పద్మ:—ఏమియును లేదు. ఒకచిన్నమబ్బువచ్చి నాకీ-యాపూర్ణచంద్రమండలముచేరఁబోయెదను. నారదుఁడు నందుఁగూర్చుని పాడుచుండెను. నాయన్న తాళము వేయుచుండెను. విజయసింహుఁడు నడుమ పరుండి యానందించుచుండెను-

ప్రితా:—[నవ్వుచు]అయినచో వానికి గాయము మానినదా? బాధ పోయినదా?

పద్మ:—లేదు. కనుకనే నేపోయి యాబాధ నే నాడ్చి పుచ్చుకొనెదను. వా రప్పుడు పూర్ణానంద మంది సుఖించెదరు.

ప్రతా:—అమ్మా! నీ వొకచిన్నపసిబాలికవలె మాటాడుచుంటివి. చందురునిఁ జూచి దవ్వులనుండి యానందింపవలసిన దేగాని, యందుకొనఁ గోరి చేయిచాపుట వెఱ్ఱితనము—బేలతనము

పద్మ:—వెఱ్ఱినో? బేలనో? ఈమణిహారముకూడ వానిది వాని కిచ్చివేయవలెను. వాఁడు నాచేతి కిచ్చిపోయెను.

ప్రితా:—గాయము కుదిరినవెంటనే నాకే యిక్కడకు నత్తురు. అప్పు డీయవచ్చును. నీ విప్పుడు వానికడ కరుగుట నా కిష్టముగాదు.

పద్మ:—వెడలకుండుట నాకు శక్యముగాదు. అమ్మ యున్న నన్నాపునా? ఎన్నియో చెప్పి పంపి యుండును.

ప్రితా:—నీ కుండశక్యము లేనిచోఁ జనుము -పొమ్ము—"

అంత పోఁదలఁచినప్పుడు—పొమ్ము—పరధ్యానమునుండి పంజరము మూత తెఱచినంతనే పారిపోవుచిలుకవలె, పద్మిని తటాలున లేచి నడచుచుండెను. ప్రితాపుఁ డది చూచి మాఱుమాట చెప్పఁజాలక పోయెను. నమ్మక మగువృద్ధసేవకులఁ దోడిచ్చి, కూతును యత్త వారింటికివలె, సాగనంపి వచ్చెను.

హస్తినాపురమునం దంతఃపురములో సార్వభౌముఁడును మహారాణియుఁ గలసి మాటలాడుకొనుచుండిరి.

ప్రిభా:—నీ కింకను జబ్బుగనే యున్నదా?

రంజ:—లేదు.

ప్రిభా:—విజయసింహుని కెట్లున్నదో? ఎక్కడ నుండెనో?

రంజ:—మీవెనుకనే కురురంగమునకు రాలేదా?

ప్రిభా:—లేదు. కాని యన్నివిధముల వానిఁబోలువీరుఁడె మఱియొకఁడు వచ్చి యుండెను.

రంజ:—ఇఁకనేమి? వాఁడె వీఁడు

ప్రిభాకరుఁ డాశ్చర్యనిమగ్నమానసుఁ డాయెను.

రంజ:—నాఁడు మీ రటుల మఱలినతోడనే వాఁడు నాతో నా కొకవాదు వచ్చుచున్నదనియు, నానింద బాపుకొనుటకుఁ దాను ప్రచ్ఛన్నముగఁ గురురంగమునకుఁ బోవలసి యున్నదనియుఁ, జెప్ప నే నాశ్చర్యపడి "అదే" మని యడిగితిని. "నాపేరు వినినంత మాత్రముననే నాప్రతివీరు లెల్ల నారక భయపడియోటమి నంగీకరించుచుండిరే గాని నాయందు వెనుకటిశక్తి నేఁడు లేదు. నశించిన దనియొకమాట వినఁబడుచున్నది. కావున నీమాఱు నాపేరు కప్పిపుచ్చి పోయి, నాకీర్తి నిలువఁబెట్టుకొనవలెను. చక్రవర్తియుఁ గీర్తికాము లగుతనవీరులనెపముల మన్నింపక పోఁడు." అని చెప్పి-తోడనే లేచి బయలుదేఱెను.

ప్రభా:—[ఇంచుక నయిష్టము బయల్పడ నొక్కింతవికటత్వముతోఁ గూడినచిఱునగవు యధరముపైఁ బొడసూప] ఏమి? నిన్ను నమ్మినవిజయసింహుఁడు బాల్యస్నేహితుఁడను, చక్రవర్తి నగుననున్న

నమ్మఁజాలక యెంతచులకనగ సత్యవాఙ్నియమభంగము గావించుకొనెను!—అటుగాక నన్నుఁగూడ నమ్మినచో నెంత యందముగ, సరసముగ, నొప్పియుండెడిది. నేను వానికీ రహస్యము బయటపెట్టుదునే? దాని కేమిగాని పాపము! వాని ప్రక్కలో బలమగుగాయము తగిలినది!

రంజనిముఖము వెలవెల బోయెను.

ప్రభా:—గాయమున కేమి, తగినచికిత్స చేసినసులభముగ మానును. ముఖ్యమైనది మనకు సంతోషకర మగునొక్కశుభవర్తమానము! విజయసింహుఁ డిటుపై నొకయింటివాఁడు కాఁబోవు నాశయు కలుగుచున్నది. ఈసారి వాఁడొకముద్దుల గుమ్మచే నను గ్రహింపఁబడినపచ్చలపతకము దాల్చి వచ్చెను.

తనసరసను గూర్చుండి భర్త ముచ్చటలు చెప్పుచుండ నాకడపటివాక్యము వినినంతనె రంజని కొండలు పరవశ్యమై పోయినది. ఆనందముచేతఁ గాదు —అసూయ, దుఃఖము, కోపము, ముప్పిరిగొనుట చేత! —ఏమి యనుటకు నోట మాట వెలువడినది కాదు. నాథుని మోము కన్నెత్తిచూచుటకు రెప్పలు లేచుట లేదు. ఇంకను మగఁడు చెప్పఁబోవుచున్నమాటలు, చెవులకు వినఁబడుట లేదు. అచ్చటకూర్చుండుటయే సహ్యముగ లేదు. దిగ్గన లేచి “మీకుఁ గలిగినయాశయే నాకును గలుగుచున్నది.” అని చెప్పుచు నాగక, తిన్నగఁ బడకటింటిలోని కరిగి తలుపు వైచికొని చక్రవర్తిపాన్పుపైఁబడి పాముపలె వెన్వెంట మనసు నంటి తరుముకొని వచ్చుచున్న దుస్స్వభావము వలనఁ గలిగిన తాపముచే నిటు నటు పొరలుచు, నొక్కమాఱు ప్రక్కకుఁ దిరిగి మోచేతిపై నించుక లేచి, ద్వార మున్నగోడవైపు నిశ్చలముగఁ జూచుచు, “ప్రభో!” యని గట్టిగఁ గసిదీర సంబోధించెను; కాని యాగోడకు నోరు లేకపోవుటచే నేమియుఁ బ్రత్యుత్తర

మీాయక యెప్పటివలెనె తెల్లగ, తళతళ మెఱయుచు నిల్చి యుం డెను. కాని యప్పుడు చేయున దేమియును లేక గర్వపూరిత మగు శాంతమును పై కిఁ దెచ్చికొని మహాప్రౌఢ యై ప్రవర్తించుచుండెను.

కురుక్షేత్రమందలి తనస్వప్నవృత్తాంతమునుగూర్చియు, యవనుల దాడిఁగూర్చియుఁ; దనహృదయమును గలఁచి వేయుచుండినభావముల నుగూర్చియు నింకనీకేమేమో చెప్పవలెనని యనుచుండఁగా, నర్థాంగి యంతలో లేఁచిపోవుట చూచి ప్రభాకరుఁడు కారణ మూహింపఁ జాలక యిటు నటుఁ జూచుచుండ, సేవకుఁ డరుదెంచి కమలాకాం తునిరాక నెఱింగింప, చక్రవర్తి వానికి దర్శన మిచ్చి, నూతనవిశే షంబులు గ్రహింపవచ్చు నని నిశ్చయించి, యంతిపురసీమ కొలు వుకూటమునకు వచ్చెను. తోడనే కమలాకాంతుఁడు లేచి సవినయం బుగ నమస్కరించి, మొదటినుండియుఁ, దానే యేస్థలములకుఁ బో యి వెదకెనో, యెం తెంతకష్టములఁ బడెనో, తుదకుఁ బ్రతాపసిం హుని వనదుర్గమం దెటుల విజయసింహునిజాడ దొరకెనో, సవిస్త రంబుగ వర్ణించి తెల్పి, “ఆప్రతాపసింహునిగారాబుకూతు రగుప ద్మిని యనుకన్యయే విజయసింహునికిఁ బతకము నిచ్చి, గాఢ మగు ప్రేమం దవిలి యుండుటచే, నామెకోరిక చొప్పున నేను, మణిహార మామె కప్పగించితిని. ఆమెయుఁ దనప్రియునికంఠ మాహారముతో నిప్పటి కలంకరించియే యుండును.” అని చెప్పి తనకథ ముగించెను.

ప్రభా:—నీ వాయోగియాశ్రమ మెక్కడో తెలిసికొంటివా?

కమల:—లేదు. అడుగ మఱచితిని మోహాంధుఁ డైనవాని కంతజ్ఞాన మెటులుండును?

ప్రభా:—నీ వాహారమును గొనిపోయి స్వయముగ విజయుని కండచేయక బాలికచేతికి నేల యిచ్చితివి?

కమల:—ఉత్తమకులసంజాత యగుకన్య సహారణంబుగ ని

మ్మని కోరినపుడు, తిరస్కరించు టధర్మముగదా!'' కమలాకాంతుఁడు, రంజనివలెనే గొప్పకాపు పెట్టితి నని లోలోన సంతసించుచుండెను.

ప్రభా:—నీ యేలిక యానతితో ప్రసిపుచ్చు టధర్మముగాదా!-సరియే. ఇటువైన నీ వెన్నఁడు మాపనులపై నక్కఱలేదు.—అని చెప్పి చక్రవర్తి లోని కరిగెను.

కమలాకాంతుఁడు తనతప్పును దెలిసికొనెను. కాని యాతని స్వభావమునుబట్టి యందువలనఁ బశ్చాత్తాపమునకు మాఱుగఁ గోపము కలిగెను. క్రోధఘూర్ణితలోచనుఁడై వాఁడు పోయినదారివెంబడి రెప్పవేయక చూచుచు నొక్కక్షణము నిలువఁబడి ''ఘటనాఘటనసమర్థుండ నగునే నీవిని లెక్కసేయనేల?'' యనునటు లొక్కమాఱు తలపంకించి, మందహాసము చేసి, ఒక్కదెబ్బకు రెండు పండ్లను రాలఁగొట్టుటయే ప్రజ్ఞ యని, విజయప్రభాకరుల నేకకాలమందు వంచించుచుంటి నని తలంచి పద్మినీవిజయసింహులప్రణయకథ''ను బట్టణము నాల్గుమూలల వ్యాపింపఁజేసెను. రాణిని వంచించిన రాజును వంచించుటయే యని కమలునిభావము! కాని యంతకు మూలము పద్మిని తన్నుఁ బ్రేమింపక తిరస్కరించుటయేకదా! ఆహా! భగవానునిచే రచియింపఁబడిన యీమహానాటకమందలి పాత్రలచర్యలకును మాటలకును మూలకారణము లెంతనిగూఢములై యుండును! ఒక్కొక్కప్పుడు మనుజుఁ డితరుని మోసపుచ్చుమాట యటుండఁ దనను దానె తెలియక కొన్నిసారులును, దెలిసి కొన్నిసారులును, మోసపుచ్చుకొనుచుండును.

కమలాకాంతుని వీడి లోని కరిగి రహస్యకార్యాలోచనామందిరముఁ జొచ్చి ప్రభాకరుఁ డాసేతుహిమాచలమునం గలతనసామంతరాజుల కెల్లసైన్యములఁ గూర్చుకొని యవనునితోఁ బోరుటకు సం

సిద్ధులు కం డని హెచ్చరించుచు లేఖల వ్రాయుచుండెను. అందు రాజనీతియు, సోదరభావమును, దేశభక్తియుఁ బ్రతివాక్యమందును సువ్యక్త మగుచుండెను. నమ్మక మగుచారుల రావించి యాకమ్మ ల నాయా దేశాధీశుల కతిత్వరితంబుగ నందఁజేయ నియోగించుచుం డెను. తరువాత మిక్కిలి యాప్తవర్గములోఁ జేరినతనమంత్రిపుత్రుం డగుసుమంతుఁడనువానిని రావించి విజయసింహునకొఱకలేఖ వ్రా యుచుండెను. పూర్వము రాచకార్యవిషయములందు నందుముఖ్య ముగ యవనులతో సంబంధముగలవిషయములఁ గూర్చి ప్రభాకరుఁ డాలోచించునప్పుడు రాణి యగురంజనికూడఁ బ్రక్క నుండెడిది. కాని నేఁడు ప్రభాకరుఁ డొంటరిగనే గూర్చుండి రాచకార్యములఁ జక్కఁబెట్టుకొనుచుండెను. రంజని యింటుక యస్వస్థయై యున్నది కద! కాని యామె సరసను లేనిలోఁటుమాత్రము మిక్కిలి కానుపిం చుచున్నది.

ప్రభాకరుఁ డుత్తరము పూర్తిగ వ్రాసినపిదప తిరిగి యిటు లఁ జదువుకొనెను.

"విజయా! నీకుఁ గలిగినపిచ్చి భయము నాకు మిక్కిలి నవ్వు ను గలిగించుచున్నది. ఎట్లయినను గీర్తికాముఁడ వైన నీనెపము మ న్నింపఁబడినది.—కాని యీసారి నిజముగనీకు బల మగుగాయము తగులుటకు నీ వస్రుత మాడినఫలము కాని వేఱు కా దని నాయభి ప్రాయము. అయినను దయామయుఁ డగుపరాత్పరుఁడు నీ కచిరకా లముననె యారోగ్య మనుగ్రహించుఁగాక!

నూతనప్రియానురాగంబున మున్గి తేలుచుఁ బొద్దులు పు చ్చుచున్ననిన్నుఁ గార్యావసరంబున నగరమునకుఁ బిలువవలసి వచ్చి నది కదా యని విచారించుచున్నాను. యవనులు గాంధారము ర హస్యముగ సమీపించుచుండి రని నాకుఁ గురురంగమునకే వార్త వ

చ్చినది. కాని యిప్పుడు నీ వటనుంటివని నాకుఁ దెలియదాయె. సామంతులకు జాబుల నంపితిని. వెంటనే నీ వరుదెంచి యాధిపత్యము వహింపవలయు.—

నీకు నేను వ్రాయవలసిన దేమి?—ప్రభాకరుఁడు."

ఆయుత్తరమును మడచి యతఁడు పై విలాసము వ్రాసి సుమంతున కిచ్చి "వాయువేగమనోవేగంబుల మించి ప్రతాపసింహునిదుర్గమున కరిగి విజయసింహునిగూర్చి యడిగి తెలిసికొని వాని యుత్తరము స్వయముగ నందఁజేయుము." అని యాజ్ఞాపించెను. "మహాప్రసాదము"ని కమ్మ నందుకొని కన్నుల కద్దుకొని సుమంతుఁడు వెడలిపోయెను.

ప్రభాకరుఁడు లేఁచి నిలువబడి "కాలచక్ర మతివేగముగ దొరలుచున్నది. నరమాత్రుని కద్దాని వేగము మించుట సాధ్యమా? నా కలసత చెలుగుచున్నది. ఈసామ్రాజ్యముకుటము శిరమున ధరించువాని కాశేషాహి కున్నశిరశ్శక్తి యుండవలయును. ఓపరమేశ్వరా! చతుర్దశభువనసంరక్షణదీక్షాకంకణబద్ధహస్తా! నా కించుక నీదివ్యశక్తి ప్రసాదింపవే! ఈమును లీభారము నాతలపై నేల పెట్టిరో కద!" అని తలపోయుచుండ "త్యాగశక్తి లేనిధర్మశక్తి నిష్ఫలము నీయర్ధాంగము పాపపంకిలమై దోషభరమై నిన్ను దిగలాగుచున్నది. కాని నీవు శక్తిహీనుఁడవు కావు. నిన్ను నీవు తెలిసికొనుము" అని వాక్యములు వినఁబడినట్లయ్యెను. ఆవాక్యముల నెవ్వ రుచ్చరించిరి? ఎవ్వరును గంటికిఁ గనఁబడరు. కాని చిన్ననాఁడు పెంచిన ముసలిముని కంఠస్వరముమాత్ర మింకను జెవులయందు ప్రతిధ్వనించుచున్నట్లుండెను. ప్రభాకరున కేమియు బోధపడలేదు. "అర్ధాంగము పాపపంకిల మైనదా? నాకుఁ ద్యాగశక్తి నశించినదా?" ఏమి మాట లివి? అని యాశ్చర్యముతో వితర్కించుచు వెడలిపోయెను.

యోగిపుంగవుని యాశ్రమమునందు విజయసింహుఁడు చికిత్సలఁ బొందుచుండెను. చంద్రహాసుఁడు సోదరునికంటె నెక్కుడుగ భక్తితో నుపచారములు చేయుచుండెను.

ఒకనాటియపరాహ్ణవేళఁ పసుపరివారము వెంట రాఁబద్మిని గుఱ్ఱము నెక్కి యాతపోవనము చొచ్చెను. వెంటనే కూడ నున్నసాయుధు లగురక్షకభటులను దంశ్రికడకుఁ బాపి వేఱ యొంటరిగఁ బద్మిని యొకయోగినివలె నాగుహాముఖము సమీపించుచుండెను. పైనల్లలనాడుచున్న చెట్టుయాకువలె నాకన్యహృదయ మూరక కొట్టుకొనుచుండెను. "నన్ను నావిజయుఁడు మఱచిపోవునా" అని యామె తనలోఁ దాను తలపోసికొనుచు నింతలో నిరాశ చెందుచు నింతలోఁ బట్టరానియానంద మందుచు ముందునకడుగు లిడుచుండెను. అంతలో నామె చూపు లాగుహాముఖమందె యొకరాతిపైఁ బెట్టఁబడి యున్నతనప్రియునిశిరస్త్రాణముపైఁ బ్రసరించెను. తనపచ్చల పతక మాశిరోవేష్టనమునకుఁ గూర్చఁబడియే యుండెను. ఆహా! ఆక్షణమందామెనేత్రములు, నుదురు, కెంబెదవులు, బాహువులు వేయేల యామె భౌతికదేహ మంతయుఁగూడ నొక్కమాఱు సకారణం బగునానందరూపము దాల్చెనుగద ! ఏమి యాప్రేమాతిశయము! అప్పుడు పైఁ బద్మినిపాదములు భూమిపై మోయుటలేదు. ఆమె పక్షివలె నెగిరి యొక్కమాఱుగ విజయసింహుని పజ్జను వ్రాలెను.

ఒకకృష్ణాజినము నేలపైఁ బఱువబడి యున్నది. దానిపై మహావీరునిబలిష్టము లగునవయవములతో గూడిన దేహ మెక్కుడించి నకోదండమువలె నొప్పుచుండెను. ఆతఁడు కన్నుమూసికొని పఱుం

డి యుండెను. ఒకదర్భాసనముపైఁ బద్మాసనము వైచికొని చంద్రహాసుఁ డానిద్రపోవుచున్నవానిశ్వాసల లెక్కించుచుండెనో యన నప్రమత్తుఁడై కనుపెట్టి చూచుచుఁ బక్క నించుక దూరంబుగఁ గూర్చుని యుండె. పద్మిని యిదంతయు నొక్కత్రుటికాలము కలయఁజూచి "కటకటా! ఎట్టివా రెట్లుండిరి!" యని తలపోసి దుఃఖము పట్టఁజాలక యొక్కమాఱు భోరుమని బాలికవలె వాపోయెను. ఆనూతనకంఠస్వరము విని నిద్రపోవుచున్నటు లుండినవిజయుండును మేలుకొని యున్నటు లుండినచంద్రహాసుఁడునుగూడ నేకకాలమం దె పద్మిని ముఖముపైఁ జూపులఁ బఱపి నిశ్చేష్టులై చూడఁ జొచ్చిరి.

చంద్ర:—ఏమి? అమ్మా! ఇక్కడ వచ్చితివి?

పద్మి:—పనిగొని వచ్చితిని.

అని చెప్పుచు నాఁగుహకు నూతనకాంతిశోభ నొసంగుచుఁ దళతళ మెఱయుచుఁ గన్నుల మిరుమిట్లు గొలుపుచు మెఱుపుతీఁగవలెఁ బ్రకాశించుచున్నయాయిరువదినాలుగుమణులరత్నహారము చేతులతోఁ బట్టుకొని నేలకు వంగి పండుకొని యున్నవిజయునికంఠమున వేయుచు "ఈబహుమానము నంగీకరింపఁజనదా? సార్వభౌముఁ డంపి యుండెను." అని చెప్పుచుండఁ బద్మిని స్నిగ్ధసువర్ణఫాలము విజయుని పెదవుల మిక్కిలి సమీపించెను. ఒకవేళఁ జంద్రబింబము నరుని కెంపెదవుల కందునంతటిసామీప్యమునకు వచ్చినయెడల నద్దాని ముద్దుపెట్టుకొననిమనుజుఁ డేలోకమునం దెందైన నుండనంభవ మగునేని యప్పుడు విజయుఁడు పద్మిని ఫాలము నప్రయత్నముగ ముద్దుపెట్టుకొనుట దోష మని చెప్పవలసి యుండును. చెప్పిన చొప్పునఁ జేసి చేరవచ్చినపుత్రికను దండ్రిగాని ప్రియసోదరిని సోదరుఁడుగాని యెట్టినిర్మలనిర్వికారభావముతో ముద్దుపెట్టుకొనునో య

ట్టినిర్మలనిర్వికారభావముతోడనే విజయుఁడు పద్మినిని ముద్దుపెట్టు
కొనెను. కాని ప్రేమ యనెడిసుగంధతైలమందు నానుచున్న పద్మిని
యనువత్తి చివరచుంబనరూపంబున విజయుఁడు మదనజ్యోతి ముట్టిం
ప వెంటనే జ్యోతి నామూలాగ్రముగ వ్యాపించి వెలుఁగదొడఁగె; త
త్తీక్ష్ణతచే బద్మిని దారము తెగినపూలసరమువలె విజయునివక్షము
పై వ్రాలిపడిపోయెను. ఇంతలోఁ దిరిగి బలము, ధైర్యము తెచ్చు
కొని లేఁచి కూర్చుండి విజయునిముఖము రెప్పవేయక చూచుచు నవ్వు
రసనలెఁ దోఁచుచుండెను. ఆపె నోటినుండి మాట యేమియు వెలు
వడకుండినను హృదయమందలి భావముమాత్రి మణఁగి యుండక
యుప్పొంగి ముఖముకురమందు యథారూపస్వప్నములు బయల్పడఁ
బ్రతిఫలించుచుండెను. చంద్రముఖి చాలాగుణముఖి యగుచుండె
ను. కాని విజయున కాయనురాగ మాహ్లాదకరము కాదాయె!

విజ:—నీ వీపయనమున జాలఁబడలి డస్సితివి కాఁబోలు.
ఒక్కింత విశ్రాంతిఁ దీసికొనుచుండుము.

పద్మి:—విశ్రాంతియా? నీసరసనుండుటచే నాబడలిక లన్ని
యు బాయుచుండును. నీ కెడమైననే నాయలసత యధిక మగును.

అప్పుడు పద్మిని యేమిమాటలాడుచున్నదో యెఱుఁగదు.
ఆనందాతిశయంబున నవ్వుం బెఱుఁగక యూరకమాట లాడుచుండె
ను. కాని విజయున కావాక్యములు కూడ సిష్టముగఁదోపలేదు. కా
వున నీతఁ డవ్వలిదిక్కు మొగంబుగాఁ దిరిగి కనుల మూసికొని ని
ద్రవచ్చువఱకును నిద్ర నటింపఁజొచ్చెను.

పద్మినీచంద్రహాసు లొండొరులకుశలంబులగూర్చి తెలిసికొను
చుండిరి. ఇంతలో యోగి యరుదెంచి విజయునిలేపుట కంగీకరింపక
క్రొత్తగ వచ్చినతనపాత్రశిష్యురాలికుశలం బడిగి యాగమనకార
ణం బెఱింగి యాకన్య యుండుటకు యోగ్యమైన యొకచిన్నరాతి

యట్టి జూపించెను. దానిముఖ మంతయు మల్లికామాలతీలతలతో నలంకరింపఁబడినటుల గప్పబడి కనులఁబండు వొనర్చుచుండెను.

యోగి:—చిట్టితల్లి! నీ పీదుంపలను బాగుగా నీటియందుడికింపఁగలవా? విజయున కీహారమువలన మాంసము పట్టును. గాయము పూడును.

పద్మి:—తప్పక వండెదను. ఎప్పటికిఁ గావలెను?

యోగి:—రెండున్నరగడియలలో. (అని చెప్పి యీవలకు వచ్చుచుండెను.)

పద్మిని:—అయ్యో! అడుగ మఱచితిని. (అని యనుకొని వెంటనే పరుగుపరుగున వచ్చి) స్వామీ! ఎన్నినీళ్లు పోయవలెను?

అప్పు డాకవితనగవు మోమున దొలకియాడ నాయోగి వెనుకకుఁ దిరిగి వచ్చి యాదుంపలపైఁ బొట్టు తీయుపద్ధతియుఁ దరుగు క్రమమును, చిఱుకులతో వంటచేయువిధానము పోయవలసిననీటిపరిమితి, నుడకనీయవలసినకాలనిర్ణయము చెప్పి వెడలిపోయెను. మును పద్మిని సంగీతశాస్త్ర మభ్యసించువేళ నుపదేశమాత్రంబుననే యాకళ యంతయుఁ బూర్తిగ గ్రహించెను. నేఁడును బాకశాస్త్రమందు గురువు మొదటిపాఠము చెప్పి పోయెను. తన్మాత్రంబుననే యాకన్య యీనూతనశాస్త్రమునుగూడ నామూలాగ్రంబుగ నూహించుకొనుచుండెను, తనహృదయమందు నూతనముగ వికసించినప్రేమకూడ నాయూహ కొనలు సాఁగఁదోడుపడుచుండెను. కాని మొదట పొయి మంటచేయునపుడును—పొయి మీఁది పాత్రి క్రిందకు దింపునపుడును లేఁజిగురులఁబోలుపద్మిని లేఁతవ్రేళు లించుక కాలి యింకను నెరుపు లెక్కినవి.

పద్మిని వంటచేసి గొనిపోయి విజయునకుపథ్యముపెట్టుచుండెను. తదనంతరము నిద్రరాకుండ నటులరోగిపజ్జకూర్చుండి యేమే

నిమాటలఁ జెప్పుచు మాటల నడుగుచు నప్పుడప్పుడు కలస్వనంబుతో నొక్కొకపాట పాడుచు దినమునం దెనిమిదిజాములు జరుగుచున్నటు లావిజయునికిఁ దోపనీయకుండెను. చెల్లెలు వచ్చినతరువాత చంద్రహాసునకుఁ గూడఁ గ్రమక్రమముగఁ బనిలేకపోవుచుండెను. అన్ని యుపచారములు పద్మినియే చేయబూనును. అక్కవచ్చినసోదరునిపై కినియుచుండును. విజయుఁడు వ్రణబాధితుఁడై యున్న వేళల నైనను పద్మినివచ్చుచున్నయలుకుడైనంతనె వానిహృదయమాహంసయానమనమున కానందముగలుగునటుల సంతోషముతోఁ దాండవ మాడుచుండును. కానియాబాలిక పథ్యపానములపచనము చేయుటకై లేచి నంతనే వానికన్ను లామెవదనముపై దీనముగ వాలుచుండును. "ఇఁక నెన్నడునునే నపవిత్రుఁడ కా జనదు. ఇప్పుడు నేపవిత్రుఁడనై యుంటిని—ఈమె నన్ను పూతునిఁ గావించినది" అని యనుకొనుచుండును. మిక్కిలి బాధగా నున్నప్పుడు విజయుఁ డాకన్యదివ్యగానలహరియందు మున్గి తేలుచుఁ దనబాధను మఱచి పోవుచుండును—మిక్కిలి విసుగుగా నున్నప్పుడా పద్మినిసుందరవిగ్రహమును రెప్ప వేయక చూచుచు "విశ్వమందలి సౌందర్యమున కెల్ల నిది కేంద్రస్థానమా!" యని తర్కించుకొనుచుండును. శరీరములో నించుక సుఖముగా నున్నప్పుడామెతో నించుక ముచ్చటించుచుండును. ఒకనాఁడు పద్మినీవిజయుల కిటుల సంభాషణ జరుగుచుండెను.

విజ:—మీయింట నీ వెన్నఁడైన వండుదువా ?

పద్మి:—అవసరము వచ్చినపు డాడుది వంటచేసి పెట్టవలదా?

విజ:—రాత్రులు నీకు పాపము నిద్రకూడ లేనటు లున్నది. మిక్కిలి చిక్కిపోవుచుంటివి నాకొఱకు కాని నేను—

ఇంతలో యోగిపుంగవుఁడు వచ్చెను. పద్మిని లేఁచి నిలువఁబడి వినయముతో నమస్కరించెను. విజయుఁడును లేవబోవుచుండెను.

యోగి:—ఆహా! అప్పుడే యంతవఱకుఁ గుదిరినదా?

పద్మి:—మహాత్మా! ఇది తమభిక్ష.

విజయ:—మి మ్మేమని కొనియాడుటకు నే నసమర్థుఁడను? అల్పుఁడను, కించిజ్జ్ఞుఁడను. మెఱుఁగుడుపురుగు సూర్యభగవాను నేమని స్తుతింపఁగలదు?—ప్రాణదాతా—నమస్కారము—ఈపాపిని దీనుని యనుగ్రహించి యాశీర్వదింపుఁడు!

యోగి:—వత్సా! విజయా! నిన్ను బ్రతికించినది నాచికిత్స కాదు—నిజము చెప్పుచుంటిని. ఆకర్ణింపుము—ఈకన్య యొనర్చిన సపర్య! నీ వీజన్మమునఁ జేసికొన్న పుణ్యము కాదు. నీపూర్వజన్మపరంపరాగతపుణ్యఫలవిశేషమువలన లభించినది! ఈకన్య నిన్ను సావిత్రివలె మృత్యువువాతనుండి యీవలకుఁ దెచ్చి బ్రతికించినది. ఈమె ఋణ మీజన్మమునఁ దీర్చికొనఁజాలవు!

విజ:—ఆమె కోరినకోరిక తీర్చి నాఋణము తీర్చికొనఁ బ్రయత్నింతును.

పద్మి:—నాకే ఋణపడియున్నయెడల, నామాటచేతనే ఋణవిముక్తులైపోయిరి. కల్పవృక్షమునీడ నాశ్రయించినఁ గోరికలే యుండవుగదా!

యోగి:—వత్సా! కనిపెట్టుచుంటివా? మహాపతివ్రత లగు నుత్తమసతులలక్షణము బోధపడుచున్నదా?

[పద్మిని తన్ను పొగడువాక్యము వినినంతనె మిక్కిలి సిగ్గుపడి సంకుచితగాత్రియై యటనుండి వెడలిపోయెను.]

యోగి:—పుత్రవాత్సల్యంబున నేను నీ కొక్కహితంబు చెప్పెద. గ్రహింపుము.

ఒకఁ డత్యంతమధురం బగుసురాపానము గావించుచుండెను. ఇప్పుడు వానిరెండవచేత సుధాకలశ మునుచఁబడినది. ఒకచేత సుర యున్నది. ఒకచేత సుధ యున్నది. వాఁడు దేనిని గ్రహించి దేనిని త్యజించిన శ్రేయోదాయక మగునో, అవిచ్ఛిన్నానందము కలుగునో యాలోచింపుము!——వచ్చినపని, పద్మిని యెక్కడ? నేఁడు నీకుఁ బథ్యము మార్చవలయును. క్రొత్తవంట లామెకు బోధింపవలెను. నేపోయి వచ్చెద.——

అనిచెప్పి యోగి వెడలిపోయెను. విజయుఁ డాలోచనామగ్నమా నసుఁడై కనులమూసికొనెను. వానిహృదయమునఁ బాపభీతి యుత్కృ ష్టమై యాందోళనఁ గలిగించుచుండెను. ఊయల నూఁగుచున్నవాని భావముల నిలిపి నేకాగ్రచిత్తముతో నొక్కమనోనిశ్చయము చేసి కొనుటకు వానికి శక్తిఁజాలకున్నది.; దేహబలమును మనోబలము నొండొంటిపై నాధారపడియే యుండును గాఁబోలు! స్వర్గశిఖరనర కకూపములమధ్య నుట్టూత లూఁగి యలసినవానిమనసు స్తబ్ధ మయ్యెను. హృదయవేదనయు మందగతి నందెను. శరీరము నిశ్చైతన్యము దాల్చెను. విజయుఁడు సొమ్మసిల్లి నిద్రపోవుచుండెను.

ఆహా! పద్మినియే తొలుత విజయునిదృక్పథము నలంకరించుట తటస్థించెనేని పాప మావీరుని కీలోకమును పైలోకమును మఱియొ కలోకముగా మార్చివేయగలిగి యుండునుగదా?

ఇట్టిభావమే యానిద్రించుకోగిహృదయమందును గలుగుచున్నది కాఁబోలు.——విధి! విధి! విధి!——అని విజయుఁడు పలవరింపఁ జొచ్చెను.

పద్మిని పథ్యపానములఁ గొనివచ్చి ప్రక్కను నిలిచి యుండెను. కాని యామె కాపలవరింత యేమియు బోధపడుట లేదు. ఇంచుక భయము కూడఁగలుఁగఁ జొచ్చెను. "వారిని పిలుచుకొని వత్తునా?—

యోగసమాధి నున్నవారి లేపు టెట్లు? అనుకొని తనకోమలపాణి పద్మ మావిజయునివిశాలఫాలభాగమున నునిచెను. ఉలికిపడి కనుల విచ్చి నిర్మలప్రేమకాంతిపూరం బగుపద్మినినెమ్మొమ్మును చూచి తిరిగి కనులమూసికొనెను. "ఏమిది? అని పద్మిని మిక్కిలి విషాదముతోఁ గూడిన నాశ్చర్యము నొందఁజొచ్చెను.

పద్మి:—మహావీరాగ్రణీ! పథ్యము తీసికొని వచ్చితిని.

విజ:—నా కిప్పు డాకలిలేదు.

పద్మి:—ఒకసారి యిటుచూడుము. నేఁడు వే ఱొకరీతిగ నున్నటు లున్నది. కారణము తెలియదు. మహాత్మునిఁ బిలిచికొని వత్తునా?

విజ:—వలదు.

పద్మి:—కొంచెమైనను నాఁకలిలేదా?

విజ:—హృదయరంజనీ! నిన్ను శ్రమపెట్టఁజాలను. నేద్రోహిని కాను. క్షమింపుము.

విజయుఁడు నిద్రించుచుండెనా? మేలొ్కనియుండెనా? పలవరించుచుండెనా? మాటలాడుచుండెనా? పద్మిని కేమియు బోధపడ దాయె!

పద్మి:—పరాకుమాటలు వచ్చుచున్నవి. సమాధినుండి లేచువేళ కాదాయె. సోదరుఁడు మూలికలకొఱకై కడుదవ్వరిగియుండెను. ఏమిచేతును దైవమా!

అని విజయునిరెండుచేతులు దనజేతులఁ బట్టుకొని "లెండు-ఒకమాటు లెండు" అనెను.

విజ:—పొమ్ము!—పిశాచమా! రంజనీ!-రమ్ము! పద్మినీ!

అని చేతుల విసరికొట్టెను. విజయునిదక్షిణహస్తము పద్మినివక్షముపై గాఢముగఁ దగిలెను. పాప మాయబల రెండుమూఁడడుగులు

వెనుకకుఁ దుళ్లిపడెను- కాని విజయుఁడు శాంతభావముతో లేచి కూర్చుండి "నాపై నీకింతకోపమేల? రమ్ము, పద్మినీ? రమ్ము! దగ్గఱకు రమ్ము! యోగి నీకు నూతనపాకములనేర్పెనఁట కాదా. ఏది! ఏమి తెచ్చితివి" అని ప్రియముమీఱ బల్కెను. పద్మిని కామాటలచే తనే తనవక్షమందలి బాధ యుపశమింపబడెను. తల వంచుకొని సిగ్గుపడుచు దగ్గఱకు వచ్చి భక్ష్యముల నొక్కటొకటిగ గోగిచేత బెట్టుచు దానివండువిధానమందలి యానందమును వర్ణించి చెప్పుచు వనవాసులసౌఖ్యమే సౌఖ్యమని సిద్ధాంతము చేయుచుండెను. కాని వండునప్పుడు తాఁబడినశ్రమ యించుకైనను దలపెట్టదుగదా! విజయసాన్నిధ్యమహిమంబున మఱచిపోయెను గాఁబోలు!

విజ:—నీకు వనవాసమే సౌఖ్యముగఁ దోఁచుచున్నదా? ఒకనాఁడు సీతకు నటులనే తోఁచెను.

పద్మి:—నిజము! సీతమ్మకు సరిగనె తోఁచినది—పిదప శ్రీరామచంద్రుఁడె యెక్కువగఁ బశ్చాత్తాపపడి పరితపించెను. లోకమాత సీత హృదయేశ్వరునిపాదకమలముల మనసా పూజించుచు నడవులందును నిండుమనసుతోడనే దినముల గడుపఁజొచ్చెను. వీరాగ్రణీ! అదియేకదా! స్త్రీజాతి కతిశయంబు—దివ్యభూషణంబు—విపత్కవచంబు. బోడితలతో దూడ కుమ్ముచున్నప్పుడే యావు పాల నెక్కువ చేపుచుండును.

విజ:—పురుషుఁడు ప్రేమింపకపోయినను స్త్రీ ప్రేమింపుచుండఁగలదా?

పద్మి:—తలవంచుకొని యూరకుండెను.

విజ:—నీస్నేహితునికడ దాపరికమేల? తెలియఁజాలనివాఁడ నగుట నడుగుచుంటిని.

పద్మి:—క-ల-దు. దివ్యప్రేమ నాస్తికుని వెలిపెట్టుచున్న

దా? జలము వానిదప్పిఁ దీర్చుచున్నది. ఫలము వానియాఁకలి తీర్చు చున్నది. అదియే ప్రేమయొక్క యతిశయము!

విజ:—“ఈముగ్ధ పుస్తకమందు చదివినపాఠము నప్పగించు చున్నది.” అని యనుకొనుచుండెను.

పద్మి:—నేఁడు నిద్రలో నేమని కల వచ్చినది? “విధి—విధి—విధి” యని పలవరించితి రేమి?

విజ:—నేను గలలో—నొకఁడు సుగంధమధురపుష్పాసనము గోరిలుచున్నాఁడు—వానికి బాగుగఁ గ్రైపెక్కినది. వానిచేత నమృతకలశ ముంచఁబడినది. వాఁడొడలెఱుఁగక యాసుధాకలశము వంచి వేయుచుండెను. సుధాధార, ప్రేయసి బాష్పబిందువులవలె, వానిపాదములఁ దడుపుచుండెను. వానిచుట్టును. మానససరోవరమువలె నిండి పైకిఁ బొరలుచుండెను. కాని వానిదేహములోని కొక్కబిందు వైనను బ్రవేశింపలే దాయె. వాఁడాయమృతసరోవరమునడుమ స్తంభమువలె నిలిచి యింకను తుచ్ఛమద్యమునే పానము చేయుచుండెను. పానము చేసినకొలఁదియుఁ బిపాస యధికమగుచునే యుండెను. అధికమయినకొలఁదిని బానము చేయుచుండెను—కాని తుదకు తత్పిపాసతోడనే చనిపోయెను. వానిచేతిమద్యభాండము క్రిందకు జారి సరోవరమునం దదృశ్య మాయెను. ఆదురదృష్టవంతునిమృతకళేబర మాయమృతసరోవరమునందు తేలి యాడుచుండెను. తుద కమృతసరసితరంగమాలికలతో మృతకళేబరము నర్తించుచుండెను. వానికళేబరమును సాష్టాంగపడి సరోవరలక్ష్మికి మ్రొక్కుచుండెను. విధి!—విధి!—విధి!—మ జేమందును?

పద్మిని యనిమిషనేత్రియై యావిచిత్రస్వప్నవృత్తాంత మాలించుచుండెను. ఇంతలోఁ జంద్రహాసుఁడు వనమాలికలఁ బట్టుకొని వచ్చెను. ఆతనిఁజూడగనే విజయున కెంతయో హృదయభారము తగ్గి

నటులఁ దోఁచి యొక్కనిట్టూర్పు విడిచెను. పద్మిని కప్పటికి సోదరా గమనము మిక్కిలి యసహ్యమై యనిష్టమై పొడఁగట్ట నొక్కనిట్టూర్పు విడిచెను.

చం:—ఇవిగో మూలికలు.

పద్మి:—యోగిపుంగవుని—

విజ:—ఇప్పుడు పిలువ నక్కఱలేదు. సోదరా! నీ కెంతచె మటపట్టినది. ఏయడవికిఁ బోతివి? చాలతడవాగితివి!

చం:—వారరుగో గురువులిటులనే విచ్చేయుచుండిరి.

తెల్లని వ్రేలుజడలతో, విభూదిరేఖల నొప్పునెత్తగు విశాలఫాలముతో, మడచి ముడివెట్టిన తెల్లగడ్డముతోఁ, జిక్కియించుక ముడతలు వడుచున్న బడుగుదేహముతో—దీర్ఘనాసికాగ్రమున నిలిపిన దృష్టితో మునిశ్రేష్ఠుఁ డరుదెంచెను. అందఱును లేచినమస్కరించిరి.

యోగి:—శుభమగుఁగాత! వత్సా! చంద్రా! యోషధులఁ గొనివచ్చితివా?

చంద్ర:—చిత్తము! దేవా—

యోగి:—అమ్మా! పద్మినీ—నీ వావేరును నమలనిచ్చి పిదప నావుపాలను దావ్రా మిమ్ము. విజయుఁడు విజయునిమించి వజ్ర శరీరుఁడు కాఁగలఁడు—విజయసింహా! చాలదినములైనది. నీకుఁ గ్రమముగఁ గ్రొత్తరక్తము పట్టును. పూర్ణారోగ్య మచిరకాలముననే కలుగఁగలదు—ఇఁక నాచికిత్స లవసరము లేదు. మీరు మీ మీనగరముల కరుగవచ్చును.

పద్మి:—తండ్రీ! మీయవ్యాజకరుణావిశేషంబున మేము బ్రతికి బయటఁ బడితిమి.

చంద్ర:—లోకమునే తరింపఁజేయఁగలవారల కిది యొక లెక్క కాదు.

విజయ:—నాతండ్రి నాచిన్ననాటనె యవనునితోఁ బోరుచు మరణించెనఁట— నాతల్లియుఁదోడనే సతీధర్మ మగుసహగమనము గావించి నాథుని వెన్నంటి చని స్వర్గస్థురా లాయెను. నాటనుం డియు నే నేకాకి నై తిరుగుచుంటిని. కాని నేఁడు నే నిచ్చట తిరిగి యింటిపట్టున నున్నటులను దల్లిదండ్రులఁ గన్నటులను సుఖించు చుంటిని. నాకుఁదల్లియుఁ, దండ్రియు, నాప్తులు, బంధులు, సమస్తము మహాత్మా! తమకరుణాకటాక్షమే ప్రసాదించినటు లున్నది. ఈ గుహ వీడి తిరిగి రాజధానిఁ జేరుట చక్రనిగ్రహసౌఖ్యము వీడి కారడవిఁ జొచ్చుటవలె నున్నదిగదా! దేవా! తమదయనుగూర్చి నే నేమని వర్ణింపఁగలను?

యోగి:—కుమార! సుఖదుఃఖములు మనస్సంభవములు— నీజీవితయానపాత్ర మొక్క తెడ్డుతోడనే యాడిపింపఁ బడుచున్నది. కావుననే యదివక్రగతి సందుచున్నది—కేవలవైరాగ్యమె నిజ మగుబ్రహ్మజ్ఞాన మని తలఁచుట కన్నులమూసికొని లోకము లే దనుకొనుటవంటిది. కావున నీవు గృహస్థాశ్రమము స్వీకరింపుము.

విజ:—మహాత్మా! ఈలోకమున నింకను నే ననుభవింపవల సిన సుఖము లే మున్నవి?

యోగి:— లోకములో ననుభవింపవలసిన సుఖములకొఱకు మాత్రమె గృహస్థాశ్రమము స్వీకరింతు రనుకొంటివా? ప్రతివ్య క్తియు లోకమువలన సంఘమువలననే జీవించి వికసించుచున్నది. కావుననే ప్రతివ్యక్తియుఁ దనసంఘమును లోకమును వికసింపఁజే యుచుఁ గలకాలము జీవింపఁ జేయవలయును. మఱియు సహిష్ణుత, సానుభూతి, త్యాగము, చిత్తమున కేకాగ్రత, హృదయమునకు స్థైర్యము, అంతఃకరణమునకుఁ బ్రేమ సరియగురీతుల నలవడుటకు గృహస్థాశ్రమస్వీకారము ముఖ్యావసరము. తీరమునఁ గూర్చుండి

యీాదువిధానము, జలమున్స్వభావము చదువుకొనినను గురుముఖతః నేర్చుకొనినను నీటఁబడినఁగాని యీఁత రాఁజాలదు. కావున కుమార! నాహిత మనుసరింపుము. దేశము నుద్ధరింపుము. శాశ్వత కీర్తి గడింపుము.

ఒక్క రొక్కరుగ నందఱు నా యోగిపుంగవుని పాదములకు మ్రొక్కి దీవనలఁ బడసి యచ్చోటు వాసి వరితాపసింహాంగణమునకు బయలు దేరిరి.

వారు వెడలిన వెనుక యీాగృహమందు మిగిలియున్న నిశ్శబ్దము యోగిపుంగవుని హృదయమునుగూడఁ దట్టక మాన దాయె.

౨౩

హస్తినాపురమునందు నేటిమధ్యాహ్నము సూర్యు డతితీక్ష్ణముగా వెలుఁగుచుండెను. పురవీథులఁ గన్నెత్తిచూడశక్యముకానియెండ కాయుచున్నది. కాని రంజనీదేవి యంతఃపురము, నగరమధ్యమునుండి ప్రవహించుచు మలుపు తిరిగిన యమునవంపులో స్ఫటికశిలానిర్మితమై ప్రకాశించుచుండెను. మేడపై యమునవైపుగదిలో రంజని కూర్చుని యుండెను. గవాక్షములకును ద్వారములకును సగంధముల వెదఁజల్లుచుండినవట్టివేరుతడకలఁ గట్టి పన్నీటితోఁ దడుపుచుండిరి. అగరు, అత్తరువులతోఁ దీసినమలయచందనము బంగరుగిన్నెలోఁ జేర్చి పరిచారికలు వచ్చి రంజనికి మైపూఁతలు పెట్టుచుండిరి. రత్నములజెక్కినదంతపుపిడులుగల నెమలిపీవనలఁ బూని యిరువైపుల ని

లిచి మృదువుగ వినరుచుండిరి. ఆలేగరువలి తాకున నామె మోముపై నంద మగుముంగురులు నిట్టటు నడియాడుచు నించుక స్తబ్ధమైనటు లున్నయాయువతిసౌందర్యము తిరిగి ప్రజ్వలింప జొచ్చెను. దూరమందుకూర్చుని సారంగముచేఁబూని నెచ్చెలి యొకర్తు మోహనరాగ మాలాపించుచు రాధాకృష్ణసంవాదము గానము చేయుచుండెను. ఆగాన మాలించుచునే రంజని మనసు విజయునితో సంవాదము చేయుచుండెను. ఇంతలో కమలాకాంతునిభార్య ప్రవేసించి సరసనుఁగూరుచుండెను.

రం:—వసుమతీ! ఏమివిశేషములు! చాలయెండలో వచ్చితివి! అటులఁ జూచుచుంటి వేమి!

వ:—ఏమున్నది. అస లాజాతి యట్టిది. మగవారి నెన్నటికిని నమ్మరాదు.

రం:—అయ్యో! అ ట్లనెద వేమి! పురుషుని నమ్మక స్త్రీ యేమిచేయగలదు.

వ:—నమ్మిచెడుటకంటె నమ్మక చెడుట మేలుకాదమ్మ! తల్లీ యటులైన నంతవిచార ముండదుగద దేవి! ఏమనఁ దుదకు పురుషు లెప్పటికిని మోసగాండ్రె.

రం:—వసుమతీ! నేఁ డేమొ నీవలన .నిజముగ వింతలు వినఁబడుచున్నవి.

వ:—నే నొక్కతె నేనా! అంద ఱదేమాట! లోకమంతయు నొక్కటిఁగాఁ గోడై కూయుచున్నది. మాయ మాకుడు లేకున్నది. నిజముగా నట్టి దెంతదురదృష్టము తల్లీ! ఎంతనిరుపేదరైన నట్టిపరాభవము సహింపఁగలదా! కటకటా! దుర్మార్గుఁడు!

రం:—ఎవరు!

వ:—మ తెవరు!—మహావీరాగ్రణి—అగ్రగణ్యాశిరోమణి. విజయచంద్రుఁడు—కాదు కాదు. విజయసింహుఁడు.

రం:—[తల వంకించుచు] ఏమిచేసెను!

వ:—పద్మినిఁ బ్రేమించెను. వివాహ మాడి మఱివచ్చునఁట, నగరమునకుఁ బద్మిని యన నెవ రనుకొనుచుంటివి! దేవలోకమునుండి దిగివచ్చిన యప్సరస కాదు. ఒకపేదవానికడగొట్టు కూతురు. వయసున విజయునకును గూతువలెనే దోఁచుచుండునఁట! ఎవరు చెప్పి రందువా—మఱి మావారు చూచి వచ్చిరఁట కన్నులార.

రఁ:—కమలాకాంతుఁ డీనడుమ కొలువునకు వచ్చుట లే దేమి?

వ:—(స్వగతము) నామాట లీమె చెవులకు వినఁబడుట లేదా యేమి? [ప్రకాశము] ఆయనకు దేహమున నేమో స్థిమితము లేకుండ నున్నది. రాత్రి యనక పగ లనక వానికొఱకు దీక్షగ వెతకి వచ్చినప్పటినుండియు నటులనే యేదో యొకబడలిక—తుద కాపిల్లపుణ్యమా యని మణిహారము పుచ్చుకొని ప్రియుని కందఁజేయుట కంగీకరించినది కాని లేనిచో నింక నెంతచేసి యుండెడిదో!

రం:—పాపము—చాలశ్రమపడిరి! నేఁడు యెండ తీక్ష ణము మిక్కిలి యెక్కువగ నున్నటు లున్నది. చల్లగఁ గూర్చున్న దానను నాకె శిర ముడికిపోవుచున్నది. ఈమండువేసవిని మీదేశ ములో జబ్బుగా నున్నవారి కెటులుండును? నీవు కూడ యిటు వచ్చితివి?

వ:—లేదు. పోయివచ్చెద.

అని రాణికడ సెలవు పుచ్చుకొని తిరిగి వెడలుచుండగా వసుమతి మోము ఓడిపోయినదానివలె వెలవెల బోవుచుండెను. రంజని మోము పందెము నెగ్గినటులఁ గాంత్యతిశయములోఁ బ్రకాశించు

చుండెను. ఆమె నేత్రాంచలములనుండి రాజదర్పము ప్రసరించు చుండెను. వివిధసుగంధసుందరపుష్పమాలాలంకృతం బగు కేశపాశ మల్లలనాడఁ తల వంకించుచు "గ్రుడ్డు వచ్చి పిల్లను భ్రమింపజేయు నఁట!" అని తలపోయుచుండెను.

ఇంతలో రాజసింహునితల్లి దుర్గాంబయతివేగముగఁ బ్రవేశించి—

దు:—అమ్మా! రంజనీ? ఇంకను విజయసింహుఁడు రాలే దేమమ్మా! ఎప్పుడు వచ్చునో నీ కేమైనఁ దెలిసినదా? యవనులు గూఢమార్గముల దేశమునఁ బ్రవేసించుచుండిరఁట. ఇప్పు డేమి పెండ్లియా—పేరంటమా—ఇంత యత్యవసరసమయంబునఁ బోయి క్షత్రియుఁడు వనవిహారములు చేయుచుండునా? విజయసింహుఁ డట్టి త్రోవలఁ బోవువాఁడును గాడు. ఏమనుకొనుటకుఁ దెలియకున్నది.

రం:—అవ్వగారు? అయ్యో! మీ రింకను వినలేదా—మన విజయసింహుఁడు పద్మిని యనునొక చక్కని రాచకన్యకను వలచి వివాహ మాడ నున్నాఁడు. అందఱకును తెలిసినదే—మీ రింకను మా టుద్రోవనె యున్నటు లున్నది. వానికి మొన్న కురురంగమున బల మగుగాయము తగిలినదఁట—ఒకయోగి గుహయందు చికిత్స జరుగుచున్న దఁట—బహుశః పద్మినియు నచ్చనే యుండి ప్రియున కుపచారములు చేయుచుండును. కాని వాని కింకను నీయవననమరసన్నాహమునుగూర్చి తెలిసి యుండకపోవచ్చును. మొన్ననే మహారాజుగారు వానికి వార్త నంపిరి. ఈసరికి వచ్చుచునే యుండును. ఇంతకును విజయుఁ డదృష్టవంతుఁడు. మొన్నమహారాజుగా రీసంగతియే పలుమాఱు చెప్పుచు నెంతయో యానందించిరి. రంజని యిటుచెప్పుచుండగా దుర్గాంబమోము మించుక చిన్నబోయి నవ్వలిదిక్కు తిరిగినది.

దు:—నీవు గొప్పయౌదార్యవతివి!

రం:—అవ్వగారు! నేచిన్నదానను. తముఁబోలుపెద్దలకడ నేర్చుకొనవలసినదానను.

దు:—దేవి! అట్లనఁబోకు వయసునం దేమున్నది? యవనసామ్రాటుకూఁతువు. సామంతదేశమునుండి బందీకృతుఁడై వచ్చినయొక యార్యునియందలి గుణమునే ప్రధానముగ గణించి యన్యవిషయఁబుల సరకుఁగొనక వానివరించి వివాహ మాడితివి. అట్టి విచక్షణత, పాలును నీరును రాజహంసవలె విడదీసి పాలనే గ్రోల గలనేర్పు స్వభావము, కొంగలకు గాని చిలుకలకు గాని కలుగునా?

రం:—అట్టిసంఘటనములు విధినిర్ణీతము లనిమీరుమాత్ర మెఱుఁగరా—వాత్సల్యాతిశయఁబున నూఱక యని యెదరుగాని.

దు:—దేవి! నేపోయి వచ్చెదను. సల్లాపముల కిదిసమయము కాదుగద!

రం:—నిజమె—అవ్వగారు దయమాత్ర ముంచవలెను.

దుర్గాంబమోమునఁ జాయినగవు తొలుకాడుచున్నటుల నున్నదే గాని నిజముగా నామెహృదయమునం దట్టియానంద మున్నటులఁ దోఁచదు. సంకల్పించుకొనిన కార్యము కొనసాఁగలేదుకదా యని యామె తలపోసికొనుచు ప్రౌఢ గావున నాభావము పై కనఁబడనీయ కుండ సాధ్య మగుప్రయత్న మెల్లఁ జేయుచు రంజని కురులఁ జక్కఁజేయుచు "ఎంతమాట" యని ప్రత్యుత్తర మిచ్చి వెడలిపోయెను.

రంజ:—ఎంతటినేర్పరి! ప్రగల్భ! ముసలినక్క........ కాని మానవుల కితరులకష్టములఁ జూచి యానందించవలె నన్న కోరిక యెంతక్రూరమైనది! క్రూరమే కాదు నీచమైనది! కాని యట్టియభిలాష సహజము కావలయు. నిన్న నిందిర! మొన్న శ్యామల! ఏమిది! అందఱకు నిదియొకవేడుకవలె నున్నది......

అహా! దైవమా! న న్నింతచులకన చేసితివి.—వీర లందఱు కిరం జనిని వినోదస్థానముగ పరిహాసనీయముగఁ జేసితివా! కటకటా! దైవమును దూఱి యేమి ప్రయోజనము!—నన్నే నిందించుకొన వలయు ఆమాయగానివలలో న న్నెవ్వరైనఁ బడు మని సలహా నిచ్చిరా? ఇందిర గాని, వసుమతి గాని న న్నిరెండునాలుకలవాని బంధమునఁ జిక్కుమని హెచ్చరించిరా? వారును పాపము నిర్దో షులె. విజయా! ద్రోహీ! మాఱు పల్కవేమి? ముచ్చా! పద్మిని వేసినహారము కంఠమునకు. బిగువైనదా? హా! హా! దుస్సహము! దుస్సహము!

రంజ:—కటకటా! నే నిటులరాణి నేల నైతినోగదా? అట్లు నుకొన నేల? పగదీర్చుకొనుటకు నా రాణీత్వమె మిక్కిలి యుపకరిం పఁగలదు......

ప్రభాకరుఁడు మందిరమునఁ బ్రవేశించినను, రంజని నిర్లక్ష్యముగ బరధ్యానముతోఁ జూచుచుండెను. ప్రభాకరుఁ డామెను సమీపించి, “ప్రియసీ! ఆమధురగానము గ్రోలుచుంటివా? గాయకిని సామీప్య మునకే రప్పింపరాదా?

రంజ:— సంగీతమునకు దూరశ్రవణమె మేలుగదా యని.

ప్రభు:—ఏమి యీపాడుచున్నది!...కంఠ మెంత శ్రావ్యముగ నున్నది. గానము మిక్కిలి మధురమై—హృదయాహ్లాదకరమై మ నోక్లేశముల నెల్ల నపనయింప నమృతవాహినియై యొప్పుచుండును గదా? కలకాలము మన మీగానలహరిలోఁ దేలియాడుచు, ప్రేమ నౌకయందాసీనులమై యానందవనములవిహరించుచు......కాని, దేవీ! రాజుల కట్టియదృష్టముబ్బదుగద! మేదరవాఁడు, నిప్పులు చెర గుచున్నయెండు వేసవిలో నేటియొడ్డున బెద్దమఱ్ఱినీడను, దడక లల్లుచు నూడలకానుకొని యెంత సౌఖ్యముగ, నిర్విచారముగఁ బదుకొనుచుం

డను! సంసారికిఁ దనసంసార మొకటియే కాని దేశమందలి సంసారములబాధ్యత నెల్లఁ దనదిగా భావించి రాజు రాజ్య మేలవలయు—ఎంతభారము !

రంజ:—(స్వగతమున) నాకునునీ రాణీత్వము భారముగనే తోఁచుచున్నది (ప్రకాశముగా) ఆర్యపుత్రా! మన మాభార మొకసారి వహింప సమకట్టినపుడు, తుదివఱకు నిర్వహించియే తీరవలయు.

ప్రభా—అర్ధాంగీ! ఈవఱకును నీవస్వస్థతవై యుంటయు—మనవిజయుఁడును జెంతలేకపోవుటయు,—నేను రెండు రెక్కలూడిన పక్షివలె యేమో, నిస్సహాయునివలె నుంటిని. ఇప్పుడే నీతండ్రియు మనయార్యావర్తముపైఁ గత్తిగట్టి, దాడివచ్చుచుండెను. ఇదివఱలో మనప్రజలు పరరాజాక్రమణమునఁ గుందిగి, క్రుంగి, యిప్పు డిపుడే స్వేచ్ఛా వాయువుల పీల్చికొని యించుక సేదఁదేరి నేఁడొకజాతివారయి తలయెత్తికొన మొదలిడుచుండిరి. ఇంతలో తిరిగి యుద్ధము—రక్తపాతము—జనక్షయము—సస్యశూన్యత—క్షామము—కట్టెదుట ఘోరాకృతుల నిల్చి తాండవ మాడుచున్నవి."

ఇట్లు చెప్పుచుఁ బ్రభాకరుఁడు రంజనిచేతులఁ దనచేతులఁ బట్టుకొని "అందును ముఖ్యముగ మామగారితో—నీతండ్రితోఁ గత్తికలుపుట నా కెంతమాత్రము సంభావ్యముగఁ గన్పట్టుటలేదు. రాయబారిచే నీ వంపినయుత్తరము—నావినయపూర్వకసందేశము వారిని మనయెడలఁ బ్రసన్నులచేయు ననియే తలఁచి యుంటిని. కాని యిప్పు డేమిచేయుటకును దోఁచకున్నది.

రంజ:—సామంతులకు రాణుల వెంటఁ గొనిరమ్మని యాజ్ఞాపించలేదా ?

ప్రభా:—వ్రాసితిని. కొందఱింతకు మున్నే వచ్చియుండిరి. తక్కినవారును వచ్చుచున్నటుల వార్త లరుదెంచినవి.

రంజ:—వానికిఁ గూడ వార్తనంపలేదా?

ప్రభా:—విజయునకు సుమంతునిచే వార్త నంపితినని. కాని యుద్ధమే నిశ్చయమా? వేఱుసాధనము లేదా? ఆవిధము లెవ్వియుఁ బ్రయోజనకారులు కాఁజాలవా యని తలపోయుచుంటిని.

రంజ:—సామంత రాజులయందు రణకౌతూహలము నన్న గించినదా?

ప్రభా:—లేదు.

రంజ:—అయినచో యుద్ధమునకు వెనుదీయకుఁడు.

ప్రభా:—అప్తులతోడ పోరు—

రంజ:—దండెత్తివచ్చినవా రాప్తు లెట్లగుదురు? అట్టివానితో రాయబారములు సలుపఁబూనిన మనము జంకితి మని తలప రా? అది భరతవర్షమునకుఁ గళంకమై నిలువదా?

ప్రభా:—కలసి యోజింపఁదగినవాఁడు విజయసింహుఁ డింకను రాఁడాయె—

రంజ:—నాయిష్టము యుద్ధము. మన మింక సన్నిద్ధులమై యుంటిమేని, కాలహరణము కొఱకు గొన్ని రాయబారముల నంపవచ్చును. నే నొకజాబు— కావలె నన్న—వ్రాసి పంపెదను మీరును దగురాయబారులఁగూర్చి మన దేశ గౌరవమునకు భంగములేనిరీతిని గొంతవాదప్రతివాదములు సలుపవచ్చును.

ప్రభా:—దండము తేనికి కట్టకడపటిసాధనము. బంధుజనులతోటి విరోధము శ్రేయోదాయకము గాదు. సామమునవె వ్యవహరించి కార్యము సానుకూలము చేసికొనుట నేను శుభప్రద మని నాయంతరాత్మకు తట్టుచున్నది. కావున నవశ్యము తొలుత రాయబారమునె నడుపవలయు—నీజాబు వ్రాయుము సవినయంబుగ— సస్నేహంబుగ ఆత్మగౌరమునకు భంగములేకుండఁగఁ గూఁతురు తం

డ్రి కెట్లుల వ్రాయ నగునో యట్లుల వ్రాయుము. నేనును సచివుల, సామంతుల రావించి కర్తవ్యము నిర్ణయించెద నని చెప్పి వెడలి పోవుచు "అర్ధాంగము దోషపంకిలమా? పాపభూయిష్ఠమా?.... .. భ్రాంతి! వట్టిభ్రాంతి!" యను కొనుచుండెను.

ప్రభాకరుఁ డరిగినవెంటనే రంజని యిటుతిరిగి "జాబు నంపెదను దట్టించినయగాదులోనికి యగ్నికణము నంపెదను! నాతండ్రిచెవులఁ బ్రభాకరునిపాపవాక్యములు చొరకుండఁ జేసెదను. తేపు పడనున్న పిడుగును నేఁడే యాకర్షించెదను. విజయుఁ డీనాపదు గందుకొనఁజా లఁడు. కావున వీరధర్మము మఱచి, యువతీలోలుఁడై కులుకుచుండె నని పరాభవింపఁబడును——నన్నుఁ బరిభవించినవానికి నేపరాభవము కలుగఁజేసిన దోష మేమి? అనితలపోయుచుండెను.

రాధాకృష్ణాసంవాదముపాట పూర్తి యైనది. చండభాస్కరుఁడు శాంతకిరణుఁడై పశ్చిమదిశను సౌమ్యవదనముతోఁ బొడకట్టుచుం డెను. భూతలమున యమున రక్తవర్ణయై ప్రవహించుచున్నది. చల్ల నిగాలి మెల్లగా వీవఁదొడఁగినది. లోక మంతయు నొక్కనిట్టూర్పు విడిచి, సుఖంబు నొందుచుండెను.

౨౪

హిమవత్పర్వతప్రాంతమున యవనశిబిరంబులో నలకసుందరుఁడును నంతియోకుఁడును గలసి మంత్రాంగము చేయుచుండిరి.

అల:——ఈమూఱు నిశ్చయముగ దేశము వశ మగునా?

అంతి:——తప్పక కాఁగలదు——ఏమందురా, యవననాగరిక తావిభవ మార్యావర్తమును యీమాఱు పూర్ణముగ నాకర్షింపఁ

గలిగినది. తదాదర్శమునకు సాదృశ్యముగ నేఁడు దేవరపుత్రిక యా ర్యావర్తమున నివసించుచు నార్యసతీమణులతో స్నేహ మొనర్చు చు వారల కెల్ల నలత్యముగ నేనాఁ డుండెనో యానాఁడె యార్య జాతి మనవశమైన దని నానిశ్చయము—

అల:—నిజము. ఇంతవఱకు మనము పంపినప్రతినిధులలోను పాలకులలో నెవరును వారిప్రేమకు మెప్పునకు ననుకరణమునకుఁ బాత్రులు కాఁజాలక పోయిరి. ఇప్పుడు మాతనూజ యాకొఱఁతఁ దీర్చినది—ఈయుపకారము మనకుఁ బ్రభాకరుఁడు చేసె నందువా? దైవము సమకూర్చె నందువా?

అంతి:—కమలాకాంతుఁడు రంజనిని బడయఁగోరి ప్రభాక రునిజంప యత్నించి, వారల కిరువురకు నతివేగముగ వివాహము సమకూర్చెను.

అల:—వానిమాత్రము బ్రదుకనీయ రాదు. ఆచండాలుని తల బల్లెమునకు గ్రుచ్చి, నామ్రోలఁ బెట్టవలయు. మన కేమని కబురు చేసెను? మనగౌరవాగౌరవముల నెఱింగినవాఁ డందుండె ననగా—వాని లేకుండఁ జేసిననే గాని నాహృదయమునకు శాంతి కలుగదు.

అంతి:—నేటికి వారివిజయసింహుఁ డెందుండెనో తెలియనే లే దఁట—మన మిప్పుడే పోయి ముట్టడించిన నొకవేళ కమలుఁడె నాయకత్వము వహించునేమో! వానిప్రతిష్ఠ మనమెఱుఁగనిదికాదు కావున జయము ధృవము. జాగుచేసిన విజయసింహునకు వార్త తెలిసి, వచ్చి చేరికొనఁగలఁడు. అప్పుడు జయము కష్టసాధ్య మగు నేమో యని తలఁచెదను.

అల:—నీవు చెప్పినదానియందు సత్యము లేకపోలేదు. కా ని నాకు ప్రభాకరునిగూర్చి తలఁచినప్పు డెల్ల నొకవిధ మగుగౌరవ

ము కలుగుచుండును. మిత్రిత్వంబునఁ గాని శత్రుత్వంబునఁగాని వానియౌదార్యము యెదుటివానిని గూడ నౌదార్యము వహింప బలవంతపెట్టును. దొంగవలె నట్టిమహావీరుని దేశములోఁ జొరఁబడుట మాకును గౌరవము కాఁజాలదు. కావున నుచితరీతిని మారాక నెఱింగించి పిదప బాహాటముగ దాడి వెడలుట పౌరుషము. అది యుభయులకు సర్వగౌరవము—— మఱియొకవిశేషము. మారంజనికి మాతో నిజముగ యుద్ధము సేయుట కిష్ట ముండనేరదు. ఆపెమూలమునఁ బ్రియునిహృదయముకూడ మాఱి యెట్లో యొకవిధముగ మనతో సంధి చేసికొనుటకే యాతఁ డిచ్ఛగించవచ్చును. కావున ముందుగ గయ్యమునఁ గాలుదువ్వుచు దొంగపోటుగఁ బోయి పడనేల?

అంతి:——అటులనే చేయవచ్చును. కాలహరణము శత్రువునకే గాక మనకును గొంతప్రయోజన మున్నది. గుప్తమార్గములనింకను గొంతపని చేయవచ్చును. సామంతులగూడ నూపిచూడవచ్చును.

ఇట్లనుచుండఁగనే ద్వారపాలకుఁ డొకఁడు ప్రవేశించి "దేవా! అర్యుఁ డొకఁడు రంజనీదేవిగారికడనుండి వచ్చితి నని చెప్పుచున్నాఁడు. ఏమిసెలవు?"

అల:——తత్క్షణమే ప్రవేశపెట్టుము.

ద్వార:——చిత్త'మని పోయెను.

అల:——చూచితివా?— మాటలోనే సంధిరాయబారము నడిపించుటకు ముందుగ మనయభిప్రాయ మెట్టిదో కనుగొనఁగోరి రహస్యముగ వీనిని మనకడ కంపి యుండవచ్చును— కాని మనము దాడియత్నములలో నున్నటుల వారికిని దెలిసినది కాఁబోలు.

అంతి:—తెలిసినటులనే తోఁచుచున్నది. కాని యెటుల తెలిసినదో, దోఁచకున్నది.

ఆర్యరాయబారి ద్వారపాలకుఁడు దారిచూపుచుండగ రాజసభాంతరమునఁ బ్రవేశించెను. ద్వారపాలకుఁడు రాయబారికన్నులగంతలు విప్పి,అలకసుందరసార్వభౌముని జూపించి తాను వెడలిపోయెను. రాయబారి యవనసార్వభౌమునకును, సేవానికిని, యుచితరీతిప్రణామము లర్పించి, తనకుఁ జూపఁబడినయాసనమునందుఁ గూర్చుండెను. ఇంతలో సచివసామంతాదులు ప్రవేశించి, సార్వభౌమునకు వంగి నమస్కృతులు సలిపి, తమతమయుర్హాసనముల నలంకరించుచు, వచ్చినయార్యునివంక రెప్పవేయకఁ జూచుచుండిరి.

అల:—ఈరాయబారి యార్యావర్తసామ్రాజ్ఞి కడనుండి యేమోసందేశముఁ గొనివచ్చె నఁట! మన మెల్లసావకాశముగ విని దానిసారాంశము గ్రహింప నగును.

అందఱును దదంగీకారము వినయపూర్వకముగ సూచించిరి.

అంతి:—రాయబారీ! సార్వభౌములు ప్రియతనయవాక్యముల నీముఖమున వినఁగోరుచుండిరి. వారి కిట్టిపరిపన్నత కలుగుట నీయదృష్టము. కావునఁ దత్సందేశమును బొందికగ నామూలాగ్రముగఁ గాలయాపన చేయక వినిపింపవలయు.

రాయ:—(స్వగతము) కటకటా! ఇట్టివేళ నేసామవచనములను నుడువ నాజ్ఞాపింపఁబడనుగదా! (ప్రకాశముగ) దేవరకుమారీరత్నము, మామహారాణి నన్ను రావించి, "రాయబారీ, నీవు మాతండ్రిగారికడ కరగి,—అనగా నీవు యవనదేశమునకుఁ బోనక్కఱలేదు.—వారే చల్లచల్లగా, నీవంక యావంక పెట్టి, మనసరిహద్దులలో హిమవత్పర్వతప్రాంతమున వాయవ్యమునం దేమూలనో, పొంచి యుందురు.—కలయఁ జూడుము."

సామం:—అరే! ఏమిరా కావరము!

రాయ;—దేవా! క్షమింపవలయు—నేపాఠమును వప్పగించుచుంటిని. అర్థము నాకుఁ దెలియదు.

అంతి:—కానిమ్ము. నీవు సేవకుఁడవు—నిను జెప్పుమనిన మాటలుచెప్పు మనినటులనే చెప్పుము—అప్రయోజకుఁ డగుశత్రువు నిందావాక్యమూలముననె పరిదిద్దుకొనుచుండునుగాన, వాని కాసంతుష్టి యైన లేకుండఁ జేయనేల?

రాయ:—మీరుచెప్పినమాటయే యెల్లెడల యథార్థము.

అల:—వాగ్వాదములతో నేమిపని? మాతనయ నీచే నేమని కబురు పంపినది?

రాయ:—మాతండ్రిగారికడ కరిగి నాపేరు చెప్పి నమస్కరింపు మనెను.

అల:—పిదప

రాయ:—"నన్నేమని యాశీర్వదించునో కనుగొను" మనెను. అందుఱను సార్వభౌముని మోముపైఁ జూడ్కుల నిల్పిరి.

అల:—"చిరంజీవి" యని యాశీర్వదించితి నని చెప్పుము.

రాయ:—అటు లయినచో నాకుక్షి నింపుటకు మార్యావర్తమున సస్యసమృద్ధి కలుగును గావున బెంగలే దని చెప్పు మనియె.

నచి:—దీర్ఘసుమంగలీ భవ యని దీవించిన?

రాయ:—నాప్రాణనాథుఁడు ప్రాణములతో నుండగ స్వదేశ మన్యాక్రాంతము కానీయఁడు. కావున వచ్చినదారిని వేగమె మరలి పొమ్మని నుడువుము." అని యాజ్ఞాపించెను.

అంతి:—ఏమి! యీసడింపు!

నచి:—యేమి! యీచాతుర్యము!

అల:—తరువాత? మా కేమియుఁ గమ్మ వ్రాసి పంపలేదా!

రాయ:—తొలుదొల్త ననురావించునరికే, మహారాణిగారు రక్తవర్ణాక్షరములతో జ్వాలాగ్నివలెఁ బ్రజ్వలించు చుండినలేఖ నొకదానిని గూర్చియే యుండిరి. కాని పిదప యించుక యోజించి, "వలదు—ఉత్తరమును వారు చించివేయుదురు.—నీవు నోటిమాటగనే మానందేశమును గొనిపోయి సరళముగ వినిపించి రమ్ము. నీకు శుభ మగుఁగాక." అని నన్ను హెచ్చరించి పంపి యుండిరి.

అంతి:—ఏదీ! ఆసందేశమును సరళముగ వినిపింపుము. సార్వభౌములు పేరోలగమున నాలకింపఁగలరు.

రాయ:—"ప్రియజనకా! నీ కీచోరవృత్తి నభ్యసింప మన నయ్యోనేమి? దొంగవలె వచ్చితివి కాని పిల్లివలె సద్దుచేయక నడుగు నడుగులిడు టింకను జేతకా దాయె. నీయలుకు డప్పుడే యార్యావర్తము నంతమేల్కొల్పినది—బయటపడి కదనరంగమున చచ్చుటకు వెఱచి, యింకను వారికొఱ కని వీరికొఱ కని, రాయబారమని, మఱొక టని, యేదోవంకఁ బెట్టుకొని నాడుదానివలె—కాదు. స్త్రీకి సాహస మున్నది—అంతకంటెను దక్కువగ మూలదూఱి. నక్కి డాగి కూర్చుండ వచ్చినవాఁడవు రానేవచ్చితివి. కావున నల్లుని యొకమాఱు, సందర్శించి, వానివిందు గుడిచి మఱి పొమ్మని నాప్రార్థన—నీరాక నూహించియే నూతనరసము. వీర రసము—ఆర్యావర్తమున నీ వీనఱకు చవిచూడనినూతనపాకము—సిద్ధము చేయించి యుండిరి.—కాలయాపన మేల?—వేగ తరలి రమ్ము. తా నెట్టివాఁడైనను నెదుటివారిగౌరవప్రపత్తులనైన నెఱిఁగి తదనుగుణ్యముగ మసలుకొనఁ బ్రయత్నింపవలయు, కావున నీకనైనను వక్రగతుల విడిచి, పౌరుషము గలదేని సర్దారులను సైనికులను మంచులో నిలువబెట్టి వేధింపక వేగమె యింటికి మరలుము అని వచింప నీసేవకుని నాజ్ఞాపించెను.

అంతి:—ప్రభూ! యేమియాజ్ఞ! ఎట్టికారు లజవు మన్నను బోగా దనక విచక్షణలేక తగుదు నని వచ్చినవీని నేమిచేయవలయు.

సర్దా:—వీనినే మొదటిబానిసగా మనమేల గ్రహింపరాదు

అల:—వంటయింటికుందే లి దెందుపోగలను? యిప్పుడు విడిచిపుచ్చినను? కావున రాయబారీ! తిరిగి మనము ఆర్యావర్తము ననే యచిరకాలమునఁ గలసికొనఁగలము. ఇప్పటికి నీవు స్వేచ్ఛగఁ బోయి మీమహారాణితో నలకసుందరసార్వభౌమునివచనములుగా నిట్లుచెప్పుము. "ప్రియతనయా! నేటికినీవు నాపుత్రిక వైనందులకు, మనయిరువురి జన్మములు సార్థక మైనవి. పౌరుషమునే గనబఱచెద నీహితము ననుసరించెద. యవనుఁ డార్యులగౌరవప్రపత్తులఁ దెలిసి కొనఁ జాలక పోయె నన్నమాట రానీయను. నీప్రియునకు ధైర్యము చెప్పి సిద్ధముగ నుండు మనుము. వేఱుమాట లి కననవసరము" అని

రాయ:—మహాప్రసాదము.

అంతి:—రాయబారీ! మీసార్థకనామధేయుఁ డగువిజయసింహునితో, యవనవీరుఁ డగుయాంటిగోనసు యనువాఁ డొకడుకల డఁట! వాని నెప్పుడైనజూచితిరా? లేనిచో వాఁడు తమతోఁగత్తికలుప నుత్సహించుచుండె నని చెప్పుము.

అల:—నీ విఁక స్వేచ్ఛగ నిరపాయముగ వచ్చినదారిని బోవచ్చును. రాయబారి కృతజ్ఞతాసూచకముగ నమస్కరించెను. సిపాయిలు వచ్చి రాయబారికన్నులకు గంతలు గట్టి వెలుపలికిఁ దీసికొని పోయిరి.

అల:—వీఁడు మిక్కిలి గడుసు. మాట తేలఁడు. అనుభవశాలివలెఁ దోఁచును.

అంతి:—నిజము. విజయసింహునిగూర్చి ప్రసంగించినప్పుడూర నుండె ననక, లేఁ డనక మిన్నకుండెను.

సచి:—అది వానిసత్యవాగ్నియమమును గాపాడును గాఁబో లు! పిదప కర్తవ్యాంశమును గూర్చి విశేషము చర్చ యవసరము లేకుండగనే వెంటనే రణభేరి మ్రోగించి యార్యావర్తముపై నడచుటకు నిశ్చయింపఁబడినది. తదనుగుణ్యముగ నాజ్ఞలు యవనస్కంధావారము నల్గడల నలయురీతులఁ బ్రకటింపఁబడెను.

ఇంతలో ద్వారపాలకుఁడు ప్రవేశించి ప్రభాకరునియొద్దనుండి రాయబారము వచ్చెనని తెలిపెను.

అల:—ఆప్రభాకరుఁడు స్వయముగ మాసన్నిధికి వచ్చిన నేమో యాలోచించెదముగాని వానిరాయబారముల గైకొనుట కీసమయమున మాకుఁ దీరికలేదు. యుద్ధరంగముననేగాని మే మార్యునకు దర్శన మీయఁజాల మని చెప్పుము" అని యంతియోకుని కాజ్ఞాపించెను. అంతియోకుఁడు తదనుగుణ్యముగ వార్తనంపుచు, యుద్ధసమయముగావున రాయబారుల మఱియెవ్వరిని విడువ రా దని శాసించెను. ద్వారపాలకుఁడు వెడలి యావార్తను మఱింత తీవ్రముగ నెఱింగింప విఫలమనోరథు లగు రాయబారులు తోడనే బందీకృతు లైరి.

ముంచెత్తిపైఁ గొనువచ్చుతుపానువలె యవనసైన్యము ప్రచండవేగమున హిమవత్పర్వతమార్గములనుండి పాంచాలముమీఁదగ వచ్చుచుండెను.

౨౫

విశ్వాసపాత్రుఁడును రాజభక్తుఁడు నగుసుమంతుఁడు ప్రభు విచ్చిన యుత్తరము విజయసింహుని కందఁజేయుటకై యశ్వారూఢుఁడై వనమధ్యమునుండి మిక్కిలి వేగముగఁ బోవుచుండెను. యవనచారుఁ

పోకడు వానివెన్నంటియె వచ్చుచుండెను. కొంతకాలమువఱకు సుమంతునకు వానిజాడయే తెలియలేదు. కాని యొకసారి వెనుకకుఁ దిరిగి చూచి "అయ్యా, మీ రెవరు?" యని యడిగెను.

యువ:—"మనుష్యుఁడను." అని చెప్పుచు సుమంతునికుడి వైపునకుఁ దగ్గఱఁ జేరెను. ఇరువురిగుఱ్ఱములును నొండొంటిస్నేహ మంగీకరించినటుల జోడుగఁగలిసి వేగముగఁ బోవుచుండెను.

సుమం:—అదియేనా తగుసమాధానము?

యువ:—మీకు మిత్రుఁడను.

సుమం:—తమపేరు?—మన మిదివఱకుఁ గలసికొంటిమా?

గుఱ్ఱమును చబుకుతోఁ గొట్టుచుండెను. పక్షివలె భూమి నంటకయే గుఱ్ఱ మెగిరిపోవుచుండెను.

యువ:—(తనగుఱ్ఱమునుగూడ మోది సుమంతుని డాయుచు) అంతవేగముగ స్వారిపోవునాఁటికి స్థల మేదియో జల మేదియో తెలిసిన, మిత్రుఁ డెవరో శత్రుఁ డెవరో తెలియ గలము. కాని వాని కారెండును గూడఁ దెలియవు. ఒక్కచో నాగి నెమ్మదిగ మాటలాడుకొనుచుఁ గలిసి పోరాదా? ఈయడవిదారులు మిక్కిలి యపాయకరముగ నుండును. అందును శత్రుభయము గలయీదినములలో—

సుమం:—నాకు నావకాశ మెక్కడ? సార్వభౌముని కార్యమున నియమితుఁడనై యుంటిని. అపాయములు, మన్ము, చక్రవర్తిసేవకులను జేర నేరవు."

సుమంతునియశ్వవేగము మందగించుచున్నది. అదిగు ర్రంపకయే.

సుమం:—కాని మీసంగతి యేమియుఁ దెలుపరైరి. ఇక్కెందు బోవుచుండిరి?

యువ:—మన మిరుపుర మొకచోటికే బోవుచుంటిమి.

సుమంతుఁడు తటాలునఁ దనగుఱ్ఱమును నిలిపి యువకుని బరిశీ

లించి చూచుచు, "అయ్యా! మీ రెవ్వరో నాకు బోధపడుట లేదు. నేను మఱచి యుండవచ్చును. క్షమింపుఁడు. కాని మీ రెవ్వరో, యెందుండి యెందుబోవుచున్నారో ముందు సెల వీయ వలయును."

యవ:—(నవ్వుచు) లేనిచో

సుమం:—నావెంట రాఁజనదు.

యవ:—(నవ్వుచు) వచ్చిన

సుమంతుఁడు రానీయ నని యొరనుండి కత్తిఁ దూసెను.

యవ:—ఆర్యా? నేను యవనుఁడను—గూఢచారిని—మీ గుట్టు తెలియ మీవెన్నంటి వచ్చుచున్నా నని జెప్పినగాని మీ యనుమానపూరితం బగుమనమునకు శాంతికలుగనేరదు. అప్పుడు గాని నిస్సంశయముగ నాకంఠము ద్రుంపఁజాలరు. నాతోడియార్యునకు నన్నంతలోఁ జంపవలె నని తోఁచినప్పుడు నేను వానికి వేఱుచెప్పి కా దననేల? మనయార్యధర్మ మంతయు నింతకు వచ్చినది. మనుజుఁ డెదుటివానిగూడఁ దనుబోలువానిగనే చూచుకొనుచుండు నఁట!— కా దననేల? మిత్రమా! నీరాచకార్యమునకు నన్ను వధించుట యవసరమేని వెంటనే యాపనిఁ జేసి రాజకార్యమును జక్కబెట్టుము. కాలయాపన మేల? ఎట్లైనను మనప్రభువున కీ కష్టకాలము దాఁటవలయు ననియేగద మన మందఱము శ్రమపడుచున్నది?

సుమంతుఁ డావాక్యములు విని మిక్కిలి చిన్నబుచ్చుకొని యేమి చేయుటకును దోఁచక నొఱనుండి తీసినకత్తి చేతియందు వ్రేలాడుచుండ గుఱ్ఱమును ముందునకు నడపించి పయనము సాగించుచుండెను. యవనగూఢచారియుఁ దొలివిజయమునకు లోలోన మిక్కిలి సంతసించుచు సుమంతునిఁ జేరవచ్చి "నామీఁదకోపమా" యని యడిగెను.

సుమం:—కోపమున కవసర మేమున్నది ?

యువ:—నా పేరు, నివాసము, గమ్యస్థానముఁ జెప్పనైతిని. మాయది నేపాళము విజయసింహుఁడు మా పెదనాన్నగారిమనుమఁడు— కూఁతురుకొడుకు నేను వానిజాడ నరయుటకే బయలుదేఱితిని కావలసినవాఁడు, పైకివచ్చి పేరుతెచ్చికొనిన వానిపేరు చెప్పుకొనుటచే మాబోంట్లకుఁ బ్రదుకుఁ దెరువు కలుగుచుండును. నన్ను హరిశ్చంద్రుఁ డందురు. ఇప్పు డేమున్నది? అంతయుఁ జితికి పోయినది. మావంశ మంతయు నలనాటియవనయుద్ధములలోనే నశించి కొంత చెల్లాచెదరై వికావికలై కొంతవేరు లేకుండ పోయినది. తిరిగి నేటికి మావంశములో వీఁ డొకఁడు బయలుదేఱి పేరుప్రతిష్ఠలు నిలుపుచుండెను. మాటలాడ రేమి ? ఇంకను గోపమేనా ?

సుమం:—లేదు. కాని మీరు మిత్రులంటిరె. అ దెట్లు ?

యువ:—స్నేహము సప్తపదాధీనముకాదా ? మీతోనెంత దవ్వులనుండి వచ్చుచుంటినో మీ రెఱుంగరు. నేను హస్తినాపురమువచ్చి, సార్వభౌముని దర్శనము చేసికొని "మహరాజ ! ఏమి వాని గతి ? వానిజాడఁ దెలియక మిక్కిలి కుందుచుంటి" నని మొఱ్ఱపెట్టుకొంటిని. అప్పు డామహరాజు కనికరించి "నిజమే ! మీకే కాదు. మాకును వానినిగూర్చి వ్యాకులత కలుగుచున్నది. ఒక్కక్షణముకిందటనే వానియొద్దకు సుమంతుఁ డను వానిని బంపియుంటిని. పొమ్ము. వానిని గలిసికొనిన మీ రిరువురును మావిజయుని సందర్శింపఁగల" రని సెల విచ్చి పంపెను. అప్పటినుండియు మీవెన్వెంటనే వచ్చుచుంటిని. కాని కార్యాసక్తులైనమీరు నన్ను గుర్తింపకుండిరి.

సుమం:—సఖా ! హరిశ్చంద్రా ! మానవబుద్ధి యెంతటి భ్రమలం జిక్కునో చూచితివిగద. అజ్ఞానంబున నిన్ను నేవేఱుగాఁ

దలఁచితిని—ఆసంగతి మెల్ల నీవు తలపున నిలుపరా దని నాప్రార్థన. అప్పుడుకదా, నీవన్న మిత్రశబ్దము సార్థక మగును ?

యువ:—విజయసింహుఁ డిపు డెందున్నవాఁడు ?

సుమం:—ప్రతాపసింహునివనదుర్గమం దుండును.

యువ:—ఇక్కడి కెంతదూరము ?

సుమం:—చాలదూర మున్నది. నాకును సరిగఁ దెలియదు.

యువ:—అయిన మన మొక్కింత యాగి విశ్రాంతి తీసికొని పోదము.

సుమం:—అయ్యో! నేఁ డమవసనిశి. వెన్నెలయైన నుండదు. ఈగుడ్డివెలుగైన నుండఁగనె నాలుగుడాములమీఁద జేరుకొనవలయును.

యువ:—మీ రటులనే చెప్పుదురు. మీగుఱ్ఱమునకును, నాగుఱ్ఱమునకును, మీకును నాకును గలవ్యత్యాసముఁ జూడరైరి. నాయొడలు స్వారిచే సడలి కీలుకీలునకును నలుపు లెత్తుచున్నది. గుఱ్ఱము పదిబారల కొకమారు ముంగాళ్ళపై బోకరించుచున్నది. (గుఱ్ఱము నాపి) ఇఁక నొక్కయడుగైనను ముందుబడదు. రాత్రి చీఁకటి యయినదో వేకువనె లేచి క్షణములో నట యొకరి వ్రాలుదము. దాహము మిక్కుట మగుచున్నది.

సుమం:—అంతకాల మెటుల వ్యర్థపుచ్చగలము ? రాజకార్య మత్యవసర మైనది. ఒకయుత్తరము వానికి వాయువేగమునఁ బోయి యందఁజేయవలసి యున్నది. మనోవేగమునఁ బోవలసినది వీలైన—

యువ:—మీరు ముందరిగిన నా కీకాఱడవిలోఁ దోవ తెలియక నిటబఁడి యుండవలెను. ఏమిచేయుదము? మీవెంట నరి

గిన మీాఁదు వానికడఁ జేర్పుదు రని వచ్చుచుంటినికద! న న్నీనట్టడవి దిగవిడచి పోదురా?

సుమం:—(స్వగతము) ఇప్పు డేమిచేయుదును? విజయసింహుని కాపులలో నొకడు—చక్రవర్తిపంపున నావెంట వచ్చుచుండె—వీనిదిగవిడుచు టెట్లు? అర్ధరాత్రిమునవాఁడు మాత్రము బయలుదేరునా? (ప్రకాశముగ) లేదు. మన మిరువురము కలసియే పోదము. కార్యావసరమునుబట్టి తటపటాయించుకాని నాదేహముకూడ విశ్రాంతి గోరుచున్నది.

ఇరువురును గుఱ్ఱములు దిగి యొకవృక్షతలము జేరి దుస్తులను తీసి చెట్టుకొమ్మలకు వ్రేలాడగట్టి యమావాస్యచీఁకటిలో వనమధ్యమున జెట్టుక్రింద చట్రాతిపై గూర్చుని మాటలాడుకొనుచుండిరి. గుఱ్ఱములాచేరువుననే సకిలించుచు, కసవు మేయుచుండెను. చీఁకటి మేఁతకడ్డురాదుకద! అనంతకోటినక్షత్రములు నీలాకాశమున రంగురంగు పాదరసపుబుడ్డవలె, నిర్మలముగ బ్రకాశించుచుండెను. పర్ణాచ్ఛాదితం బగువృక్షతలంబున నక్షత్రకాంతి యేమియుఁ బ్రసరించుటలేదు. కాని మిణుగురుపురుగుల రెక్కలకాంతి స్థల వైశాల్యమునుమాత్రము సూచీమాత్రముగఁ బ్రకాశింపఁజేయుచుండెను. చుట్టును గీచురాలనిస్వన మసహ్యముగను నొక్కొకపుడు భయజనితంబుగను, వినవచ్చుచుండెను. అపుడపుడు దవ్వులనుండి యేదియో యొకక్రూరవన్యమృగ మఱచుచున్నటులఁ దోఁచుచున్నది. హరిశ్చంద్రుఁడు నేపాళములోఁ గొందఱ నేమేమిలాభములఁ జూపి యవనపక్షపాతులుగ మార్చుచుండిరో, యొకని కెంతధనమిచ్చెద ననిరో మఱియొకని కెట్టి దివ్యసౌందర్యప్రదర్శనము గావించి సమ్మోహితుని గావించిరో, మఱియొకనికి యవనసామ్రాజ్యము స్థాపింపఁబడినతరువాత నెట్టియున్నతపదవి నిత్తు మని వాగ్దా

నము చేసిరో చెప్పుచుండెను. ఆర్యులు కొందఱటుల యవనుని వశమైపోయి నందులకుఁ దఱుఁచు నిందించుచుండెను. కాని యొక్కొక్కమాఱు మానవుఁడెంతచెప్పినను మానవుఁడే కాని దివ్యుఁడు కాఁడుగద!" అని వారలపై సానుభూతి కనబఱ్చుచుండెను. సుమంతుఁడు "కటకటా! ఎట్టిదుర్దినములు వచ్చినవి. దేశమాత దురదృష్టము! ప్రభాకరసార్వభౌమా! నీ విప్పుడే సహస్రాక్షుడు లతో మెలఁకువఁ గలిగి నీసామ్రాజ్యమును జూచుకొనవలయు, లేనిచో దిరిగి యార్యావర్తమునకు దాస్యశృంఖలములు గలుగనున్నవి. ధ్రువము! హరిశ్చంద్రా! నీకంఠస్వరమునం దాలోహశృంఖలములనినాదము వినవచ్చుచున్నది!'' అని విచారించుచుండెను. తన్మూలమునయవనచారుఁడు తనబోధనలునిష్ఫలము లని తెలిసికొనుచుండెను.

ఇంతలోఁ బాపమూహరిశ్చంద్రునకదేమిపాపమోకాని, పామొకటివచ్చికాలిబొటనవ్రేలిపైఁ గాటువేసినదఁట! ఏమిబాధ! గిజగిజ తన్నుకొనుచుండెను. నోట నురగలు కాఱ్చుచుండెను. సుమంతుని కాబాధచూడశక్యము గాకుండెను. మిత్రుఁడు బాధచే రోదనము చేయుచుండగా తనకునిలువెల్లనీ రగుచుండెను. తోడనే లేచి తన పగిడీ యంగీసర్వము వానిపాదమునకుఁ గట్టిగచుట్టుచుండెను. హరిశ్చంద్రున కాబాధ తగ్గుటలేదు. వానికి నిలువెల్లవిష మెక్కుచున్నది. ఇఁకగార్యము లే దని నిశ్చయించి సుమంతుఁడు తనఖడ్గము తీసి "మిత్రమా, ఈపాదము నిక్కడకు నఱకనిమ్ము. ప్రాణములు నిలుచును. పాదము పోయిన నేమి? ఒం డుపాయము లేదు.

యవ:—కాదు—కాదు—తలనఱుకుము. అది సుఖము. అయ్యో! దాహము— దాహము. లేనిచో నఱుకు తల! నఱుకు! యమయాతన—దాహము.

సుమం:—కాదు నటుకనిమ్ము.

యువ:—హా! హా! ఎక్కినది పైకి గజ్జలు దాటినది. అయ్యో దాహము— దాహము—ప్రాణములు పోవుచున్నవి.

సుమం:—"కటకటా! ఈయడవిలో మరణమువ్రాసెనా? అవసానమున దిక్కులేనిపక్షివలె రాలిపోకుండనన్నువానికిఁ దోడు చూపెఁగాబోలు. దైవము! జల మెందున్నది! ఎటుతెత్తును? ఎందైన నున్నపోయి యావస్త్రముఁ దడపి తెచ్చి వీని కంఠమున పిండుదును." అనియనుకొనుచు "ప్రియమిత్రమా! జలము తెచ్చుటకు బోవుచుంటిని. క్షణములోవత్తు"నని చెప్పి చిమ్మచీఁకటిలోన తడువుకొనుచుబోవుచుండెను. ఎండుటాకులమర్మరధ్వనులు వాఁ డేదిక్కుగ బోవుచున్నదియు, నెంతదూరముందున్నది స్పష్టముగాఁ జెప్పుచుండెను. ఎండుటాకులచప్పుడు వినఁబడుట మానినంతనే హరిశ్చంద్రునిబాధయుఁ దగ్గినది. అతఁడు లేఁచి నిలువఁబడి సుమంతునియంగీజేబులో నున్నయుత్తరము దీసి, తనయంగీలోని యుత్తరము నాస్థానమున నుంచి తనగుఱ్ఱముకాలుఁ బొడిచి, గాయపఱచి, తాను తిరిగి బాధ నభినయించుచుండెను. ఇంతలో సుమంతుఁడు వచ్చి, తడిబట్ట హరిశ్చంద్రునిపెదవులపైఁ బిండ నాజలమును గ్రమక్రమముగఁ జప్పరించి, యొకగుటుక వేసి, యాఁగి తిరిగి రెండు మూఁడు గుటుకలువేసి తెప్పిరిల్లినటులఁ దటాలున లేఁచి కూర్చుండి "సుమంతా! కాదు హనుమంతా! సంజీవిని దెచ్చితివా? ఎక్కడ దొరకినది, యేది, యేది?" యని సుమంతునిచేత నున్నబట్ట లాగి పుచ్చుకొని వేయివిధములఁ దనయానందాద్భుతాదిరసముల నభినయించెను.

సుమం:—మన మదృష్టవంతులము! ఈచెంత నే ముండ్లడొంకలనడుమనుండి యొకసన్నని యేఱు పాఱుచున్నటుల వినరా, నటు

పోయి యీనీటిని దెచ్చితిని. ఇం దేమిమహిమ యున్నదో తెలియ రాదు.

యవ:—ఆపుణ్యభూములయందలి యోషధులమహాత్మ్య !

ఇంతలోఁ దూర్పుదిక్కున నరుణోదయ మగుచుండెను. మిత్రు లిరువురు పయనోన్ముఖు లగుచుండిరి. “ఈజలమును గొంతి మాావిజ యునికిం గొనిపోయిన వాఁడు తిరిగి చూచుచుండఁగ వజ్రకాయుఁ డగును.” అని చెప్పుచుఁ దనగుఱ్ఱముపై జీను, కళ్లెము సవరించుచుం డెను. సుమంతుఁడు గుఱ్ఱము నెక్కెను. హరిశ్చంద్రుఁడును గుఱ్ఱము నెక్కఁబోయి “యీాడిగలపడుచున్న దేమి ?” యని తనగుఱ్ఱమును దిరిగి పరిశీలించి “అయ్యో ముందరివైపు నెడమకాలు గాయమైనది”

సుమం:—హా! దైవమా !

యవ:—సఖా ! నీవు విచారింపవలదు. ఏమిచేయుదును. ప్రతాపసింహునిదుర్గము మూఁడుక్రోశములదూరము—అని చెప్పితివి కదా. దిశ, యీాప్రదిశయేనా?—ఇఁక నీ వాగఁజనదు. నిన్నాఁగ మనుట రాజద్రోహము—దేశద్రోహము. నేనే యీసూర్యుఁ డస్త మించులోపున నెటులనో మెల్లఁగ వచ్చి, చేరుకొందును. నీ వరుగుము.” అని సుమంతుని నెంతయో హెచ్చరించి పంపెను. సుమంతుఁడును స్నేహితుని విడిచిపో నిష్టము లేకపోయినను, నిదివఱకే చాలకాలహరణ మైనదిగదాయని హరిశ్చంద్రునకుఁ ద్రోవవలుసారులు చెప్పి, తూర్పుదిక్కుగా దవ్వుకుదీసెను.

సూర్యబింబము తూర్పుదెసను, నెఱ్ఱనిబంతివలెఁ బ్రకాశించుచుం డెను. యవనగూఢచారి సఫలీకృతమనోరథుఁడై గుఱ్ఱమును బశ్చిమ దిశగా మరలించి దానిపై నధివసించి మెల్లఁగఁబోఁసాగెను.

శకుంతసంతానములు నిష్కళంకహృదయములతోఁ, బ్రేమపూరితరవములతో నాటియుషస్సును గానము చేయుచుండెను.

మేనపై నగదిలోఁ బద్మిని యలంకరించుకొనుచున్నది. పద్మమునకు బైమెఱుఁగులఁ బెట్టుచున్నటు లున్నది. తెల్లనిపట్టుచీర కట్టి తెల్లని రవిక దొడఁగి నిలువుటద్దముకడ నిలిచెను. పెదవి విఱచి "తెలుపు వానికి నచ్చదు." యని తోడనె మెఱుపురంగుచీర కట్టి నీలాలరవికఁ దొడఁగి బొడ్డుమల్లెసరము దాల్చి, సన్నజాజిసిగకుఁ జుట్టి వరహాలు చెవులబెట్టి, చెంగలువలు చేతఁబట్టి పూలరాణియనఁ దోఁచుచుండెను. తనయందమే చందమో యని నిలువుటద్దముఁ జేరి యడుగును. మందహాసము చేయుచు "నిజముగ వనవాసివలె నుంటిని. అతఁడు నాగరకుఁడు." అని మోమున నించుకదిగులుపాటు పొడసూపును, దిగులుపడనేల? శకుంతలను దుష్యంతుఁడు గారవింపఁడా? అహంభావము లేనికన్యకాభావ మెటులు కలుగును? రత్నఖచితకంకణముల హస్తపద్మములఁ దొడగును. పచ్చలపతకము కంబుకంఠమునఁ బాల్చును. వజ్రముల మెఱయునొడ్డాణ మాసన్ననినడుమున బిగించును. నవరత్నములకూర్పుగలిగినపత్రింబు కటిలాలకములమధ్య నుదుటిపైఁ దాల్చును. సుగంధద్రవ్యములఁదొడఁ దాంబూలము సేవించు. తద్రక్తిమ నాసుదతి కెంబెదవులకును, దాడిమీబీజములఁ బోలుపలువరసకును నపూర్వయత్నమునఁ బూయును. నిలువటద్దము నీమాఱు తగి యుందునా యని యడుగఁబోవు "నన్ను వరించెనా నిదియె, నాపెండ్లిముస్తాబు—లేనిచో వసంత మవసానంబున విరివిగఁ దాల్చి యలంకరించుకొనుపుష్పశృంగారము." అని నిశ్చయించుకొనుచుండెను. సాత్వికసౌందర్యలక్ష్మి రాజసజగన్మోహినీరూపము దాల్చుచుండెను—సీత రాధిక యగుచుండెను—పార్వతి రతి కాఁగోరుచుండెను, విజయసింహుని కొఱకు. పద్మినిహృదయమునఁ దొలు

త నిర్వ్యాజప్రేమ యుదయించినది. పిదప యాకన్య విజయునకు నిష్కామసేవ యొనరించినది. విజయునిసహవాసలాభమున నేఁటికి వానికడనుండి స్త్రీపురుషహృదయగ్రంధి యగుకోరిక, యాశ, తృష్ణ, యాకన్యహృదయమున రహస్యముగఁ బ్రవేశించి యట విజయసంయోగవాంఛను జేసి, తద్విరహాగ్నిని, రగులుకొలుపుచుండెను. తదనుగుణ్యంబుగనే బాహ్యరూపసౌందర్యంబులమార్పు ప్రకటితమగుచుండెను. కాని యీ రెండురూపములందు నేదియెక్కువమనోహరమో యెవరు నిర్ణయింపఁగలరు? వికసించినపద్మములతో శుభ్రనీలాకాశముక్రింద స్వచ్ఛమై ప్రశాంత మైయున్నసరోవరము మనోహరమా? ఉత్తుంగతరంగములపై నాడుచున్న చంద్రకాంతులతోను, వాయువశంబున మర్మరధ్వను లొనర్చు కలువలతో నున్న కొలను రమణీయమా? అదిసరను లగుపాఠకమహాశయులె యెఱుంగవలయు

* * * * * *

మేడక్రిందహాలులోఁ బ్రతాపసింహుఁడును జంద్రహాసుఁడును మాట లాడుచుండిరి.

చంద్ర:—అప్పుడే విజయసింహుఁడు పయన మగుటనాకు బెంగగ నున్నది.

ప్రతా:—నేఁడు వానిప్రయాణము నామనమున కూఱట గలిగించుచున్నది.

చంద్ర:—అట్లనెదరేల?

ప్రతా:—మనపద్మిని. ... ...

మూఁగసేవకుఁడు సుమంతునిఁ బ్రవేశపెట్టెను. సుమంతుఁడు ప్రతాపసింహునకు నమస్కరించెను. ప్రతాపుఁడు వాని నుచితాసనమునఁ గూర్చుండ నియమించి కుశలప్రశ్న లడుగుచుండెను.

సుమం:—అంతయు సుభిక్షమే—అందఱు క్షేమమే—యవ

నఁడుదాడివచ్చుచుండెను. విజయసింహుఁ డెక్కడ? వారిని సంద ర్శించి రాజసందేశ మందఁజేయవలయు.

అందఱును దిగ్గనలేచిరి.

ప్రతా:—ఏమి యవనునిదాడియా?

చంద్ర:—నాన్నగారూ, నన్నును విజయునితో వెడలనిండు.

ప్రతా:—వమ్మా! సుమంతా, విజయసింహునిఁజూపెదము. అని ముందునడువ సుమంతుఁడు వెనుక నరిగెను.

* * * *

విజయసింహుఁ డుద్యానవనములో విహరించుచుండెను. శుభ్ర మైనగాలి, నీరు, యన్నము ప్రియ మగువారియాదరణమును నరుని కమృతతుల్యములుగదా! విజయసింహుఁడు క్రమక్రమముగ నారోగ్య వంతుఁ డగుచుండెను. క్రొత్తరక్తముఁ బట్టుచున్నది. జబ్బులోఁ జే సికొనినప్రతినలు, మనోనిశ్చయములుఁజబ్బుతోనే మాయమాయెను. హృదయమునఁ దిరిగి రంజనీమదనసామ్రాజ్యలక్ష్మివిగ్రహము సుస్థి రముగ నిలిచి ప్రకాశించుచుండెను. నిజముగా నాజగదేకసుందరి నట్టిమోహభావముతో హృదయస్థము గావించుకొని యారాధింపఁ దనకు నిజమగునర్హత లేకపోయినను, మానవుఁడు నీచ మగుభ్రమ రసాంప్రదాయము ననుసరించుట చిత్తచాపల్య మగును. కాన విజ యసింహుఁ డధర్మపథమునందు ధర్మము ననుసరించుచుండెను. ఎ న్నఁ డామణిహారమును రంజనికంఠమున వైతునా యని యువ్విళు లూరుచుండెను. అప్పుడు రంజనిమోమెటుల నుండునో యని తన భావనాశక్తిచే మనోఫలకమునఁజిత్రముల లిఖించి చూచికొని యా నందించుచుండెను. తనకు రంజనీపునర్దర్శనము సంభవము గావించి బ్రదికించినందులకుఁ బద్మిని కెంతయో కృతజ్ఞతాబద్ధుఁ డైనటులఁ దలంచుకొనుచుండెను.

ఇంతలో సూర్యుఁడు పశ్చిమదిక్పోస్నానములమీఁదుగ గగనసౌధ ముడుండి దిగుచుండెను. పక్షు లన్నియుఁ దమతమనివాసములకుఁ జేరుకొనుచుండెను. వృక్షాగ్రములందలి రక్తిమ హృదయమున కని ర్వాచ్య మగునిర్మలానందము కలిగించుచున్నది. ఆసమయమున భూతలమందలి ప్రతిజీవియు నిజగృహాంగణమున స్వర్గసౌఖ్యమును గాంచు చుండెను.

సుమంతుఁడు విజయసింహునిసమీపించెను. విజయసింహుఁ డు లికిపడునటుల "ఏమి! ఇటు వచ్చి తేమి! సుమంతా? ఎప్పుడు వచ్చి తివి! మహారాజు క్షేమమా? సామ్రాజ్యము పదిలమే గద! నీయా గమనకారణం బేమి? సవిస్తరముగ నెఱింగింపుము"

సుమం:—విజయసింహప్రభూ!—ఏమిచెన్నవించువాఁడను! అందఱు కుశలమె, సార్వభౌము లీజాబు తమ కందజేయు మని నన్నంపియుండి" రని లేఖ నందిచ్చెను.

విజయ:—సార్వభౌముఁడు జాబు నంపెనా? సామ్రాజ్యమున కేమియు నలజడి కలుగలేదుగద! నాహృదయ మేలనో తత్తర మం దుచున్నది. ముందు చెప్పుము.

సుమం:—యవనులు—

విజయ:—వండె త్తిరానుండిరా? కటకటా? నా కేమియుఁ దెలియ దాయె. గాంధారమున సైన్యము లన్నియు సిద్ధముగనే యుండును. హావిధీ! మా దేశముపై నీ కింకను గసి దీరలేదా? కాదు. కాదు.—ఆర్యులప్రతిభ తిరిగి త్వరలోనే భూతలము నం తను వ్యాపింపవలె నని యీసంగ్రామముల ననుగ్రహించుచుంటివి అని యుత్తరము విప్పి చదువుకొనెను.

"విజయా! నీప్రవర్తనము నీపదవికిఁ దగియుండనందున నిన్ను మాకొలువునుండి తొలగించవలసి యైనది" "ప్రభాకర" అని వ్రాసి

యున్నది. విజయుని కాయొక్కవాక్యము వేయిశతఘ్నుల నొక్కమాఱు తనపై గుఱిపెట్టి కాల్చినటులఁ దోఁచుచుండెను. విజయసింహుఁ డొక్కింతకాల మంతర్ముఖుఁడై నిలిచి యుండి తలయెత్తి సుమంతునిముఖముపైఁ బరిశోధించుచు దీక్షణవీక్షణములఁ బఱపుచుఁ బ్రతిశబ్దమునకు నాఁగి యాఁగి మెల్లన నిట్లు చెప్పఁ దొడంగెను.

వి:—సుమంతా! నీవు చాలశ్రమపడి చక్రవర్తికడనుండి యాగమ్మఁ గొనివచ్చి యిచ్చితివి. మంచిది. నీ విఁకపోవచ్చును. వెంటనే పోయి చక్రవర్తితో నామాటగా నిటులఁ జెప్పుము. ఏమైనను విజయుఁడు నిజధర్మము నిలువపెట్టుకొనఁగలఁడు.” అని పొమ్ము. నీపడినశ్రమ కిదిగో బహుమానము. నేనును నీ వెనువెంటనె రాజధానికి వచ్చుచుందును.

అని యాచెంత నున్నకొన్నిపుష్పములను ఫలములను నిచ్చెను. సుమంతున కాచూపులు, యామాటలు సరిగ బోధపడమి నించుక భయ మయ్యెను. కొంతవఱ కటులనే నిలువఁబడి విజయసింహుని కడ సెలవుగైకొని యావలకు వచ్చి ఆకస్మికముగ వినఁబడుటచే యవనదాడివృత్తాంత మాయన మనమున కట్టిక్రోధవికారము కలిగించి యుండును.” అనుకొనుచు వెడలిపోయెను.

విజయసింహుఁ డాలేఖను జేతబెట్టుకొని బోనులోఁ బెట్టఁబడిన సింహామువలె నానవమల్లికానికుంజములపొంతఁ జూతవృక్షశ్రేణుల నడుమ పచారు గావించుచుండెను. ఇటు లుండగనే పున్నమనాటి చంద్రుఁడు తూర్పుదిక్కున నెత్తురుపూబంతివలెఁ బొడసూపుచుండె.

“ఏమికారణమై యుండును. కొలువునుండి తొలగించుటకు నీప్రవర్తనము నీపదవికిఁ దగి యుండనందున—దానిభావ మేమి? నారంజని న న్నిటులఁ బరాభవించునా? ఎట్టిపాపిని! నా కట్టితలఁ పేలకలుగవలయునో! అసంభవము—నాయన్నలమిన్న—ముద్దుగుమ్మ—

ప్రేమంపురాశి—అ ట్లెన్నటికిఁ జేయదు. చేయఁజాలదు. మతిచక్ర వర్తి కెవ రైనచాడీలు చెప్పి యుందురా! అట్టివారు చాలమంది యుండిరి. కాని ప్రభాకరసార్వభౌముఁడు మత్స్యవారిమాటలకుఁ జెవియొగ్గు నైచ్యమునకుఁ బాల్పడనేర్చునే—అదియు నసంభవము. ఒకవేళ నెవ రైనశత్రుగూఢచారు లీలేఖ కల్పించి యుందురా! అ ట్లైననీలేఖను సుమంతుఁ డేలఁగొనితెచ్చు!—ఏమి నా యాశ ప్రభాకరునిముద్రతో వచ్చినలేఖ యవిశ్వసనీయ మెట్లగును! నేసేనా ధ్యక్షుఁడను గానిచో దేశమాతను సేవింపఁజాలనా! ఆర్యావర్తము న నేసేనాధిపతి నై యుండఁ దక్కినవారు దేశసేవచేయుట కనర్హు లై యుండిరా!—ఉన్నతోద్యోగము లేకపోయినమాత్రమున నేమి పోయె—ఒకసామాన్యపుయోధునివలెఁ బోయి కదనరంగమున నా ప్రాణము లర్పించి దేశమాతఋణము తీర్చుకొనవచ్చునుగదా! ఎట్లైనను విచారింపఁ బనిలేదు. అయినను వెంటనే రాజధాని కరిగి నిజ మరయవలయు—రంజని నొక్కసారి తనివితీరఁ గన్నులపండు వుగఁ జూచి యీమణిహారముతో నామెచక్షువు నలంకరించి" ...

చక్కఁగ సింగారించుకొని ముద్దుబమ్మాటగట్టుచుఁ బద్మిని ప్రవే శించెను. పూదోఁట మెల్లమనోహరముగ నుల్లాసజనకముగఁ బున్న మివెన్నెలలతో నిండుచుండెను. చందమామ తీయమామిడిచిగురుల పైనుండి పద్మినీవిజయులప్రణయ రాగము లెట్లుండునో యని తొంగి చూచుచుండెను.

విజయసింహునక కాపద్మినియాగమన మంతయానందదాయకము గ నున్నటుల లేదు. అయినను—

విజ:—ఓహో! నేఁ డేమొ వింత వేషము దాల్చితివి!

పద్మి:—చెప్పకుండగనే వెడలవలయునా!

విజ:—పద్మినీ! చెప్పకుండగ నెచ్చటకుఁ బోయి యుంటిని —యవనుఁడు మన దేశముపైకి తిరిగి దండెత్తి వచ్చుచుండెనఁట. ఇప్పుడె వార్త వచ్చినది. రాజధాని కరుగవలయు. అయినను నీకడ సెలవుదీసికొనక నే నెటులపోగలను?—నాప్రాణదాతవు. నీ కేమి ప్రత్యుపకారము చేయఁగలను? అయినను బద్మినీ! నీవు కోరుకొనుము. సందియము వలదు. కోరుకొనుము. నీహృదయమునకు మిక్కిలి ప్రియ మెద్దియో నద్దానిఁ గోరుకొనుము. నాప్రాణములనైన నర్పించి నేదాని నీ కొడఁగూర్చెద. అటులచూచెద వేమి? విజయుఁ డాడితప్పెడివాఁడు కాఁడు.

పద్మినిచంద్రశిలాప్రతిమవలె నుండి యుండి యొక్కమాఱు పెదవివిప్పి మాటాడఁబోయెను. కాని యేమనెనో విజయునకు వినఁబడలేదు. పద్మినికిని వినఁబడి యుండదు. ఆమెమనమునకును స్పష్టముగఁ దెలిసి యుండదు. హృదయపద్మమునుండి తత్సౌరభమువలెఁ బ్రేమవాక్య మెద్దియో బయలువెడలినది గాని ముగ్ధజనసహజం బగు సిగ్గు భీతి యనెడిపెనుగాలిలోఁ గలసి యస్పష్టమై యనుమేయ మైపోయెను. విజయుఁడు మిక్కిలిదగ్గఱగ వచ్చి పద్మినీ! నాయొద్ద నింకను సంకోచించుచుంటివే! ఏమియో నోటిలో ననుకొనుచుంటివి. అదేమియో నేవినరాదా! నేఁడే నే వెడలి పోవుచుంటినిగద!”...

అని యింక నేమో బుజ్జగింపుమాటలు చెప్పఁబోవుచుండఁ బద్మిని “నాకుఁ బిచ్చి యెత్తినది. నిన్ను బ్రేమించుచుంటిని. నన్ను మరణింపనిమ్ము.” అని మూఁడువాక్యముల నేకత్రుటియందే పలికి యొక్కనిట్టూర్పు విడిచి కన్నుల మూసుకొని తలవంచుకొనెను. విజయున కావాక్యముల కెటులసమాధానము చెప్పవలయునో దోఁచదాయె.

విజ:—ఈదీనునకు వివాహయోగ్యత లేదు. పట్టదు.

పద్మ:—నాకును వివాహ మక్కఱలేదు. ఈమహావిప్లవ సంక్షోభితంబు లగుదినములలో నాజన్మభూమి నుద్ధరించుభారతీయ సర్వసైన్యాధిపతి ననుసరించి నను రానిమ్ము. మహావీరునకు సపర్య గావించుచు నాయాయుద్ధరంగముల, దేశదేశముల సంచరించుచుఁ గృతార్థ నైతి నని సంతసించెద.

విజ:—తల్లీ! ఈదురదృష్టవంతుఁ డిప్పుడు పదచ్యుతుఁడై యుండెను. అదియునుగాక నిరుపేద, నీలమాణిక్యమును గొంగున మూటగట్టుకొని పోవుచున్న లోక మేమనుకొనెదరు?—ఆమాణిక్యమువలన బీదకును గౌరవము లేదు. ఆబీదవానిమూలమున మాణిక్యమునకును గౌరవము లేదు. తల్లీ! నీవు ఏసార్వభౌమునికో పట్టమహిషివి కాదగినదానవు. ఏరాజాధిరాజో బంగరుపూలతో పూజించుచుండెను. వానితపము నేల వృథాపుచ్చెదవు? అను గ్రహింపుము.

పద్మ:—నాహృదయేశ్వరుఁడే నాకు సార్వభౌముఁడు—రాజాధిరాజు దేవుఁడు.

పద్మినికి దేహమునఁ గంప ముదయించుచున్నది. మాట డగ్గుత్తిక పడుచున్నది.

విజ:—(స్వగతము) "హా! దైవమా--ఎట్టివిషమస్థితి తెచ్చిపెట్టితివి!"

పద్మినిహస్తములఁ దనహస్తములఁ బట్టుకొని "నీవు వట్టి బేలవు! ఇది ప్రేమ కాదు. ప్రేమోదయమునకు ముందు తదరుణోదయము"

పద్మ:—"పద్మిని ప్రేమించుటయు నెఱుఁగదు. జీవించుటయు నెఱుఁగదు. హా! విజయా! విజయా! జయా!" అనుచు విజయునిహస్తములయందే మూర్ఛపోయెను. విజయుని కనులవెంట నూరక బాష్పధారలు కారుచుండెను. "హా! హా! పద్మినీ! ఆర్య

నారీమణీ! ప్రేమస్వరూపిణీ! స్త్రీశబ్దమున కర్థ మిదియ! పురుష వాచకమునకు లక్ష్య మిదియ! తల్లీపద్మినీ! ఈపాపికి నూతనజ్ఞానోదయము గలుగఁ జేసితివి. ఈలోకమునకు నూతనార్థము చూపుచుంటివి"—అని యనుకొనుచుఁ బద్మిని మూర్ఛపోయి యుండుటయే మఱచిపోయెను. ఇంతలోఁ బ్రతాపుఁడును జంద్రహాసుఁడును వచ్చి పద్మినీమూర్ఛావస్థను గాంచిరి. చంద్రహాసునకుఁ గన్నులనీరు గ్రిమ్మచుండెను. ప్రతాపుఁడు తలపంకించి "చంద్రా! నీచెల్లెలిని లోనికిఁ బదిలముగఁ దీసికొని వెళ్లుము. అయ్యో! ఈబాల యొట్టి బేల—ఎటులైన నించుక నిరసత కాఠిన్యము చూపిననే యామెకు మే లగును. మీకొఱ కెవ్వరో రాజధానినుండి వచ్చి యుండిరి." అని చెప్పి తండ్రియు, నన్నయుఁ గలసి మూర్ఛ మునిఁగి యున్న కన్యను లోనికిఁ గొనిపోయి శీతలోపచారములఁ జేయుచుండిరి. విజయసింహుని కాప్రతాపుని వాక్యములు నిందావాక్యములుగఁ దోఁచెను. "నిజమె—ఆనిందకు నే నర్హుఁడను గానా!" అని యనుకొనుచుండెను. ఇంతలో లోనఁ బద్మినియుఁ దెలివి గాంచి కనులవిచ్చి చూచెను. తండ్రియు నన్నయు మిక్కిలి సంతసించిరి.

పద్మి:—వా రేరి?

ప్రతా:—చక్రవర్తియొద్దనుండి కబురు వచ్చినది. బయలుదేరి వెళ్ళుచుండెను. వానిడాలువారి కిచ్చివేతము. చంద్రహాస! నీ వాడాలు తీసికొని వెళ్ళి వాని కిచ్చివేయుము.

పద్మి:—వలదు— నేన యిచ్చెదను.

అని మేడమీఁదిగది తలుపు తెఱచి విజయునిడాలు పై నున్నతనపట్టుతోడుగునుగూడఁ దీసి క్రిందబెట్టి యాడాలు నెత్తబోయి యద్దానిఁ గదల్పఁజాలకపోయెను. మేడయెక్కుటచేతను, తనపట్టుతొడుగు డాలునుండి యూడతీయునప్పుడు హృదయము మిక్కిలి వేగము

గఁ గొట్టుకొనుటచేతను, నప్పుడే మూర్ఛనుండి తేరినయాకన్యకు యలసట కలిగి యట నమర్పఁబడియున్నపట్టుపరుపుపైఁ బండుకొని.

పద్మి:—“అన్నా ! నాకుఁ జాలనీరసముగ నున్నది. దీని నీ వఁగొనిపోయి వాని కిమ్ము ! నేఁ దేఁజాలకపోతి ననుము. మన్నిం పు మనుము.”—

చంద్రహాసుఁ డాడాలును గేలను బూని క్రిందకు దిగి వచ్చుచుం డెను. విజయసింహుఁడు ప్రతాపునికడ సెలవుదీసికొనెను. ఇంతలో డాలుపట్టుకొని చంద్రహాసుఁడును వచ్చెను.

విజ:—“ సోదరా ! అడగకుండగఁ దెచ్చి యిచ్చితివి !— సెలవా !

చంద్ర:—“తిరిగి మన మెన్నఁడు కలసికొందుము ! ”

విజ:— భౌతిక దేహములు కలియుటలో నేమున్నది. మనసులు కలియవలె. వాటి కెడఁబాయుటయె యుండ నేరదు.

అని బయలువెడలెను. పద్మినితోఁ గడసారి చెప్పలేదు. అయి నను బద్మినికి, విజయునిప్రయాణసన్నాహ మెల్లఁ గంటికి గట్టినట్ల గపడుచునే యుండెను. విజయుఁడు గుఱ్ఱముపై నెక్కి సింహద్వా రముగడచి పోవుచుండగఁ బైనుండి పద్మిని రవాకులసగము తెరచి చూచుచుండెను—తా నిచ్చినపచ్చలపతక మిప్పుడు వానికంఠమున లేదు. పద్మిని తనను జూచుచుండె నని విజయుఁ డెఱుఁగును. అయినను వెనుదిరిగి యొక్కమాఱైనఁబద్మినివంకఁ జూడలేదు. ఎఱింగి యుండియె తనవంకకు వెనుదిరిగి చూచుట లే దని పద్మి నియు నెఱుఁగును.

దివ్యదృష్టి, దూరశ్రవణకల దూరస్పృష్టి మొదలగు మానసికశక్తు లకును బ్రేమాదేవి తనభక్తులకును, భక్తురాండ్రకును వాత్సల్యా తిశయంబునఁ బ్రసాదించుచుండును.

పద్మినికిఁ దొలుత కోపము వచ్చినది. వెంటనే యాకోపము దుఃఖముగా మాఱిపోయినది. అంతలోనే క్రమముగ నాదుఃఖము కూడ సహజ మగుగాఢానురాగముగఁ బరిణమించి యథార్థస్వరూపము దాల్చెను.

విజయుఁడు నెంతయో దూరముపోలేదు. అంతలోనే యెవ్వరో పిలువఁజొచ్చిరి. విజయుఁడు వెనుదిరిగి చూచి "పద్మినియే కాదుగద!" అని యనుకొనుచుండెను. ఇంతలో రాజధానినుండి వచ్చి నన్న నూతనపురుషుఁడు సమీపించెను. వీఁడు సుమంతుని మోసగించిన వాఁడే.

నూ. పు:—మీకొఱకు నే నాయుపవనంబు లెల్ల వెతకు చుంటిని.

విజ:—అగును మఱచితిని. ప్రతాపసింహులు చెప్పినారు. ఎవరో వచ్చి యుండి రని. ఏమివిశేషము.

నూ. పు:—విజయసింహప్రభూ! సూర్యునియంధకారముచే బొదలి కనుగప్పఁ జూచుట వెఱ్ఱి కావున నావచ్చినకార్యము యథార్థముగ వచించెదను. ఉదారస్వభావుల రగుమీరు పిదప మీయిచ్ఛ వచ్చినటులఁ జేయవచ్చును. నేను యవనరాయబారిని యవనసార్వ భౌమునుండి మీ కొకసందేశము గొనివచ్చితిని.

విజ:—ఏ మని?

పు:—"ప్రభాకరుఁడు మిమ్ములసైన్యాధ్యక్షపదవినుండి తొలగించె నఁట. అది మీకుఁ దెలిసియే యుండవచ్చును. కాని నేఁడు మీసరిహద్దుసైన్యము లన్నియు మీనాయకత్వమునే కోరుచున్నవి. మీ రానాయకత్వము వహించి ప్రభాకరుని, కమలాకాంతుని బట్టి యలకసుందరుని కప్పగించిన—మీయేలుబడి కీయార్యావర్తమును వారప్పగింతురు. రంజనీదేవి మీకు పట్టమహిషి కాఁగలదు.

అనిచెప్పి మీయభిప్రాయ మెటు లున్నదో యని యడిగి తెలిసి కొని రమ్మని పంపి యుండిరి.

విజ:—నేను బట్టభద్రుఁడనా! ఆమె నాకుఁ బట్టమహిషియా—అందులకు ప్రభాకరుని గమలుని యవనుని కప్పగించుటయా?—యవనరాయబారీ! నిన్ను క్షమించితి. నిన్ను బ్రాణములతో విడిచి పెట్టుచుంటిని. నీవు మీసార్వభౌమునికడకుఁ బోయి "ఆర్యావర్తమునం దండఱును ద్రోహులు కారు" అని చెప్పుము.

పు:—మీరు యవనునిక్రింద సామంతునివలె నుండ నక్కఱ లేదు. కప్పముగట్ట నక్కఱ లేదు. విశేషరక్తపాతము జనక్షయము లేకుండ కాపాడినవా రగుదురు.

విజ:—వీరరక్తము స్రవించుటచేతనే మాయార్యావర్తము సారవంతమై ఫలవంతము కాఁగలదు. అది నీ వెఱుఁగక పోవచ్చును తాత్కాలిక సౌఖ్యము సద్యఃఫలము చూచుకొనెడిపిరికిపంద లగుద్రోహులె యీకర్మభూమియందు పెఱుగుధర్మవృక్షమునకుఁ జీడపురుగులు. పలుమాట లేల? నీకుఁ బ్రాణములపై నాస కలదేని వెడలి పొమ్ము.

రా:—మఱియు బహుమానముగ వేనూఱులక్షల......

విజయసింహుఁడు కత్తిమూసి రాయబారితల తెగవేయబోయి "రాయబారీ! నా కేలనో యిప్పుడునరునకుఁ గీడుచేయవలె నని లేదు. కావున బ్రతికితివి. పొమ్ము. నీధైర్యసాహసములకు మెచ్చితి" ననికూడ మీయేలికతోఁ జెప్పుకొనుము.

రా:—"చిత్తము."

అని వెడలిపోయెను.

విజయసింహుఁడు హస్తినాపురాభిముఖుఁడై వాయువేగమునఁ బోవుచుండెను. ఒక్కసారి రంజని ముద్దుమోము జూచినఁగాని విజయుఁ డెప్పటివిజయసింహుఁడు కాఁజాలఁడు. వానిమనసు శతవిధములఁ జెదరి యుండెను. రంజని మోహనవీక్షణములు కాని తిరిగి యద్దాని నొక్కస్థానమున కాకర్షించి చక్కఁ జేయఁజాలవు.

౨౭

సరమునకూర్చుటకై లతనుండి తుంపఁబడినపుష్పము నేలరాలి పడియున్నటుల పర్ణశాలిపట్టుపఱుపుపై నలసి సొమ్మసిల్లి పఱుండి యుండెను. రాత్రి తెల్లవారువఱకు నామె గవాక్షముకడ నిలిచి విజయసింహుఁడు పోయినదిక్కునె చూచుచుండెను.

"మరణమె మధురమా!
ప్రేమమె మధురమో!
సౌఖ్యము ప్రేమయో!
మరణము సౌఖ్యమో!

వ్యర్థమైన నేమిప్రేమ! దానియందు సుఖము కలదు. మరణ మనిన నేమిభయము! దానియందు సుఖము కలదు.

ఏది హెచ్చుసుఖము నిజునొ
ఏమియునెఱుఁగ నెఱుఁగ నేను
ప్రేమరో! నీయందు సుఖము నిజమె యయిన
మరణమా! నినుబొంద నెంతకష్టమె!

ఈప్రేమ నాకుఁ గష్టతరము దుస్సహంబు గాన నామరణమె నాకిచ్చుసుఖము—

"కరుణించి నన్ను ప్రేమమా!
మరణింపనిమ్ము మొ్రక్కెదన్"
"వాని నేను వలచితిన్
వాఁడు నన్ను వీడి చనెన్,
మరణమా! నిన్ను శరణు వేడెదన్
దరికిఁ దీసి కావలె"
చందమామ నింగినుండి
వెన్నెల ల్వెదఁజల్లుచుండె
కంఠ మెత్తికోయి లిపుడు
నిండుప్రేమ పాడుచుండె
తల్లిప్పుడమి నిద్రించెంచఁ
బిల్లపూలు మెల్లనిప్రుకు
కంటియెదుట నాడుచుండె
లోక మెల్ల సుఖవశత
మైమఱచి నిద్ర మునుఁగ
ముదముతోడ మదనుఁ డిపుడు
దర్ప మొప్ప దరహాసింపఁ
బద్మిని యనుపాపురాలు
దిగులువడుచుఁ గుందుచుండె.
వాని నేను వలచితిన్
వాఁడు నన్ను వీడి చనెఁ

అని యున్మాదినివలె నుచ్చైస్స్వరంబునఁ బాడుచుండెను. అను గుణ వనమునందలి తరులతోఁ గుసుమంబు లెల్లసానుభూతితోడ హిమాంబువుల రాల్చుచు సౌరభనిశ్వాసముల విడచుచుండెను. కాని చంద్రుఁడు మాత్రము చూపోవక తెల్లవారులోపలఁ బద్మినిమో

మును వాడఁజేసెను. కన్నులలావణ్యము నెఱుపుజీర లధిక మయ్యెను. వినీలకుంతలములు చీకాకుపడి నెన్నుదురుపై నెగురఁ జొచ్చెను. అధరోష్ఠపుకృత్రిమ రక్తిచెడినటులఁ దోఁచుచుండె. దేహమున దుర్బలత, మనమున నిరాశ, హృదయమున విరహవేదన, మిక్కుటమగుచుండెను. ఇంతలో సూర్యోదయము కాఁబోవుచున్నది. అరుణోదయ మైనది. మేడపై నుండుటచేఁ బద్మినిగది యంతయు నప్పుడే యరుణకాంతితో నిండిపోయెను. పద్మిని తలాలున లేచికూర్చుండి "ఇది తవరుణోదయమా! ప్రేమోదయము కాదా! విజయా! విజయా!" అని పలుమాఱు పాటగా పాడఁ జొచ్చెను, బలహీనమయ్యు నామెకంఠస్వరము దిగువపూలతోఁటలోనికి వచ్చినచంద్రహాసునకు శకుంతకూజితమువలె వినఁబడుచుండెను. చెలియలి కిచ్చుకొఱకు నామెమనసున కుల్లాసము కలిగింప నయనానందంబు లగు నందమైనపూల నెల్లఁ గోయుచుండెను. ఇంతలోఁ బ్రతాపసింహుఁడు వచ్చి "పద్మినిస్థితి యేమియు బాగున్నది కాదు. మూఁడురాత్రులనుండి నోటికన్నమెఱుఁగక కంటికి నిద్రయెఱుఁగకున్నది. ఆ నామస్మరణ తోడనే యహోరాత్రములు గడపుచున్నది. ఇటు లున్నదేహమునకు వ్యాధి జనింపవచ్చును. కావున మన మెటులయిన నామెమనసు త్రిప్పఁ బ్రయత్నింపవలయును" అనిచెప్పెను. చంద్రహాసుఁడును మోమున విచారము పొడసూప "ఔను. నిజమె" అనెను. అప్పుడు వానిచేతియందలి చంగల్వవలెఁ బద్మిని పాలిపోయి యున్నది.

వెంటనే నన్నయుఁ దండ్రియుఁ బద్మిని యున్నగది సమీపించి తలుపు తెఱచిరి. పద్మిని లేచి నిలువఁబడి చేతులు మోడ్చి తూర్పు దిక్కున నగమువర కుదయించినసూర్యునకు నమస్కరించుచున్నది.

ప్రతా:—అమ్మా! ఏమి చేయుచుంటివి?

చంద్రి:—నాముద్దులచెల్లె లెవరికో మ్రొక్కుచున్నది.— నీపూజ కివిగో పుష్పములఁ గొనివచ్చితిని.

పద్మి:—ఏవి! ఏవి! [అందిపుచ్చుకొని తివాసిపై గుమ్మరించి దోసెడుపూల నెత్తిపట్టుకొని] ధర్మరాజా! ప్రభూ!

చంద్రి:—ధర్మరా జెవరమ్మా! ఎక్కడ?

పద్మి:—వారుగో! విచ్చేయుచుండిరి అదిగో మహిషవాహనము. యమధర్మరాజు! [అని యొకపెద్దబెడగొండను గనబర్చును]

ప్రితా:—నీ వాయము నారాధింప నేలనే చిట్టితల్లీ! లోకములో నెన్నియో నను భవింపఁదగిన సౌఖ్యములు కలవు. ముక్కుపచ్చ లారనిదానవు. నీ వేమియెఱుఁగుదువు. యముఁ డనప్రాణాంతకుఁడు గా డటమ్మా! ఎట్టిరోగి యైనను, దరిద్రుఁ డైనను, దురదృష్టవంతుఁ డైనను, ఎంతవయసుచెల్లియున్నను ప్రాణముల తీపి తనవితీరక నింకను నెటులనో జీవింపఁ గోరుకొనుచుండును. అందులకే వేయిప్రయత్నములు చేసికొనుచుండును—

పద్మి:—నిజమే కావచ్చును. వారల నెవరో ప్రేమించువారుండి యుందురుగద!

ప్రితా:—నిన్ను ప్రేమించువారలు లేరా తల్లీ! మే మెవ్వరము నిన్ను ప్రేమించుటయే లేదా!—అమ్మా యేమిమాట లివి! తల్లీ నీవు సదా యావిజయునినామమే స్మరించుచు వానినే తలపుల ధ్యానించుచు నుంటి వేని పిచ్చియెత్తును. జబ్బుచేయును. తల్లీ నామాట వినవా?

పద్మి:—పోనిమ్ము తండ్రీ? పిచ్చిది చచ్చిపోవునఁట. నాహృదయేశ్వరుఁడు నాకొఱకు విచారించునా! ఇది పిచ్చి యూహా! నా కంతయదృష్టమా!

చంద్రి:—అదియు నొకయదృష్టవిషయమేనా? వానికరుణకు పాత్రి మగుట! వాఁడు!

పద్మ:—అన్న! నీ కివితగునా? నరునకు రెండునాలుకలా! మహాత్ముల నేల పరిహసించెదవు?

చంద్రి:—మొదట నేనును మోసపోతిని—మహాత్ములు! ఆహా మహాదొడ్డమహాత్ములు!

పద్మ:—నీహేళనము నా కసహ్యముగ నున్నది. అకారణముగఁ బరోక్షమునందు పరుల నిందించుటన్యాయమా! గౌరవమా! ధర్మమా!

ప్రితా:—తల్లీ! అకారణము కాదు. సకారణమే. మహారాణిని వలచిన జారుఁడు విజయుఁడు పాపి ద్రోహి—మహాత్ముఁడా! పయోముఖవిషకుంభము!

చంద్రి:—ఇప్పు డేమనుకొన్న నేమున్నది. ఇంటనుండి జారిపోయినాఁడు లేకున్నా చెలియలి నింత మోసపుచ్చినందులకు వానిని— (ఖడ్గముపైఁ జేయుంచును)

పద్మ:—[హస్తపద్మములతోఁ గర్ణద్వయము మూసికొని కన్నులవెంట నీరు కార, డగ్గుత్తికతో] అంతకంటె నాబాకుతో నన్నుఁ బొడిచినను నాహృదయమున కింతబాధ యుండదుగద: అన్నా! సోదరా! హా! పాపిష్ఠిలోకమా! ఈపలుగాకిమూఁక యేమహాత్ములనామము నిష్కళంకముగ నిలువ నిచ్చెను? శ్రీరాముఁడు వీరికివందలైన రణరంగమున మూఁడడుగులు వెనుకకు వేసెను! ధర్మరాజు బొంకులాడి యుద్ధము నెగెను! సూర్య భగవానినిప్రభావము గాంచి చూ పోవసిగుడ్లగూబలు లేవా? ఊరకమాటలాడి నన్నేల నొప్పించెదరు!

ప్రతా:—అసత్యము కాదు. చక్రవర్తి వీరహారమునకు చేరిన కమలాకాంతునంతటివానిముఖమునుండి వెలువడిన దీమాట

పద్మి:—వానిని నే నెఱుఁగుదును. మీరు నెఱిఁగి యుండిరి. దయామయుఁ డగుపరమేశ్వరుఁ డాపాపిని క్షమించునుగాక!

చంద్ర:—ప్రియసోదరీ! నీవును నను క్షమింపుము. కోప మాగినది కాదు కాని నన్ను దిరస్కరించి పోవునపుడు నీవంకైనై నచూడక యమృతకలశమును జారవిడచి యెంగిలికల్లుకుండ కాఱకు వలె రంజనిమీఁద ప్రాణములు పెట్టుకొని పరుగు లిడువానిజోలి నీ కేల? వానినామమునె స్మరింపుచు— వానిరూపమునె ధ్యానించుచు నిద్రాహారముల వర్జించి కృశించిన నేమిఫలము చెప్పుము. ఇహమా! పరమా!— మందహాసము నీముఖము నెడబాసి యెన్నిసంవత్సరము లో యయినటు లున్నదిగద— వెన్నెలబాసినచంద్రునివలె నున్ననీ మోము జూడమాహృదయము ముకుళించుకొని పోవుచున్నది. నీ తొల్లిటివికాసము మాకనువిం దొనర్చుభాగ్యము లేదా? వృద్ధు లగు మనతండ్రినైన జూడవా? నీ విటుబెంగఁగొని యుండి పిచ్చిదానివలె వానినే పలవరించుచుండ నాన్నను జూచుము. గుంటవడిన నేత్రము లందు విచార మెటులపీటవెట్టుకొని కూర్చున్నదో—

అని ప్రియసోదరుఁడు హితము నుపన్యసించుచుండగాఁ పద్మిని తివాచిపై పోగువడిన పువ్వుల నెల్లతుంచి రేఖల నేలపైఁ బఱచు చుండెను. క్రమక్రమముగ విజయసింహునిరూప మేర్పడుచున్నది. పద్మిని కావలె ననిరేఖల నట్లుపేర్చి యుండునా! లేదు! పద్మిని యు మిక్కిలి యాశ్చర్యానందములతోఁ జూచుచు చూడుఁ డీచిత్ర మెట్లవచ్చినదో * * * * * * ఎవరు చేసిన దీపని

ప్రతా:—విధి! విధి!

పద్మినీ స్మృతిపటమున వెంటనే నాటి మధ్యాహ్నము కొండ

గుహాలయందిట్టులనే పలవరించుట—పిదప నందులకు సవిస్తరముగ హేతువు చెప్పుట—తాను జాలిపడుట మొదలగువిషయము లెల్ల మిక్కిలి సన్నిహితములై కనఁబడుచున్నవి. అందుమూలమున నామె ప్రేమోన్మాదము మిక్కుటమ్ము గాఁజొచ్చెను—

దండ్రికిని సోదరునకును నిరాశయు దుఃఖము మిక్కుటమగు చుండెను. పద్మినియెడ జాలియు సంతకంటె మిక్కుటమగు చుండెను.

శీతలజలాలింగిత కానిపద్మము సూర్యకాంతిచేతనే డస్సి వాడి పోవునటుల, విజయునిచే నిరాకరింపఁబడిన దగుటఁబద్మిని ప్రియ మగు నిర్మలప్రేమ తేజంబునకు తాళఁజాలక డస్సి వసివాడఁ దొడంగె. ఆవికసితహృదయపద్మము ప్రేమసౌరభము నూరక వెదజిమ్మచుం డెను. ఆమెమనమున నప్పుడె న్నెన్నియో వింతకోరిక లుదయింపఁ జొచ్చెను. తండ్రితొడలపై నొకచేయియు, సోదరుని అంజలియం దొకచేయియు, వైచికొని పలుకుంచి పద్మిని తనమనసమునఁ బొడమి నకోరికలఁ జెప్పుచుండెను. ప్రతాపుఁడు కాని చంద్రహాసుఁడు గాని యిప్పుడు తొల్లిటివలె 'కాఁగా' దని వాదింపలేకపోవుచుండిరి. జాలి వారిహృదయములందు నిండి కన్నులవెంట బాష్పరూపమునఁ బొరలి పోవుచున్నది. "ఇప్పుడు నేను చిన్నపిల్లను. తిరిగి యొకమాఱు నాచిన్నినావపై యమునమీఁద విహారమునకుఁ బోయెదను. మన మూఁగితాత నన్నుదీసికొని వెళ్లును. ఈమాఱు చాలదూరము ప్రయాణము చేసెదను. ఆపురుషోత్తముని సందర్శించి, వాని కడ శెలవుదీసికొనవలెను. అంతవఱకు నేజీవింతునా! అన్నా! ఎవ్వరో దివ్యగానము వినిపించుచుండిరి చూడుము. నాన్నగారూ! నా యీకోరిక చెల్లింపరా?—ఇదియేకద పద్మిని మిమ్ముకోరుకడసారి కోరిక!

ప్రతా:—అవశ్యము తల్లీ—దాని కేమిభాగ్యము. నీముద్దు చెల్లించుటకన్న నాకుఁ గావలసిన దేమున్నది? నీకుఁ దిరిగి పూర్ణారోగ్యము కలుగనిమ్ము. తప్పక యామునపై నావికావిహారమునకుఁ బోవచ్చును.

ప:—కాదు. అన్నా! లెమ్ము— నే నేలనో గాలిపైఁ దేలి పోవుచున్నటులఁ దోఁచుచున్నది. త్వరగఁ దెమ్ము......కలము ......కాగితము చంద్రహాసుఁడు పద్మినికి కలము కాగితము నిచ్చెను. పద్మిని కష్టముమీఁదఁ గొన్నిపంక్తులు వ్రాసి ముగించెను. "ఈ యుత్తరము నాచేతియం దుంచుకొని తీసికొని పోయెదను నావిజయునికడకు" అని చెప్పుచు నుత్తరము వైపు చూచుచు పద్మిని నిశ్చైతన్యయై శయ్యపైఁ బడిపోయెను. ఆమెప్రాణములు ముందుగఁ బోయి పురుషోత్తమునియందు లీనమాయెను.

* * * * *

ప్రతాపుఁడును జంద్రహాసుఁడును దుఃఖాతిశయముచే బిగ్గఱ నేడువఁజాలకపోయిరి. వారికన్నులవెంటఁ గన్నీరుకూడ కట్టువడిపోయెను. అటులపెద్దతడ వుండి యుండి,

ప్రతా:—"నాయనా! నీముద్దుచెల్లెలికడసారికోరిక" అని చెప్పునరికి కట్టతెగినట్టు లయి, వెల్లువగ దుఃఖము పొంగి పోయినది. చంద్రహాసుఁడు బారున బాలునివలె రోదనము గావించెను. అందు మూలమున నిరువురకును గొంతశాంతి కలిగెను. అప్పుడు వారు పద్మిని కోరినకడసారికోరిక చెల్లింప నుద్యుక్తులై మూఁగసేవకుని రావించి తగునన్నాహము గావింపఁ దొడంగిరి. వారల కిప్పుడు శబ్దము నిశబ్దముగను, జీవము మృత్యువుగను పొడగట్టెను. కాని యమున తొల్లిటివలెనే నిర్లక్ష్యముగఁ బ్రవహింపుచున్నది. దానిపై

మాగవాఁడు నావ నడిపించుచుఁ గడుదవ్వరుగుచుండెను. ప్రతాపచంద్రహాసులు చూపానువఱకు గట్టున నిల్చి, రెప్పవేయక చూచుచుండిరి. నావ యదృశ్యమైనంతనే, "పద్మిని నిజముగ మృతిఁ జెందిన దిప్పుడే" అని వాపోవుచు నిలువలేక క్రిందయమునాతీరమున శిలలపైఁ గూలఁబడి ఆదిమధ్యాంతరహితం బగుసృష్టిప్రవాహామువలెఁ బ్రవహించుచున్నయమునచేఁ గొంతయూరడింపఁబడిరి

౨౮

తనపాలరాతిమేడయందు గవాక్షముకడ రంజని నిలువఁబడి క్రిందుగఁ బ్రవహించుచున్నయమునను రెప్పవాల్పక చూచుచుండెను. ఆమె మృదులాంగుళులు మాలతీపుష్పపత్రముల నూరక తుత్తునియలుగఁ జిదిమి పోయుచుండెను. జాలకముల నంటి పెనుగుచున్న మాలతీలత శక్తికొలఁది సౌందర్యమును సౌరభ్యమును నొడగూర్చుచున్నదే కాని మఱేమిదోషము చేసినటులఁ దోపదు. అయినను నేఁ డీశిక్షకు లోనుగావలసి వచ్చుచున్నదిగద! విజయసింహుఁడు ముందు మోకరించి చేతులతో మణిహారము నెత్తిపట్టి తనమనోహారిణి యగురంజని కందియ్యఁబోవుచుండెను.

రం:—వలదు.

వి:—అంగీకరింపవా!—అనుగ్రహింపవా! ఆశ్రమ—ఆవేదన నేయాశాబలమున సహించి ప్రాణంబుల నీదేహంబున నిలువగలిగితినో, ఆయాశ—ఆనందము—స్వప్నతుల్యము కావలసినదేనా! ఓకంబుకంఠీ! నీ వీమణిహారము కంఠమున ధరింప నయ్యది నగర్వముగ నీసమున్నతవక్షంబు నధివసించి ధన్యతఁ గాంచి శోభించుచుండఁ గన్నులపండువుగ హృదయమునకుఁ దనివితీర—మన స్సా

నందమునఁ దేలియాడ — నా శౌర్యపరాక్రమంబులు సఫలత నొం ద — నెన్నఁడు కనుగొందునో యని యెంతయో యువ్విళు లూరు న న్నిట్టుల పరాభవించుట నాహృదయరంజని వగుసీకుఁ దగునా!

రం:— విజయసింహా! వలదు. నా కక్కఱ లేదు!

వి:— హా! ప్రియా — స్వప్నమందైన నిటులతలఁచి యెఱుఁగనే! మేల్కాంచి జీవించి యున్నప్పుడే యేమి వినుచుంటిని — ఈ హతభాగ్యు డేమిదోషము గావించెనో యెఱుఁగఁడు.

రం.— విజయా! నీయం దేమియు దోషములేదు.

వి:— ఇంకను గాంభీర్యము వహింతువా? నన్ను పరిహసింతువా? పరిహసింపుము — ఏమైనఁ జేయుము — విజయుఁడు నీవాఁడు — నీ సొమ్ము సొత్తు! నీ ప్రేమదాసు. ఈ విజయుఁ డింకను జీవించియుండుట యే నీయిచ్ఛయేని యీ మణిహారమును స్వీకరింపుము. ధరింపుము —

రం:— నే నేల ధరింపవలయును?

ఆ ప్రశ్న విజయుని మూఁగవానినిఁ జేసెను.

రం:— ఎవ్వతెకొఱకీ హారమును జయించితివో, జయము గాంచుటయం దేసుందరి యిచ్చిన పచ్చలపతక ముపచరించెనో, యెవ్వతె ప్రేమోపచారముల నంగీకరించి తన్మూలమున నీగాయముల బాధ నివర్తింపఁ జేసికొంటివో యాకన్యకామణియె, యా త్రిలోకసుందరియె, యా జగన్మోహినియె, రంజనిని డిందుపఱచిన యా నీ హృదయేశ్వరియే నీ మణిహారమును ధరించుట కర్హురాలు. ఆ పెకంబుకంఠమె — నమున్నతవక్షమె నీ మణిహారమునకు మిక్కిలి శోభ నిచ్చును. లెమ్ము! పొమ్ము! ఆ కోమలి హృదయము నీ విరహమునకుఁ దాళఁజాలదు.

వి:— ఇంకను గొనయూపిరి యాడుచున్నది!

రం:— ఏమి! ఏమంటివి? యవనసామ్రాట్టున కేకపుత్రి

క— భారతీయసార్వభౌమునిపట్టమహిషి— మహారాణి రంజనికి— వనవాసిని, నిరుపేద, నీచురాలు, పాపి పద్మినియా యెదురునిలుచుట! కాకిముక్కున ముత్యము కావలయునేమి! ఏదీమణిహారము నాది నాయిచ్చవచ్చినటుల గావించెదను (అని విజయునిచేతిలోనిహారము నులాగిపుచ్చుకొని గిరగిరత్రిప్పుచు) పద్మినీ! రారమ్మ— ఇదిగో నన్నుఁ బరాభవించి నిన్ను బ్రేమించెడి నీప్రియుఁడు తెచ్చినమణిహారము తీసికొనుము. యమునలో మునిగి తీసికొమ్మ.

అని తనదుఃఖము, నసూయ, కోపము, తృప్తిచెంద నామణిహారమును యమునపై విసరికొట్టెను. విజయుఁ డాత్రముతో లేఁచిచూచుచుండెను. ఆమణిహారమును జలములోఁ బడుటకుపూర్వమె యొకనావ గవాక్షము క్రిందికి వచ్చెను— ఈహారము నానయందు కలువపూసెజ్జపైఁ బఱుండి యున్న యొకబాలామణికంఠమునఁ బడెను.

రం:—ఎవ్వ రీనావయందు ?

వి:—పద్మిని.

రంజనీవిజయు లిరువురును మ్రాన్పడి చూచుచుండిరి. నావముందుకు మెల్లగ జరిగిపోవుచున్నది. విజయునకుఁ గట్టెదుట గాఢాంధకారములో స్ఫుటముగా వెలుఁగు నేకనక్షత్రమువలెఁ బద్మినీవదనబింబము ప్రకాశించుచుండెను. ఆముఖమె రంజనికి నరునిసంకల్పములఁ దారుమారుచేయువిధి పరిహాసగర్భితమందహాసమువలెఁ పొడగట్టెను.

ఇంతలోఁ బ్రభాకరుఁ డచ్చటకు వచ్చి రంజనీవిజయులను యమునయందలి నావను, యానావయందలి యాబాలికను, బాలికమెడయందలి రత్నహారమును గాంచెను.

ప్ర:—విజయా! ఎప్పుడు వచ్చితివి? ఆబాలిక యెవ్వతె?

రం:—ఇప్పుడే వచ్చెను. ఆబాలిక మనవిజయునిప్రేయసియట! విజయునిబహుమానము అదిగో! మణిహార మామెకంఠమున మెఱయుచున్నది.

ప్రి:—ఈమె నే మెన్నడో చూచినటు లున్నది. ఆగుము—"ప్రతాపసింహునితనయ పద్మిని కాదా ఆచిన్నది—ఆదినములలో దేవి! మేము కారాగారములయందు నెచ్చెలులమై మెలఁగితిమి—తిరిగియెన్ని దినములకు గంటిని—చైతన్యము కానరాదె? ఎవ రక్కడ!—వెంటనే బోయి ఈదిగువ యమునయందలి బాలికను ఆనావనడుపు వానిని దోడ్కొని రండు," అని యాజ్ఞాపించెను. తోడనే రాజసేవకు లరిగి పద్మినిమృతకళేబరమును నావనడుపుమూగిముసలిసేవకుని గొని వచ్చుచుండిరి. విజయునకు దేహము కంపించుచున్నది. రంజనికి హృదయావేదన మిక్కుట మగుచుండెను. నావయం దున్నటులనే పూసెజ్జసహితముగఁ బద్మిని మృతకళేబరమును, మూగవానిని దోడ్కొని వచ్చి సార్వభౌమునియెదుట బెట్టిరి.

ప్రి:—కటకటా! ఈబాలిక మృతిచెందినదే! అయినను సుఖనిద్రింబొందినదానివలె నెంతదర్శనీయమై, మనోజ్ఞమై, యొప్పుచున్నది!—ఓయీ ముదుసలీ! ఈచిన్నదానిని నెచటనుండి గొని తెచ్చుచుంటివి?

వృద్ధుఁడు వంగి నమస్కరించి నోరు తెఱచి నాలుక లేమిఁ జూపి సవినయముగఁ దావచ్చినదిక్కు కనుబఱచి పద్మినిపై దృష్టి నిలిపి లోలోన దుఃఖించుచుఁ గన్నుల నీరు గ్రమ్మ నొత్తుకొనుచుండెను.

ప్రి:—విజయా! ఏమిచిత్ర మిది! నీకు నాఁ డీపచ్చలపతక మిచ్చిన దీకన్యయేనా? నీ వొకయింటివాఁడ వగుచుంటి వని నాఁడు మే మిరువురము నెంతయో సంతసించితిమి. కాని యింతలో నెంతదురదృష్టవంతుఁడ వైతివి. ఈబాలిక మరణించుట కేమిహేతువో? ఇట వచ్చుట కేమికతమో!

రం:—తనరూపము దిరిగి పంచభూతములకు పంచియిచ్చుట కు పూర్వము ప్రాణేశ్వరున కొకమాఱు కంటఁబడవలయు నని—

విజయుఁడు రంజనివంక వాడిచూపులను బఱపుచుండెను—

ప్ర:—పరిశీలింపుఁడు—ఈసుకుమారిహస్తమున నరుణపద్మముతోఁబాటదేమియో తెల్లగాఁ గానవచ్చుచున్న దేమి? విజయా! యది యేదియో చూడుము—విచారింపకుము—విచారింతకుము, విచారించి యేమిప్రయోజనము?

వి:—మహారాజా! నాకు కలాఁడుట లేదు.

సేవకులొకజాబు నాచేతివట్టునుండి పదిలముగ నీవలకుఁ దీసి ప్రభాకరున కిచ్చిరి.

ప్ర:—దేవీ! చదువుము.

రంజని యిటులఁ జదువఁ దొడఁగెను!—

«విజయావతార విజయసింహ వీరాగ్రణిచరణకమలములకు దాసిపద్మిని భక్తిపూర్వముగ వేసహస్రప్రణామములు.—

అజ్ఞాతంబుగఁ గురురంగమున కరుగుచో మీరు రేవ్వాసివనదుర్గంబున కరుదెంచి యద్దానిపావనము గావించిరో యాప్రతాపునికూఁతును, బద్మిని యనుదాసను—తుదకు నాతోడఁ జెప్పకయె వచ్చినను మీకడ నేను నాకడసారి వీడుకోలు గైకొన వచ్చినందులకు—నాసాహసము మన్నింతు రని ప్రార్థించుచున్నాను. నేను మిమ్ములఁ బ్రేమించితిని. కాని యాప్రేమ నిరాకరింపఁబడెను. కావున నాప్రేమయే నాకు దయాస్వరూప మగుమృత్యువును శరణ్యము చూపెను. నామహారాజ్ఞి రంజనీదేవికి నమస్కారములు—నాబాల్యసఖుఁడు ప్రభాకరసార్వభౌముఁడు దిగ్విజయము గాంచి యార్యధర్మమును శాశ్వతోన్నతిజగద్గురుపీఠమందు సుస్థాపితము జేయుగాక. అంతటికడ సెలవు. ఈనాదేహమున కుచితసంస్కారములు జరుగఁగల వని నమ్ముచున్నాను. నీవును విజయా! నాయాత్మశాంతికొఱకు దైవము * *

అటుపై నిఁక నక్షరములు లేవు. వంకరలు తిరిగి యొకగీతపడి యున్నది.

రంజనిమోము పాలిపోయెను. నాలుక తలఁబడఁజొచ్చెను. విజయసింహుఁడు గోడ నానుకొని నేలపైఁ జతికిలఁబడి కూర్చుండెను. అచ్చటివా రందఱకును గన్నులవెంట నప్రయత్నముగ నీరు కారఁ జొచ్చె.

ప్రి:—చూచితివా రంజనీ! విజయా! ఏమిది? నీ విటులఁజేయువాఁడ వని నే నెన్నఁడు ననుకొనలేదు.

వి:—ఆకన్యాలలామ నన్నుఁ ద్రికరణశుద్ధిగఁ బ్రేమించిన మాట వాస్తవము కాని యది స్వేచ్ఛాయుక్తం బగునరునియిష్టానిష్టముల నాధారము చేసికొని యుండనేరదు కద—ఆపెతండ్రి కోరినచొప్పున నేనటులచేసితిని. అయిన నిట్టిస్థితి సంభవించు నని యెఱుంగ నైతి.

రం:—ఎట్లయినను నీ వామెను మరణమునుండి కాపాడవలసినది. రంజనీవిజయులు నాలుగు నేత్రములు కలిసికొనెను. తోడనే రంజనిచూపులు నేలకు వ్రాలిపోయెను.

ప్ర:—అయినచో నీమణిహార మాబాలికకంఠమం దేలయున్నది. రంజనీవిజయులు నిరుత్తరులైరి.

ప్రి:—ఏమి! ఎవ్వరును మాటాడరు. అంతట మూఁగవాఁడు రంజనిని జూపుచు నామె గవాక్షమునుండి పద్మినిపై విసరికొట్టె నని సంజ్ఞలతోఁ బ్రభాకరున కెఱింగించెను.

ప్రభాకరుఁ డొకక్షణమాత్రము కన్నులు మూసికొని,

ప్ర:—రంజనీ! నీవు భారతసామ్రాజ్యపట్టమహిషివి? నాధర్మపత్నివి. విజయా! నీవు నా కాబాల్యస్నేహితుఁడవు. అర్యోత్కృ

స్వధర్మసంరక్షణదీక్షాబద్ధకంకణహస్తుండవై చంద్రహాసము ధరించి నిలిచెడిసర్వసైన్యాధిపతివి.

రం:—ఆర్యసార్వభౌమా! కాను నే నట్టిదానను గాఁజాలను

వి:—మహారాజ! తగను. అందులకు నేతగను. పదవీచ్యుతుఁడను.

ప్ర:—హా! తాత! వసిష్ఠ! నీవాక్యములు కర్థ మిప్పుడు భయంకరముగఁ బరిణత మగుచున్నది— హా! ప్రభాకరా! నీజీవిత మెటులవ్యర్థ మగుచున్నది. ఓపావనమగువిధీ! నీ వంధురాలవని క్రూరురాల వని నిందింతువా రజ్ఞులుసుమా! నీవు ధర్మమూర్తివి. మానవునికర్మలకు నిష్పక్షపాతముగ ఫలము నిచ్చుచుందువు. మంచిది— రంజనీ! విజయా! మిమ్ముల నేను నిందింపను, మానవుని మానవుఁడు నిందించుట కనర్హుఁడు. మానవావస్థయందె కించిజ్ఞత యపరిపూర్ణత సహజముగఁ జేరి యున్నవి. సృష్టియందలి యీవ్యక్తులకు దయామయుఁ డగుపరమేశ్వరుఁడె పశ్చాత్తాపము కలిగించి విశుద్ధులం జేసికొని చక్కబఱచుకొనును— కానిహా! రంజనీ! విజయా! మీతోడ నే నెట్టిసంబంధము నుంచుకొనఁజాలను. పోండు యథేచ్ఛంపోండు. భరతమాత దురదృష్టము. పోండు నే నొంటరిగ నీసైన్యముల నెల్లవెంటఁగొని పోయి యవనుల నెదుర్కొందును. ఈస్త్రీతిలకమునకు చందనదారువులతో దహనసంస్కారములు జరుగుగాక. ఈనారీమణిరూపము సువర్ణమునందు లిఖించి అచ్చోటనె స్థాపింతురుగాక! ఈదివ్యమణిహార మాస్వర్ణపద్మినీకంఠసీమయందె ఖచితమై యాచంద్రార్కము వెలయుగాక— ఇదిప్రభాకర సార్వభౌమునిశాసనము.

సే:—దేవరవారిశాసనములు విధినిర్ణీతములుబోలె నవిలంఘనీయములు.

చారులు ప్రవేశించి పాంచాలకాశ్మీరపతులు యవనపక్షముచేరిరనియుఁ, గమలాకాంతుఁ డేలనో మతిచెడి తిరుగుచుండ వానిని ద్వైతవనంబున యవనులు బందిగఁగొనిపోయి రనియు నెఱింగించిరి. ప్రభాకరున కావార్త లేమియు విపరీతముగఁ దోఁచవాయె— నూతనవిచార మెద్దియుఁగలుగ దాయె.

ప్ర:—మంచిది. ఇంక నేమియు విశేషములు లేవా ? పొండు. అని చారులను బంపివేసెను. రంజని వీడిన కేశపాశములు నేల నంట వంగి తనతలను వంచి ప్రభాకరునిపాదపద్మములపై మోపి మ్రొక్కి నమస్కరించి నోటమాట రాక నంతఃపురము వీడి యెటకో వెడలిపోయెను.

వి:—పాపి నగుట నే పిరికివాడ నైతిని. కావున నే నాత్మహత్య గావించికొనఁజాల నైతి. అయిన నీ విజయుఁడు బొందిలో ప్రాణ మున్నంతకాలము యథాశక్తి తనదేశమాతఋణము తీర్చుకొనుటకె ప్రయత్నించుచుండును.

అని పద్మినిమృతకళేబరమునకు నమస్కరించి వెడలిపోవును.

ప్రభాకరుఁడు పెద్ద నిట్టూర్పు విడిచి "మహావిప్లవ మాసన్నమగుచున్నది. ధర్మాధర్మములు రెండును పాండవకౌరవాక్షౌహిణులవలె ప్రళయమునందు లయము కానున్నవి. ఏలవిచారము!—ఏలయానందము!—కాని హా!—హా! ఈపద్మి—నీ—ప్ర—భా—క—రు—లకే—పరిణయ మయిన * * * * "ధర్మసామ్రాజ్య మీయార్యావర్తమున సుస్థిరంబై వెలసి యుండదే" అని అశరీరవాక్య మొండు వినబడినది. ప్రభాకరుఁ డులికిపడి నింగి దిక్కుచూచుచు "ఔ. నిదివసిష్ఠువాక్యము—నిశ్చయముగ జాతికుల సాంకర్యదోషకర్మపరిపాక మిదియ" అని సత్యమును గ్రహించెను. కాని యిప్పు డేమిలాభము! లోకపరిణామమున కాధారసూత్రి

మగుకాలమునందు జారిపోయిన యొక్క క్షణము దిరిగి చేఁ జిక్కదు కద !"

అయినను నిష్కారుణకర్ముఁడగు ప్రభాకరుఁడు రాత్రిమందిరమును వీడి కవచఖడ్గములఁ దాల్చి సైన్యములకు స్వయముగ నాయకత్వము వహించి పశ్చిమాభిముఖుఁడై శత్రువులఁ బాఱఁదోలఁజనుచుండెను.

౨౮

సార్వభౌముని శాసన మనుసరించి పద్మినికి మహారాణికివలె నంత్యసంస్కారములు జరిగెను. ఆయువతీరత్నముయొక్క స్వర్ణవిగ్రహముకూడ శ్మశానవాటికయందె ప్రతిష్ఠింపబడెను. * * *

సాయంసమయ మైనది. భూమ్యాకాశంబులు రక్తవర్ణము దాల్చినవి. కమలకాంతుని భార్య వసుమతి యాసమయమున నొంటరిగ రుద్రభూమియందు విహరించుచుఁ బద్మినీస్వర్ణవిగ్రహముకడకు వచ్చి "నాకమలాకాంతు నెందు దాచితివి చెప్పవే" అని కాలితో గట్టిగఁదన్నెను. పద్మిని మాటాడలేదు. కాని వసుమతి కాలుపగిలి రక్తము చిమ్మజొచ్చెను. వసుమతి యదిసరకు సేయకయె పిచ్చిదానివలె నేమేమియో ప్రేలుచుండెను. నిజముగ వసుమతికి గూడబిచ్చి యెత్తినటులనే తోఁచుచున్నది. ఇంతలో రంజని అచ్చటికి వచ్చి "చెలీ! వసుమతీ! ఏమే కాలురక్తము కారుచున్నది!" అని ప్రశ్నించెను. శ్మశానవాటికయందు మహారాణిని గాంచినంతనె వసుమతి నిర్ఘాంతపడి నిల్చి "ఏమియూ! నాఁడు నిన్ను బరిహసింపఁదలఁచినందులకు ఫలము నేఁడు నాకె ప్రత్యక్ష మైనది. కాని మహారాణి నేఁ డిందులకు రాఁగతం బేమి!" అని యడిగెను.

రం:—మహారాణి యెవరు?

వ:—రంజనీదేవి

రం:—కాదు.

వ:—మ ఱెవ్వరు?

రం:—పద్మినీకాంత

వ:—అదేల?

రం:—రంజని ప్రభాకరునికి తగదు. పద్మినీప్రభాకరులకు తగియుండెడిది.

వ:—అయ్యో! అట్ల నెద వేమి?

రం:—సత్యమునె వచించుచుంటిని. రంజని యిఁక నసృతము లాడదు. కపటము బూనదు.

వ:—నా కేమియు బోధపడుట లేదు.

రం:—సార్వభౌముఁడు నన్ను బరిత్యజించెను.

రంజనీవసుమతు లిరువురును బిట్టువాపోయిరి. వసుమతి "ఏలపరి త్యజించె" నని యడుగలేదు. రంజని చెప్పలేదు. కారణ మిరువుర ను విప్పి చెప్పినటులనే యున్నది—ఎట్టకేలకు రంజని వసుమతీ! ంచుమించుగ మన మిరువుర మొక్కటిరుగనే యుంటిమి—ఇఁక నకు గతియేమి?

వ:—ఏమున్నది దేవీ! అధోగతియె!

రం:—నా కొక్కయుపాయము తోఁచుచున్నది. ఎట్టినిర్భా గ్యురాలి కైన నాకలిబాధ తప్పదుగద! ఎటు లయిన నాకు నాతం యగుయవనాధీశునికడకు బోవలె నని యున్నది. కానియొంటరి బోవుటకు సాహసము చాలకున్నది. సిగ్గగుచున్నది. నీవుకూడ చ్చినయెడల మన మిరువురము కలసిపోదము—ఇచ్చట నిఁక మ కేమున్నది?

వ:—నా భర్త యేమెటుబోయెనో వెతుకికొన నక్కఱ లేదా!

రం:—కమలాకాంతుని వారుబంధించి రఁట, ద్వైతవనంబున జిక్కెనఁట. వానివిముక్తునిఁ జేయునుపాయము నే నరసెద. రమ్ము! చెలీ! కలసిపోదము.

వసుమతి వల్లెయని యంగీకరించెను. ఇరువురును యడవిదారులఁ బట్టి యవనస్కంధావారము చేరఁబోవుచుండిరి. మార్గమధ్యమునఁ జీఁకటిపడినది. రంజనీవసుమతు లిరువురు మఱ్ఱివృక్షముక్రింద నెండుటాకులపై బరుండిరి. వసుమతికి క్షణములో గాఢనిద్ర బట్టెను. కాని రంజనికి నాఁడుకన్నుమూత వడ దాయె. అటులనే వటశాఖాంతరములనుండి గగనము తిలకించుచు గతము తలపోసికొనుచు రంజని పఱుండి యుండెను. కట్టెదుట— మఱ్ఱియాకులనడుమనుండి యొకనక్షత్రము మినుకుమినుకు మనుచుఁ గనఁబడుచుండెను. రంజని రెప్ప వేయక దానినె తిలకించుచుండెను. ఇంతలో నానక్షత్రము క్రమక్రమముగ వృద్ధినొంది పెద్ద దగుభూతలమునకు దిగుచున్నటులఁ దోఁచె. ఇంకను మిక్కిలిసమీపించె. మిక్కిలిచేరువకు దిగుచున్నటులఁదోఁచె. సమీపించినకొలఁది కాంతిపుంజము యొకకాంతామణి యాకృతి దాల్చుచుండెను. ఇంకను సమీపించెను. భూమికి నొకజానెఁడువఱకు వచ్చినటు లుండెను. రంజని యదరిపడి లేచి యెడమచేతిపై నానికూర్చుని— భూమిని తాకకుండగ నతిసామీప్యముగ వచ్చిన యాతేజోమయస్త్రీరూపమును గాంచి భయ మంది దిగ్భ్రమగాంచి డగ్గుత్తికతో—

రం:—ఎవరు ?

ప్రియం:—మీకొఱకు ప్రాణముల విడచిననేను—

రం:—హా! ప్రియంవదా! ప్రియంవదా! ప్రియంవదా! క్ష

మింపుము. ఇంతవఱకు నీమాటయే మఱచిపోతిని. ఉన్నతపదవియం దున్నది. యామాంద్యత, అధికారమదాంధత!

ప్రియం:—కోరున దేమనగా—

రం:—ఇప్పుడు నే నేమికోరికలఁ దీర్పఁగలను. సఖి—నన్ను గూడ నీవెంటఁగొనిపొమ్ము. తప్పక వచ్చెదను.

ప్రియం:—నీవు చేసినద్రోహము చాలును. అలకసుందరుని తోఁ గలయవలదు—భరతఖండమునకు సామ్రాజ్ఞివిగాఁ గోరకుము. పశ్చాత్తప్తురాలవు గమ్ము—ఉపవాసాదివ్రతంబులఁ బూనుము—అరిషడ్వర్గమును జయింపుము—ఆశల కింకను లోనుగాకుము—అలకసుందరునిఁ జేరబోకుము—ఆప్తవచనముల నాలకింపుము.

అని వాక్యపరంపరలు తంత్రిస్వనంబుగ సస్పష్టముగ వినబడజొచ్చెను. క్రమక్రమముగ నిందిధనస్సువలె యాతేజోరాశి యంతర్థాన మందెను. "ఆలకింపుము" అనువాక్యము ముగియుసరికి అటనంతయు నంధకారమె. రంజని నల్గడల తేరిపారి జూచెను. ఎప్పటి స్థానమున మునుపటివలెనే చుక్కమాత్రము మినుకుమినుకుమని మెఱయుచుండెను. కీచురాలనిస్వనము యథాప్రకారము వినఁబడుచుండెను. వసుమతి యింకను ప్రక్కను నిదురించుచునే యుండెను.

రం:—ఆహా! ఏమిచిత్ర మిది? ఇంద్రజాలమా? కాదు—ఇంద్రియవిభ్రమా? అదియుఁగాదు—నామనోగతం బగురహస్యము, ఈవ్యక్తి యెవరు? ఎటులగ్రహించెను! వసుమతితో నైనఁజెప్పలేదే లేక యిదియొకస్వప్నమా? ఏమైన నేమి!—ఇప్పు డటుబోవుదునా? యిటుఁ బోవుదునా? ఎటు బోవుదును? నేను దురదృష్టవంతురాలనని నాగతచరిత్రయే చెప్పుచున్నది. ముందుమాత్రము నాయాశలు ఫలించి విజయుండు మహారా జగుటయు నేమహారాణి నగుటయు

సంభవింపనేర్చునే? అ దేమిపాపమో, పుణ్యమో కాని విజయుని యెడఁ బ్రేమ నాహృదయమును వీడుట లేదు.

గాండ్రుగాండ్రుబొబ్బ లిడుచు భయంకర మగునొక వ్యాఘ్రి మొదురంజనీవసుమతు లున్నచోటికతి వేగముగ నుడాములమీఁద వచ్చుచుండెను—ఆ చిమ్మచీఁకటియందు పెద్దచింతనిప్పులవలె దాని రెండుకన్నులుమాత్రమె దృగ్గోచర మగుట నుతిఅంతభీతిఁ గొలుపు చుండెను.

రంజనిమనస్సును వేధించుచుండిన సమస్య నతిత్వరితముగఁ బరి ష్కరింపఁబడెను—ముందునకు పయనము సాగుట యీశ్వరున కిష్టములేదు కావుననే ఈ బెబ్బులిమనమీఁదికిప్పుడు పంపఁబడుచున్న దని రంజని నిశ్చయించుకొని—వెనుకకుఁ బాఱిపోవుటయు నసంభ వమె. మరణమె ధృవ మని నిశ్చయించుకొని "ఈశ్వరా! మేము నీ చేతిలోని కీల్బొమ్మలము—అంతయు నీదే భారము—నీయిచ్చవ చ్చినటులఁ జేసి వినోదించుము" అని యూరక కొయ్యబొమ్మనవలె నిలువఁబడి యుండెను. వసుమతి లేచి యేమియుఁదెలియక బిగ్గరగ వాపోవుచుండెను. పులియు సూటిగా జను లదూరములో నున్నది. అంతలో నెచ్చటనుండియో నారసము వచ్చి దానికుడిప్రక్కలోనుం డి జొచ్చి ముఖమునుండి సగమువఱకు దూసుకొని వచ్చెను—తోడ నే పులియుఁ దనసహజశౌర్యము ప్రకటితము కావెనుకకుఁ దిరిగి తన శత్రువుపై కొక్కుమ్మడి లంఘింప నుంకించుచుండ మఱియొక బాణ ము వచ్చిదానిముందరపాదముల నఱికి వైచెను. అంత నిన దేహము నుండి కారినరక్తప్రవాహములోఁబడి పొరలిపొరలి ప్రాణములవిడిచెను.

ఇంతలో నచ్చటికి విల్లంబులు బూని కవచఖడ్గములఁ దాల్చిన విజయసింహుండు వచ్చి రంజనీవసుమతులఁ గాంచి,

వి:—మీ రెవ్వరో మిక్కిలి యదృష్టవంతులు— మిమ్మల

నేఁజూడనే లేదు. వ్యాఘ్రముగదా యని శబ్దమును బట్టి గుఱివెట్టి కొట్టితిని.

వ:—విజయసింహప్రభూ! నేను గమలాకాంతునిభార్యను, దురదృష్టవంతురాలగువసుమతిని ఈమె మనమహారాణి రంజని. మీ మూలమున మేము తిరిగి తల్లిగర్భమునుండి బ్రతికి బయటఁబడితిమి.

రం:—విజయా! విజయా! విజయా!

వి:—మీ రెందుబోవుచుండిరి?

రం:—నీవు?

వి:—రణరంగమునకు.

రం:—ఏల?

వి:—విధ్యుక్తకర్మనిర్వహణార్థము— దేశమాతృఋణవిముక్త్యర్థము— సార్వభౌమవిజయసంపాదనార్థము—

రం:—విజయము ధృవమా?

వి:—పద్మినీదేవిపాదకమలములఁ బూజించి వచ్చుచుంటిని. విజయమునందు నాకు విశ్వాసము కలిగినది.

రం:—విజయ మందిన నీ కేమిలాభము?

వి:—ప్రభాకరునిసామ్రాజ్యము నిలుచును. ఆర్యధర్మము సంరక్షిత మగును. రంజనీ—ఏమిమాట లివి?

రం:—మన కేమిలాభము? నాతండ్రి యవనసార్వభౌముఁ డిప్పు డెచ్చట విడిసి యుండెనో?

వి:—ఇప్పు డచ్చటికి పోవలె నని యున్నదా?

రం:—నీవు కూడ రావచ్చును. వారు మనల సత్కరింతురు. కార్యావసర మున్నవారు తప్పక సత్కరింతురు. నీకే భరతసామ్రాజ్యము పట్టముకట్టెదరు. మనము గోల్పోయినయున్నతస్థానములఁ దిరిగి యాక్రమించుకొనవచ్చును.

వి:—నన్ను పట్టభద్రునిచేతు మనియు నీవు నాకుఁ బట్టమహిషి వగుదు వనియు నాకడ కిదివఱకే నీతండ్రి రాయబార మంపి యున్నాఁడు. కాని నే నప్పుడే యారాయబారము తిరస్కరించితిని. ఇప్పు డికఁజాలును. రంజనీ మన కిఁకఁజాలును—ఉన్నతపదవులు చాలును. వైవాహికసుఖములు చాలును—జీవితములు క్షణభంగురములు—మృత్యువు వెన్నంటి వచ్చుచున్నది. అదిగుర్తించుకొనుము. ఇప్పు డీవ్యాఘ్రమువలనిగండమే ఆసత్యము నీకుఁ గొంత యనుభవములోనికి తెచ్చి యుండును. నీవు చెప్పినటుల వల్లె యని మన మొకయడుగుముందు వేయగని యేనల్లత్రాచయిననీచీఁకటిలో మనల నొక్కరిని కాటువైచినవై వరాదా? అప్పు డీనీయోజనలు, ఆశలు, ఆకాశహార్మ్యము లేమగునో—ఐహికభోగము లెందరుగునో యించుక యారసి వానిఁదెగిసికొమ్ము. చాలును. మన సంబంధము యిఁకఁజాలును. నీశరణోపాయము చూచుకొనుము. అజ్ఞానమునఁ బడిపోకుము.

రంజని కొక్కమాఱుగ మనసు విరిగిపోయెను. వైరాగ్యము కలుగుచున్నది.

రం:—పాప మీవసుమతి భర్తను విడిపింతు నని మాట యిచ్చితినే?

వి:—అయ్యో! కమలాకాంతుఁడా! కాలముచేసినాఁడఁట. వారు బంధింప యలకసుందరుని మోఁకల నుంచిరి. అంతట వాఁడు పాములచేఁ కఱపించి చంపించినాఁడు. పిచ్చివాఁ డనియైనఁ కనికరింపఁ డాయె.

ఆవార్త వినినంతనే వసుమతి భూమిపైఁ బడి దొరలుచుఁ బొక్కి పొక్కి యేడ్వసాఁగెను. ఎట్టకేలకు వసుమతి నూరడించి రంజనీవసుమతులకు త్రివేణీప్రాంతమునకు దారిచూపి విజయుఁడు పాంచాలమం దేర్పడియున్న రణరంగమున కరిగెను.

పాంచాలమున యవనులకును నార్యులకును ఘోరయుద్ధము జరుగుచుండెను. యావనుల యుద్ధకౌశలమును, నార్యుల ధైర్యసాహసములును, యవనుల విజిగీషయు, నార్యుల స్వేచ్ఛాసక్తియు యవనుల ప్రభుభక్తియు నార్యుల దేశభక్తియు నొండొంటిఁ బ్రతిఘటించి బహువిధముల విజృంభించుచుండెను. కాని మొత్తముమీఁద జయము యవనునివైపునకే మ్రొగ్గుచున్నటు లున్నది. అయినను బ్రభాకరుఁ డుత్తమాశ్వముపై నెక్కి చంద్రహాసాలంకృత మగుహస్తము నెత్తి, తనసైన్యపంక్తులనడుమ నెల్లెడల మెఱపువలె మెఱయుచు, నిరాశాంధకార మించుక పొడసూపునంతనె తిరిగి వెంటనే యుటనూతనోత్సాహకాంతుల వెదఁజిమ్ముచుండెను.

సాయంతన మైనది. ప్రభాకరుఁడు శిబిరమునం దొంటరిగఁ గూర్చుని యిటులఁదలపోయుచుండెను. "యవనులజేయులై తోఁచుచుండిరి. అక్కటా! వారిసాఱఁదోలు నుపాయము గానరాకున్నది. నాసైన్యములో నిరుత్సాహము పొడసూప మొదలిడెనుగా నేఁడు? హాదైవమా! నీ కింక నార్యావర్తముపై దయకలుగ లేదా?

ఇంతలో విజయసింహుఁడు గూఢచారివేషంబున శిబిరము ప్రవేశించి సార్వభౌముని పాదములకడ సాష్టాంగపడి లేచి నిలువఁబడెను. విజయుఁడు ప్రభాకరునికడ గూఢచారిగాఁ గుదిరెను. యుద్ధమునందొకసైనికుఁడుగ సంగర మొనర్చెను. ప్రభాకరుఁడు విజయునిఁ జాల వఱ కానవాలుపట్టెను. కాని గాంభీర్యము వహించి యావిషయమై విజయుని నేమియు నడుగలేను.

వి:—జయము మహారాజా! జయము.

ప్రి:—నీవు మా కీయుద్ధమున మొదటినుండియు తోడ్పడు చుంటివి. కాని నేఁడు......

వి:—అట్టిమాట ప్రభువువారినోటినుండి రాఁదగినది కాదు. మనబలములనిరుత్సాహ మంకురింపఁదొడగినమాట యనుమానము. కాని శత్రుబలములు నిరాశయందు మునిగిపోయి యున్నవి.—నేటికి వారిబలములలో మూఁడవవంతు సర్వనష్టమై నశించినది. నేఁడు వారియేలికనేఁ సల్లతాఁచు కాటువైచిన దఁట.

ప్రి:—అక్కటా! యేమి దురదృష్టము!

వి:—మనమహాదృష్టము! ఈశ్వరుఁడు ధర్మపక్షమునసే యుండును." ఇంతలోఁ గొందఱు సేనానాయకులు వచ్చి "యవనులు తెల్లజెండా నెత్తిరి. ఏమిసెలవు! ఏమికర్తవ్యము!" అని యడిగిరి.

ప్రి:—వారు తెల్లజెండా నెత్తిరా! వెంటనే మనసైన్యముల నుగూడ "నాగుఁ" డని యాజ్ఞాపింపుఁడు.

ఒకసేనాని:—దేవా! ఇట్టిమంచితరుణమును మన మేజార విడువవలయును.

ప్రి:—వారి ప్రభువు సర్పదష్టుఁడై పడియుండె నఁట!

సేనాని:—మఱియు మంచిదికద! ఇప్పుడె యొక్కుమ్మడి వారిపైఁబడి పేరులేకుండ నాశనము జేయవచ్చును. మనసైన్యము లలసిపోవుచున్న వని తెలిసి భగవంతుఁడేమన కిట్టిశుభావకాశము కలిగించి యుండును. ధర్మ యేవ జయతి యనుసూక్తి యేల యనృతమగును?

ప్ర:—ఆర్యులు ధర్మాశయబద్ధు లగుదురో కాదో యిప్పుడు గదా సత్యము తెలియవలయు నని యీరీతి కల్పించెను. ఇప్పుడు యవనునిపై విజృంభించుట నీచము. పిరికిదనము—పౌరుషహీనము అధర్మము—ఆర్యునకుఁదగనిపని. ఇంతకుపూర్వమే పాముకాటునకు

కీలుగుఁడు వారి కిత్తు మని వార్త నంపి యుంటిమి. కాని మనయొద్దనుండి అట్టిసహాయము కోరి యంగీకరించుట వారికి గౌరవము కాదని వారు నిరాకరించి యుండిరి.

వి:— దేవ! అటుల కాదు. మన మే విషయమైన నంపుదుమేమో యని వారు భయపడిరి. ఎట్టివారి కట్టియూహాలె తోఁచుచుండును.

ప్రి:— కాని వారి కీసర్పవిషమునకుఁ దగుచికిత్స తెలియదు. ఆకారణమున నిండుజీవు లెన్నియో గతించుచున్నవి. ఇంక నాలసింపఁ జనదు— నేనె యిప్పుడు స్వయముగాఁ బోయి అలకసుందరుని మృత్యువుబారినుండి కాపాడెదను.

అందఱును దెల్లబోయిరి. ఏమిచేతురు? నాఁడుకురుక్షేత్రమున ధర్మరాజు గురువందన మాచరింప కౌరవశిబిరమునకుఁ పాదచారియై పోవుచుండ నెవ్వ రాపగలిగిరి?

యుద్ధము తాత్కాలికముగ విరామ మందినది. * * *

యవనస్కంధావారమున నొకవిశాల పటకుటీరమున నలకసుందరుఁడు పాన్పుపైఁ బడియుండెను. అతనిపజ్జ నొకయోగిపుంగవుఁడుఁ పద్మాసనము వైచికొని ధ్యాననిశ్చలుఁడై కూర్చుని యుండెను. అతనిచూపు అలకసుందరుని వామపాదముపై స్థాపితమైనటు లున్నది. ఆకాలిబొటనవ్రేలిపైననే పాము కఱచినది! అప్రక్కనే సాయుధులై యంగరక్షకులును కొందఱు యుద్ధమంత్రులును, యవనరాజవైద్యులును రెప్పవేయక యోగిపుంగవుని ధీరమూర్తివంతమును దిలకించుచుండిరి. సూదిరాలినను వినబడునంతటి నిశ్శబ్దము! అలకసుందరుని యవయవములందు చైతన్యము దృశ్యాదృశ్యముగఁ బొడఁగట్టుచుండెను. ముఖమున జీవకళ మబ్బుమాటునుండి కానవచ్చు లేవెన్నెలవలె నించుకించుక దోఁచుచుండెను. యోగిమోమున

పూర్ణ నిర్మలానందము సూర్యోదయమువలె స్పష్టముగఁ బ్రకటిత మగుచుండెను.

అంత నాతఁ డలకసుందరునికుడిచేతి నత్తిపట్టి నాడిపరీక్ష చేయఁ దొడఁగెను. అందఱును వింతగా నాత్రముతోఁ జూచుచుండిరి.

ప్ర:—"బ్రదికెను! భయములేదు." అని చెప్పెను. అప్పు డచ్చటివారిమన స్సెంతయానందించెనో వారికే యెఱుక! మృత్యుంజయుఁ డని భావించి భక్తిగౌరవములతో యోగిని వీక్షణమాలికలతోఁ బూజించుచుండిరి. యోగిస్వచ్ఛ మగుజలము నించుక తెమ్మని కోరెను. తళతళమెరయుచున్నచిన్నగాజుగిన్నెతో నిర్మలోదకములు క్షణములోఁ దీసికొని రాఁబడెను. ఆజలమును బరిశీలించి చూచి యోగి తనయొద్ద నున్న యొకయెఱ్ఱనివేఱుముక్క నానీటియందు పడవైచెను. పదికనురెప్పపాటుకాలములో నీ రంతయు కూడ నెఱ్ఱపడిపోయెను. ఆనీటిలో వేపచిగురు ముంచి యలకసుందరునిమెడమకాలిబొటనవ్రేలిపై నద్దెను—అటులనే వానిపెదవులఁ గూడనీటితోఁ దడిపెను.—అప్పు డచ్చటివా రంద ఱొక్కమాఱేలనో యుఁలిక్కిపడిరి. కాని యేమియు మాటాడలేదు—అలకసుందరుఁడు పెదవులు విప్పి చప్పరింపఁదొడఁగెను. యోగి మఱిరెండు మూఁడు జలబిందువులతో వానినాలుక తడపెను—అలకసుందరుఁడు కనువిచ్చి చూచెను.

వ్రి:—యువనసార్వభౌమా! యె ట్లున్నది?

అనిపలుకరించెను. అలకసుందరున కాపిలుపు వినఁబడినట్లు స్పష్టమయ్యెను. కాని తిరిగి చెప్పినజవాబు స్పష్టముగ వినఁబడలేదు.

ప్ర:—ఈ ఔషధమును గుటక వేయుము.

అని చెప్పి పదిలముగ నాజలపాత్రము నోటి కందిచ్చెను. మూఁడు గుటక లించుక శ్రమ మైనను, రెండవగుటుక సులువుగఁ బడినది.

వ్రి:—(అచ్చట నున్నమంత్రివంక(దిరిగి) చికిత్స పూర్తి అయినది. నేను వెడలిపోయెదను.

మంత్రి:—అటుల సెల వీయవలదు. యవనులు కృతఘ్నులు కా(జాలరు.

వ్రి:—చాలు. ఈమన్ననయె చాలు. పరుల కుపకారము చేసిననాచేయ గలుగుటయందె తత్ప్రతిఫలము కలదు. అన్యమువలదు"
అని లేవబోవుచుండ

అల:—మహానుభావా! అదిమీకు(దగదు. పోవలదు. మీ ఋణము మే మెట్లును దీర్చికొన(జాలము. అయినను యేదో......

వ్రి:—ఆహా! సార్వభౌమ! నీవు బ్రదికితివి. నా కదియె కావలసినది. నే నన్యము కోరను.

అల:—మీరు మహాత్ములు! మీయార్యజాతిని నేను సంశయించి యవమానపఱచితిని. ఒకప్పుడు మీయేలిక వ్రిభాకరుడు మాకు సందేశ మ పి యుండెను. "సర్పవిషమునకు విఱుగుడు కావలయునేని మేము సంతోషపూర్వకముగ మీ కాయోషధి నిచ్చెదము." అని కాని యప్పుడు మే మార్యనిశాతా దాగ్యహృదయము తెలిసికొని నమ్మ జాలకపోతిమి. ఆపాపమునకు(దగినప్రాయశ్చిత్తమైనది.

వ్రి:—జరిగినదాని కేమి? ఇప్పుడు మీరు కోరుదురేని యామూలికాప్రక్రియ నే నెఱింగింప(గలను.

అలకసుందరు(డు మంత్రులవంకను, రాజవైద్యులవంకను జూచెను. యవనవైద్యులు యోగికి సమస్కరించి "మహాత్మా! తమ కట్టియనుగ్రహము కలుగుటచే మేము ధన్యులము.—అహా! ఆర్యావర్తమునందేకద యొకట జ్ఞానసూర్యు(డుకూడ నుదయించుచుండుట!"

అంతట యోగి తనయొద్ద నున్న యోషధి వారల కిచ్చి దానివి శేషింగించి, యుపయోగించువిధాన మెల్ల నుపదేశించెను.

అల:—మీరు మావెంట మాదేశమునకు విచ్చేసి మమ్మను గ్రహింపరా ?

ప్రి:—వచ్చిన రానచ్చును. కాని యార్యులు స్వప్రయోజనాపేక్షితులై యన్యదేశములకుఁ బోవువారు కారు. నేను సెలవుఁ దీసికొనియెద."

అల:—పునర్దర్శనము—

ప్రి:—"భగవద్విలాసమ్ము" అని చెప్పుచు వెడలిపోయెను. యవనస్కంధావారమున వాని కెదురైనవారందఱును సాక్షాత్కరించినపరమేశ్వరునివలె, భక్తితో నమస్కరించిరి. యోగియవనశిబిరములు దాఁటి, ఆర్యశిబిరాభిముఖుఁడై చనుచుండెను—ఇంతలోనె, ఏమూలనుండియో, ఆర్యసేనానులు వచ్చి వానికి నమస్కరించి సగౌరవముగఁ దమస్కంధావారమునకుఁ గొనిపోవుచుండిరి. ఆయోగి ప్రభాకరుఁడని వేఱుగ వ్రాయ నక్కఱ లేదుగద!

అయినను నావిషయము యవనులకు స్పష్టముగఁ దెలియదాయె. ప్రభాకరుఁడా ? లేక ప్రభాకరునికడ నుండుఘనవైద్యుఁడా యని సంశయింపఁదొడంగిరి. ఎట్లయినను యవనగౌరవమునకు నేఁడు కొంతవన్నె తఱిగెను. లాఘవము కలిగెను. అనుభావము యవనశిబిరమునం దంతటను వ్యాపించెను.

* * *

తిరిగి యుద్ధము ప్రారంభమాయెను. ప్రభాకరునిసైన్యములకు విశ్రాంతి చాలదు. విజయసింహుఁ డొకయోధుఁడై పోరుచుండెనే కాని సర్వసైన్యాధిపత్యము వహింపలేదు. విజయుఁడు తన్ను ప్రభాకరుని శేషింగించుకొనలేదు. ప్రభాకరుఁడును యుద్ధనిశ్చయము

చేయఁదలచుకొనలేదు. దైవయోగమునఁ బ్రభాకరుని సైన్యము లోడిపోయెను. చాలవఱకు యుద్ధభూమిని మడసినను, మిగిలినవారు నల్దిక్కులకు చెల్లాచెదరై పాఱిపోయిరి. అయినను ప్రభాకరుఁ డింకను యుద్ధము విరమింపఁ డాయెను. కాని యేమిలాభము! తుదకు యవనులు ప్రభాకరునిపట్టుకొని ఖైదుచేసిరి. యవనస్కంధావారము లెల్ల విజయోత్సవములతో మాఱు మ్రోగుచుండెను.

నేఁడు విద్రోహి యగుప్రభాకరుని యవనసార్వభౌముఁడు విచారించి శిక్షించు నట?

తెల్లవారునప్పటికే పటమందిర మెల్ల నానాదేశాగతు లగురాజబృందములతో, దండనాయకులతో సాయుధు లగుయవనయోధులతో, నిండి యుండెను. శృంఖలాబద్ధహస్తుం డగుప్రభాకరుఁ డలకసుందరుని మ్రోల నిలువపెట్టఁబడెను. అంతట

అంతిరో:—మహారాజ! యీప్రభాకరుఁడు పాతనేరస్థుఁడు. ఇదివఱ కొకసారి దేవరవారిచే శిక్షింప బడి ఖైదు ననుభవించెను.

అలక:—ఔను. చక్కగా జ్ఞాపకము చేసితివి. అప్పుడు ప్రభాకర! మాయవ్యాజకరుణాకటాక్షముచేత నేకద చెఱనుండి విముక్తుఁడవైతివి! ప్రభాకరుఁడు జవాబుచెప్పక నిర్లక్ష్యముగ నిలువఁబడి యుండెను.

అంతి:—సత్యము. కాని కృతఘ్నుఁ డగుటచే నామేలు మఱచి ప్రభువుగారిమీఁద నే కుట్రలు పన్ని విద్రోహము గావించినాఁడు. ఈమా రెంతమాత్రము దయకు పాత్రుఁడు కాఁడు.

అలక:—ప్రభాకర! నీవు రాజద్రోహివై యవనసామ్రాజ్యమునకుఁ జెందిన యార్యావర్తమునందు తిరుగబాటు లేవదీసితి వని నీపై నేర మారోపింపఁబడినది. నీ వేమిచెప్పఁగలవు!

ప్రభా:—నే నార్యుఁడను. మీరు యవనులు. యవనరాజగునలకిసుందరుఁడు నాప్రభు వని నే నిదివఱకెన్నఁడును నంగీకరించి యుండలేదు. ఇప్పుడును నంగీకరింపను. కావున మీరు వచించెడి "రాజద్రోహి" శబ్దము నాకెటు లన్వయించునో తెలియకున్నది. నేను బ్రతిమానవునకు ధర్మ మగుస్వదేశోద్ధరణమునకై నా శక్తికొలఁది పాటుపడితిని. దానిని మీరెటుల భావించికొనినను నే నరకుచేయువాఁడను గాను.

సభ యంతయుఁ గోపముతోడను, ఆశ్చర్యముతోడను పులకాంకిత మై పోయెను.

అలక:—బీరములు చాలును. మొన్న మొన్న నే యాకచులాకాంతుని గతి యేమయ్యెనో యెఱుఁగదు కాబోలు.

అంతి:—ప్రభాకర! ఇటువినుము. వాఁడును రాజద్రోహము గావించినందులకే శిక్షింపఁబడెను. అరచేతులలో నిప్పు లుంచఁబడెను. గడ్డము, మీసము, తలవెండ్రుకలు కొంచముకొంచెముగ పీకివేయఁబడెను. పిదప గ్రుడ్లు పీకివేయఁబడెను. పిమ్మట కాలివ్రేళ్లు నరుకఁబడెను. తరువాత రెండుచేతులకును రెండునల్లత్రాచులు చుట్టుకొని కంఠమునందును, కడుపుమీఁదను గాటులు వైచి చంపివేసెను.

ప్రభాకరుఁ డంతట నొకమందహాసము గావించి "దేవుఁడు దయానముద్రుఁడు మిమ్ముల క్షమించుగాక!" యని యనెను.

అలక:—నీయమోఘం బగు యాశీర్వచనముచే మే మెల్లరము ధన్యుల మైతిమి. రంజనిని నీ వేల లేవఁదీసికొని వచ్చితివి?

ప్రభా:—విధివిలసితము.

అలక:—ఇప్పు డెచట నున్నది. మిమ్ముల నిరువురకలపి యొక శిక్షింపవలయును.

పరిభా:—రంజనినిగాని మ రెవ్వరినిగాని మీరు శిక్షింప నక్కఱ లేదు. ఎవ్వ రెవ్వరిపై మీర లేయే నేరముల మోపఁదలఁచిరో ఆయానేరముల కెల్ల నేను బాధ్యుఁడ ననిప్రకటించుచుంటిని. కావున మీరాయిచ్చవచ్చినశిక్ష కెల్ల నేన గుఱియగుటకు సంసిద్ధుడను.

అలక:—బలాత్కారముగా సంఘటింపచేసికొనిన బాంధవ్యము తలంచియో—నీవు కృతఘ్నుఁడ వన్నమాట మఱచి నీయెడ దయ వహించియో నిన్ను నీనూఱు క్షమించి విడుతు రని యాశ కాఁబోలు. వెఱ్ఱియాశలఁ బెట్టుకొనకుము. నీమాటల కర్థము తెలిసి మాటాడుము. ఇది యవన సార్వభౌముఁడు న్యాయము తీర్చుటకు కొలువుతీరి యున్న దర్బారు యనిగ్రహింపుము.

పరిభా;—యవనుఁడు బంధించినంతమాత్రముననే నేభీతావహుఁడనై దిగ్భ్రమ చెంది యుండలేదు. వృథా కాలయాపనముతోఁ బనికాదు.

అలక:—అంతియోకుఁడా! వీని యిప్పటికి బంధించి యుంచి రంజని యెచ్చట నున్నదో వెతకింపుము. ఇరువురను జేర్చి యపూర్వం బగు శిక్ష విధింపవలయు.

పరిభా:—మంచిది. నాజీవితనాటకమందు చెఱసాలయె మొదటియంకము. తుదియంకముకూడఁ జెరసాలయె యగుట కడుంగడు రమణీయముగద!

అని భటులవెంటఁ జెరసాలకు నడచుచున్నపుడు పరిభాకరుని మోము మిక్కిలిపరిశాంతమై గంభీరమై యార్యనిప్రతిభ యిందే మూర్తీభవించెనో యన నుత్తేజితమై యొప్పుచుండెను. పరిభాకరుఁడు వెడలిపోయెను. కాని వానిరూపము, కంఠస్వరము యాయపూర్వ దివ్యమందహాసము, యచ్చటివారి మనోఫలకములపై గాఢంబుగ ముద్రింపఁబడి యనిర్వచనీయం బగుభయవికారమును గలిగించు

చుండెను. ఇప్పు డెవరు జయముగాంచిరి? ప్రిభాకరుఁడా? అలకసుందరుఁడా? అని యందఱు నొకవిధ మగుసంశయమునకు బోనయిరి.

చీఁకటి పడినది. జాములు గడచుచున్నవి. విజయోత్సవములతో నాటపాటలతో విందులతో, మద్యపానములతో యవనశిబిరములు మునిగి తేలుచుండెను——

మూఁడవజాము గడచినది. శిబిర మెల్ల నిద్రాదేవికౌఁగిటిలోఁ జొక్కి సుఖించుచుండెను.

"ప్రిభాకరు నెటుల నైన విడిపింపఁగలుగుదునా?" యని విజయసింహుఁడు తత్పరిసరములయందె బాఁగి తిరుగుచు నెన్నియోవిధములఁ బర్యాలోచనఁ గావింపుచుండెను. తుద కొక్కయు నుపాయము తోఁపక "ఒక్కసారి యాశిబిరముపై బడి కత్తికందినంతవఱకు కసిదీర ఱగవేసి వారిచేతులపడి సుఖముగఁ బ్రాణముల విడుతునా?——" అని తలంచును. తిరిగి "అది కార్యకారికాదు. అందువలన నేమియు బ్రయోజనము లేదు. నే నిటుల కేవలము క్రోధవివశుఁడనై పిచ్చివానివలె బ్రవర్తింపఁ దగదు." అని యనుకొనును. "దేశములోని కరిగి ప్రయత్నించి పీలగు నెడలఁ గొంతబలమును కూర్చుకొని వత్తునా?"—"అయ్యో! అదియెంతయో కాలము బట్టునే!— ఈలోపున నే సార్వభౌముని వా రేమిచేతురో!" అని వితర్కించుచుండును. "అయినచో నాపాపపరిహార మగునటుల——నామనసును దహించి వైచుచుండిన పశ్చాత్తాపము ప్రకటితమై కొంత యుపశమించునటుల నే నాప్రిభాకరసార్వభౌముని యవనచెఱనుండి విడిపి వఁజాలకుంటినిగదా!" అని నిస్పృహ చెందుచుండెను. ఇంతలోఁ జంద్రహాసుండు మూఁడువందల యాటవికులతో నటకు వాయువేగమునఁ బరుగిడుచు వచ్చెను. "కాని యుద్ధము పరిసమాప్తి యాయెను. ప్రిభాకరుఁడు బందీకృతుఁ డాయెను." అని వినినప్పుడు చంద్రహాసునిహృదయ మెటులుండెనో యె

వ్వరు వర్ణించి చెప్పఁగలుగుదురు! అది కేవలానుభవము వలననే తెలియఁదగినది. విజయసింహుఁడుఁ జంద్రహాసుని యా యాశాభంగజనిత మగుదుఃఖమునుండి తేర్చె.

వి:—అయిన నేమి! నాఁడు హనుమంతుఁడు సంజీవితో వచ్చినటుల నీ వీయాటవికులతో సరియగుసమయమునకే వచ్చితివి. ఈ మూఁడువందలబలముచాలును—, నిశాదేవియు, నిద్రాదేవియు మనపక్షమున యవనస్కంధావారము నిదివఱకే ప్రవేశించి యాక్రమించి యున్నవి. ఈవిలుకాండ్రు నీచేరువన్న కూఁతవ్రేటుదూరములో నూచల నెక్కుపెట్టి బారులు తీరి నిలువుమనుము. మన మిరువురము ద్రోణకృపాచార్యులు పాండవశిబిరమునఁ బ్రవేశించినటుల నే డీయవనశిబిరములఁ జొత్తము. మనచక్రవర్తిని విడిపించుకొనివత్తము.

చంద్రహాసుఁ డందుల కత్యంతోత్సాహముతో నంగీకరించెను. విజయసింహుఁడు నిర్ణయించినవ్యూహముచొప్పున యాటవికులందఱు నిలచి యుండిరి. విజయచంద్రహాసులు యవనస్కందావారము సమీపించిరి. సేన యంతయు సమ్మోహనాస్త్రబద్ధమై యున్నటుల నిశ్శబ్దము— నిశ్చైతన్యము—విజయచంద్రహాసు లిరువురును మొదటిద్వారము దాటి లోనప్రవేశించిరి. ప్రభాకరు నెచ్చట నుంచిరో యని వెతుక నారంభించిరి. ఎంద రెందరివో మహావీరులనాయకులపటకుటీరములు కానఁబడుచున్నవే కాని ప్రభాకరు నుంచినతావు కానరా దయ్యె. ఎట్టకేలకు శిబిరమధ్యంబున నంతిమోకునిగుడారమునకు సమీపంబున నొక్కచిన్నపటకుటీరములో నిరాయుధుఁడుగాఁ జేయబడిన ప్రభాకరుఁడు కనబడెను. పద్మాసనాసీనుఁడై యూర్ధ్వముఖుఁడై యేదియో తీవ్రముగ నాలోచించుచుండెను. లేక పరమేశ్వరధ్యానతత్పరుఁడై యుండెనో యనఁబొడకట్టుచుండెను. చుట్టు

ను బండ్రెండుగురు యవనవీరులు విచ్చుకత్తుల నేలమోపి యానుకొని నిలుచుండియే నరగన్ను వెట్టి కునుకుచుండిరి. శుద్ధస్వరూపంబగునాత్మ కర్మవశంబున దేహమునందు బంధింపఁబడి యున్నటులఁ దోఁచుచున్నది. విజయుఁడును—చంద్రహాసుఁడును లోనఁ బ్రవేశించిరి. ఇరువురకును కంటికొలకుల వెంట నప్రయత్నముగఁ గన్నీరు కాఱుచుండెను. ఆయిరువురిలో నెవరును ముందుగ సాహసించి పలుకరింపఁజాలకపోయిరి. కరములు స్తంభించెను. ఎట్టకేలకు విజయుఁడె ధైర్యము వహించి గొంతుసవరించికొని

వి:—దేవ!

ప్రభాకరుఁడు విజయచంద్రహాసుల నిరువుర సదయవీక్షణంబుల బహూకరించెను. చంద్రహాసుఁడుమూఁగవానివలె ప్రభాకరుని పాదములకు సాష్టాంగనమస్కారము చేసి నిలువఁబడెను.

వి:—దేవ! విచ్చేయుఁడు. మార్గము నిరాటంకముగ నున్నది. దేశము మీకొఱకై పరితపించుచున్నది.

ప్ర:—(మందహాసము గావించి) నేను రాఁజాలను—ప్రభాకరుఁడు దొంగవలెఁ జెఱనుండి పాఱిపోవుట కిష్టపడఁడు.

చం:—మహారాజ! అట్లక్కఱలేదు. సార్వభౌముని యాజ్ఞయైనచో వీరధర్మోచితంబుగ నా వెంట వచ్చినమూడువందలయాటవికుల విచ్చుకత్తులవంటివారు—బొబ్బరించుబెబ్బులి నైన ముష్టిఘాతంబున మృత్యువాతఁబడఁద్రోయువారు—

ప్ర:—నాయనా! చంద్రహాస! వలదు.

చం:—ప్రభూ! నాఁడిట్టియవనచెఱసాలయందె నాసోదరిని మృత్యుముఖమునుండి తప్పించి కాపాడిరి. ఆఋణము దీర్చుకొనుటకే యీశ్వరుఁడు నా కీసమయమున నిట్టియాటవికసేనను సమకూర్చి యిచ్చెనని నమ్ముచున్నాను.

ప్ర:—అటులనే! ఇప్పుడు గతము స్మరింపఁ దగినది కాదు. విజయ! చంద్రహాస!—మీ రాజభక్తికి నే నెంతయు మెచ్చుకొనుచుంటిని. ఈ ప్రభువిశ్వాసము మిక్కిలి కొనియాడఁదగినదె కాని నా యొక్కని కొఱకు ఆ మూడువందల యాటవికులు నిష్కారణముగఁ బ్రాణముల నేలఁ గోల్పోవలయు? వారు శూరులు, వీరులు, బలాఢ్యులు, నాయందు భక్తివిశ్వాసము, కలవారు. మఱియుఁ బసిబాలుర వలె సత్యసంధులు, నిష్కపటులు నిర్మలజీవితులు—కాని రణశిక్షితులై, అసంఖ్యాకులై వివిధమారణయంత్రోపకరణసహాయులై యున్న యీ యవనుల కెదురు నిల్చి పోరుసలుపుమనుట క్రౌర్యము. ఇప్పుడు తప్పివచ్చిన మఱియొకప్పుడైన తప్పక తగునకాలము వచ్చి తీరును. అప్పుడు విజయము ధ్రువము కావున నిస్పృహఁ జెందకుఁడు. పొందు. సత్ప్రవర్తనము కలిగి యుండుఁడు. ఐకమత్యము సంపాదించుకొనుచుండు. ఈశ్వరుఁడు చిరకాలమున మిమ్ముల నాశీర్వదించును.

విజయసింహుఁడును, చంద్రహాసుఁడును, ప్రభాకరుని ప్రత్యుత్తరము విని నంతనే వాని యౌదార్యము నగ్గడించి సంతసింపవలయునో లేక తమకోరికయీడేరనందులకును ప్రభాకరుఁడు కష్టములపాలుగా నున్నందులకు దుఃఖింపవలయునో తెలియకుండిరి.

విజ } ప్రభాకరమహారాజ! దేవర యిటుల సెలవిచ్చు
చం } చుండ మా కేమియుఁ దోఁచుట లేదు. ఈ సేవకుల కేమి యాజ్ఞ?

ప్ర:—"మీ ధైర్యసాహసోపేతప్రభుభక్తివిశ్వాసములకు నే నెంతయు సంతసించితిని—కాని నేను మీ వెంట రాఁజాలను. మీరు నన్ను శాంతముగ నిచ్చోటఁ బాసి చనుఁడు. అదిగో వేగుచుక్క పొడచూపుచున్నది." అని స్పష్టముగఁ జెప్పెను.

విఫలమనోరథులై—ప్రభాకరునకు సంపూర్ణభక్తితో నమస్కరించి—కడసారిదర్శనము కాఁబోలు నని తనివితీరక యాసుందరవిగ్రహమును నక్షత్రకాంతియందు మాటిమాటికి వెనుదిరిగి చూచుచు విజయచంద్రహాసులు యవనశిబిరము దాఁటివచ్చిరి.—కాని విజయచంద్రుల కిరువురకును యవనునిపైఁ గ్రోధము ప్రభాకరు నెడ భక్తి మిక్కుటమై పట్టశక్యము కానందున చంద్రహాసు డొక్కయీల వైచెను. విజయసింహుఁడు "మేలు చంద్రహాస! మేలు—సార్వభౌముఁ డేమైనఁ జెప్పనిమ్ము—మన మీయవనుని గసి తీర నణఁకవలయును—లేనిచో నీప్రాణముల భరించుట దుర్భర మగుచున్నది. మన మాయులక సుందరునో నంతియోకనో చెఱ గొంటిమా ధన్యులము. కృతకృత్యులము—

చం:—వారివారి నెలవుల నెఱింగియే యుంటిమి కదా!

ఇంతలో నాటవికదండు వచ్చి వ్రాలినది. అంతియోకునిగుడారము తగులబడుచున్నది ఎవ్వ రెచట నున్నది ఎవరికిని దెలియకుండెను. యవనులు యవనులనే నఱుకుచుండిరి. అంతియోకుఁడు బంధింపబడి ప్రతాపసింహునివనదుర్గమునకుఁ గొనిపోఁబడుచుండెను. తెల్లవారినది. రాత్రివేళ దొంగపోటుగ శత్రువులు మీఁదఁబడుటచే యవనులైదారువందలవఱకు నష్టమైరి. ఆటవికు లొకయిరువది మందిమాత్రమె ప్రాణములతో నుండిరి. విజయునిసలహా చొప్పున చంద్రహాసుఁడును విజయుఁడును నాయిరువది మందివిలుకాండ్రు నిచ్చవచ్చినయవనభటులదుస్తులఁ దాల్చి యవనవేషమున నిరపాయముగ యవనభూమిదాటి ప్రతాపునివనదుర్గము చేరిరి. పద్మిని మరణించిన నాటనుండియుఁ బ్రతాపుఁడు మంచము పట్టి యుండెను. విజయమంది, సజీవుఁడై, చంద్రహాసుఁ డింటికి వచ్చినంతనే వానిని జూచుటకుమాత్రమె యాఁగి యున్నవో యన్నటుల ప్రాణ

ము లా జీర్ణదేహమునుండి బాసి చనెను. చంద్రహాసుఁడు మిక్కిలి దుఃఖించెను. యథోచితముగా నుత్తరక్రియలఁ బరిసమాప్తిఁ గావించెను. పిదప విజయసింహుఁడు చంద్రహాసునకు "పద్మినీప్రణయగాథ" విషయమై తననిజస్థితిని తెలుపుకొనుచు నెన్నియోవిధముల క్షమార్పణ వేఁడుకొనెను—

౩౧

ఇట పాంచాలమున యుద్ధభూమియందు శిబిరములో ఖైదుచేయబడినప్రభాకరుఁడు "ఆర్యులిదియొక్క కళఁకమై నిలుచునుగదా!—రాత్రివేళ నిద్రయందు మునిగి యున్నశత్రువులపై దొంగపాటునఁబడి యుద్ధధర్మములు మంటగలిపిరిగద నేఁటి కార్యులు!" అని మిక్కిలి విచారించుచుండెను. ఇంతలో యవనదళనాయకులు వచ్చి "అంతియోకుని నెవరుగొంపోయిరి. ఎవరీరాత్రిదొంగపోటుగ వచ్చినది. నిజముచెప్పుము" అని మిక్కిలి వేధింపఁజొచ్చిరి. మఱొకమాఱు వచ్చి "రంజని నెచట దాఁచితివి!" అని వేధించిరి. కొట్టినను, తిట్టినను నేమిచేసినను ప్రభాకరుఁడు మాఱుపల్కక హిమాలయమువలె నచలుఁడై ధీరుఁడై నిలిచి యుండెను. అలకసుందరుఁడంతియోకుఁడు శత్రువశమైనందులకు విచారించి సిసిరో యనువాని నా సైన్యాధ్యక్షపదవియందు నియోగించి—దేశము నంతను నాక్రమించుకొనుచుండెను— సిసిరో యనునాతఁడు ప్రభాకరుని యొద్దకు వచ్చి "ప్రభాకర! అంతియోకుని మీయార్యులెటులపట్టుకొనిరో యెఱుఁగుదువుకదా! అట్టిది నీకు సమ్మతమేని యటులనే చెప్పుము. కాదేని అంతియోకుఁ డెచట దాఁచబడెనో చెప్పుము.

నీ చెఱఁగోయె యీపని జరిగినదా! ఏలవ్యర్థముగ నీబాధల ననుభవించెదవు!" అని యడిగెను. అంతట ప్రభాకరుఁడు "కష్టసుఖములెల్ల దేహమునకే గాని దేహికి నాత్మకు లేవు— నాదేహమెప్పుడైన నశించునదే—నేనెన్నటికి నశించువాఁడను గాను—నాకీబాధ లెవ్వియు ముట్టఁజాలవు—ఆమాట యటుండనిమ్ము—ఆర్యులు చోరవృత్తి నవలంబించుట నాకు మిగుల లజ్జాకరముగ నున్నది. కాని వాని నెవ్వరు గొంపోయిరో—యెచ్చట దాఁచి యుంచిరో నేఁజెప్పఁజాలను. మీరు కావలె నని కోరు నెడల "నామాట యందు గౌరవముకలవా రెవరైననాయవనవీరుని బంధించి యుంచినచో వానిని వెంటనే మీకు నప్పగింపవలసిన" దని యొకహెచ్చరిక వ్రాసి సంతకముచేసి యిచ్చెదను." అనిచెప్పెను. అంతట సిసిరో యలకసుందరునితో యోజించి, తమకు గౌరవభంగమైనను యవనులు ముఖ్యముగ కార్యవాదులుగాన, నటులనే వ్రాసి యిమ్మని ప్రభాకరుని గోరెను. ప్రభాకరుఁడు నిండుమనస్సుతో లేఖినిగైకొని యటుల వ్రాసెను.

ఆర్యులారా! మీలో నెవ్వరేని యవనసైన్యాధ్యక్షుఁ డగునంతియోకునిబంధించి చెఱఁ బెట్టియుంటిరేని నట్టివారు వెంటనే, చోరవృత్తి నార్యునకు తగనిదిగావునను, యుద్ధధర్మముల మీరుట మనజాతికి కళంకముగావునను, నాయంతియోకుని యవనసార్వభౌముఁడగు నలకసుందరున కప్పగించి తమయొక్కయు తమజాతియొక్కయు గౌరవమునుగాపాడినిలువబెట్టుకొనెదరుగాకయనిమిక్కిలికోరుచుంటి

పాంచాలము, యవనశిబిరమందలి చెఱసాల రుధిరోద్గారినామసంవత్సరవైశాఖబహుళఅమావాస్య } "ప్రభాకర"

సిసిరో యాయుత్తరము నందుకొని మిక్కిలి యాశ్చర్యముతోఁ ప్రభాకరుని నాపాదమస్తకమువఱకుఁజూచివెడలిపోయెను. ఆయు